GHANAVRITHAM.

BY

KORADA RAMACHANDRA SASTRI GARU.

Late Senior Telugu Pandit,

Noble College, Masulipatam.

WITH

INTRODUCTION & NOTES.

BY

K. RAMAKRISHNAIYA, B. A.,

Published by

Korada Lakshmi Manoharam.

April 1917.

[*Price* 1—8—0

ఎర్రాటా.

ప్రథమస్సర్గః.

పేజి	పంక్తి	తప్పు.	ఒప్పు.	పేజి	పంక్తి	తప్పు.	ఒప్పు.
2	9	అనట	అనటు	36	1	వారాం	వారాం
3	27	చెప్పబడిన	చెప్పబడినరీతిగా	40	17	వచ్చే	వచ్చాంతే
6	21	నాజేకాక	నాకను			పేజి 40 తరువాత 45-4? పేజీలు	
8	21	సిద్ధిం	సిద్ధిః			ను 41--44 గా సెంచవలెను.	
11	8	వినిన	వినిని	41	17	నిలచి	తలచి
11	17	గుపాం	గుప్తాం	44	23	నట్టిన్ని	నట్టిము
11	20	జేత	చేత	46	7	ముద్రైమె	ముద్రైమె
15	15	దేవీయు	దేవిను	46	18	నల్లపెయగ	నల్లనివగ
16	17	చున్నా	చున్నయా	50	12	నాసనం	నాసనం
19	7	జీవితాశః	జీవితా	50	17	తొంప	దండమువంటి తొండ
19	11	నేపియు	నేది				
21	5	సకిల	సలిల	55	4	కంపితయ్రఘ	కంపితమేఘ
21	6	వోష్ణే	వోష్ణ	58	11	నాలికా	నాలిగా
21	7	మత్యాత్	మయాత్రత్	59	11	దాచ్ఛలీవు	దావ్రలసీవు
21	11	నేడందాని	నేదంనిద్రా	60	17	పెట్టుతైన	ప్పెలైన
21	13	శ్వరి	శ్వరి	60	20	మందు	మందును
21	24	చూపి	చూపియంతటన్	61	20	సమర్థము	సామర్థ్యము
23	2	బిబము	బింబము	65	22	కశ్చిచ్చి	కశ్చిచ్ఛ
23	19	నికోన	సికోన	68	17	ఎదరి	స్వపరబలముల
27	25	సూచించు	సూచింప	74	7	బంధితులు	బద్ధులను
32	25	తవ	తవ=నీ	76	23	పరిపాకులు	పరిపాకుల
32	27	సంనీదేహ	సందేహ	76	24	అనరా	అనగా
33	18	తాత్మ	యాత్మ	86	13	చిహ్నా	చిహ్నా
34	23	గణః	గుణః				

ద్వితీయస్సర్గః.

1	13	తనస్నేహితు	తనస్నేహితు	8	12	గడా	గదా
3	7	స్వీయా=బు	స్వీయా=బుద్ధా	8	15	నాలుం	వాదలం
4	17	సవిలా	సలిలా	9	5	ద్యంచె	దుఃఖించె
15	9	చనుదెంచు	చనుదెంచె	9	10	నామో	నావో
15	25	దేవియునుపా	దేవ్యుపా	10	14	[illegible]	[illegible]
6	24	మసదృశ	తనుమాసదృశ	10	17	దిమతి	[illegible]మతి
7	3	కంఠ్వెయున్న	కంఠెనున్న	10	22	మతలి	[illegible]

తెలుగు వి[illegible]ద్యా[illegible] గ్రంథాలయం

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.	పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
10	22	ఆకెపర్వము	ఆకర్వము	38	8	కైవేచు	గడంజేర్చు
11	16	పెంపుక్	పెంపునన్	39	12	దల్పను	చాల్పను
12	1	గొట్టియా	గొట్టినా	41	5	నాధు	నాదు
12	15	మునస్య	మునసస్య	41	6	నాదు	నాధు
13	2	ప్రాపంచక	ప్రాపంచిక	42	3	సంగవ్య	సంగమ్య
13	1[illegible]	ఉపదిసించి	ఉపదిశించి	44	2	శలవ	శలవు
14	1	కూర్చుచు	కూర్చు	44	12	కలయశ్చి	కలయంశ్చి
15	11	కరిల్పితే	కల్పితే	44	13	క్షిత	క్షిప
16	12	హారచిరత్న	హారగరత్న	45	5	శంకించుచు	తలచుచు
17	2	వలని	వలన	46	6	బంధూ	బంధుం
17	3	భోగాక్షేయ	భోగాత్క్షీయ	46	9	కలిగిన	కల్గిన
17	7	?జమన్యత్	Omit	46	10	మీన	మేన
17	15	ప్రనతన	ప్రనెతమ	47	1	శ్రీరా	శ్రీకర
18	18	వాచా	మాచా	48	4	ఆసీతి	ఆసీత
19	19	సెనా	స్సేనా	49	15	శిత	శ్రిత
19	19	మహో	మహో	51	3	పరికాపము	పరికారము
20	15	కరుణ	కరణ	51	8	ప్రాంను	ప్రాంశు
21	6	యక్షు	యక్షి	51	17	పిత	సిత
21	17	ఖండ	భండ	53	5	మంత్య	మంత
2[illegible]	11	ద్వ్యాహ్యాత్తో	వ్యాహ్యాత్తో	53	12	సందమే	సంగమమే
	12	కూడయా	కూడనా	54	5	మించుటన్	మించులున్
	13	యవస్య	యవశ్య	54	6	యయ్యుడున్	యయ్యడన్
	19	ఖ్యాతాఖ్యద	ఖ్యాత్ర్యామ	56	22	నుడుము	నుబును
	15	వాచమ్య	వాచ్యమ	57	1	కార్దా	కార్ధా
	16	తెల్పియ	తెల్పిన	57	6	ఆసూత్ర	ఆసూత్ర
[illegible]8	15	కారణమేయ	కారణమాను	58	11	మదకూన్య	యుదకశూన్య
32	21	త్సభ్యా	త్యఖ్యా	58	21	వనిజని	వనజని
33	21	చితమచి	చితమతి	59	3	రావకైః	రారావకైః
34	24	రసస	సరస	59	24	మితుడం	మితుడన్
35	11	జ్ఞేయ	జ్ఞేయకాయః	61	1	సలుపట	సలుపుట
35	11	కాని	కానిదేహముగల	63	22	టూరిమి	టూకరిమి
[illegible]	[illegible]	[illegible]	హాడై	64	3	తద్విజ్ఞాత	వానినుండి తెలి
36	12	మారిన్య	మాలిన్య				సికొనబడిన
37	15	మపమేయా	నుపమాన్యో	64	12	యక్షతో	యక్షితో

పీఠిక.

ఈకవిచే రచియింపఁబడిన కొన్నిగ్రంథములు చాలకాలము క్రిందనే ముద్రితము లయ్యును కారణాంతరములవలన దేశమునందం తగా వ్యాప్తిఁజెంది యుండలేదు. ఈ "ఘనవృత్తము" నైతమిదివర లో నొకసారి లఘుటీకతోఁ బ్రకటింపఁబడి యుండుట యీకవియందభి మానముగల కొందఱికి మాత్రమే తెలిసియుండును. అట్టివారిలో మాస్నేహితులగు కొందఱీ గ్రంథమాంధ్రతాత్పర్య సహితముగఁ బ్ర కటించిన, యత్కించిత్ జ్ఞానముగల సంస్కృతభాషాభిమానులందఱు ను గురుసహాయము లేకనే స్వయముగ నర్థానంగలుగు ననుయున్నవో ల సమర్థులగుదురని చెప్పి ప్రేరేపించుటచే నీకార్యమునకుం దొడంగితిమి దీనిని ముద్రించుట చాలకాలము క్రిందటనే మొదలుపెట్టఁ బడినను ఎక్కువధనము కావలసియుండుటచేతను, నతర్కితములగు మఱికొన్ని యంతరాయములచేతను ముద్రణపూర్తియగుట కింతతడవయ్యె. ఇది కాళిదాసుని మేఘసందేశమున కుత్తరకథ యగుటచే నాగ్రంథపాఠ కులెల్ల దీనినిగూడఁ జదువనుత్సుకులై యుందురను నమ్మకముతో నె ట్లో ఈపునర్ముద్రణము నిర్వహింపఁ బడినది. సంస్కృత శ్లోకములకు సరియగు నాంధ్రపద్యముల వ్రాసియిచ్చి మాకు సహాయంబొనర్చిన బ్రహ్మశ్రీ మల్లాది అచ్యుతరామశాస్త్రిగారి కనేకవందనముల నర్పిం చుచున్నాము. ఇదివరలో నే తత్కవికృత సంస్కృతాంధ్ర గ్రంథముల ముద్రణమునకై చాలధనము వెచ్చించి యుండుటచే, మఱికొన్ని గ్రంథముల వ్రాతప్రతులను ఖిలముగాకుండఁ గాపాడుటకు మాత్రమే సమర్థుల మగుచుంటిమి. గాని వానిని ప్రకటింపఁ జాలమైతిమి. కావున భాషాభిమానము వృద్ధియగుచున్న యీ కాలముననైన మహాజనులీ కవిచేరచియింపఁ బడిన సంస్కృతాంధ్ర గ్రంథముల నింకఁబ్రకటించు టకుందగు ప్రోత్సాహము నిచ్చెదరుగాక.

ఇట్లు,

కోరాడ రామకృష్ణయ్య.

శ్రీ రస్తు.

ఘనవృత్తము.

ఉపోద్ఘాతము.

శ్లో॥ బోద్ధారో మత్సరగ్రస్తాః ప్రభవస్స్మయదూషితాః
అబోధోపహతాశ్చాన్యే జీర్ణమంగేసుభాషితం ॥ భర్తృహరి.

శ్లో॥ కతిచిదనవబోధదుర్విదగ్ధాః
కతిచనసాధువిదోప్యతన్మయాః
కతిచనవిరసాఃకవిత్వపాకే
బతకవితాజనకస్యకింవశాత్తా ॥ శృంగారసుధార్ణవము॥

లోకములో పరికృష్టంబగు ప్రతిభకును, పరమదారిద్ర్యంబునకు నత్యంతమైత్రియోయన్నట్లు, ఏదేశమందుగాని మహాకవులు పేదకుటుంబముల జనియించి జీవయాత్రగడపుటకే యనేక కష్టముల పాలగుట సాధారణముగ వాఙ్మయచరిత్రలందెల్లయెడలఁ గానంబడు. ఒక్కొకచో మహారాజులు, కవిజనబద్ధాదరులు, భోజులాంధ్రభోజులాయాదేశముల కలంకారములై వెలయుచుందురుగాక. మరియు నాజన్మాంతము దారిద్ర్యపీడితులయ్యును స్వాత్మగౌరవరక్షణాధురంధరులగు పోతనాదులీదేశమున లేకపోలేదు. దేశమునరాజులెంతయౌదార్యవంతులైనను, ఎంతరసజ్ఞులైనను, ఎంతసదయహృదయులైనను, వారియాస్థానములఁ బ్రవేశము దొరకకమున్నెన్నియో కష్టములు గడువవలసియుంటయు, వీరనుస్వార్థపరులగుట నచ్చ్యాలనెడనసూయాగ్రస్తులగుచుండుటయు, నీమొదలగు దుస్సాధ్యంబులగు నభ్యంతరములుగల్గుటం జేసి యాకవిశిఖామణులు స్వాతంత్ర్యదీక్షనే బూని "కావ్యకన్యకఁ గూళలకిచ్చి యప్పడుపుకూడు భుజించుటకంటె సత్కవుల్ హాలికులైననేమి" యన్నమాటస్మరించుచు నట్టి మహారాజుల ప్రాపుఁ బడయకయే స్వతంత్రజీవనమున నెట్టెట్లో కాలము వెళ్లించుచు, నెట్టికష్టములనైనఁ గవితామృతాస్వాదనమున మఱచి మహానందాంబుధి నోలలాడుచుం

దురు. మఱియు నొక్కొకకాలమున కవితయందలి రుచిమాఱుచుండు టచేతనో, పక్షపాతరహితబుద్ధిలేని వారగుటచేతనో, స్వానుభూతిలేక కవియాశయము గ్రహింపనేరని దుర్విమర్శకుల పాలఁబడుటచేతనో, కొందఱు మహాకవులు తమ మొఱయాలకించువారు లేక “జీర్ణమంగే సుభాషితం” మని యొక్కొకప్పుడు విషణ్ణులగుచుందురు. కానివారిప్రతిభయు, అప్రతిహతంబై వెలిఁగెడి యంతశ్శక్తియు వారినాయాకవితోద్యమములఁ బురికొల్పుచునే యుండును. ఒకవేళ విషమావస్థలమెలంగవలసివచ్చినచేతోగ్రంబగు బుద్ధిబలంబున దృఢంబగు మనోనిశ్చయమునూతగాఁగొని యెట్టికష్టపరంపరనైనఁ దరించి, పరమానంద దాయకంబగు నాకవితాసామ్రాజ్యంబునందు నిరంకుశాధికారమున వర్తింతురు. ఈ సామ్రాజ్యము భావనాశక్తికల్పితము, దీనికిఁ గవులే మూర్ధాభిషిక్తులు. ఇందలి వస్తువులత్యంతరమణీయంబులు. రసగర్భితములు, పరమార్థోపదేశకంబులు. ఇచట నున్నంతవఱకు వీరి నైహికచింతలేవియు బాధింపఁజాలవు. ఇచట వీరికృత్యములు విధివిహితములుగాని మనుష్యమాత్రకల్పితములుకావు. వీరికల్పనలు ప్రకృతిప్రసిద్ధంబగు నీశ్వరసృష్టికి ప్రతిబింబములు. వీరిదృష్టికి మఱుగనునదే లేదు. ఇట్టికల్పాంతస్థాయియగు నీమహాసామ్రాజ్యమునకు చక్రవర్తులగు వీరికొకరి యాశ్రయమేల? ఎట్టిమహీధవులైనను వీరికి పాదనతులే. క్షణికంబగు నీభూసామ్రాజ్యముయొక్క సంబంధమువలననే శాశ్వతంబై నీభూభాగమున వెలయుచుండు. ఈసామ్రాజ్యముల రెంటికిని పరస్పరసంబంధమతినిబిడము. ఎంతమంది సార్వభౌములేకాదు సామంతరాజులును దమకాశ్రితులగు కవిరాజుల శాశ్వతకీర్తి నందఁగాని లోకమునఁ బ్రఖ్యాతిఁగాంచియుండలేదు ? వీరిప్రాపువలననే వారలోకమునకు స్మరణీయులగుచున్నవారనుట సాహసముకాదు. కావుననే,

శ్లో॥ జ్వాఁదుజ్జ్వలవాక్ప్రసరః సరసంకుర్వన్ మహాకవిః
కామ్యంస్ఫుటమాకల్పమనల్పం ప్రతనోతియశః పరస్యాపి॥
తత్కారితసురసదన ప్రభృతిని నష్టేతథాహికాలేన
నభవేన్నామాపి తతో యదినస్యుః సుకవయో రాజ్ఞాం॥

అనిమన పెద్దలు చెప్పియున్నారు. కాని యట్టి రసజ్ఞులగు భూపాలుర యాదరణవలననేగద యే పల్లెటూరనో జీవనోపాధిలేక నిజదారసుతోదరపోషణార్థమై పాటుబడుచు కష్టజీవులై యేమూలనో యంతరింప వలసిన మహాకవు లెందఱో సుస్వాస్థ్యములం గాంచి చీకుచింతలేక వారికాలమంతయు యథేచ్ఛముగ కవితాసతిని సేవించుటయు వారి కృతులు దేశమున వ్యాపించి శాశ్వతకీర్తి వడయుటయు సంభవించినది. అట్లయ్యు నిటీకనెందఱో మిగుల దుర్గమంబులగు నారాజనగరులం బ్రవేశము దొరకకుంటచే నెట్టెట్లో కాలంబుగడపి చనుటవలన నమూల్యములగు వారికృతులు వ్యాప్తిం జెందకుంటయు క్రమముగా నంతరించిపోంగా మిగిలినవి యీకాలమునం బసిబట్టి వెదకుచుంటచే నచ్చటచ్చట దొరకుటయు మనము చూచుచున్నారము. సామాన్యముగా మహాకవులును వారి ప్రతిభయు వెంటనే యంగీకరింపంబడి లోకముచేం దగిన సన్మానముంబడయుట చాలయరుదు. అందు వెనుకటి మనదేశస్థితిలోం జెప్పనదే లేదు. ఇంతకు వెనుక నెంతకాలముక్రిందనో ఆంగ్లేయదేశమున డాక్టరు జాన్సన్ (Dr. Johnson) వలెనే యంతకుమున్నే మనదేశమున నాత్మస్వాతంత్ర్యమును గౌరవమును పరాకాష్ఠతోం నిలుపుకొనిన పరమభాగవతశిఖామణియగు పోతనామాత్యుండు, కవితకును, రాజాశ్రియమునకును గలసంబంధమును తెంగగొట్టివేసిన నీదేశజనులద్దాని గ్రహించుటకసమర్థులగుటచే గాబోలు. వాఙ్మయమున శాస్త్రీయాపేక్షతప్పదయ్యె. దీనికి రెండు ముఖ్యకారణములు గోచరించు. ఈదేశమున జనులకు సత్వము లేదు. పూర్వమునుండియు పారమార్థికచింతయు వేదాంతగోష్ఠియు నెక్కుడగుటచే నైహికకృత్యములయందుం గొంతయనాదరభావముం గలిగియుండ, గాంక్రమమున నాహాస్త్రవజ్ఞానము నైజమగు నాసక్తియు నంతరించుటచే నది దాంభికవ్రతముక్రింద నిగినది. కాని వీరు గతానుగతికముగం బూర్వపుటాచారములను పద్ధతుల ననుసరించుచు వచ్చుచుండిరి. ఒకానొకప్పుడొకచోట నూతన సత్వము బయలుదేరిన నదిగొప్పయెడారిలో నీటిబుగ్గవలెనే యించుకసేపు జనులమనముల నలరించి తాను శాశ్వతకీర్తివడ

యుతేగాని సంఘమునంతనుద్బోధించుటకు సమర్థంబగుటలేదు. కావు
న సంఘభావము జాతిజీవనమును నవి మనవారిలో నిప్పుడిప్పుడే మొల
కలెత్తుచున్నవి. ఇట్టి సమయముల సంఘమున లేని నూతనాదర్శము
లు, అభ్యుదయ చిహ్నములు, తజ్జీవితాదర్శంబగు కవితకు మాత్రమె
ట్లువచ్చును. జాతిజీవితమునకును కవితకును సంబంధమునిత్యము ఏనాఁ
డు సంఘమున స్వాతంత్ర్యము ఆత్మగౌరవము అభ్యుదయేచ్ఛ మొదల
గు నున్నతాదర్శములు ప్రతివ్యక్తియొక్కయు మనములనాకర్షించియుం
డునో యానాడే కవితయు జీవముకలదై ప్రకాశించుచుండును. కాని
నాఁడు ప్రతిభయు నూతనవికాసము లేక యారోగ్యము లేనివాని కుత్సా
హశక్తివలెనే, క్షీణించుటంజేసి యత్కించిత్పాండిత్యబలంబున వెను
కటి మార్గముల వదలిపెట్టలేక యెట్లో యనుకరింపఁజూచుచు నేవోకొ
న్ని జీవకళలేని వికృతి రూపంబులగు కవితలమాత్రము పొడమించు
చుండును. ఇట్టి పాండిత్యప్రకర్షయే ఫలముగా గలిగిన నీకవితలు
సామాన్యజనులకు దురవగాహంబులగుటచే వీటికి నాశ్రయమొకటి
యవసరము. మరియు దేశమున విద్యావ్యాప్తి తగినంతగ లేకపోవుట
చేఁ గవితకును సామాన్యజనంబునకును సంబంధంబు తక్కువ. జనసా
మాన్యమొక కవియొక్క గుణదోషముల గ్రహించి, మండనఖండనా
దిసామర్థ్యము గలిగియుండిన గవితకాశ్రయాపేక్ష తగ్గిపోవును. ఇప్పటికి
చాలకాలమునుండి యాంగ్లదేశమున నొకకవితల్లజుని సామర్థ్యమునుఁగ
నుగొని వానిని నిలబెట్టునది సంఘముగాని రాజుల యాశ్రయముగాదు.
మన దేశమందన్ననో సంఘమునకట్టి సామర్థ్యముగాని బుద్ధిగాని లేనే
లేదు. కావున కవులు జనసామాన్యముయొక్క భావములను, ఆదర్శము
లను, సంఘోద్యమములను, జాత్యభ్యుదయమును, సంకీర్తనంబొనర్చి
శాశ్వతంబగు కవితారూపంబున నెలకొల్పుటకు దగినంతయవకాశము
లేకుండె. చిరకాలమునుండి దేశము పరరాజుల దండయాత్రలకుగాని
యవిలేనప్పుడంతఃకల్లోలములకుగాని తావలంబై యుంటంజేసి దేశ
మందు సంఘీభావోద్యోగంబు నకుఁదగు శాంతిచేకురలేదు. కావున
నే వివిధంబులగు దేశభాషలమాట యటుండ నీదేశమున కంతకును

గౌరవనీయమై మాతృభాషయందు చెప్పనొప్పి, యశేషంబగు హిందూవి
జ్ఞానంబున కాకరంబైయున్న దేవభాషక్షీణించుటయు దద్వాఙ్మయము
జూడఁ గాళిదాసభవభూత్యాదుల తరువాతకవులలో నెవ్వరును చాల
మట్టుకు వారికృతుల ననుకరించుటేగాని, నూతనమార్గముల పొంత
బోకుండుటయు గానవగు. దీనికి కారణమాలంకారికులు పెట్టినహద్దు
ను మీరుటతగదనియో, లేక యానిబంధనల నతిక్రమించి క్రొత్తమార్గ
ములఁ ద్రొక్కితమకవననైపుణిచే జనులను మెప్పింపఁ దగిన ప్రతిభగల్గ
మిచేతనో, కవులానాటినుండియుఁ దమయసమాన ప్రజ్ఞలనలవాటుపడి
న కొన్నిమార్గములనే యుపయోగించి యాయావాఙ్మయ భాగములనే
తమయపూర్వకల్పనలతో నింపివేసిరిగాని నూతనమార్గముల నేమియు
చేసినట్లగపడదు. ఇందునకు మనవారికిఁ బ్రాచీనపద్ధతులందుగల యు
త్యాదరమును, నూతనమార్గముల నిరసనబుద్ధియు, మరియు జాతియం
దు జీవకళ లేకుండుటయే ముఖ్యకారణములు. ఇంతకు చిరకాలము
క్రిందటనే సంస్కృతము వ్యావహారిక భాషకాకుండుటవలన సామా
న్యజనులకు దురవగాహంబగుచుండ, దానియందు కొద్దిమందే పరిశ్ర
మముఁ జేయుచుండుటయు, వారును సాధారణముగా నగాధంబగు
శాస్త్రాధ్యయనమందును వాక్యార్థంబులయందును వారిబుద్ధినంతనువ
యోగపఱచుటచేతనో నవ్యకావ్య నిర్మాణమునకుందగిన ప్రతిభ లేకుం
టచేతనో యీభాషను కవితయంతరించినట్లున్నది. పండితులవాక్యార్థ
ములెక్కుడైనకొలది యెంతవారికైనను, స్వపాండిత్యప్రకర్షోద్ఘాట నా
బుద్ధియు, స్వమతస్థాపనోద్యోగమును, దీనికిసాధనముగ పరావధూన
నాచింతయు నధికమగుటచే, నీమధ్యననూయాపిశాచమొకటి పుట్టిపెరి
గివారిని తనయిచ్ఛవచ్చినట్లు త్రైతక్కలాడించుచున్నది. కావున రస
జ్ఞతయు, కవియొక్కయభిప్రాయమును గనుగొనఁ గుతూహలమును
వారితోడి సానుభూతియు మొదలగునవి, విమర్శన కత్యవసరములగు
కొన్నిగుణములు ప్రకాశము తగ్గియున్నవి. కావున నొకవేళ నేమూ
లనైన సహజకవితాప్రసారము గల్గెనేనియు నదిమహారణ్యంబున నెల
యేటిచాడ్పున నేమూలనో యడఁగియుండి క్వాచిత్కంబుగ తనరమణీ

యకంబుచే నాకృష్టంబగు నొకానొకరసజ్ఞుని మనంబునలరఁ జేయవలసినదేగాని ప్రస్తుతపు దేశస్థితినిబట్టి సద్విమర్శకుంబాత్రంబై యుచితసత్కారమునుంబడయు ననుటకు వీలులేదు. కానియంతమాత్రమున నాకవులు నిర్విణ్ణులగుటగాని, యాకవిత గుణశూన్యంబగుటగాని తటస్థింపదు. ఏలయన నాకవి తనసమకాలీనులఁ గొందఱనేవిధంబుననైన సంతోషపెట్టి యేదోస్వల్పలాభముం బొందవలెనని వ్రాసెనా? యదివాఙ్మయమున శాశ్వతంబగు స్థానంబునం బొసనుట సంశయము. లేకయాకవి కవిత్వాదర్శముల గుర్తెఱింగి నైజప్రతిభనుపయోగించి యుద్రేకాయత్తచిత్తుఁడై తాఁ జేయునది యీశ్వరేచ్ఛాచోదితం బని యెంచి పరులదూషణభూషణంబు లెక్కింపక తనహృదయము పొంగిపొరలునపుడు యనుభవజ్ఞానమును భావనాశక్తిరూపము సౌభాగ్యగరిమయొప్పనట్లు ప్రదర్శించుచు తత్సమకాలముననే పరమార్థోపదేశంబు సేయుచు, చదువరుల మహానందాంబుధి మగ్నులుగఁ జేయుటచేతనే తన జీవితమును సార్థకము నొందింపఁ జూచెనా వాని కేచింతయును లేదు అతఁడు తనహృదయము భావనిర్భరమగుటచే వ్రాసెనేగాని దానివలన ప్రతిఫలమపేక్షించి కాదు. అట్టివారేయొకరసజ్ఞుఁడైన నేకాలముననైనఁ జూచియానందించినఁ జాలునని తలంతురు. కాని వీరి యసమాన పాండిత్యమును బ్రతిభను గ్రహించుటకుం దగిన శక్తిలేక ఆడలేక మద్దెలయోడన్నట్లు తాము గ్రహింపలేనిదానియందు దోషారోపణ జేయుచు నద్దానివలన లోకము ననుత్కర్షఁ బడయఁజూచెడి సానుభూతిలేని దుర్విమర్శకుల పాలఁబడుటకుగాని రసజ్ఞులుకాని పండితులచే జిక్కుటకుగాని వారిష్టపడరు. మఱియు మనమిప్పుడు ప్రాచీన గ్రంథపుంజముల సంచయార్థమై ధనము వెచ్చించి వానిని ప్రకటించి యుత్తమ గ్రంథముల రసము గ్రోలి యింతకాలము మాటువడియుండిన కవితల్లజులఁ గొనియాడుచున్న రీతినే యేకాలముననైన నాకవితారసమును సానుభూతితో గ్రహింపఁగల్గువాఁడొకఁడైనఁ జూచిన జాలుననియే.

శ్లో॥ యేనామకేచిదిహనః ప్రథయంత్యవజ్ఞాం
జానంకితేకిమపితా న్ప్రతినైషయత్నః
ఉత్పత్స్యతేమమతుకోపి సమానధర్మా
కాలోహ్యయంనిరవధిర్విపులాచపృథ్వీ॥

అనుకానివలన భవభూత్యాది మహాకవుల యశస్సు మాసి యుండనోపు. కావున వే ప్రకాశతయు, లోకప్రియతయు మాత్రమే సత్కవితకు ముఖ్యశోధకములు కావని యాంగ్లేయ మహాకవియగు కార్లైలు(Corlyle) చెప్పియున్నాడు. కాలక్రమమున వాఙ్మయమునం దభిమానము హెచ్చినకొలంది సద్విమర్శకులు బయలుదేఱినకొలంది కవితయందు నవ్యగుణంబులు రసంబులుప్పతిల్లుటయు సద్భావుకులగు జనులకాదరము గల్గుటయు వాఙ్మయమున నొక కవియొక్క స్థానము ర్పడుటయును సంభవించుచుండు. కావున నట్టి కవిత్వజ్ఞులు విమర్శకాగ్రేసరులును బయలుదేఱి దేశజనులఁ గవితారసాస్వాదలోలురఁగఁ జేసి జ్ఞానాభివృద్ధికిని వాఙ్మయాభివృద్ధికిని తోడ్పడుచుందురుగాక. కడచిన శతాబ్దములో మన యాంధ్రదేశమున నాంధ్రగీర్వాణముల సమానపాండిత్యము గలిగి యుభయ భాషలయందు నింత ధారాళముగా కవిత్వముచెప్పి గ్రంథములు రచించుటేగాక యాంధ్రమునఁ గొత్త మార్గములఁ దీసినవారలలో నీగ్రంథకర్త యగ్రగణ్యుఁడని చెప్పుటకు సంశయము లేదు. కావున నీయనజీవితచరితను, వైదుష్యమును, కవిత్వశక్తిని గూర్చి యిచ్చట కొంచెము ప్రసంగించెదముగాక.

ఈ మహాకవి కౌండిన్యసగోత్రుఁడు. ఆపస్తంభసూత్రుఁడు. ఈకౌండిన్యమహాముని గోత్రమునుండి యుద్భవించిన కోరాడాన్వయమునకు మూలపురుషుఁడు మహాదేవుఁడని యీకవియే చెప్పియున్నాడు.

శ్లో॥ కేశవనిధ్యానవిశుద్ధాంతరతాప్రవృత్తితోవిశతః
కోరాడ ఇతిచసంతతిర భవత్తస్యామభూన్మహాదేవః
నసర్వశాస్త్రప్రభవైకరూపక శ్రీదేవతాపాదసరోజబంభరః
స్వస్యాన్వయోత్పన్నజనుష్మతాంమనాగ్విమూఢతానోచితమి
త్యవేత్యనః॥

శ్రీశైలగోత్తే భ్రమరాంబికాంతే
మాలూరపత్త్రైస్త్రిదళైస్సితాహృతైః
శర్వాక్షివిక్షేయమితేరనారతం
చక్రేద్వ్యష్టతం తద్వ్రతమత్రశైర్యకం॥

ఈమహాదేవశాస్త్రి సర్వశాస్త్రపారంగతుడై తనవంశమునంతను గూడనట్టి జ్ఞానసూర్యునిచేఁ బ్రకాశింపఁ జేయవలయునని మొంవి శ్రీశైలపర్వతమున భ్రమరాంబికా ప్రసాదమునకై ఎండుమారేడు దళములుప హారముగ జేసికొని తపంబొనర్చు నిట్లు పదియేడు దినంబులు గడచినతోడనే వానినియమంబున కాయంబ సంతసించినదై నీవాంఛితముం దెల్పుమనిన.

శ్లో॥ సర్వంహ్యకృష్టస్యవశంహికామం। విద్యాస్తిచేత్సర్వవిపన్నివృత్తిః
తయాప్తతేసర్వజనేషుమాన్యతా, యయేమతేసౌఖ్యమజస్రగమ్యం॥

శ్లో॥ రాజానోబహుమానయంత్యయమివాజస్రం ద్రవద్ద్రవ్యత
స్సైకాజ్ఞాతవిశం గరూపకినకం సత్కాండితేంపూరుషం
తేనాత్యంతసుఖీభవత్యవిరతం యాచేనతత్సంపదో
హేలాజాలవశీకృతే ప్రియతమే చాకావికోద్భాసినీః॥

శ్లో॥ యాచేభగీరథరథానుగజహ్నుకన్యా
ప్రోద్యన్మహీసహచరి భవనప్రకాండాం।
విద్యాంవిశేషహృదయామృతసారవత్యాం
హాస్యప్తమాన్మమ కులోద్భవ పూరుషాణాం॥

విద్యగలిగిన నన్నిసంపదలును, మాన్యతయు తమంతట తామే వచ్చునుగానఁ దనవంశమేడు పురుషాంతరముల వఱకు పండితులకాలవాలమైనెగడవలయునని కోర నాపెయు వల్లెయని యట్టివరంబొసంగె నట. అప్పటినుండియు నీవంశము పండితశిఖామణుల కాకరంబై వెలయుచుండ నీమహాదేవశాస్త్రి వెనుకఁ అల్లాడ శాస్త్రియను నాయన సకలకళాపారంగతుండయ్యుఁ బ్రతుకఁజెయ్యిజాచుట కిష్టములేక దరిద్రాపీడితుండై యెట్టులో దినములుగడుపుచుండె. అంతనీయనవషష్టిపూర్తిజేసికొన నిచ్ఛగలవాఁడౌట నాగ్రామజనులు కనిపెట్టి యా

యనచేనొక శతఘంటావధానము చేయించిరట. ఈసమయమున నేయా యన "శతఘంటికచూడామణి" యనుబిరుదు వడసెనట మఱియు భూపరిగ్రహణంబునకైన నియమోల్లంఘించిన నచ్చటివారీయనను బలవంతపెట్టి, కన్యను విద్యను భూమిని పరిగ్రహించిన నేదోషము లేదనియు, దీనివలన నాయనయొక్క అపరిగ్రహత్వమునకు భంగము వాటిల్లదనియుఁజెప్పి యాయనకొకప్రత్యేకము భూమిచ్చిరట. ఈయల్లాడశాస్త్రిచెప్పిన యీశ్లోకమొకటి తనమాతామహునివలన వినినని యీ రామచంద్రకవి చెప్పియున్నాడు.

శ్లో॥ కమలసమశయానః సాధ్వీరాడాశయాన
స్వ్వభరణవశయానః ప్రోష్ఠితోసంశయానః
వరమధిశయానఃక్షత్రపాశాశయానో
పృథిజలధిశయానఃపాతుపక్షిశయానః॥

ఈఅల్లాడశాస్త్రికుమారుడు. జగన్నాధశాస్త్రి అనునాయనను "విజాంతర్వాణిత్వ ప్రథిమవిధుతాశేషవిభవా విరాజంతే కీర్తిస్థగిత సకలాశాంతవివరాః" ఇట్లు దిగంతవ్యాప్తమగు కీర్తిగలవానిగాఁజెప్పుచున్నాడు. ఈజగన్నాధశాస్త్రికిద్దరుకుమారులు. అందుపెద్దవాడునూరిశాస్త్రిఅనునాయన వారణాసికేతెంచి గౌతమతర్కమున నఖండపాండిత్యము సంపాదించెను. ఈయనకు సంతతిలేదు. రెండవవాడగు సంబాదానునకు సూరిశాస్త్రి, లక్ష్మణశాస్త్రియనునిద్దరు కుమారులు. ఇందు సూరిశాస్త్రి వేదాధ్యయనంబొనర్చి శాస్త్రాధ్యయనంబునకై యభిలషించుచుండఁ దండ్రిగతించుటయు, దేశముక్షామపీడితంబగుటయు సంభవించె. అంతవీరితల్లి బిడ్డలనిద్దరదోడ్కొని గతిలేనివారికి రాజేగతియనితలంచి కాటిరేవు కోనరాజు యొద్దకుం బోవుచుండ దారిలో దొంగలడ్డమువచ్చి తల్లిని పెద్దకుమారునిని హతులజేసిరి. అంతరెండవవాడగు లక్ష్మణశాస్త్రియెట్లోయారాజునొద్దకుంజేరి వానియాదరముంబడసి యొక యుద్యోగమునందుండి కొంతకాలమున కారాజునకు సోదరులతోభేదంబువాడముటయు నీలక్ష్మణశాస్త్రియిక నచ్చటనుండఁగూడదని తలఁచి యారాజుతనకిచ్చెదనని వాగ్దానము జేసిన నాలుగువేలరూప్యం

బులంగొనకయే యాయూరునదలి దేశాంతరమున నాయాపట్టణముల దిరుగుచు నెచ్చటనో యొక యోగీంద్రునివలన శ్రీరామతారకమంత్రముపదేశము పొంది కొంతకాలమునకు స్వదేశమునకువచ్చి వివాహముఁజేసికొని యత్తవారింటనే యుండెనట. ఈయన కుమారులు ముగ్గురు, అందు పెద్దవాఁడీగ్రంథకర్తయగు రామచంద్రకవి, రెండవ వాఁడు రామకృష్ణశాస్త్రి. మూడవవాఁడు సుబ్బరాయుఁడు. రెండవ వాఁడగు కృష్ణశాస్త్రి బాల్యమున చదువునందాసక్తిలేక తిరుగుచు నొకనాఁడన్నగారిచేఁ జెంపపెట్టుఁదిని మిగుల రోషముతో నిల్లువెడలి యచ్చటచ్చటఁ దిరుగుచుఁ దుదకు వారణాసిఁజేరి శాస్త్రాధ్యయనము మొదలుపెట్టెను. అంతనొక సంవత్సరమునకే వ్యాకరణశాస్త్రమున పరిపూర్ణపాండిత్యము గలిగి శాస్త్రచర్చలుఁ జేయుచుండెనని యింటికుత్తరములు వచ్చెనట. మఱియొకవత్సరము గడచునప్పటికి న్యాయశాస్త్రము మొదలుగాగల వానియందుగూడ స్వాతంత్ర్యము సంపాదించి యచటి పండితులనెల్ల నాకాశీమహారాజు నెదుట సభలో నోడించెనట. ఇట్టి ప్రఖ్యాతిని నామేధావిషంబు నుత్తరముల వలన విని యిచట నాతనియన్న మొదలగువారు మహానందముంజెంది వివాహప్రయత్నములం జేయుచుండిరట. కాని మఱికొంతకాలము గడచునప్పటికి మహారాజావారల్లారుతమయాస్థానపండితునిగాఁగైకొనితీసికొనివెళ్లెనని యు నచ్చటికిఁ బోయిన కొద్దికాలముననే హఠాన్మరణము సంభవించెననియు వినవచ్చె. అంత నీరామచంద్రకవికింగల్గిన సంతాపమింతింతని చెప్పనలవిగాదు. అప్పుడు దుఃఖముచే మైమఱచి వీధులఁబడి దొర్లనారంభించెనని అప్పుడు చూచినవారు చెప్పుచున్నారు. ఈరామచంద్రకవి జన్మించినది వెనుకటి యువసంవత్సర ఆశ్వయుజ శుద్ధదశమి. గోదావరిజిల్లా అమలాపురం తాలూకా కేశనకుఱ్ఱుగ్రామములో బాల్యమున మేనమామవారలయింటనే పెరిగియచ్చట పండ్రెండవయేటనే తనతండ్రియొద్ద శ్రీరామమంత్ర ముపదేశముబొంది మిగులనాసక్తితో పునశ్చరణసేయుచుండెను. అచటనే మేనమామవారియొద్ద రఘువంశము మొదలిడితరువాత సమీపమందున్న ద్వితీయగ్రామమైన నడవపల్లి

వచ్చి సోమయాజుల సూరన్నగారివద్ద విద్య నభ్యసించుచు నప్పుడప్పుడు శ్రీశిష్టు కృష్ణమూర్తిశాస్త్రిగారివద్ద నలంకార గ్రంథములు చదువుచు కవనమల్లనాటు జేసికొన్నట్లుగా వినవచ్చెడి. ఈ సూరన్న శాస్త్రిగారితో కావ్యపాఠము జదువుచుం బాలమునకుం బోయి తిరిగి యింటికి వచ్చువంతలోఁ గొన్ని శ్లోకముల నల్లి గురువుగారికి జెప్పుమని జూప నాయన యాశ్చర్యపడి, యాశ్లోకముల దిద్దుటకుఁ దావుతగియుండదనియు పెద్దలయొద్దకుం బోయిన నీకవితకుం దగు ప్రోత్సాహము గలుగుననియుఁ జెప్పుచుండెడివారట. ఈ ప్రోత్సాహము శ్రీమహాకవి కృష్ణమూర్తిశాస్త్రిగారి వలన గలిగియుండెను. పావన గంగాప్రవాహంబుంబోలు నీమహాకవి కవితాధారయే యీ రామచంద్రకవి కవితాప్రవాహిని కుద్బోధ కారణమై యుండెననుటకు సంశయముండదు.

శ్రీశిష్టువంశాబ్ధి శిశిరకరుడు సకల విద్యాజన్మ సద్మాయమాన జిహ్వాంచలుడమిత కావ్యాళికర్తయయిన శ్రీకృష్ణమూర్తి పదాబ్జసేవనాప్త సద్గ్రంథ కల్పనావిస్తృతమతి విరచిత శ్రవ్యదృశ్యాత్మ వివిధకావ్యుడు ఇట్లు కొంత కాలమైనతరువాత నాయన స్నేహితులు కొందఱీయనను వివాహప్రయత్నము జేయుట లేదేమి యనియు,

శ్లో॥ త్వంసాహిత్యపరోసిసాధుకవితా ధుర్యోసితేవాగ్మితా
సిద్ధాప్రవ్రజచెన్నపట్టణపురీం విద్యాలయేహాణకాః
అధ్యాప్యాక్షతమాయవిత్తబహులం దత్వాపరార్థంపరం
తేనస్యాత్తవసత్కళత్రవిభవ స్తస్మాదహైతత్కురు॥

నీతండ్రి దరిద్రుఁడు గావున నీపాండిత్యముచే చెన్నపురమునకుఁ బోయి ధనము సంపాదించి వివాహమాడుమని సలహా జెప్పిరట. ఇట్టి స్నేహితుల ప్రోద్బలంబున సంపాదనకై బయలుదేర నుద్యుక్తుండై యుండుసమయమున బ్రహ్మశ్రీ శిష్టు కృష్ణమూర్తిగారీయన కవిత్వమందత్యాదరముకలవాఁడు గాన నీయన యుద్దేశమును వినినతోడనే తనకుఁ జిరపరిచితులగు రామచంద్రపురం రాజుల యాస్థానంబునఁ బ్రవేశమునకై యొక లేఖను వ్రాసి దీనివలన నీకార్యము

సఫలమగునని చెప్పి తత్క్షణమే యొక భటుని చేతికిచ్చి పంపెనట. అంతట నీయుత్తరముం దీసికొని బయలుదేరిపోఁగా దేశమున గాలి వానలుపట్టి క్షామము సంభవించెననియుఁ గావున నాతా జీయనను రెండుగ్రాసములు తన యాస్థానమందుండిన నటులపైనిఁ జూచెదనని యుఁ జెప్పు, నచట నిలువనొల్లక చెన్నపట్టణమున పండితులకు మునస ఫీపని నిప్పించుచుండిరను వదంతి యచ్చటవిని తత్సంపాదనోద్యుక్తుఁడై బ యలుదేరి దారిలో బందరు (మచిలీ) పట్టణముం జేరెను ఇచ్చటికిఁ జేరు నప్పటికి తెచ్చిన సొమ్ము వ్యయమయి వెనుకటి దినము భోజనము లేకుండు టచేఁ గడుంగడు డస్సివచ్చు, నూరు క్రొత్తదగుటచేతను, ఆత్మగౌరవము స్వాతంత్ర్యమెక్కువ పాలుండుటం జేసి సహజంబుగ యాచనా విము ఖుండగుటవలన నేమియుం దోచక గొడుగుపేట మల్లేశ్వరస్వామి యాల యముం జేరి కొంత విశ్రమించి సాయంకాలమగునప్పటికి నీశ్వరస్తుతి రూపంబులగు కొన్ని శ్లోకంబులఁ జదువుచుఁ గూరుచుండెనట. అప్పు డా దారినిఁ బోవుచుండిన ప్రభల అన్నప్పశాస్త్రిగారి వాగ్జాలమును విని యాశ్చర్యపడి యాలయములోనికిఁ బోయి మీరెవ్వరని ప్రశ్నిం పఁ నెవ్వరైన నేమి కార్యమనియెనట. ఈయన బలవంతపెట్టి యడుగ గాఁ దాను చెన్నపట్టణము బోవనిచ్చయుఁ దెచ్చిన సొమ్ము వ్యయమగు టచే నందున నీశ్వరసాన్నిధ్యముం జేరుటయుఁ దెల్పెను. అప్పుడా శాస్త్రిగారీయన కవిత్వధారకును స్వతంత్రబుద్ధికిని నాశ్చర్యపడి వాత్స ల్యము దోప గద్దించుచు నిచ్చటనో యొకపూటభోజనమునకై యెవరి నయిన యాశ్రయింపలేనివాఁడవు పట్టణముపోయి మునసఫీ సంపాదిం పగలవా లెమ్ము లెమ్మని యనుచు దనగృహంబునకుం దోడ్కొని పోయి భార్యనుఁ బిలిచి యీతనిఁ బుత్రవాత్సల్యముతోఁ జూడవల యునని చెప్పి యొప్పగించెనట. ఇచట కొంతకాలముండియు దరు వాత వారములజేసికొనియు నింగువ రామస్వామి శాస్త్రులవారియొ ద్ద గొన్ని మంత్రశాస్త్రగ్రంథములఁ జదువ మొదలుపెట్టి వీరందరి ప్రోద్బలముచే చెన్నపట్టణ ప్రయాణమునుండి విరమించెను. తరువా త తరుచుగా నీయన్నప్ప శాస్త్రిగారింటనే యుండ నాయన వివాహ

ముచేయవలెనని తలఁచెగాని సాగియుండలేదు. వత్తెం అద్వైతపర బ్రహ్మశాస్త్రిగారీయనవివాహము నిమిత్తమై నూరు రూప్యంబు లీయఁదలఁచి యుంచుక వాక్యార్థము సల్పుమనగా, నాసమయమున నీయన శాస్త్రిగారితో నొక యంశమున నేకీభవింపకతన సహజంబగు ధైర్యముతో నాయన వాదముదుర్బలమని సమర్థింప నాయన కోపగించి చేయఁదలఁచిన సహాయముం జేయ నొల్లకపోయె. అప్పుడీయన స్నేహితులు కొందఱు [illegible] శాస్త్రిగారితో నిట్టివిభేదంబు కార్యసాధకము కాకుండుటచే వారివాదము నెట్లో యంగీకరింపుమని చెప్పిరిగాని యామాటల కీయనఁ లక్ష్యపెట్టలేదు. తుదకెట్లో స్నేహితుల ప్రోద్బలంబున శాస్త్రిగారికి బుద్ధి తిరిగి వివాహార్థమై నూరురూప్యంబుల నిచ్చిరట. ఈధనముతో నీయన వివాహమునకై స్వదేశమునకేగెను. దారిలో నమలాపురమున గోడవర్తి నాగేశ్వరావధానులుగారీయన ప్రఖ్యాతినివిని కన్యనిచ్చెదనని చెప్పగాఁ దలిదండ్రుల యనుమతికై స్వస్థలమగు నడవపల్లికిం జనె. ఈకవి యిల్లుచేరిన వార్త గ్రామమున వినవచ్చినంతనే యాప్తులానందముం జెందిరి. గాని మఱికొందఱీతండింతలో నింతవాడయ్యెనా యని యసూయాపరులై యొకదినమున స్నానమునకుఁ బోవుచుండ నీయన కడ్డమువచ్చి నీవు కవిత్వము చెప్పుదువట యవధానము చేయుదువాయని ప్రశ్నించిరట. ఈయన వారి యాతురత కాశ్చర్యపడియు నట్లకానిం డని చెప్పి భోజనానంతరము కూర్చుందమనియెనట కాని వారు దాని కొల్లక నీవందుకు సమర్థుఁడవైతివేని యీనిలుచున్నట్లేచెప్పి కడలుమని చెప్పగా లేఖకులఁ బిలుపింపుమనయెను అప్పుడా యూరనున్న వారందఱినిఁ బిలువ నరువదేడుగురు ఘంటము లాకులతోవచ్చి యాసమీపముననున్న నడవపల్లి దేవాలయములో సమావేశమైరి. వెంటనే యొక్కొక పాదము చొప్పున చెప్పుట మొదలుపెట్టి సూర్యాస్తమయమగు నప్పటికి 107 పద్యములముగించెను. అచటనొకరు దీనికాశ్చర్యపడి యింకెను చెప్పదవాయని యడుగఁ "జెప్పెదను. ఊతకులోతే మిటియని" యన్నట్లచ్చటనుండినవారు చెప్పుచున్నారు. ఈశతావధా

నముఁజూచి యాశ్చర్యముఁ జెందినవారిలోఁ గొందఱుకలసి నలువది రూప్యంబుల నాయఁకొసఁగిరి. మఱియొక కొంతటి యీయన వివాహార్థమైయక్కఁగా నసనది రూప్యము లప్పిచ్చుటకు మాత్ర మొప్పుకొనెను వివాహమైన తోడనే యీయన దీనికై చేసిన ఋణము దీర్చుటకు గాను సంపాదనార్థమై గోలకొండ సంస్థానమునకు వెళ్లవలయునని తలంచి మరల బందరు చేరెను. ఇచటికి వచ్చినతోడనే పూర్వపరిచితులంగు నోబిల్ పాఠశాలయందు పండితులుగానున్న వసురత్తి ఉమామహేశ్వర శాస్త్రిగారు పాఠశాలాధ్యక్షులు మఱియొక పండితునికై వెదకుచుండిరి గాన నీయన గోలకొండ ప్రయాణమైనను మాని పాఠశాలయందుఁ బ్రవేశపెట్టు ప్రయత్నముం జేయవలయునని అన్నప్పశాస్త్రిగారితోఁ జెప్పిరి. వీరు నీయన స్వభావమును బాగుగ నెఱింగియుండిరి గాన నీకు రాజుల యాశ్రయము వదలి సేవ్యము నొకరిని యాచించి ధనము సంపాదించుటకు వలయుతంత్రజ్ఞానమును, తక్కువ గావున నట్టిపోకడల మానుమని చెప్పి బలవంతపెట్టి యానోబిల్ దొరవారితో నీయన విషయము చెప్పి నా పాఠశాలలో నెల రూప్యంబుల వేతనమిచ్చి క్రమముగా వృద్ధిఁ జేయుదుమని చెప్పి యాదొరవారీయనను జేకొనిరి. అది మొదలా పాఠశాలయందొక్క రీతిగా నలువది మూడేండ్లధికారుల మన్ననవడయుచు నాత్మగౌరవస్వాతంత్ర్యముల నిల్పికొనుచు తుదకా పాఠశాల కళాశాలగా మారుటయు నద్దానియందాంధ్రప్రధానోపాధ్యాయపదవినంది నలువది మూడేండ్లుపనిచేసి కాలక్రమమున వేతనము నలువదిరూప్యంబులుగాఁగ దమకాలమునంత నధ్యాపనమునందును గ్రంథరచనయందును బుచ్చుచు తమజీవితమును సుఖముగా వెళ్లించి. క్రీ. శ. 1900 సంవత్సరమునకు సరియైన శార్వరి సంవత్సర శ్రావణ బ॥ సప్తమియందు లోకాంతరగతులైరి. ఈపాఠశాలయందు వీరున్నంతకాలము దొరలందరును వీరినతిగౌరవముగనే జూచుచువచ్చిరి. మిషనరీలలో స్వమతస్థాపనోద్యోగమే గాని పరమతదూషణాచింతయంతగా లేని యాకాలముననే మతస్థులా మతధర్మములను పట్టు

సభతో ననుసరించుటయంత యనూహాజనకము న్యాయమైనదికాదు. కొన్ని వారలైనను పిరికిమాటలాడవలసినప్పుడు కొంచెమైనను కొంకియుండిరి మాట్లాడుదురు కొందఱిలవారి నైష్ఠికత్వము, వారిమతాచారాదు లవల మునకును గొంతెగోచిపములు జూపుచుండెదరు. ఈనాయుడుగారి యా వారి మోడ నతిగౌరవముఁ గలవారై యుండియు శిష్యులయందున్న వారి నైష్ఠికత్వమునకు నెట్టిలోపంబును రానీయక స్వవ్యాపారం ను బహుప్రియులై యుండెడివారు. నిప్పులదొరగారు కొన్నాళ్ళకు లఃగారుప్రశ్నప్తు డొకనాడాయన యొకశ్లోకమును రచించి యుపా ధ్యాయుల శిష్యుల చేతికిచ్చి దీనికర్థము కనుగొని రమ్మని నాను చంద్రకవి యొద్దకుఁ బంపిరట. దాని కాయన తెనుగునర్థముఁ జెప్పియుండగా నాదొరగారు తమకిష్టమానవపాత్రుఁడగు నరసింహశాస్త్రిని పిలిపించి యర్థముం జెప్పి యిట్లుచెప్పఁగూడదా యని పండితుఁ నడిగి రమ్మనెనట. కాని యాతనియట్లుంచబడ్డటి పొసగదని చెప్పఁజూచి నంగా నాదొరగారికి కొంచెము కోపమువచ్చి వాకుస్వాయముగా నటుల వలయునని వచ్చియడుగగా "తప్పుతప్పేగాని మీరువచ్చియడిగినంత మాత్రాన నదిసాధువగునా" యనిబదులుచెప్పెనట. అంతదొరగారు తాముచెప్పినయర్థమును తిరస్కరించి తమ్మునూడ ధిక్కరించెనని దుర భిప్రాయముపడి కళాశాలనుండి తొలఁగింపవలెనని ప్రయత్నింప నచ్చ టిస్నేహితులీయన పాండిత్యంబగాధంబనియు శాస్త్రమున నంతస్వా తంత్ర్యము గలిగియుండుటచే నంతనిరూఢిగా జెప్పెనుగాని మిమ్ముధిక్క రించుబుద్ధిలేదనియు నట్టిపండితుఁడు దొరకుట దుర్లభమనియుఁ జెప్ప నాదొరగారు శాంతిఁజెందిరఁట.

ఈయన యశోలుబ్ధుఁడును ధనకాంక్షియు గాకుండుటచే దన పాండిత్యమును జాటుకొనకుండిన నీయన శిష్యులను కళాశాలాధివాస్తవ్య పలకీయనయందలి గౌరవమువలన నీయనఖ్యాతి యచ్చటచ్చట కొంత వ్యాపించినది. పూర్వమునుండియు మనపండితులకు పరాభవేచ్ఛ మెండుగావున నొకప్పుడు ఏకసంతగ్రాహి విద్యానిత్యాది బిరుదాంకి తులు మనదేశమందు సుప్రసిద్ధులునగు మాడభూషి వేంకటాచార్యు

లవారు రామచంద్రకవిఁగూర్చి చాలవినియుండియు ననూయచేఁగాఁ బోలును. కాలేజీలోనప్పుడు విద్యార్థులైన వెచ్చా గోపాలకృష్ణశాస్త్రిగారు ధర్మపురి గార్లచేతికిఁగొన్ని సమస్యలను

శ్లో॥ చింతకాయకరేకాయ బీరకాయతమూరికే
ఉచ్చింతకాయవాక్యాయ సాధకాయతమూంజలిం॥

ఇట్టి శ్లోకములనిచ్చి రామచంద్రకవి నుద్దేశించి పండితుఁడైవడైఁ ననుండినసర్థము వ్రాయించుకొని తమ్ముని యీగాఁవానిఁ బూర్తిఁజేసి యర్థముల ననేకకృతులగుప్పి వ్రాసియిచ్చిరాతఁ తిరిగి

శ్లో॥ కమలసముయానకి పాద్యారాపాశయాన
స్వ భరణవశయానకి ప్రోష్ఠిశ్లోసంశయానకి
వరమధికశయానకి వృత్తపాశాశయానో
వృధిజలధిశయానకి పాతుపక్షిశయానకి॥

యనువారి పూర్వుల శ్లోకముగ

శ్లో॥ బర్హిర్యావిత్తనూకాట్కలయు పృథగణుంచాధ్వారైదైవమేతి
వీత్రితంకిదృక్సర్వణనవహాతిచహితకి కోద్రిబింబంచకిదృక్
కింసానుస్పృక్షపాసుంవదతేవాలిన మూకారయాన్యోన్యతింకిం
లాంతంకింవక్తిమాత్స్యంపదమనతుసతత్పాత్రిశ్నకావ్యాభిధోనంకి॥

అనుస్వాయంకృత శృంగారసుధార్ణవభాణస్థశ్లోకముని చ్చి వీనికర్థముని మ్మనియా విద్యార్థులచేతనే వంపఁగా వానికర్థము నీయలేరైరి. పాఠశాలయందు పనుమర్తి ఉమామహేశ్వరశాస్త్రి గారప్పుడుపండు నవీనములగు సమస్యలనిచ్చి ఈయన పూర్తిఁజేయమిగుల సంతసించుచు నెవరెట్టికఠిన శ్లోకములుగాని సమస్యలగాని తెచ్చినను పాత్రిశాస్త్ర నడుగుమని పంపుచుండెడివారట బ్రహ్మశ్రీశిష్టుకృష్ణమూర్తి గారికి పేరియందుఁగల యాదరమిదివఱకే పేర్కొనియున్నాము ఈయనకు నాయనయందుఁగల భక్తియుసీయన గ్రంథముల వ్యక్తమగుచున్నది. శృంగారసుధార్ణవమను భాణమున శిష్టుకృష్ణమూర్తి కవినిగూర్చిఁ యిట్లు చెప్పియున్నాఁడు.

శ్లో॥ యేనస్వైరమకారి సారశరణం వేదాన్తసం స్కృతైః
రూపాద్యాదాత్మసరస్వతీ స్వజనితా సంసిత్తాపం సాహితీ
సత్కావ్యాదికలా భవత్యప్రతిఘరిష్యం గేన గాంధర్వకా
మీమాంసా సరసాపదాభిస్పృశితా స్వ శ్రాంతమహాంతితః॥

శ్లో॥ తాదృక్కృష్ణకులప్రకాశనకరశ్రీసచ్చరిత్రోత్తమః
స్వచ్ఛందంవహు దేవపోషణము శ్యంచత్కలాహృతః
దృష్ట్వాత్వార్యబుధపరిభాష్యాఖిలసత్కావ్యదక్షః శ్రీకర
శ్రీకృష్ణస్సుమనశ్శిరోమణిరితా కామి పసూనుః పరః॥

శ్లో॥ యద్వాగ్గుంభా శుభంభరు జగకతి బ్రహ్మాక్షిసంసక్తజహో
త్పుష్పపత్త్యర్ధి దృశ్యత్కనకధరసచ్ఛృంగ భంగాధి స్ఫూర్తా
పోద్యజ్జంఝానభస్వద్ద్రుమగణగళనస్తంభ భీతుంభత్సగర్భాః
పాపిన్నాట్ ధారాధరాఘోద్భవదశీనవార్యత్యధిక్షేపదక్షాః॥

శ్లో॥ శరద్వ్యాకోచాంభోజః వనవిహారోన్మదసీత
చ్ఛదశ్రేణీకాహం కృతిస్ఫూర్తి కలాకల్పకలనాః
విరియాలకోల్లా సీస్వరతదధికక్షణకనః
కురంగాక్షీపాదాంగదమధురశింజాస్వచరాః॥

శ్లో॥ తదనుగ్రహ వారికాజ్ఞతాజనితాంచత్కవితావతారకః
కృతిగుంఫిత మాధురీభరో వరకొండిన్యకుభాస్వయోదయః॥

శ్రీ కృష్ణమూర్తిగారి శ్రీయుత కవిత్వము వినుటయన్న పరమసంతోషముగావున నీయన స్వస్థలమగు గోదావరిమండలమునకు సెలవులలోంబోయినప్పుడెల్లం దనశ్లోకముల వినిపించుచుండెడివారు. మఱియు కృష్ణమూర్తిగారీయనను పల్లెటూళ్లయందు జరుగుచుండెడి దొమ్మరాటలు కోడిపందెములు మొదలగు గ్రామవినోదములు జూచుటకుం దోడ్కొనిపోయి తిరిగివచ్చినపుడా యాటలను వర్ణింపుమని చెప్పి తామునుగొన్నిపద్యములం జెప్పుచుండెడివారు. ఇట్టి వినోదములం జూచుటవలన నీచజాతులువాడుచుండెడి కొన్ని పారిభాషికపదములు లబ్బవడునని చెప్పి యట్టివానిజూచుట యందుత్సాహము గల్గించెడివారట.

నోటికి పాఠశాలలోఁ బరీక్షించిరట మొదటినిత్యకృత్యానుష్ఠానము నధ్యాపనము కవితావ్యాసంగము గ్రంథపఠనము తప్పించి కొత్త పోకడలకు తావుండదు. ఈయన గ్రంథములు వ్రాయునప్పుడొక్కరీతిని వ్రాసికొని వెళ్ళుటయేగాని తిరిగి సరిచూచుకొనుటగాని వ్రాసికొట్టివేసి మరల వ్రాయుటగాని చేసియెఱుగరు. ఆకవితాప్రవాహ మొక్కటియే యప్రతిహతముగ ప్రసరించెడిది. ఈయన బహుచంద్రశాస్త్రి మునకల పరిచయమునను 12వ యేటనే యుపదేశము పొందుటయు, నీయన రచియించిన దేవీవిజయము, కుమారోదయము, లలితాఖండ మొదలగు నాటకములన్నీ ప్రకటితములు చున్నది.

ఈయన రచించినవిసుమారు నలుబది గ్రంథములవరకునుండును. గీర్వాణమునవ్రిసి గ్రంథములు సంస్కృతభావములతోడను రమణీయకల్పనలతోడను నూత్నమధురములు శైలిలో రచియించిన వారిమధ్య కాలములో నాంధ్రదేశమునఁ గానరారు. ఆంధ్రమున నీయనరచియించిన గ్రంథములు దేశమునందంతటను బ్రకటితములు గాకపోయినను ఆంధ్రసాహిత్యమున నూతనశాఖలకు దారిదీసిన వాడీయనయేయని చాటుచున్నవి ఆంధ్రకవులు నాటకాదిరూపక రచనకుందిగని కాలమున నీయన.

బహులగుణంబుల ననేకశేముషీవిశేషిత హృద్యపద్యావళి సంశోభిత పరజనస్తోత్రుండగు నతండొక్కనాఁడు నానావిధప్రబంధ ప్రకారంబులు గోష్ఠీవశంబునం దలపోయుచు దృశ్యశ్రవ్యాదిభామయంబులగు కావ్యంబుల, శ్రవ్యమాత్రంబుల మహాకవులచేఁ ద్రిలింగభాషయందు గ్రథితంబులుగఁ దృశ్యంబులగునవి తాదృశంబులు గామికిం జింతించి తద్గ్రథనవిషేధకారణంబు, గానక ... ... సంచితోత్సాహుండై సంస్కృతాంధ్ర మిశ్రంబుగాఁ బ్రాచీనానుశాసనోక్త లక్షణలక్షితంబగు నటుఁ సకలసదసదాధారమనీనాటియగు "మంజరీమధుకరీయం బను నాటికఁ" రచించియుండెను ఈనాటిక 1860 సం॥ ప్రాంతమున రచింపఁబడియుండెను అప్పటికి ఎలకూచి బాలసరస్వతిచే రచింపబడిన "రంగకౌముది" మొదలగు నాటకము

లను పేర్లను వినుటయేగాని గ్రంథము తెచ్చుటను గానవచ్చుటలేదు. ఈ మంజరీమధుకరీయు మందలికథయపూర్వము. స్వకపోలకల్పితము. పురాణాదులనుండి సంగ్రహించినది కాదు. ఇది ప్రస్తుత పురంగవ్యవస్థలనుబట్టి ప్రదర్శించుటకనుకూలము కాకున్నను ప్రాచీనసాంప్రదాయములననుసరించి స్వపాండిత్య ప్రకర్షయే ముఖ్యముగా కవులందఱు తలఁచుచుండెడి కాలమున వ్రాసినగ్రంథమగుటఁ బ్రదర్శనయోగ్యములగు నాధునికనాటకములకంటె కించిచ్ఛిన్నమైయుండినను ఆంధ్రవాఙ్మయమున నాటకశాఖకు మూలమగు గ్రంథములలో నొక్కటియైయుండుననుటకు సంశయముండదు. ఇంతేగాక శాకుంతలము, వేణీసంహారము, ముద్రారాక్షసము మొదలగు నాటకముల నింతకు పూర్వమే యాంధ్రీకరించి యీ యుద్యమమునకు దారితీసిన వారైరి. మఱియు నాంధ్రసారస్వతమున ప్రప్రథమమున గద్యరచనకుం గడఁగినవారిలో నీయనయు నొకఁడని చెప్పనగును. నయనప్రదీపమను విగ్రహము మొదలగునవి యొక్కొకచో దీర్ఘసమాసజటిలంబులై యుండినను, రథాంగదూతము, పరశురామవిజయము మిగులసులభశైలిని వ్రాయఁబడుటఁ జూడ నప్పటికే గద్యశైలి యందలిరుచి (taste) మారుచుండెననియు నామార్పునకనుగుణ్యముగనే యీయన ప్రయత్నములుసల్పుచుండుటవలన నూతనయుగావిర్భావమీయనకప్పుడే కొంతసోకెననియునట్టి నూతనయుగచిహ్నములే యీయనకవితయందుపొడసూపెననియు మనమూహింపవచ్చును. గీర్వాణమున వీరురచించినగ్రంథములలో

(1) కుమారోదయమను చంపూకావ్యమిరువదియేదుల్లాసములుగలిగిన యొకయుద్గ్రంథము
(2) శృంగారసుధార్ణవమను భాణము
(3) రామచంద్రవిజయమను వ్యాయోగము
(4) ధీసాధము. ఇదివ్యాకరణము నూతనముగ నభ్యసించువారి కనుకూలముగ సులభరీతిని వ్రాయఁబడినది.
(5) శృంగారమంజరి
(6) కమనానందమనుభాణము
(7) పుమర్థసేవధి కావ్యము

(8) దేవీవిజయమనుచంపువు.

(9) మృత్యుంజయవిజయమను.
కావ్యము

(10) ఉత్తరరామాయణము. (ము

(11) త్రిపురాసురవిజయమనుడిమ

(12) రాజవంశము

(13) మంజరీసౌరభము

(14) భాస్కరరాయప్రణీత
దేవీసహస్రనామము లకు భా
ష్యార్థ సంగ్రహము

(15) దేవీ స్తవము

(16) శ్రీకృష్ణోదయకావ్యం

(17) కందర్పదర్పం

(18) వైరాగ్యవర్ధని

(19) ఉపమావళి

(20) కాళిదాసకృత మేఘసందే
శోత్తర కథాభాగరూపము
"ఘనవృత్తము"

(21) కాళిదాసవిరచిత కవికంఠ
పాశాఖ్య ప్రబంధమునకు
వ్యాఖ్య

(22) అమృతానంద యోగవిరచి
త సర్వాలంకార సంగ్రహ
మునకు వ్యాఖ్య

ఆంధ్రీకృత గ్రంథములు.

(23) భాస్కరకవి ప్రణీత మగు
ఉన్మత్తరాఘవము

(24) ముద్రారాక్షసము

(25) శాకుంతలము

(26) వేణీసంహారము

(27) ఉత్తరరామచరితము

(28) రథాంగదూతము

(29) విష్ణుశర్మ విరచితవిగ్రహము
నయప్రదీపమను పేరుగలది.

ఆంధ్రమున స్వయముగా రచించిన గ్రంథములు.

(30) మంజరీమధుకరీయ మను
నాటకముకథ స్వకపోలక
ల్పితము

(31) పరశురామ విజయము గ
ద్యకావ్యము.

ఘ న వృ త్త ము.

"తత్సందేశం జలధరవరో దివ్యవాచాచచక్షే" శ్రుత్వావార్తాం జలదకథితాం తాంధనేశోపిసద్యః" అనెడిరెండ శ్లోకములతో మేఘసందేశమున సంక్షేపింపఁ బడినమేఘునియలకాగమనము (సందేశనివేద

నము, యక్షాంగనాస్థితి తచ్ఛుభవార్తాహరణము శాపాంతమున యక్షయక్షాంగనా సంగమము నీ మొదలగు) నంశములీ గ్రంథమున విపులీకృతములు. యక్షసందేశము వినినతరువాత మేఘుని వృత్తాంతమును గుఱించి దెల్పుటను గావున "ఘనవృత్తం" బయ్యె. సందేశమాత్రమును దెల్పునది గావున నది మేఘసందేశమని పేరువడసె. మహాకవి కాళిదాసీ మేఘసందేశమున, సీతను గుఱించిన రాముని హనుమత్సందేశమును మనసులో నుంచుకొని రచియించినట్లీయనయు నద్దాని ననుసరించి వ్రాసినట్లే.

"గంభీరేణ స్తనితవచసాభవ్యపాత్రం వధూటీ భావత్కేతిస్ఫుటమకథ యద్రామమే వాంజనేయః" యనుదానివలనఁ దెలియుచున్నది ప్రథమసర్గయందు కాళిదాసు "మార్గం తావచ్ఛృణు కథయతః" యనియలకాపట్టణమునకుం బోవుమార్గమును చెప్పుమిషచేఁ దనవర్ణనా కౌశలముం జూపె. రెండవసర్గయందలకాపట్టణ రామణీయకమును, యక్షాంగనావిరహావస్థయు సందేశమునుఁ జెప్పి రెండుశ్లోకములతో హఠాత్తుగా ముగించెను. ఈ మేఘసందేశపాఠకులు కథచివరంట వినఁగుతూహలులగుటచే నంతవఱకు నంతరమ్యమై వారినానంద మగ్నుల జేసినగ్రంథమును రెండుశ్లోకములతో విధిలేక ముగియవలసి వచ్చెఁగదా యని చింతిల్లుదురుగాని సంతృప్తహృదయులై యట్లుచేయరు ఈ ఘనవృత్తమట్టియసంపూర్తికథను పూర్తిచేసి యక్షయక్షాంగనాసమాగమప్రకారముం దెల్పి వారి యుత్కంఠను శమింపఁజేయును.

మేఘుఁడు యక్షుని సందేశమును విని వానిచే వీడుకొలుపఁబడినవాఁడై తనకర్తవ్యముం గూర్చి విచారించుకొనెను. యక్షుఁడే చెప్పినట్లు మేఘుఁడు భువనవిదితంబగు పుష్కలావర్తక వంశమున నుద్భవించినవాఁడగుట సద్గుణసంపన్నుండును దారస్వభావముఁ గలవాఁడుగావున నీయక్షుని దైన్యావస్థఁ జూచి మిగుల జాలిఁ జెందినవాఁడై "లోకే దీనావనమనుపమం పుణ్యమాదత్తపేవం సంతః ప్రోచుః" అనుమాటఁ దలఁచికొని పరోపకారపారీణులగు దధీచ్యాదుల కీర్తిని స్మరించి తన జీమూతనామమును సార్థకముఁ జేసికొన నెంచినవాఁడై "శోవానస్యాత్ప్రణయి

వశతో యాచనూనే వయస్యే! శక్యం కార్యంస్వగతివశతస్సాధితుం స్వప్రయత్నైః" యని వానియందు స్నేహభావమునూని వానికిం దోడ్పడ నెంచినవాఁడై బయలుదేరెను. దారిలో శుభ శకునములఁజూచి సంతోషించినవాఁడై యక్షుఁడుచెప్పినమార్గముంబట్టిపోయియలకాపట్టణముఁజేరి"ప్రజ్ఞానాళీ విలసనపరిజ్ఞాత తద్గేహభాగః"అయా గుర్తులచే యక్షగృహముం దెలిసికొని దేవీపూజానంతరము తద్దైకధ్యానయై పరుండియున్న యక్షాంగన నొక జాలమార్గమునుండిచూచి యశోకవృక్షోపరిభాగమునుండి పవనతనయుఁడు శ్రీరామస్మరణైక చిత్తయగు సీతాదేవికి రాముని యుదంతముఁ దెల్పిన రీతిగనే యీమేఘుఁడు నా యక్షస్త్రీకి శుభవర్తమానము దెలియఁజేసె. యక్షాంగనయుఁ బ్రియునివర్తమాన మెట్లువినవచ్చెనని సంతోషాశ్చర్యములు మువ్విరిగొన, కలయేమోయని శంకించియు, కామరూపుఁడగుటచే నొక సుందరాకారముధరించి యెదుట నిలిచియున్న మేఘునిఁజూచి తాను పూజించు దేవత యనుగ్రహమని తలఁచి వానినొక యర్ఘాసనముననం గూర్చుండ నియమించి మేఘుని పుట్టు పూర్వోత్తరములును యక్షునికిని వానికిని గలిగిన స్నేహసౌకారమును యక్షుని ప్రస్తుతస్థితియుం దెలిసికొనఁగోరెను. మేఘుఁడాయక్షుని యన్నాదచర్యలం గొన్ని చెప్పి వాని తపోక్రమమును, నింద్రియనిగ్రహమును, ఏకపత్నీవ్రతము మొదలగు సద్గుణములఁ బ్రకటించు నొకసందర్భమునఁ దెలియఁజెప్పెను. యక్షుఁడు తన ప్రమత్తతవలన నిట్టి వియోగము సంభవించెఁగదాయని పశ్చాత్తప్త హృదయుఁడై రామగిర్యాశ్రమముఁ జేరి తపస్సొనర్చుచుండ దేవేంద్రుఁడీ ఘోరతపస్సునకు వెఱచి సురూపయను నొక వేశ్యాంగన నీతని తపోభంగమునకై పంపఁగా నది వానిని లోబఱచుకొనుట కనేకయుక్తులువన్న, నాతఁడు వీనిని గ్రహించి దీనియనునయవాక్యంబుల "లోకేనానా కృతపరిష్వం గసందూషితానాం సంగంసంతః ఖలుసముగదం స్తంరసాభాసమూలం" ఇత్యాదినీతి వాక్యంబులచే ప్రత్యాఖ్యానంబు నేయుటేగాక దాని యత్నకృతములును వ్యాజసహితములునగు విలాసములెన్నియైన ధర్మపత్నియగు తన

యంగన విలాసముల కెంతయుఁ బోలనేరవనియుఁ జెప్పి.

“ స్వర్గంగాయాః పయసివిహరః ప్రజహంసస్యకల్యా సీత్వాం యాహి ద్రుతతరమితో యాహి కుంజాంతరం తత్ ” (ఘన 1. 74) ఇట్లచ్చటనుండి తొలఁగిపొమ్మని చెప్పిన నదియు వంచితయై సిగ్గుఁజెంది తొలఁగిపోయెనసియు, నచ్చటి మునులందఱు వీని యింద్రియనిగ్రహమున కాశ్చర్యము నొందిరని చెప్ప నాయక్షస్త్రీయుఁ దనభర్తయొక్క ఏకపత్నీవ్రతమునకు నింద్రియనిగ్రహమునకు నాశ్చర్యము జెంది యపరిమితానందనిర్భరయై స్మృతిఁదప్పిన దానివలెనుండె. ఇది ప్రథమసర్గయందలి కథ.

ఇట్లీ ప్రథమసర్గయందు మేఘుని యాభిజాత్యమునకుం దగిన సద్గుణంబులును, యక్షుని ధైర్యస్థైర్యగాంభీర్యాదులు నేకపత్నీవ్రతము నింద్రియ నిగ్రహాదిప్రభావంబులును వర్ణింపఁబడియె. యక్షుని స్వభావస్ఫుటీకరణమే, సురూపాప్రవేశమునకును దత్కృతశోధనకు నిచ్చట ప్రసక్తిఁగల్పించినది. వీరిద్దఱి సంవాద మతిరమణీయము. ఇంతవఱకు వియోగావస్థయందు యక్షునిచర్యయు వానిస్వభావమును మనకుఁ దెల్లంబయ్యె. ఇఁకయక్షాంగ నాస్థితినిఁగూర్చి యక్షుఁడు మేఘునందేశమున నూహించిచెప్పిన దానికంటె మనకెక్కువ తెలియదు. కావున నింటియొద్దనీమె విరహావస్థనెట్లు గడపుచుండెనో తెలియఁగోరుట సహజంబని మనవలెనే మేఘుఁడును గుతూహలముగలవానివలెఁ గన్పట్టుచున్నాఁడు. ఈయక్షాంగనాచరితముం దెల్పుటలో నామె చెలికత్తెకన్న యుక్తంబగు పాత్రంబు గన్పట్టదు. మఱియు నెవరిసంగతివారు చెప్పికొనుటయు సమంజసంబుగాదు. కావుననీమెచెలికత్తెచే నీమెవిరహాకాలావస్థలీకవి జెప్పించుచున్నాఁడు.

అట్లానందపరవశయై స్మృతిలేకయున్న యా యక్షాంగనకు శైత్యోపచారంబులు సల్పుచుజెంతనున్న చెలికత్తె మేఘునితో భర్తృవియోగానంతరము తనచెలి వృత్తాంతముం జెప్పెదవినుమనియె. కావ వార్తవినినంతనే యక్షుఁడు గృహాగమనము విషాదకారణమని తలఁచి యొటకేనింజనె. ఇంట నావార్త తెలియఁగనే హాహారావము నెలంగ నా

యక్షస్త్రీయు మూర్ఛిల్లె. అంత దుష్టశిక్షకుఁడును యాశ్రితజనవత్సలుండు
నగు యాకుబేరుని పంపున నాతని భార్యయే తెంచి విరహతాపముచేఁ గుం
దుచున్న ఈయక్షాంగననోదార్చి "కేవానస్యాఽపిపరిభవపదం కర్మాణా
ప్యార్జితేన" అని చేసికొనినకర్మ యనుభవింపక చెల్లదనియు, లోకోద్ధార
కులగు మహాపురుషులు నవతారపురుషులుగూఁడ గర్మబద్ధులగుచుండ
మనబోటివారి లెక్కయేమి యని చెప్పి, తనభర్తనలనఁ దానుపదేశముఁ
బొందిన యంబికామంత్ర ముపదేశించి, తన్మంత్రపురశ్చరణవలన నీవి
యోగ దుఃఖముఁబోనడచి ప్రస్తుతము మనశ్శాంతిగలుగుటేగాక, జన్మ
సాఫల్యంబునగుననియుఁ జెప్పి తనయింటికింజనె. పిదపనాయక్షి యునతి
నిష్ఠాగరిష్ఠయై "త్యక్తలోకప్రచార" యైనపరాశక్తిని ధ్యానించుచుం
డఁ గొన్ని దినంబులకాశక్తి యామె పూజకుమెచ్చి సాక్షాత్కరించి
యామెకు శుభంబొనగూడుననియు దన ప్రియభక్తుండగు కుబేరుని
శాపంబు మరల్ప దానుసమర్థగాననియు జెప్పి వీరివియోగంబునకుఁ
నీయక్షుఁడు పూర్వజన్మమునఁ దనకూతురల్లురు కామవశులగుటఁ దెలి
సియుఁ వారిసంగమము సమకూర్చుకుంటయుఁ నీయక్షాంగన తనసఖుల
గు దంపతు లనంగక్రీడాపరులగుట నెఱింగియుఁ సఖియగులతను వద
లిపోవుదురో లేకతమయిచ్చను గప్పిపుచ్చితన సాన్నిధ్యమునే గోరి
యుందురో పరీక్షింపవలయునను బుద్ధిచే వారిస్వేచ్ఛావిహారమున
కవకాశమియ్యకుంటయు కారణంబులగుట సంభవించెననియు, గావున
"విహితంకర్మభోక్తవ్యమేవ" యని చెప్పి శీఘ్రంబుగనే శుభంబయ్యెడు
నని యాశీర్వదించి యంతర్ధానంబయ్యె. అప్పటినుండియు నీయక్షాం
గన యాపరదేవతోపాసనయందును. దత్కథాశ్రవణ మందునే కా
లంబు పుచ్చుచు తనభర్తయొక్క రాకకై యెదురు చూచుచుండెనని
యాచెలికత్తియ చెప్పునంతలో ధ్యానాధీనయగు నాయక్షస్త్రీస్మృతి
జెంది చెంతనున్న మేఘునితోఁ దనభర్తవిషయమైన కొన్నిరహస్య
వృత్తాంతముల జెప్పి తనకట్టి యిష్టములంగూర్చు నాతఁడు తన్నెడబాసి
యుంటకు మరలఁజింతిలి స్వప్రణామాళి పూర్వకముగాఁ దనమాటల
తనితో జెప్పి యాతని బ్రశంసించి నీవుకూడ వర్షకాలముంగూడి యిష్టం

బుల బడయుమని మేఘునికనేకములగు రత్నాదులు కానుకలిచ్చియంపెను. మేఘుఁడును తిరిగి చిత్రకూటమునకుఁబోయి మిగులఁ గృశించియున్న యక్షునిఁజూచి స్తనిత వచనములచే "భవ్యపాత్రం వఘాటీభావత్కేతి స్ఫుటమకథయ ద్రామమే వాంజనేయః" నీప్రియురాలు జీవించియున్న దనియు శుభములఁ బడయఁగలదనియుఁజెప్పి తనదారినిఁ బోయెను. వర్షకాలానంతరము శరదృతుప్రాగా "ఉన్నిద్రో భూత్సపది కమలాకాముకశ్శేషతల్పాత్" ఉత్థానైకాదశి దినమున విష్ణుమూర్తి శేషతల్పమున మేల్కాంచిన తోడనే యక్షుఁడును శాపాంతమున సంపూర్ణశోభగలవాఁడై యింటికింజనె. అచట దేవీపూజకై పెద్దల రావించి తదారాధనమునకై సిద్ధముగనున్న వానిభార్య వీనిని తగునట్లు మాల్యాంబరాదులచేఁ బూజించి రత్నఖచితమగు తులసి మంటపమున నాపరాశక్తినిఁ బూజించి పెద్దలకర్హసత్కారముసల్పి భర్తతోఁగూడ సరససల్లాపంబులు సల్పుచుండె. మఱునాడు కుబేరుఁడు శాపాన్ముక్తుఁడగు యక్షునిఁ జూడవచ్చి వాని యింద్రియ నిగ్రహమునకు మిగుల నాశ్చర్యపడి వానిభార్య పరశివాయత్తైకచిత్త యగుటఁ బ్రశంసింప నీయక్షుఁడు నతివినయంబుదోప మఱల నాకుజేయని సేవ గోరుటయు, నాతఁడిక సేవావృత్తినుండి ముక్తుఁడవైతివి. యనియుదనయగారమునుండి ధనముఁ దీసికొనిధర్మార్థకామముల ననుభవింపుమని చెప్పి యనుగ్రహించె. పిదపనీదంపతులు నప్రమత్తులై నిత్యకర్మలఁ దీర్చుచు త్రివర్గమందున మరుచిగలవారై పరదేవతోపాసనయందే తమకాలముంబుచ్చిరి.

ఈగ్రంథమునఁ బ్రతిపాదితంబులగు ముఖ్యాంశములు.

ప్రతి మనుజుఁడును పూర్వజన్మమున తాఁజేసినకర్మకు బద్ధుఁడనియు నట్టికర్మకు మఱియొకరు కారకులుగాని పరిహారకులుగాని కాలేరనియు, అట్టికర్మ యనుభవమునఁ గాని వేఱొకవిధమున నశింపదనియు, ప్రతివాఁడు నాకర్మానుగుణ్యమగుజన్మమెత్తియుండఁ దత్కర్మ పరిణామమున కెట్లో ప్రేరకులగువారు "మయైవైతేనిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవసవ్యసాచిన్" అని శ్రీకృష్ణమూర్తి యర్జు

మనకుపదేశించినట్లు నిమిత్తమాత్రులేయై యుందుము గాని నిజమైన కారణము పూర్వకర్మయే గావున నీకముందైన నీ జన్మయందు తానే కార్యకరణమునకై నియోగింపఁబడియెనో యాయాకార్యముల శక్తివంచనలేకుండగను ఫలాపేక్షలేకుండఁగనే నిర్వర్తింపవలెననియు, మఱియు, దేవయోని విశేషులగు యక్షాదులకు సయితము మనుష్యమాత్రులకువలెనే కొన్నిసమయములఁ బ్రమాదాలస్యాదులును గలవనియు, నవిచ్ఛిన్నంబులగు సర్గప్రళయంబుల కాకరంబగు నీ ప్రకృతియందొక యున్నతోద్యోగపదవి నంది తద్గతసుఖదుఃఖాదుల ననుభవించుచుండు వారేగాని కర్మాతీతులై త్రిగుణబంధములఁ బోనడచినవారు కారనియు, నట్టివారైన జన్మరాహిత్యమును బొందవలెనన్న.

శ్లో॥ “కర్మణ్యేవాధికారస్తే మాఫలేషుకదాచన
మాకర్మఫలహేతుర్భూః మాతేసంగోఽస్త్వకర్మణి॥
శ్లో॥ దూరేణహ్యవరంకర్మ బుద్ధియోగాద్ధనంజయ
బుద్ధౌశరణమన్విచ్ఛకృపణాః ఫలహేతవః॥
శ్లో॥ కర్మజంబుద్ధియుక్తాహిఫలంత్యక్త్వామనీషిణః
జన్మబంధవినిర్ముక్తాః పదంగచ్ఛంత్యనామయం॥

భగవద్గీత 2. 5

అను శ్రీకృష్ణోపదేశానుసరణముగ ననంగశస్త్రముం బూని కర్మబంధముల ఛేదించుచు, బుద్ధియోగముతో ఫలాపేక్షయించుకైనలేకయే యీశ్వరచోదితములగు కర్మలశక్తి వంచనలేక యాచరించుచు పటిష్ఠంబగు నింద్రియనిగ్రహము నలవరచికొనుట ముఖ్యకర్తవ్యమనియు నట్టిసమాధిని సమకూర్చుకొనుటకై బ్రహ్మాదులకుఁగూడ మూలకారణమైనట్టియు.

శ్లో॥ యచ్ఛ్రీనానోతదుభయవపుర్నాన్యనిర్వాచ్యరూపా
బ్రహ్మాదీనామపిభజనవీలోకరక్షాప్రసంగాత్
నానారూపావిరచితకృతిః పూజితాచక్రిముఖ్యై
ర్విష్ణై ర్గుహ్యేమహసికుసుమే సారభక్తైరివాస్తే॥ ఘన 2-౮.

యుక్తిపరాశక్తి నుపాసించి కర్మబంధముల నతిక్రమించినగాని మోక్షము చేకూరదనియు నీ మొదలగు ముఖ్యాంశము లీగ్రంథమున ప్రతిపాదింపబడియున్నవి. మఱియు మహాకవులవలన ప్రతిపాదింపబడి నట్టియు పరార్థసాధకంబులగు విచిత్రయంత్రములయొక్క ప్రాశస్త్యం బును యజ్ఞాంగనాపతిభక్తియు తేజోవిభవము నాక స్వభావములు నీ మొదలగు విశేషాంశములు లింకను పనయుక్తవిషయములు కల్పితములుగ పాఠకులే గ్రహింతురుగాక.

ఇట్లు,

కొరాడ రామకృష్ణయ్య బి. ఏ.

ఉపోద్ఘాతములోని ఎర్రాటా

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
5	17	వాక్యార్థ్యం	వాక్యార్థం
,,	23	రమణీ	రామణీ
8	16	కావికో	కాలికో
,,	20	హాస్య ప్త	హాస ప్త
10	15	మేధావిషంబు	మేధావిశేషంబు
11	13	శ్రీస్టశి-బ్ది	శ్రీశిష్ట-భ్షి
,,	16	వృద్ధదు	వృద్ధుడు"
12	21	యాత్ర	నాత్ర
13	7	కొంటు	కొందటు
16	9	సమయానకి	సమశయానకి
17	9	రుజగ	ర్భుజగ
19	13	నయనప్రి	నచుప్రి

శ్రీరస్తు.

శ్రీశారదాయైనమః.

ప్రబంధాదిపద్యక్రియా.

శ్లో॥ శ్రీర్దద్యాదనవద్యగద్యవిలసత్పద్యావళీసంఘన
ప్రాగల్భ్యం సరసీజగర్భవనితా సర్వామరైః పూజితా।
మాతుర్గర్భవినిర్గతార్భకగణ స్యాకృష్టభేదాత్పరం
నానావాక్యవిశారదత్వమచిరా ద్యాయచ్ఛతీతాదరా॥

అర్థము. మాతుర్గ...గణస్య, మాతుః=తల్లియొక్క, గర్భ=గర్భమునుండి, వినిర్గత=బయలువెడలిన, అర్భకగణస్య=సంతాన సమూహమునకు, ఆకృష్టభేదాత్=అధికారభేదమువలన, (అనగ వానివాని సంస్కారమునుబట్టి) ఇతాదరా=పొందబడిన యాదరముకలదగుచు, యా=ఏసరస్వతి, పరం=అధికమైన, నానావాక్యవిశారదత్వం=వివిధకావ్యరచనానైపుణ్యమును, అచిరాత్=శీఘ్రముగా, యచ్ఛతి=ఇచ్చుచున్నదో, సా=అట్టియు, సరసీజగర్భవనితా, సరసీజగర్భ=బ్రహ్మకు, వనితా=భార్యయైనట్టియు, సర్వామరైః=సమస్తదేవతలచేతను, పూజితా=పూజింపఁబడినట్టియు, శ్రీః=సరస్వతీదేవి, అనవద్య...గల్భ్యం, అనవద్య=దోషరహితములైన, గద్య=వచనములచేతను, విలసత్=ప్రకాశించుచున్న, పద్య=పద్యములయొక్క, ఆవళీ=వరుసయొక్క, సంఘన=కూర్పుయొక్క, ప్రాగల్భ్యం=ప్రౌఢిమను, దద్యాత్=ఇచ్చుఁగాక.

తాత్పర్యము. ఈలోకమున జన్మగాంచిన మనుజులలో వానివాని పురాకృతసంస్కారమునుబట్టి సహజముగనేలభించెడి యాయాసత్కవితాసంపదనాదరముచే నొసంగెడి లోకపూజితయగు నాసరస్వతీదేవి దోషరహితములైన సరసంపుమాటల ముద్దులగుల్కు పద్యముల నల్లెడి సామర్థ్యంబొసగూర్పుఁగాత.

శ్లో॥ శ్రీకాళిదాస కవిరాజవిక్లృప్తమేఘ
సందేశకావ్య పరిపూరణలాలసామె।

సర్వేప్సితప్రణయనక్షమకల్పవల్ల్యాః ।
స్సూనైస్స్వయత్నరచితైరుపశోభనంనో ॥

అ. శ్రీకా...లాలసా, శ్రీ=శోభతోఁగూడిన, కాళిదాసకవిరాజ=కవిశ్రేష్ఠుఁడగు కాళిదాసునిచే, విక్లృప్త=రచియింపఁబడిన, మేఘసందేశకావ్య=మేఘసందేశమనెడి కావ్యముయొక్క, పరిపూరణ—పూర్తి చేయుటయందు, లాలసా=కోరిక, మే=నాకు, భవతి=అగుచున్నది. సర్వేప్సి...వల్ల్యాః, సర్వ=అందఱి యొక్క, ఈప్సిత=కోరికలను, ప్రణయన=ఇచ్చుటయందు, క్షమ=సమర్థమైన, కల్పవల్ల్యాః=కల్పవృక్షమునకు. స్వయత్నరచితైః=తనప్రయత్నముచే సంపాదింపఁబడినసూనైః=పుష్పములచేత ఉపశోభనం=అలంకారము, నో=కాదా ఏమి?

తా. కవికులపారిజాతంబనఁ బరగు కాళిదాసునిచే నించుక క్లృప్తముగా రచియింపఁబడిన మేఘసందేశమం దసంపూర్తిగాఁ జెప్పఁబడిన (యక్షునిసందేశానంతరము, యక్షయక్షాంగనా సంగమరూపమగు) కథాభాగమును, విపుల మొనర్చి పూరింప నామనమువ్విళ్లూరుచున్నయది. సమస్తకోరికలనిచ్చు కల్ప వృక్షము నెవరైన నల్పమగు స్వసామర్థ్యముచే సంపాదింపఁబడిన పూవులచేఁ బూజింపనదియు నద్దానికొక చిన్నయలంకారమైనఁ గాదా.

శ్లో॥ జానన్నపీదమనిశం మనసోఽవశత్వా
త్తత్పూరణేపరినివర్తయితుంనదక్షః ।
కావ్యంకరోమిఘన వృత్తపదంమహాంతో
మృష్యంతుసాదర ధియాదయయావిలోక్య ॥

అ. ఇదం=ఈవిషయమును (అనగ, నొక చిన్న యలంకారమేగాని, యొక ఘనకార్యముగాదని) జానన్నపి=తెలిసినవాఁడనైనప్పటికి, అనిశం=మిక్కిలి, మనసః=మనస్సుయొక్క, అవశత్వాత్=స్వాధీనములేకుండుటవలన, తత్పూరణే=అద్దానినిపరిపూర్తి నొందించుటనుండి, పరినివర్తయితుం=మరల్చుటకు, నదక్షః=సమర్థుఁడనుకాకపోతిని, ఘనవృత్తపదం=“ఘనవృత్త” మను పేరుగల, కావ్యం=కావ్యమును, కరోమి=చేయుచున్నాను. మహాంతః=గొప్పవారు, సాదరధియా=ఆదరముతోఁగూడిన బుద్ధిచేతను, దయయా=దయతోడను,

విలోక్య=చూచి, యీగ్రంథమును పరిశీలించియనుట. మృష్యంతు=సహింతురుగాక.

తా. అట్టికల్పవృక్షమునకీ నేఁబూనినస్వల్పంబగు పరిపూర్ణార్ఘ్యమను. మిక్కిలి శోభావహంబగు నలంకరణంబుగా నేనెంచని తెలిసియు, నామనమునకార్థ్యంబునకై పలుమారు బురికొల్పుచుండుటచే నేనట్టి వివశుండ నైతి. కావున ఘనవృత్తమను పేర నీకావ్యమును జేయుచున్నాను. పణ్డితులు దయయుంచి యాదరబుద్ధితో దీనిని గ్రహింతురు గాక.

శ్రీగణేశాయనమః

ఘనవృత్తం.

ప్రథమస్సర్గః

శ్లో॥ ఇత్యుక్తో సౌ సపదిజలదస్తేన దీనాత్మనాలం
శ్రుత్వాకామం సరసహృదయప్రాగ్రిరేత్వాత్ప్రహృష్టః
లోకేదీనావనమనుపమం పుణ్యమాసత్త్యపేవం
సంతః ప్రాహుస్తదిహహిమయాతోషణీయస్సఖామే॥

చ॥ పలుకఁగ యక్షుఁడా సరసవాక్యుల న్గ్రగుఁడౌట మేఘుఁడిం
పులు దలఁకొత్త దీనజనపోషణ పుణ్యముఁదెచ్చునంచు పె
ద్దలు వచియింతురే విరహతాపవదీతునిపార్త్తఖార్త్యకున్
దెలిపెద నాదుమిత్రునకిదే మనిసంతసమొక్కుఁ జేఁకొనెన్॥ ౧.

అర్థము. సపది = అప్పుడు, దీనాత్మనా = చిన్నబోయినమనస్సుగల, తేన = ఆయక్షునిచేత, ఇతి అలం = కాళిదాసమేఘసందేశమందు చెప్పఁబడిన ప్రకారము, ఉక్తః = చెప్పఁబడిన, అసౌ జలదః = ఈమేఘుఁడు, కామం = తృప్తిగా, శ్రుత్వా = విని, సరసహృదయః ప్రాగ్రిరేత్వాత్, సరసహృదయః = కరుణారసముతోఁగూడిన మనస్సుగలవాఁడయ్యును, ప్రాగ్రిరేత్వాత్ = ముఖ్యచేటువలన, (తొలకరిమబ్బునీటితో నూడిన తోషలిఖాగము గలిగియుండుటచే సార్థకమనుచున్నది), ప్రహృష్టః = దంపతులమైత్రికి సంతోషించినవాఁడై, లోకే = జగమందు, దీనావనం = దీనులరక్షించుట, అనుపమంపుణ్యం = సాటి

లేని పుణ్యమును, ఆపత్తే = చేయుచున్నది, ఏవం = ఇట్లు. సంతః = సత్పురుషులు, ప్రాహుః = చెప్పిరి, తత్ = ఆహేతువుచేత, ఇహ = ఇప్పుడు, మేసఖా = నాస్నేహితుడైన యక్షుడు, మయా = నాచేత, తోషణీయోహి = సంతోషపెట్టఁదగినవాడుగదా!

తాత్పర్యము. శ్రీమహాకవి కాళిదాసునిచే రచియింపబడిన మేఘసందేశమందు వియోగతాపముచే దీనుడైన యక్షునిచేఁ జెప్పబడిన తాఁబోవవలసిన మార్గములఁ గాదె, మేఘుడు «ధర్మత్వత్ప్రియమవిఘ్నతే» యని తన్నాదరించుకొనుటచేతను «బ్రూహి ప్రావృషం, శివసహాయతో ద్రాయమనే ర్యాగ్ర్యమస్తః» అనుటమొదలగు నాయక్షుని సందేశపూర్వకమైన ప్రార్థనమువిని సరసులలో శ్రేష్ఠుడగుటచే, వానియనురాగమునకు మిగుల సంతసించి యిట్లుతనలో తాననుకొనెను. లోకములో పరులకుపకారము మిగుల పుణ్యమని పెద్దలు చెప్పుదురు గాన నిప్పుడు నేనొనర్చి నాస్నేహితుడగు యక్షుని సంతోషపెట్టెదను.

«సలిలస్యాపయః ప్రాణిత్వాత్» ఇచ్చట సరసశబ్దమువలన మేఘుడు స్వాభావికముగ జలముతోనేగాక «మయ్యప్యాస్త్రోక్తబుద్ధ్యా» ఇత్యాది యక్ష ప్రార్థనల సంగ్రహించువాడుగ నన్పుటచే కరుణారస పూరితుడనియు గూడ స్ఫురించుచున్నది. దీనాత్మనా యనువిశేషణము మేఘసందేశమున «సంతప్తానాంత్వమసిశరణం» మనియు «క్రోధవిశ్లేషితస్య» «కనకవలయభ్రంశరిక్తప్రకోష్ఠః» అనియు వర్ణింపఁబడినట్టి వియోగముచే కృశించి దైన్యమునొందిన యక్షుని స్వరూపమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది.

శ్లో॥ సామాన్యార్థీ హితవితరణా నందనం నందనంస్యా
దిష్టార్థానాం యశసివిమలె త్వాస్ను తాంస్వేష్టలాభే
చేతోహా నంస్వయమను భవన్యాచకేష్టం స్వశక్త్యాం
యోనో కుర్యాత్ప్రకృతి కఠినస్సాధురిత్యేవమన్యః॥

ఉ॥ కోరికలందుఁగీర్తి పయిఁగూరిమిగల్గిన వాఁడు కోర్కులిం
పారగనిచ్చు టర్థులకు నారయుగా మది నందనంబుగా
నారసుఖంబులంగనుచు శక్తికిలోనగుయాచ కేష్టముఁ
దీరుపలేనివాఁడగును నీచుడు క్రూరునికన్న నీభువిన్॥

అర్థము. సామాన్యార్థిహితవితరణానందనం, సామాన్యార్థి = సాధారణులైన యాచకులయొక్క, హిత = కోరికలను, వితరణ = నెఱవేర్చుటవలననైన ఆనందనం = సంతోషము. స్పష్టా = తనకోరికలకు ముఖ్యమైన లాభము. విమలేయకసి = పరిశుద్ధమైన కీర్తివిషయమై కీర్తిని సంపాదించుటకై ముఖ్య[illegible], స్వస్థతాం = స్థిరత్వమును కూర్చియు, ఇష్టానాం = తన [illegible] కోరికలకును, నందనం = సంతసమును, స్యాత్ = అగును. యః = ఎవడు, స్వయం = తాను, చేతోహరం = మనోవికాసమును, అనుభవతా = [illegible]. స్వైక్యం = తనచేతనైనంతవరకు, యాచకేష్టం = యాచకులకోరికను, న కుర్యాత్ = చేయడో, (అట్టివానికంటె), ప్రకృతికఠినః = స్వభావముచేత కఠినుడైన మనుజుడే, సాధుః = యోగ్యుడని, ఇత్యేవ = ఈ ప్రకారము, మన్యే = తలచెదను.

తాత్పర్యము. లోకమున బుద్ధిమంతుడు తనకోరికలలో [illegible] నిర్మలమైనకీర్తిని సాధించుటకై మిగుల ప్రయత్నించుచుండును. అట్టి స్థిరతరమగు కీర్తి నేకాక తదితరములగు వానియభీష్టములను చేకూర్చుటవిషయములో సాధారణముగా యాచకులయొక్కయు సంతుష్టితో సమానులైన [illegible] కోరికముల నెఱవేర్చుటయనునది కల్పవృక్షమువంటిదియగును. ఎవడు తాను సుఖమననుభవించుచుఁ జేతనైన యుపకారము యాచకులకుఁ జేయడో వానికంటె కూరస్వభావముగలవాడే యోగ్యుడని తలచెదను. పరోపకారము సర్వశ్రేయోదాయకమనియు పరోపకారబుద్ధిలేనివాడు క్రూరుడనియు ముఖ్యతాత్పర్యము.

“ అపస్మార్తి ప్రశమన ఘటాః సంపదో హ్యుత్తమానాం ” అనెడి యక్షునివాక్యమును మనమున నాటించుకొనినవానివలెనే మేఘుడు వియోగతప్తుడగు యక్షునిమాటలు విని యీవిధముగ [illegible] జింతించుట “ జాతం వంశే భువనవిదితే పుష్కలావర్తకానాం ” ఇదిమొదలుగాగల వీనియాభిజాత్య వర్ణనను స్ఫురింపఁజేయుచున్నది. మఱియు నుత్తములజుండగుటచే “ యాచ్ఞా మోఘా వరమధిగుణే ” యనెడి యక్షాభిప్రాయము స్వీకృతమైనది. ఈవిషయమును గురించి పద్మపురాణమున జెప్పబడిన “ అశ్వమేధసహస్రాణి వాజపేయశతానిచ ;

శరణాగత సంత్రాణకలాంగార్వంతిపేషితం ॥ దీనస్యోపేక్షణం కృత్వాభీతస్య చశరీరిణః పుణ్యా వానప్రికాలేనపంభీపాకేనపచ్యతే ॥ (ఉత్తరకాండ 181 అధ్యాయము) ఇత్యాదిధర్మశాస్త్రోక్తము ననుసరించియే మాట్లాడుచున్నట్లు కనుపట్టుచున్నది.

శ్లో॥ ప్రాణాన్దత్వారుచిరయశసాద్యాపి జీమూతవాహః ।
పక్షీంద్రాయోరగపతికృతేమునివర్యోదధీచిః ।
శక్రాదిభ్యఃప్రముదితహృదాస్వీయ కాయంహిదత్వా ।
పౌరస్త్యావివని వసతఃకింవదాన్యత్వకల్పం ॥

మ. మునుపక్షీంద్రునకిచ్చి ప్రాణముల హాహా పోషించెజీమూతవా
హనుఁడానాకులనాదధీచియును దేహంబియ్యఁడో వజ్రికిన్
మనియున్నట్టులనారు గప్పడరెయీనాఁడున్ యశఃకాయులై
ఘనులైయొప్పిరె దాతృతాగరిమశక్యంబే నుతింపన్ ధరన్ 3.

అర్థము. జీమూతవాహః = జీమూతవాహనుడు, ఉరగపతికృతే = సర్పములసమూహము నిమిత్తమై, పక్షీంద్రాయ = గరుత్మంతునికొరకు, ప్రాణాన్ = ప్రాణములను దత్వా = ఇచ్చియు, మునివర్యః = మునిశ్రేష్ఠుడగు, దధీచిః = దధీచియనువాడు, ప్రముదితహృదా = సంతసించినమనస్సుతో, శక్రాదిభ్యః = ఇంద్రుడుమొదలుగాగలవారికి, స్వీయకాయం = తనశరీరమును, దత్వా = ఇచ్చియును, రుచిరయశసా = పరిశుద్ధమగుకీర్తిచే, అద్యాపి = ఇప్పటికిని, తౌ = వారిద్దరు, పౌరస్త్యావివ = ఎదుటనున్నవారువలె, నివసతోఽపి = ఉన్నారుగదా, కనుక, వదాన్యత్వకల్పం = దాతృత్వముతో సమానమైనది. కిం = ఏమియున్నది. ఏమియులేదని తాత్పర్యము.

తాత్పర్యము. వెనుకటిశ్లోకమునఁ జెప్పబడిన పరోపకారమచ్చంబగు కీర్తిఁ జేకూర్చి స్వవాంఛితములఁ దీర్పఁజొప్పడుటనీరెండు పురాణప్రసిద్ధములగు నుదాహరణంబులచే వ్యక్తీకరించుచున్నాడు. జీమూతవాహనుడు దేవతాజాతులలో నొకరగు విద్యాధరులకు చక్రవర్తి. గరుత్మంతుఁడు పాములను దిన,

ములవరుసగా భక్షించుచుండ, జీమూతవాహనుఁడు తనప్రాణములనైనిక్ని యాహారముగ నొసఁగెనని నాగానందమను నాటకమునఁ బ్రసిద్ధము. వృత్రా సురునిఁ జంపుటకు దేవేంద్రుఁడు దధీచి మహామునిని ప్రార్థింప నాయన దేవకా ర్యముకనతిధైర్యముతో నీఁగా, తన్నాని నాయుధముగఁ జేకొని సుత్రుఁ సంహారముగావింప నగ్గైనని భాగవతకథ. కావున వారియున్నను శిరీషేకుప్తుటికి విభ్రాంతికియుండిన వారివలె లోకమునఁ దలంపఁబడుచున్నారు. కావున దానము నకుసాటి మఱియొకటి లేదని తెలియుచున్నది. (మఱియు సదానశ్రేష్ఠము త్తమనాయకలక్షణములలో నొకటి) కావున నేను వర్షమూనము నెన్ని యక్ష స్త్రీప్రాణదానముఁ జేయఁగలుఁగుటచే, స్వల్పకార్యముచేత నే, అనగా, సందేశము వలగువారివలెఁదనప్రాణములఁ గోల్పోకయే, (మేఘుఁడు దకస్వరూపుఁడు గాన మాటమాత్రముచేత నేయని తాత్పర్యము) ప్రాణదానఫలము నాకు సంభవించుచు న్నది. కావున దాతృత్వముతో సమానము మఱియొకటిలేదుగదా. ‘‘మేఘ సందేశమున ప్రత్యాసన్నేనభసిదయితా జీవనాలంబనార్థి’’ యని చెప్పినట్లు యక్షుఁడు తనప్రియురాలి జీవితము విషయమయి భయపడుటకు కారణము వర్ష ఋతుప్రాప్తి యొకనుకను, ‘‘మేఘాలోకే భవతిసుఖినోప్యన్యథా వృత్తిచేతః’’ అని మేఘుఁడే యక్షయక్షాంగనల సంతాపమును హెచ్చరించిన వాఁడగుటవలనను తానేవారికిఁదప్పక తోడ్పడవలెనన్నట్లు చింతించుచున్నాడు. ‘‘జీమూత వాహనుఁడన మేఘవాహనుఁడు అనగా నింద్రుఁడని యర్థము, కావున తనువాహ నముగాఁగల వానికిట్టి ఖ్యాతిగలుగ తానుగూడ నట్టివానికై ప్రయత్నించుచుం డుట భావ్యమని లక్షణయా స్ఫురించుచున్నది. మాతయుఁజూఁడు శ్రీరామాస్తు డైయుత్తమ నాయకుఁడై యుండుట రామాయణాది మహాకావ్య ప్రసిద్ధము,

శ్లో॥ జీమూతంమాంనిగదతిజనస్సర్వదాఖర్వభావా
 దర్థిత్వస్యాప్యర్థపరమవహితప్రేక్షిణాదక్షిణేన
 స్వాభిఖ్యానంనయతినచనద్వ్యక్తి యాదృచ్ఛికత్వం
 తస్మాన్నోకింపరమసుహితం ప్రాణిభోజ్యంశరీరం ॥

ఉ: జీవనదాతయంచు నను జెప్పుదు రెప్పుడు వక్రబుద్ధిచేఁ
గావున నానుగా నేతమకంబును బొందనివానిచేత నో
దావహ హానిజాఖ్యను నిరర్థము నొనర్పక కాచువానిదే
భావనసేయ జీవనము ప్రాణుల భుక్తికిఁగాదె దేహముల్ ॥ ౮.

అర్థము. జనః = లోకమందు జనుఁడు. సర్వదా = ఎప్పుడును, అవక్రభావాత్ = వంకరస్వభావము అనగా కుటిలత్వము లేకుండుటచే, మాం = నన్ను, జీమూతం = జీవనమునకు (ఉదకమునకు నిచట నర్థము) ఆధారమని, నిగదతి = చెప్పుచున్నాడు, పరం = మిక్కిలి, అవహితప్రేక్షిణా = జాగరూకత్వతో సంచరించునట్టి, పక్షిరేణ = ప్రభునిచేత, స్వార్థః = తనబిరుదము (అనగా తననామముయొక్క సార్థకత్వము) రక్ష్యః = కాపాడుకొనఁదగినది, సమ్యక్ = వ్యుత్పత్త్యర్థముగల, స్వాభిధానం = తనపేరును, యో వ్యర్థం = వ్యర్థమైనదానిగా (అనగా వ్యుత్పత్తి లేకుండునట్లు) నయతి = ఎవఁడు పొందింపఁడో, తస్మాత్ = అంతకంటె, అసుహితం = ప్రాణములకిష్టము, పరం = అన్యవస్తువు, నో కిం = లేదుగదా. శరీరం = శరీరమైతే, ప్రాణిభోజ్యం = కాకాదిజంతువులచేతినఁదగినది, భవతి = అగుచున్నది. అని అధ్యాహారము.

తాత్పర్యము. లోకములోనున్న జీమూతమను ప్రసిద్ధనామముచేఁ బిలుచుచుందురు. జీమూతమనఁగా, జీవనస్య, మూతః = పుటబద్ధః జీమూతః అని తోఁచుచున్నది. జీవనమనగా నీళ్లనియు, ప్రాణములనియుఁ గూడ నర్థము. కావున జలధుఁడు ‹‹ ధూమజ్యోతిస్సలిల మరుతాంసన్నిపాతః ›› అనుటచే నీళ్లనిచ్చువాఁడే కాక ప్రాణములనిచ్చువాఁడు ననుచున్నాడు. లోకములోఁ బ్రసిద్ధిమంతుఁడు తననామమును సార్థకముజేసికొనఁ బ్రయత్నింపవలయును కావున జీమూతుఁడనను నేను యక్షదంపతుల కన్యోన్యకుశలవార్తాద్వారా జీవనమిచ్చి, యందువలన సార్థకనాముఁడను గావలెను. వ్యుత్పత్తిసిద్ధమగు తననామము నెవఁడు సార్థకత్వము నొందింపఁడో వాడు తనకే యహితమును జేసికొన్నవాఁడనుచున్నాడు. మరణానంతరము కాకాది జంతువుల పాలగు నీశరీరము

శాశ్వతము కీర్తి యొకటె నెక్కువగాన. కాన సర్వదా పరోపకారము చేయుట ముఖ్యమని తాత్పర్యము.

మేఘుఁడిట్లు తన చేయు కార్యము నెంతవఱకుఁ జేయఁగలనని చింతించెను. కాళిదాసుని పూర్వమేఘమున యందలి .. [illegible] .. జీవాతువైన స్వపక్షలమయూంబోముష్యక్ ప్రవృత్తిం .. అనుదానిలో చెప్పినట్లు వలన " జీవనార్థంకర్త జీవనప్రదేశైకాంబుదత్వం " అను యుక్తిని [illegible] యును గ్రహించినవానివలెఁ గన్పట్టుచున్నాఁడు. మిత్రుండగు పవనుని సహాయముకలవాఁడుగదా.

శ్లో॥ ఇత్యాద్యాత్మన్యమృతసదనే సంవిచింత్యాంబువాహః
కర్తుంమిత్రేప్సితకృతి మథోయత్నవాన్సంబభూవ
కోవానస్యాత్ ప్రణయవశతో యాచమానే వయస్యే
శక్యంకార్యంస్వగతివశత స్సాధితుంసప్రయత్నః

చం॥ జలధరుఁడిట్లు నెమ్మదివిచారణ మిక్కిలిచేసిచూచినా
తులుఁడగు మిత్రుకోర్కెసమకూర్పఁగనెంచిపొనర్చె యత్నముల్
గలుగఁగశక్తియూప్తుఁ డతికష్టములంబడి వేఁడుచుండ భూ
వలయములోనెవండయిన నాసికిసాయమొనర్పకుండునే ౫

అర్థము. అంబువాహః = మేఘుఁడు, అమృతసదనే = అమృతాశ్రయమైన, ఆత్మని = మనస్సునందు, ఇత్యాది = పైఁజెప్పినరీతిని, సంవిచింత్య = ఆలోచించి, అథో = తరువాత, మిత్రేప్సితకృతిం = మిత్రునియిష్టకార్యమును, కర్తుం = చేయుటకు, యత్నవాన్ = ప్రయత్నముగలవాఁడు, సంబభూవ = ఆయెను, ప్రణయవశతః = స్నేహవశమువలన. వయస్యే = చెలికాఁడు. యాచమానే = ప్రార్థించినవాఁడగుచుండఁగా, శక్యం = తనచేతనైన, కార్యం = పనిని, స్వగతివశతః = తనశక్త్యనుసారముగా, సాధితుం = చేయుటకు, సప్రయత్నః = యత్నముతోఁగూడినవాఁడు, కోవానస్యాత్ = ఎవఁడుకాఁడు?.

తాత్పర్యము. మేఘుఁడు పైఁజెప్పినట్లుగా ననుకొని యక్షునికోర్కె దీర్పఁ బెట్టెను. స్నేహముంబట్టి తనకు స్వాధీనమైన యొకపనిని జేకూర్పఁదనచెలికాఁడు కోరఁగా, యథాశక్తి సేవఁజేయ బ్రయత్నింపఁడు.

ఈశ్లోకమున 'నమృతసదనె' యనుటవలన నుదకమునకే స్థానమగుట కాక, యమృతమునకు స్థానమనియు. అనగా మోక్షసాధకమనియు స్ఫురించుచుండుటవలన, యమృతపదవిపునరావృత్తి రహితమగుటవలె, నమృతసదనుఁడగు మేఘునిచే ననుకూలత కొండింపఁబడిన యక్షయక్షాంగనలును చిరకాల సౌఖ్యము ననుభవింపఁగలరని సౌవికధనుసూచించుచున్నది. మేఘుఁడిట్లు కృతనిశ్చయుఁడగుట పూర్వమేఘమున యక్షుఁడా బ్రముకూట విషయమై చెప్పిన "నకేవ్రాపి...సంశ్రియాయా. ప్రాప్తమిత్రే పవతివిముఖః కింపునర్యస్తథోచ్చైః" అనువాని యభిప్రాయమును బలపఱుచుటే కాక, "తేనార్థిత్వంత్వయివిధివశాద్దూరబంధుర్గతోఽహం" అనిప్రార్థనావసరమున యాచించిన యక్షునికోరిక తప్పక సాఫల్యముఁ జెందునని తెలియఁజేయుచున్నది.

" స్వాగతివశాత్ " కాలక్రమమున నాయలకా పట్టణమునందనకు గమ్యస్థానం జేయుటచే దైవేచ్ఛవలన సంప్రాప్తంబైన యీపుణ్యకార్యమును చేయుటకై కొంతశీఘ్రముగఁ బోవుటకు " యత్నవాన్ " ప్రయత్నింపఁ గృతనిశ్చయుఁడయ్యెను.

శ్లో॥ నిర్గచ్ఛన్ సత్రిదివవసతింపర్వతేనానుయాతం
వీణాక్వాణాంతరితశకునిశ్రేణినాదాంతరాళం
ధాత్రీం కాఙ్క్షాకరరుహాలసత్పుండరీకం మునీంద్రం
పశ్యన్నిప్రద్వయమహతికాలోక దృష్టార్థసిద్ధిం ॥

మ॥ చనువాఁడై త్రిదశాలయంబునకు సత్స్వాంతుండు మేఘుండుపా
వనునిర్ పర్వతమిత్రయుక్తు మహతీధ్యానాతిసంఛన్నప

క్షిణినాదైః సరసీరుహాసనలసత్స్వీయాంకపద్మాకరో
త్కణసజ్జుంగనికార్యహానసుచు మోదస్వాంతః సమ్యగ్యనక్

అర్థము. సః = ఆమేఘుండు, నిర్గచ్ఛన్ = పోవుచున్నవాఁడై వెళ్లుచు, త్రిదివవసతిం = స్వర్గమునుగూర్చి, పర్వతేన = పర్వతుఁడనుమునితో. అనుయాతం = కూడుకొనినట్టియు, వీణాక్వాణా...రాళం, వీణాక్వాణ = తన వీణధ్వనిచేత, అంతరిత = అణచివేయఁబడిన, శకునిశ్రేణినాద = పక్షులవరుసలచేఁగలిగినధ్వనిగల, అంతరాళం = ఆకాశముగలిగినట్టియు, ధాత్రంకా...రీకం, ధాత్రంక = బ్రహ్మతొడయందు, అబ్జాకరరుహ = పద్మమునందుఁబుట్టిన, లసత్ = ప్రకాశించుచున్న, పుండరీకం = తెల్లఁదామరయైనట్టి, మునీంద్రం = నారదమహామునిని, పశ్యన్ = చూచుచు, విప్రద్వయమహతికాలోక స్పష్టార్థ సిద్ధిః, విప్రద్వయ=ఇద్దరుబ్రాహ్మణులయొక్కయు, మహతికా=నారదునివీణయొక్కయు, ఆలోక = చూచుటచేత, స్పష్టార్థసిద్ధిః = నిశ్చయింపఁబడినస్వకార్యసిద్ధిగలవాఁడై—ముందరిశ్లోకమునకన్వయము.

తాత్పర్యము. కుబేరుని పట్టణమునుగురించి వెడలనుంకించు మేఘునకు ప్రథమమునఁ గలిగిన శుభశకునములఁ జెప్పుచున్నాఁడు. మేఘుఁడు ప్రయాణమైపోవునపుడు, పర్వత నారదులు స్వర్గమునకు వెళ్లుచు, వీణవాయించుకొనుచు, ఎదురుపడఁగనిరువురుబ్రాహ్మణులును, వీణయుఁగనఁబడినశుభశకునములచేఁ గార్యసిద్ధిగాను సుమాయని సంతోషించినవాఁడాయెను.

ఈశకునములు పూర్వమేఘమున యక్షుడు వినిమార్గమును చెప్పుచు "మందంమంద" మిత్యాదికముచేఁజెప్పిన శకునముల స్మరణకుఁ దెచ్చుచున్నవి. శకుని శ్రేణినాదము "వామశ్చాయం నదతిమధురంచాతకః" అని యక్షుడు చెప్పినట్లుగా, మేఘుని వెంబడించి మధురముగా నాదముచేయుచున్న చాతకముల ధ్వనియొయనియు, నారదసందర్శనము తలవని తలంపుగాఁబ్రాప్తించిన మఱియొక శుభసూచకమనియుం దెలియవచ్చుచున్నది. "ధాత్రంకాబ్జా...కం" బ్రహ్మదేవుని తొడయందుఁబుట్టినవాఁడనుటవలన, పవిత్రుఁడనియు, పుండరీకశబ్దము తెల్లతామరయందు రూఢముగాన తెల్లనివాఁడనియు, మునీంద్రశబ్దముచేత దేవర్షియనియు, తోఁచుచున్నది.

శ్లో॥ ఏతౌదృష్ట్వాసవినయమతిస్సంప్రక్లిప్తప్రణామ
స్తద్దత్తాశీర్వచనఫలితప్రాయహృద్యార్థసిద్ధిః
గత్వాగ్రేసత్ఫలభరనమద్భూరుహంశ్లిష్టవల్లిం
ప్రాపామోదంనిరుపమమసావుత్తరాశాంయియాసుః ॥ ౬ ॥

ఉ: వారలఁగాంచిసద్వినయభావముతోఁ బ్రణుతించిదీవనల్
వారలొసంగఁదానుఁజనువాంఛఫలించిన యట్లెంచిసద్వీరు
ధమొంగుజుట్టుకొనఁ బెల్లుగఁబండినఁబండ్లనమ్రమౌ
భూరుహముఁగనుంగొనుచు మోదముతోఁజనెనుత్తరాశకై.

అర్థము. ఏతౌ = ఈమునిచంద్రులను, దృష్ట్వా = చూచి, సవినయమతిః = అణఁకువతోఁగూడినబుద్ధిగలవాఁడై, సంప్రక్లిప్తప్రణామః = చేయబడిననమస్కారముగలవాఁడై, తద్దత్తాశీర్వ...సిద్ధిః, తద్దత్త = వారిచేనియ్యబడిన, ఆశీర్వచన = ఆశీర్వాదముచేత, ఫలితప్రాయ = నెరవేరినట్టుగానున్న, హృద్యార్థసిద్ధిః = ఇష్టమైనకార్యసిద్ధిఁగలవాఁడై, ఉత్తరాశాం = ఉత్తరదిక్కునుగూర్చి, యియాసుః = వెళ్లనిచ్ఛగించినవాఁడై, అగ్రే = ఎదుటను, శ్లిష్టవల్లిం = అల్లుకొనినతీఁగెలుగల, సత్ఫలభరనమద్భూరుహం = మంచిపండ్లయొక్క భారముచేవంగినవృక్షమును, గత్వా = పొంది, నిరుపమం = సాటిలేని, ఆమోదం = సంతసమును, అసౌ = ఈమేఘుఁడు, ప్రాప = పొందెను.

తాత్పర్యము. ఆమేఘుఁడు, పర్వతనారదులకు మిక్కిలి యడఁకువతో నమస్కరించి వారిచ్చిన యాశీర్వాదముచేఁ దాఁజేయఁబోవు యక్షాంగనాప్రాణదానకార్యము సఫలమగునని నిశ్చయించి, ఉత్తరదిక్కుగా ప్రయాణమై, యెదుట తీఁగెలచేఁజుట్టుకొనఁబడిన చాలపండ్లుగల చెట్టునుచూచి దంపతుల కిట్లే సంగమమును, సుఖప్రాప్తియు కాఁగలదని తలంచినవాఁడై చాలసంతోషించెను.

యక్షుఁడు " మార్గంతావత్ శృణుకథయతః " అని ముందు మేఘుఁడు పోవలసిన మార్గమును జెప్పి తరువాత సందేశమును చెప్పెను. ఆమార్గము చెప్పుటలో " పరిణతఫలద్యోతిభిఃకాననామ్రైః " ఇత్యాదుల నానవాళ్లు

చెప్పుటచేతను, ఇప్పుడు మేఘుడు తనమార్గమున "ఫలభరనమత్స్కంధా" ములఁజూచుటచేతను, మరియు "ఉత్పతోదఙ్ముఖఃఖం" అను మొదలుగ యక్షుఁడు చెప్పిన మార్గదర్శకములగు వాక్యములను జ్ఞాపకముంచుకొని, తదనుగుణంబుగ "ఉత్తరాశాంయియాసుః" ఉత్తరదిక్కునకుఁ బోవనిచ్ఛించినవాఁడను టచేతను, మేఘుడు తనమార్గమున సరిగాఁ దెలిసికొని యక్షుఁడు చెప్పినట్లే వెళ్లియుండునని యూహింపఁబడియున్నది. "సవినయమతి" అనుటవలన మేఘుడు పెద్దలయందు గౌరవముగలవాఁడనుచు వాని సాక్షీజాత్యమును తెలియఁజేయుచున్నది. ఇకముందును యక్షాంగనవీని ప్రథమమునఁజూచి "సుభగవదిహామాంపేక్షతే ప్రశ్రయేణ" యనుటవలనను, యక్షుఁడు తనవృత్తాంతమామెకుఁ జెప్పమొదలుపెట్టినప్పుడు "సంగతప్రశ్రయాం" అనుట వలనను వీనిప్రశస్తగుణము ప్రసిద్ధమగుచున్నది. "శ్లిష్టవల్లి" ఇదిభావివిశేషమును సూచించుసాక్షి ప్రాయవిశేషణము. వల్లీశబ్దము స్త్రీలింగము. భూరుహశబ్దము పుంలింగము. చుట్టుకొన్న తీగెలుగల వృక్షమనుటచేత, దంపతులకు భావికాలమున ప్రాప్తించులతావేల్లిత బంధనాదిసుఖములను వీరిద్దఱైకమత్యమనుచిత్తంబైయుండు ననియు సూచించుచున్నది.

శ్లో॥ తత్తద్యక్షోదితనగపురీద్వీపవత్యాదిలక్ష్మీ
ప్రాప్తామోదః పథిసనిరతం ప్రాపయక్షేశగుప్తాం
యత్ప్రాలోకత్వరితహృదయస్సద్గురోస్సచ్ఛిష్యో
వానిశ్శంకంసురపతి పురస్పర్ధినీంరాజధానీం ॥ ౭ ॥

ఉ॥ యక్షునిజేతఁజెప్పఁబడినట్టి పురీవరపర్వతాదులన్
వీక్షణసేసిభద్రమగుఁ బ్రీతినిఁజెందుచుమార్గమందునా
యక్షపరక్షితంబగుచు నాయమరావతిమించునప్పురిన్
యక్షునిఁజూడనేగెగురుహర్మ్యము శిష్యుఁడుచొచ్చుకైవడిన్.

అర్థము. పథి = మార్గమందు, తత్త... మోదః, తత్తత్ = ఆయా, యక్షోదిత = యక్షునిచేజెప్పఁబడిన, నగపురీద్వీపవత్యాది = కొండలు, పట్టణములు, నదులు మొదలగువానియొక్క, లక్ష్మీ = సంపత్తునుండి, ప్రాప్తా

మోదః = పొందబడినసంతోషముగలవాఁడై, సః = ఆమేఘుఁడు, నిరతం = ముఖ్యముగా, యక్ష్యాలోకత్వరితహృదయః = ఆయక్షుభార్యనుచూచుటయందు తొందరగలమనస్సుగలవాఁడై, స్వగురోః = గురువుయొక్క, సద్మ = గృహమును, శిష్యఇవ = శిష్యునివలె, నిశ్శంకం = సందేహములేకుండునట్లుగా, సురపతిపురస్పర్ధినీం = ఇంద్రపట్టణముతో సమానమగు, యక్షేశగుప్తాం = కుబేరపాలితమైన, రాజధానీం = అలకాపట్టణమును, ప్రాప = పొందెను.

తాత్పర్యము. మేఘుఁడా యక్షుఁడు చెప్పినదేవగిర్యాదులగు కొండలను, శ్రీవిశాలయను విశాలాపట్టణము మొదలగు పట్టణములను, గంగచర్మణ్వతి మొదలగు నదులను మార్గమునబోవుచుఁజూచి, యక్షునిచే వర్ణింపఁబడిన వాని వాని సౌభాగ్యమును స్వయముగాఁ జూచినవాఁడగుటచే మిగుల సంతోషభరితుఁడయ్యెను. కాని వీనిఁజూచి సంతోషించుచు కాలయాపనఁ జేయుట వీనికి తావుకాదు « దివసగణనాతత్పర » యైయాయక్షకాంత ప్రియసమాగమమునకై వేచియుండును. కావున నే మార్గమున నాలస్యము చేయవలదని « గంతుమాశువ్యవస్యేత్ » అనియు " స్థిత్వాతస్మిన్వనచరవధూ భుక్తకుంజె ముహూర్తం » అనియు « ఛాయాదానాత్ క్షణపరిచితః » యనియు యక్షుఁడు మేఘుని సాధ్యమైనంత త్వరగ ప్రియురాలికి వార్తగొంపొమ్మని చెప్పియుండెను. దీనరక్షణము సాధువులకు సహజముగావున, నీమేఘుఁడును వియోగదుఃఖపీడితయగు నాయక్షియెట్లుండునోయని « యక్ష్యాలోకత్వరితహృదయుఁడై కుబేరునిచేఁ బాలింపబడుచున్న నాయలకాపట్టణముఁ జేరెను

శ్లో॥ తేనోక్తాదప్యధికవిభవం వీక్షమాణః పురీంద్రాం
శశ్వజ్జ్ఞాతాద్భుతసముదయస్సంప్రహృష్యన్నితాంతం
ప్రజ్ఞానాళీవిలసనపరిజ్ఞాతతద్దేహభాగ
స్స్పర్ధాహైమావృతినలపదంతద్గృహంమన్యమానః ॥ ౮ ॥

ఉ॥ ఆతనియుక్తికన్న విభవాతిశయంబుల నొప్పచుండివి
ఖ్యాతినిఁబొందినట్టియలకన్ గనిమాటికిమాటికాత్మసం

జాతములైనవింతలకు సంతసమందుచు మంచుకప్పుకం
జాతమువోలు తద్గృహముచాయ సెఱింగి దమక్తి నెన్నుచున్ ॥

అర్థము. తేన = ఆయక్షునిచే, ఉక్తాదపి = చెప్పఁబడినదానికంటె. అధికవిభవం = మిక్కిలి ఐశ్వర్యముగల, పురీంద్రం = పట్టణశ్రేష్ఠమును, వీక్షమాణః = చూచుచున్నవాఁడై, కల్పాత్ = సాకసాకెకు. జాత = పుట్టిన. అద్భుతసముదయ = ఆశ్చర్యాతిశయముగలవాఁడై. నితాంతం = మిక్కిలి. సంప్రహృష్యన్ = సంతసించినవాఁడై, ప్రజ్ఞాన = గుర్తులయొక్క, ఉక్తేః = వచనయొక్క, విలసన = కనఁబడుటచేత, పరిజ్ఞాత = తెలియఁబడిన, తద్గేహభాగః = ఆయక్షుగృహముండువైపుగలవాఁడై, హైమావృతనలపదం, హైమ = మంచుచేత, ఆవృత = కప్పఁబడిన, నలపదం = పద్మముయొక్క రీతిగలదానిని. తద్గృహం = వానియింటిని గా, మన్యమానః = తలఁచినవాఁడై, తస్థౌ = అచట నుండెను.

తాత్పర్యము. ఆయక్షుఁడు చెప్పినదానికన్న నాపట్టణము మిగుల సౌందర్యముగలదై గొప్పయైశ్వర్యముతోఁ గూడియుండెను. ఆపట్టణమునుఁ జూచినకొలఁది హెచ్చుచున్న యాశ్చర్యముగలవాఁడై, వెనుక యక్షుఁడు తనకుఁ జెప్పిన గుర్తులచే (అనఁగా క్రీడాశైలము, బాలమందారవృక్షము, మాధవీమంటపము, తన్మధ్యస్థమగు కాంచనవాసయష్టి, ఆగృహముయొక్క వాకిటనున్న శంఖపద్మములు మొదలగువానిచే) నది యక్షగృహమని గుర్తించి, యక్షుఁడు చెప్పినప్రకార మచ్చట క్రీడాశైలమందలి సానువులమీఁదఁ గూర్చుండెను. అప్పుడు వానికాగృహము మంచుచే నావరింపబడి కాంతిహీనమగు పద్మములుగలదై శోభలేకయుండిన సరస్సువోలెఁ గాన్పించినది. భర్తయింటలేనందున నాయక్షకాంత గృహమును సింగారింపకుంటచే కాంతిహీనమని తాత్పర్యము. ఉత్తరమేఘమున యక్షుఁడే తనగృహమిట్లు కాంతితగ్గియుండును «క్షామచ్ఛాయం భవనమధునా మద్వియోగేన నూనం» అని చెప్పి, యట్లుండుటచేత నే యది తనగృహమని గుర్తింపవచ్చుననియుఁ జెప్పియున్నాఁడు. «తేనోక్తాజ్జాతాద్భుతసముదయః» అనుటవలన (ఉ మే.1) «విద్యుత్వంతం» ఇత్యాదిశ్లోకములయందలియక్ష వర్ణనకంటె నాపట్టణము, మేఘుఁడు సమీపించుటవలన «ముక్తాజాలగ్రథితమ

లకం కామినీవాభ్రబృందం ” (పూ. మే. 67) అనునట్లు మిక్కిలి శోభగలవై ప్రకాశించుచుండుటవలన నత్యాశ్చర్యమును పొందినవాడని తెలియుచున్నది. “ హైమాన్వితనలపనం ” అనునది యక్షుడు తనగృహమును గూర్చి చెప్పుచు “ సూర్యాపాయే న ఖలు కమలం పుష్యతి స్వామభిఖ్యాం ” అని తాను లేకుండుటచే గృహము కాంతిహీనమైయుండునని సూచించుటను స్వీకరించుచున్నది. “ పరిజ్ఞాతతత్సౌహార్దః ” అనుటవలన మేఘుడు తనకు యక్షుఁ డుత్తర మేఘమున “ గత్వా సద్యః కలభతనుతాం శీఘ్రసంపాతహేతోః ” అనెడి శ్లోకమునఁ జెప్పిన సంగతిని మఱచెను. తద్గృహోద్యానాంతమున నుండు క్రీడాశైలముమీఁదనే యుండి యక్షుఁడు చెప్పిన ద్వారాది చిహ్నములచే నాగృహముండు ప్రదేశమును తెలిసికొనవలెనని “ ... ” యనుటవలన నాక్రీడాశైలముపై నిలిచినవాఁడై యుండెనని భావము. “ నేత్రాభ్యాం ” అనుటవలన మేఘుఁ డలకాపట్టణమునకు రాత్రివేళయందు జేరియుండవలయుననియు, రాత్రియగుట వలననే యాగృహమును స్పష్టముగా శంఖపద్మాది చిహ్నములచే గుర్తించుటకు వీలు లేక, మణిమయాలంకారములచేతనో, వనమందుండు క్రీడాశైలము, దిగుడుబావి మొదలగువాని సన్నివేశముచేతనో తద్గృహముండు ప్రదేశమును మాత్రము కన్గొనినవాఁడైయుండెనని తెలియుచున్నది.

శ్లో. శ్రీదేవ్యాస్తచ్చరణకమలధ్యాననిర్వృత్తచిత్తా
హృత్తాపార్తా వివృతనయనా ప్రేయసః కల్యవార్తాం
వ్యాఖ్యాతారం నియమసమయప్రాప్తహర్షానుకూలం
సా ద్రాక్షీత్త్వం జలధరమథో చింతయామాస చైవం ॥

ఉ. శ్రీజగదంబపాదసరసీరుహసేవనిరస్తతీవ్రహృ
ద్బాజనపూర్ణతాప పరితప్తయునై యటువిప్పి కన్నులం
భోజనిభాస్యచూచి ప్రియుమోదపువార్తలఁ జెప్పుచుండఁగా
నాజలదుండలంచె సతి ధ్యానఫలంబిదియంచు నాత్మలోన్ ॥౧౦॥

అర్థము. సా = ఆయక్షకాంత, హృత్తాపార్తా = మనోవ్యథచేబాధితయై, శ్రీదేవ్యాః = పరదేవతయొక్క, తత్ = ప్రసిద్ధమైన, చరణకమల =

పాదపద్మములయొక్క, ధ్యాన = స్మరణచే, నిర్వృత్తచిత్తా = సుఖించినమనస్సుగలదగుచు, వివృతనయనా = కన్నులువిప్పినదై, ప్రేయసః = ప్రియునియొక్క, కల్యవార్తాం = కుశలసమాచారమును, వ్యాఖ్యాతారం = చెప్పుచున్న, తం = ఆ, జలధరం= మేఘుని, నియ...లం, నియమసమయ = ధ్యానకాలమందు, ప్రాప్త = సంభవించిన, హర్షా = సంతోషమునకు, అనుకూలం = తనకనుకూల, అద్రాక్షీత్ = చూచెను. అథో = తరువాతను, ఏవం = ఈప్రకారము, చింతయామాస = ఆలోచించెను.

తాత్పర్యము. శ్రీపరదేవతా ధ్యానముచే, భర్తృవియోగమువలనఁ గలిగిన మనస్తాపము కొంత చల్లారినదై నప్పటికి, నావిరహదుఃఖంబుమితంబగుట వలనను, మేఘుఁడు సన్నంబగుటవలనను, (వర్షఋతువువచ్చినదుట) వృద్ధినొందిన హృదయతాపముగలదై, తనభర్తకుశల వార్తఁ జెప్పుచున్న మేఘునిఁజూచి దేవీధ్యానమువలనఁగలిగిన సుఖముగ నెంచుచు నీప్రకారము చింతించెను.

"నిర్వృత్తచిత్తా" యనుటవలన నికముందు ద్వితీయసర్గలో నీయక్షాంగనయొక్క చెలికత్తెచేఁ జెప్పఁబడెడి, కుబేరునిభార్య యనుగ్రహించి యామెకు లలితనుపదేశించుటయు, నాదేవీయుపాసనముఁ జేయుచున్న నీమెకాపరదేవత ప్రత్యక్షంబై యచిరకాలముననే శుభముగలుగునని చెప్పినటయు నందువలన ననీమెశాంతచిత్తయగుటయు మొదలగు వృత్తాంతమును సూచించుచున్నది. మఱియునదియీశక్త్యుపాసనయందీమెకుఁగల నైష్ఠికతయు, తదేకతానత్వమును మేఘసందేశమున నీమెకారోపింపఁబడిన విప్రలంభశృంగార చేష్టాదికమునకుతోడు, ఇప్పుడు భక్తిరసాధికతయు, పాతివ్రత్యలక్షణంబులును స్ఫుటీకృతములగుచున్నవి. ఈమెయొక్కయుపాసనాదికమువలన చిత్తవైకల్యముపోయి మనము నిర్మలతఁ జెందినను వియోగమువల్లనైన హృదయసంతాపము చల్లారలేదు. కావుననే విషయవాంఛలను వదలి "త్యక్తలోకప్రచారా" (౨ సర్గ ॥శ్లో॥) భర్తృసమాగమమునకై జూచుచు నియమముగలదై దేవీపూజగావించుచున్నది. ఇదియే యామెపతిభక్తిని, దేవతాభక్తినిగూడ చాటుచున్నది.

"హృత్తాపార్తా" యనుపది "సవ్యాపారామహని నతథాపీడయేద్విప్రయోగశ్శంకేరాత్రౌగురుతరశుచంనిర్వినోదాంసఖీంతే" (ఉ మే. ౨౮ శ్లో॥) అను

యక్షవాక్యానుసరణముగ, సకలంతయు "ఆలోకే తే నిపతతి పురా సా బలివ్యాకులా వా" యన్నట్లుగ దేవపూజావ్యగ్రురాలై యుండుటవలన శాంతచిత్తయై యుండినను, రాత్రియందామె హృదయము పరితాపముఁ బొందియుండవచ్చుననియు కావున నిదియామెకు రాత్రియవస్థను తెలియఁజేయవచ్చుననియుఁదోచుచున్నది. "నియమసమయ... కాలం" ఈయర్థాంగన యాపరదేవతాధ్యానము సల్పనపుడే తనయభీష్టము చేకూరఁగావాయని యెట్లుసంతోషముచే మైమఱచునో ఇప్పుడు మేఘుఁడు తనభర్తకుశలవార్త జెప్పుచు కనఁబడగా నామె కట్టియానందము కలిగెననుట. "అద్రాక్షీత్" పైశ్లోకమున "తత్స్థా" అని క్రీడాశైలముమీద నుండెనని చెప్పఁబడిన మేఘునాయక్షకాంత యెట్లుచూచియుండునని యాక్షేపము గల్గవచ్చును. కాని మేఘుఁడు క్రీడాశైలము సమీపించి, గజశిశువువంటి దేహమును అనగా "గత్వా సద్యః కలభతనుతాం శీఘ్రసంపాతహేతోః" అని యక్షనిర్దేశప్రకారమల్పదేహత్వమును పొందినవాడై "అర్హస్యంతర్భవనపతితాం విద్యుదున్మేషదృష్టిం" (ఉ మే. 21 శ్లో॥) అని యక్షుఁడు చెప్పినాఁడుగనుక విద్యుద్దృష్టితో చూచియుండును. అప్పుడు "రాత్రౌ నరు తరళుచంనిర్వినోదాం" "నిశీథే తామున్నిద్రామవనిశయనాం" (ఉ. మే. 28 శ్లో॥) అనియు యక్షుఁడూహించినట్లుగా రాత్రినిర్వ్యాపారయై మిగుల దుస్సహమగు దుఃఖము ననుభవించుచున్న నాయక్షకాంత వానికిఁ గనఁబడియుండును, కావున భర్తయొక్క కుశలవార్తఁ జెప్పి యామె నోదార్చుటకుఁ దగుసమయమిదియేయని యెంచి "మత్సందేశైస్సుఖయితుమలం పశ్య వాతాయనస్థః" (ఉ. మే. 28 శ్లో॥) అని యక్షుఁడు చెప్పినవాఁడుగాన, నామెనుండి యుండుగది కిటికిటికీలోఁజేరి కామరూపుఁడుగావున పురుషాకారమును ధరించినవాడై యాయక్షుని కుశలవార్తఁ జెప్ప మొదలుపెట్టెను. ఆమెయు "వివృతనయనా" మేల్కొనియేయున్నది గాన వానిని కన్నులఁ బెఱచి చూచినదై యీక్రిందచెప్పబోవుప్రకారము చింతింపఁదొడఁగెను.

ఇట్లనే రామాయణమునను మారుతాత్మజుఁడు నశోకపాదపముఁ జేరి జనకాత్మజకుఁ, దన్నుతానెఱింగించుకొనుటకుఁ బూర్వమే "కథంనుఖలు వాక్యంమే శృణుయాన్నోద్విజేత వా" యని శంకించుకొని "రామమక్లిష్టకర్మా

౦స్వబంధుమనుకీర్త్యయన్, నైనాముజ్జ్వయిష్యామి" యని తలంచి "రాజా దశరథోనామ" ఇత్యాదికముచే రామకథాసంకీర్తనముఁజేసి, క్రమముగా తన్నుఁదానెఱింగించికొని యుండుటవలన, నిప్పుడు మేఘుఁడు నట్లుఁజేసియుం డుటను స్ఫురింపఁజేయుచున్నది.

శ్లో॥ నేదంనిద్రాజనితవికృతిర్లోచనోత్ఫుల్లతాహా
న్నాయంకశ్చిజ్జన ఇతిమతిర్నర్మంఖల్వాగారఁ
మాయాసారాన్మదనవశగః కోపిసంప్రాప్త ఇత్యా
వ్యర్థానేయత్సుతవదిహమాంప్రేక్షతేప్రశ్రయేణ ॥

చ॥ ఇదికలగాదు మేలుకొనియే కదయుంటినిమర్మమంబునా
సదనముదొంగసొచ్చుటకు శక్యమెయెవ్వఁడొ యున్మథాత్ముఁడై
మదమునఁబన్నుకుచ్చితఁపు మార్గమునన్ జనుదెంచెనన్నన
య్యదియుటంగానరాదు వినయంబునఁబుత్రుఁడువోనన్ గనున్

అర్థము. లోచనోత్ఫుల్లతాహాం = నేత్రవికాసము గలుగుచుండగా, ఇదం = ఇది, నిద్రాజనితవికృతిః = నిద్రవలనఁగలిగినవికారము. న = కాదు. అయంకశ్చిజ్జనఇతి = వీడెవఁడోయొక (దొంగ) మానిసియని. మతిః = బుద్ధియు, న = కూడదు, ఆగారం = ఇల్లు, దుర్గమంఖలు = ప్రవేశింపశక్యముకాదు కదా, మాయాసారాత్ = మాయాబలమువలన. మదనవశగః = మన్మథాస్ఫు నుఁడై, కోపి = ఎవఁడో, సంప్రాప్త ఇత్యపి = వచ్చెనవాఁడనుమాటయు, అస్థానె = తగియుండలేదు, యత్ = ఏందువలననంటే, ఇహ = ఇప్పుడు, సుత వత్ = కుమారుఁడువలె, ప్రశ్రయేణ = అడఁకువతో, మాం = నన్ను. ప్రే క్షతె = చూచుచున్నాడు.

తాత్పర్యము. అగస్త్యకిటికీలోనుండి వర్తమానముఁ జెప్ప మొదలుపెట్టిన మేఘునిఁజూచి యెవఁడోయని ఆశ్చర్యపడుచు నిట్లని చింతించె.

నేను కన్నులు తెఱచి చూచుచునే యుంటిని గాన నిది స్వప్నము గాదుకదా. మఱియు నీగృహము దుర్గమంబగుటవలనచో రాదులిందుఁ జొర లేరు. ఇక నెవఁడో మదాంధుఁడై నన్నుకామించి మాయాబలిమిచే నిచ్చటఁ

జేరియుండుననుకొనుటయు పొసఁగదు. ఏలయన నాయందు మిక్కిలి యాసక్తుఁడవ గలవాఁడై కుమారునివలె నన్ను సవిస్రంభంబుగఁ జూచుచున్నాఁడు

“ విప్రవాజనేతవిక్లృతిర్న ” యనునది యామె భర్తృవియోగముచేత నిద్దురవలనఁ గలుగవలసిన కొరతయైనఁ గెంతంతానిచ్చుట లేదనుటవలన నామెయొక్క జాగ్రదవస్థను సూచించుచున్నది. “ నక్తంచ ” యనిగృహమునకు “ హరశిర శ్చంద్రికాధౌతహర్మ్యా ” అని యీశ్వరనివాసము సామీప్యంబనుటవలన దుష్టులకుఁ బోరరాకర్యముగాదనుట. “ సుతవత్ ” అనుటవలన “ అవితథగతిర్ద్రష్టు నిర్ద్రాతృజాయాం ” అని అన్నగారిభార్య తల్లితో సమానురాలనియు భావించుట సహజమనియు. నాన చేవ్ర నిక్షాంసమున నెఱుఁగకపోయిన నాకుశలవార్త చెప్పుటకుఁ దగియుండుననియు, యక్షాభిప్రాయమునకు సరిగా, మేఘుండు (తల్లి కైన సద్వర్తమానమును చెప్పునట్టు కుమారుఁడు. తనకుఁగల్గు విశ్వాసవిస్రంభ ములచే నుత్సాహించుట సహజమేగాన, నామెయెదుట కొమరుఁడుగుఁడగుటచే పుత్రీ స్నేహముసు ధరించి వినయాతిశయముచే నిమెను గన్పట్టుటవలన సౌత్యలక్ష ణములు నీనియందు గలవనియు నందులకు తగియుండుననియు స్పష్టీకరించు చున్నది. “ప్రశ్రయోః” రామాయణమందెన్నఁబడిన మాతలక్షణములు వాయు పుత్రునియందు వలెనే నీనియందు గన్పట్టుచున్నవి. “ మాంప్రేక్షతే ” ఇతర చింతమాని యామె పాతివ్రత్యమున కొత్పర్యముతోను, ఆనందముతోను యీ మెనె జూచుచున్నాడని తాత్పర్యము.

శ్లో॥ మద్భ్రాతాయాంభువన సదనప్రాంచితాయాం శివాయాం
సానుక్రోశాత్త్విధువి పరంకన్యకేందుర్గ భంస్యాత్
దృష్ట్వాపుణ్యాత్మనవరత శోకోనయాతీక్షితంత
ద్భ్రాత్రీసితఃప్రభవతుచరనస్స్వక్త్రసంజీవితాశః ॥

ఉ॥ లోకములన్నృహాంతరములోపల వాసముచేయుతల్లితాఁ
జేకొనినాదు భ్రాజదయచేఁ జెలువ్రెందనలభ్యముండునే
నాకమహీజముక్ గనమనంబునఁ గోర్కెలుతీరకున్ననా
వ్యాకులతక్ హరింపఁబతిపఁ పినదూతయయీాతఁడాసుమా ౧౨॥

అర్థము. మద్ధ్యాయితాయాం = నాచే ధ్యానింపబడినట్టియు, భువనభువన వాంఛితాయాం = సమస్తలోకపూజ్యురాలైనట్టియు. శివానాం = పరదేవత, సానుక్రోశాత్మని = దయతోకూడినమనస్సుగలదగుచుండగా. కస్య = ఎవనికి. కిం = ఏది, దుర్లభం = లభింపశక్యముకానిది. స్యాత్ = అగును. పుణ్యాత్ = చేసికొనినపుణ్యమువలన, సురతరుతా = కల్పవృక్షము, స్ఫూర్తే = కూడబడినదగుచుండగా, కః = ఎవడు. ఉపస్థితం = కోరికను. నయాతి = పొందడు, తత్ = ఆహేతువువలన, స్వోక్తిసంజీవితాశః = తనమాటచేజీవింపచేయబడిన ఆశః = (నాయొక్క) ఆసగలవీడు, పత్యా = పెనిమిటిచే, నిరః = పంపబడిన, పదే = మాట, ప్రథమను = అనగా.

తాత్పర్యము. నేను ధ్యానించుచున్న సకలలోక వందనీయురాలైన పరదేవత దయార్ద్రచిత్త గావున దానికి నేనిపుడు దుర్లభంబుగాదు. దానిని ఆశ్రయించిన నను పాలించువారికి సర్వమును సాధ్యమగును. పుణ్యవశమున కల్పవృక్షము నాశ్రయింపగలిగిన వారికోరికలు సాఫల్యము నొందకుండునా. కావున నన్ను తనమాటలచే నోదార్చుచున్న విభునిపత్నిచే పంపబడినదానయై యుండవలెను.

" సానుక్రోశాత్మని " అనుటవలన, ద్వితీయసర్గమందీయుక్తి చెలికత్తెచే చెప్పబడు నాపరదేవతప్రత్యక్షము " మత్తో...లభ్యా...భోక్ష్యసే భర్తృ భోగాన్ " అను నాపరదేవతావాక్యమును స్మరించుచున్నట్టై. ఈమెకష్టాంతర తనకోర్కెసిద్ధికై యనుక్షణ మెదురుచూచుచున్నదానివలె గన్పట్టుచున్నది. " పత్యాప్రేషితః " ఇది " ప్రత్యాసన్నే నభసి దయితాజీవితాలంబనార్థీ " యని తనభర్త తప్పక తనకుశలవార్త బంపునని యూహించినదానివలెనే కన్పట్టుటచేత, వారిపరస్పర గాఢానురాగమును సూచించుచున్నది. " స్వోక్తిసంజీవితాశః " భర్తృవియోగమువలన జీవితమందాశవదలియున్న నాయికకు " ఆశాబంధఃకుసుమసదృశంప్రాయశోహ్యంగనానాం...రుణద్ధి " యనునట్లు " భోక్ష్యసేభర్తృభోగాన్ " అని పరదేవతా వాక్యమందలి విస్రంభంబు భర్తృ పునరాగమకాలనిరీక్షణమం దామెకాశను మాత్రముగలిగించినది. అట్టియాశ చె

నీమె జీవితమైయుండ మేఘుని శుభవర్తమాన మీమె జీవితమందలి యాశకు సత్తువనిచ్చినది.

శ్లో॥ నేతుస్స్రోతోయదికిముపరిస్యాదితి ప్రాప్తధైర్యా
తద్వాగ్వృత్తి శ్రవణ విముఖీచింతయంతీపరాం తాం
సఖ్యాక్లప్తే విమలశయనే నిక్షిపంతీశరీరం
చింతాజాతాంబకసలిల సంపూర్ణకర్ణాధిశిశ్యే ।

ఉ: వరుఁడిటు పంపుమాతయయి వచ్చిన నాపయిఁ జూతునంచు దా
స్థిరమతి నెంచు మేఘుఁడటు చెప్పఁ బ్రవృత్తి వినంగ నొల్లకే
శరణని శక్తి ధ్యానమును సల్పుచు సెజ్జన మర్పు దూతికల్
సరగున మేనుఁ జేర్చెఁ గనులం గల నీరము చేరఁ గర్ణముల్ ॥ ౧౩.

అర్థము. నేతుః = భర్తయొక్క, స్రోతోయది = మాతయయినచో, ఉపరి = ఇకముందు, కింస్యాత్ = ఏమియగునో చూతమని, ప్రాప్తధైర్యా = పొందబడిన ధైర్యముగలదై, తద్వాగ్వృత్తిశ్రవణవిముఖీ = వానిమాటలు వినుటలో విముఖురాలై. తాంపరాం = ఆపరదేవతను, చింతయంతీ = ధ్యానించుచు, సఖ్యా = సఖురాలిచే, క్లప్తే = కల్పింపబడిన, విమలశయనే = శుభ్రమగుపక్కయందు, శరీరం = దేహమును. నిక్షిపంతీ = ఉంచినదై, చింతా = భర్తృస్మరణమువలన విచారముచే, జాత = పుట్టిన, అంబకసలిల = కన్నీళ్లచె, సంపూర్ణ = నిండిన, కర్ణా = చెవులుగలదై. అధిశిశ్యే = పరుండెను.

తాత్పర్యము. వినయనమ్రత్వాది గుణములచే నొప్పుచున్నవీడు, తనభర్తచే పంపబడిన వాడౌనని నిశ్చయించినది. గనుక నే ధైర్యము తెచ్చుకొని, యామేఘుడు చెప్పబోవుచున్న వార్తను విననొల్లకయే, ఆపరదేవతను మనమున ధ్యానింపదొడగిన దయ్యెను. పిమ్మట భర్తృస్మరణమువలన గలిగిన దుఃఖముచే వివశురాలై కన్నీళ్లు నించునాయత్తుకొంత, తనచెలికత్తియచె సమర్పబడిన పక్కయందు పరుండెను. అట్లు వెల్లకిల పరుండుటవల నామెకన్నీళ్లు ధారలు గట్టి చెవులవరకు ప్రవహించెనని తాత్పర్యము.

" నిక్షిపంతి " యనునది యక్షభర్తృవియోగమున విరహవ్రతమొనర్చు చునుశోచ్చమాని భూమియందు పరుండియుండునని " శ్రవణవిషయం " అని యక్షుండూహించినదానితో సరిపోవుటేగాక, మేఘుని వినయమునుసూచించెడి " కర్ణోత్సంగానిహిత మసకృద్దుఃఖదుఃఖైకగాత్ర " మను దానిహితము సార్థక్యము నొందించుచున్నది. " చింతాజ్ఞాతాం వికసితల " యనునది ప్రత్యేకమేఘమున " తామేవోత్కంఠావిరహగుణితాంప్రత్యయోంపి " అనియు క్షుండు మేఘునితోచెప్పి "ప్రత్యక్షం తె నిఖిలమచిరాద్భ్రాతరుక్తంమయాయత్తం " అని ప్రత్యక్షముగనే శీఘ్రముగ జూచెదవని పలికినమాటలకు, సెంటితో శ్రమముగనె యట్టిదుఃఖము ననుభవించుచున్న యాయక్షిణిజూచుట నైపెప్పినవాని మాటలతో సరిపోవుచున్నది. " ప్రాప్తధైర్యా " యనియెడి మాటవృత్తాంతమును చెప్పుచున్న మేఘునిజూచినతోడనే " నేపం ప్రాజనితె " యను శ్లోకమునఁ జెప్పబడిన చోరమారుపుపుష్పాది సంపాదనముచేఁ జెలిఁజెప్పఁబడిన నను, అతని వినయోక్తులచేతను, పరమేశ్వరి పూర్వము తనకొసంగిన వరముచేతను, పెనిమిటిచే బంపబడిన దూతయేయై యుండునని నిశ్చయముచే శాంత్య ముకలదయ్యెననుట " శ్రవణవిముఖీ " ప్రియవార్తా చూతము విరహముగ వినవలెనని నదైనను, కృతజ్ఞతాపూర్వకముగ పరదేవతా ధ్యానాదిక మంత్రము లొకటిరెం డప్పుడు విముఖురాలయ్యెను.

శ్లో॥ శయ్యాతస్యానయన సలిలోద్గారసంసిక్తగాత్రా
స్త్వత్సంగాత్ర ప్రభవప్పఘనం తాంజాళ్యాభావా
కంప శ్చేణవ్యపగతవయో త్సృష్టబాహూఘుతాః
శ్రీసంవృద్ధింవ్యరచయదివ న్లేశమస్యాశ్చకార ।

ఉ॥ కనుగవనశ్రువుల్ వెడలఁగాఁ దడిసైనను బాల్ పెట్టయుఁ
దనువునఁబుట్టుతీవ్రతర తాపముచేతను వాడిపోయిని
ర్ఘృణతనుమారుఁడేయు శరబృందసమృద్ధివిజూపి
ఘనమగుతాపమయ్యెడల గల్పనఁజేసె విచారమెంతయుఁ.

అర్థము. తస్యాః = ఆయక్షకాంతయొక్క, శయ్యా = పక్క, నయ

నసలిలోద్గారసంసిచ్యమానాపి = కన్నీళ్లధారలచేత తడుపఁబడిన దైనప్పటికి ఏతద్గాత్ర = ఈమె శరీరమునుండి, ప్రభవ = పుట్టిన, పృథు = విస్తారమైన, సంతాప = వేడిమివలన, జ = కలిగిన, ఆశ్యానశోభా = ఎండిపోవుటగలదై కందర్పేణ = మన్మథునిచే, వ్యపగత = పోయిన, దయ = కరుణకలుగునట్లు, ఉత్సృష్ట = విడువఁబడిన, బాణౌఘః = బాణసమూహముయొక్క, తాప = వేడిమి, యొక్క, (శ్రీ)సంవృద్ధిం = మిక్కిలి అతిశయమును, వ్యరచయదివ = చేసినదాని వలె, అస్యాః = ఈమెకు, క్లేశం = విచారమును, చకార = చేసెను.

తాత్పర్యము. అప్పుడామె పరుండియున్న పక్క, కన్నీళ్లచేఁదడిసినదైనప్పటికి, నామె శరీరమందలి వేడిమిచేత మిగుల నుష్ణముగలదయ్యెను. ఆయుష్ణము తాపోపశమనంబునకై పువ్వువల్లవాదులచే గల్పింపబడిన శయ్యయందు గల్గుటవలన, క్రౌర్యమువహించిన పుష్పబాణుని తీవ్రబాణములయొక్క ప్రతాపాగ్నిచేత ననునట్లతిశయమగు తాపము నొనరించెను.

"గాత్రప్రభవసంతాప" యనుటవలన విరహావస్థలలో తొమ్మిదవదియగు నీమెయొక్క సంజ్వరావస్థ సూచింపబడుచున్నది "చక్షుఃప్రీతిర్మనస్సంగస్సంకల్పోథ ప్రలాపితా । జాగరః కార్శ్యమరతిర్లజ్జాత్యాగోఽథ సంజ్వరః । ఉన్మాదో మూర్ఛనం చైవ మరణం చరమం విదుః" అని ద్వాదశావస్థాపక్షమున సంజ్వరావస్థ తొమ్మిదవదిగా జెప్పఁబడియె. "సంవృద్ధి" విరహులకు తలిరుల సెజ్జయు, చల్లతెమ్మెరలు, పండువెన్నెలలు, నుద్దీపనవిభావనలని యలంకారశాస్త్రప్రసిద్ధము. అందువలననే శైత్యోపచారమైనను తాపమునె వృద్ధిజేసినదని భావము "నవకిసలయ తల్పం పుంజితాంగారకల్పం" అని కాళిదాసాదుల ప్రయోగప్రసిద్ధము.

శ్లో॥ సఖ్యాపీఠం తదుచిత తమం సమ్యగానీయ మోదా
ద్యత్రాస్త్రైవోపవిశశశివన్మండలే దర్పణస్య
ఇత్యాభాష్య ప్రియతమకథా కర్ణనాలోలచిత్తా
పశ్యంతీ తం సుతమివ తదా వ్యాజహార ప్రియోక్తిం ॥

మ॥ సఖియొక్కర్తుక యోగ్యపీఠ మిడ వత్సా యింపు సొంపార నా
ముకురాంతర్గతచంద్రుఁడై బెనువడె న్మోదంబుచే నంచు దే
ప్రకటింపన్ప్రియసత్కథాశ్రవణము న్వాంఛించి యామేఘుఁబు
త్రికరీతిం గని యక్షకాంత ప్రియనాకాంక్షి రంభ సంరంభయై.

అర్థము. సఖ్యా = చెలికత్తియ ద్వారా (చేతను) తదుచితతమం = ఆతనికి బాగుగ తగినట్టి, పీఠం = ఆసనమును, దాపయ = తెప్పించి, వత్స = బిడ్డా, దర్పణస్య = అద్దముయొక్క, మండలే = బింబమందు, ప్రతిఫలితః = ప్రతిఫలించు, శశివత్ = చంద్రునివలె, అత్రైవ = ఈపీటమీదనే, ఉపవిశ = కూర్చుండుమా. ఇతి = ఈలాగునని, మోదాత్ = సంతోషముతో, ఆభాష్య = చెప్పి, ప్రియతమ = భర్తయొక్క, కథా = వృత్తాంతముయొక్క, ఆకర్ణన = వినుటయందు, లోల = ఆసక్తిగల, చిత్తా = మనస్సుగలదై, తం = ఆమేఘుని సుతమివ = కుమారునివలెను, పశ్యంతీ = చూచుచున్నదై, తదా = అప్పుడు, ప్రియోక్తిం = ఇంపైనమాటను, వ్యాజహార = చెప్పెను.

తాత్పర్యము. తరుణపురుషుని యాకారము ధరించిన నామేఘునికి నర్హమగునొక యాసనమును తనచెలికత్తెచేఁ దెప్పించి, యాయక్షి, తనప్రియుని కుశలవార్త వీనివలన వినఁగలుగుదుఁగదా యని సంతోషించుచు, నోయీ ఒక చిన్నయద్దమునందుఁ బ్రతిఫలించుచున్న చంద్రునివలె నీపీటమీఁద కూర్చుండుమా, యని పలికి, తనకత్యంత ప్రియుఁడైన యాయక్షుని వృత్తాంతముఁ దెలిసికొన నాతురతఁ జెందుచున్న మనస్సుగలదై, దేశాంతరమునుండి యొక ప్రియమగు వర్తమానముఁ జెప్పవచ్చుచున్న కుమారునిఁ జూచు తల్లివలె సవిస్రంభముగను, సానునయంబుగను మేఘునివంకఁ జూచుచు, నిట్లు ప్రేమతో బలికెను.

“ తదుచితతమం ” ప్రియసందేశ మించుక చెప్పవచ్చిన మేఘునియందలి గౌరవముచే శ్రేష్ఠమైన గద్దియ నొసఁగెనట. యక్షుని కుశలవార్తా శ్రవణముచే జీవితాశయగు నీయక్షియిట్లు మేఘుని సత్కరించుట, “ త్వాముత్కంఠోచ్ఛ్వసితహృదయా వీక్ష్య సంభావ్య చైవ ” (ఉ.మే. 39 శ్లో.) అనుయక్షుని మాటలను క్రియారూపమున వ్యక్తీకరించుచున్నది వలెనే యున్నది. ఆశ్రిత

లవిషయమై ప్రయోజనానుసారముగ గౌరవముంచుట రాజధర్మము. "వత్స" యనుటవలన ఏకముందు 29 వ శ్లోకమున జెప్పబోవురీతిని, మేఘసందేశమున "కామరూపం" అనుదానికి సరిగా మేఘుండీ మెగ్గృహమును పురుషాకృతితోఁ బ్రవేశించెనని తెలియుచున్నది. "సఖ్యా, ఆనీయ" సఖియను కరణముచే తానే తెచ్చెనని యనుటవలన, ఆమె చూపిన ఆదరము వినయము ప్రకటనయగు చున్నది "కేళివనపవిశ" ఈమె తెప్పించిన యాసనము కొద్దిపాటిదైనను చంద్రునకు చిన్నయద్దమందైనను ప్రతిఫలించురీతిని, దీనినాదరమున స్వీకరింపుమా యనుటవలన నామె వినయాతిశయమును తెలియఁ జేయుచున్నది. మఱియు నాశనిఃశ్వాస మామెను చంద్రదర్శనమువలెనే హృదయాహ్లాదకరమని యుసూచించుచున్నది. "సుతనివ" యనుటవలన భర్తృనిదం తమఁ జెప్పవచ్చిన మేఘునియందాదరమును, విశ్వాసమునెగాక యామె పాతివ్రత్యమును వెల్లడిఁజేయుచున్నది. "ప్రియసఖకథాకర్ణ నాలోలచిత్తా" యనునది పూర్వ మేఘమున "ఏవనతనానాం మైథిలీవోన్ముఖీసా తాముత్కంఠోచ్ఛ్వసితహృదయా (పూ. మే. 39 శ్లో.) యను యక్షువాక్యముల స్మరింపఁజేయుచున్నది.

శ్లో॥ ప్రాగేతస్మాత్సమయత ఇతంప్రాణనాథస్య భవ్యం
శ్రుత్వా శ్రీవపనిగత విలసజ్జీవితప్రత్యయాస్మి
ప్రాణేశస్య ప్రమదచరితా ఖ్యాతదానాదిదానీ
మన్నేనేవవ్యపగతశుచంకర్తుమర్హాస్యజస్రం ॥

చ॥ జలధర యిప్పుడీవు ప్రియుసౌఖ్యముఁ జెప్పఁగవింటిఁ బ్రాణముల్
గళితముగావఁటంచుమది గట్టిగనమ్మితి నాథుమోదవా
ర్తలవివరించిరోగికిబలం బొనగూర్పఁగ నిచ్చుపథ్యముల్
బలెమదిగల్గుదుఃఖమును, నాశమొనర్పఁగ నీవెదిక్కుకౌ ॥౧౬॥

అర్థము. ఏతస్మాత్ సమయతః ప్రాక్ = ఇంతకుమున్ను, ఇతం = నీచేఁ జెప్పఁబడిన, ప్రాణనాథస్య = భర్తయొక్క, భవ్యం = కుశలవార్తను, శ్రుత్వా = విని, శ్రీవ = మిక్కిలి, పనిగత = సంభవించిన, విలసత్ = ప్ర

శాసించుచున్న, జీవిత = ప్రాణమందు, ప్రత్యయా = విశ్వాసముగలదానను అస్మి = అయితిని. ప్రాణేశస్య = నాప్రాణనాథునియొక్క, ప్రమదచరిత = సంతోషమైనవార్తయొక్క, ఆఖ్యానదానాత్ = చెప్పుటవలన, ఇదానీం = ఇప్పుడు, అన్నేనేవ = అన్నముచేతవలెనే, వ్యపగతశుచం = పోయినదుఃఖముఁగలదానివలె, కర్తుం = చేయుటకు, అజస్రం = ఎక్కుడు, అర్హసి = తగియుందువు.

తాత్పర్యము. ఇంతకుముందు అనఁగా నీవర్తమానము వినుటకుపూర్వము, నీచేఁజెప్పఁబడిన నాప్రియుని కుశలవార్తను వినినతోడనే, మరల నాప్రియునందాసగలదాననైతిని. ఏదైననొక మహావ్యాధిచేఁ బీడింపఁబడుచు ప్రాణములయందాసవదలిన వారొక మహౌషధము సేవించుటవలన నాబాధనుండి తొలఁగింపఁబడినవారై మరల జీవితమందు నమ్మకముగలవారగుదురు. అట్లేప్రియుని శుభవర్తమాన మీమెకు మహౌషధ మయ్యెనని తాత్పర్యము. కావున నింక నాభర్తయొక్క కుశలవార్తా వివరణమువలన రోగికి పథ్యాహారముల నొసంగి జవసత్వముల గల్గించినరీతిగా, నాదుఃఖభరముచేఁ గలిగిన దౌర్బల్యమును పోఁగొట్టి నాకు సంతోషాతిశయ మొనగూర్పఁ దగియున్నాడవు.

“ ప్రాగేతస్మా...వార్తాం ” అనునది మేఘుడు 10 వ శ్లోకమునఁ జెప్పియున్న కల్యవార్తయు యక్షునిచేఁ జెప్పఁబడిన “ భర్తుర్మిత్రం ప్రియమవిధవె ” (పూ. మె. 38) యనుశ్లోకముయొక్క సారాంశమై యుండునని తెలియుచున్నది. “ ప్రాణనాథస్య ” యను విశేషణ మీయక్షుఁడు తనజీవితమునకు నాథుడుగాన తగుకాలమున (ననగా వర్షాకాలము విరహులకుఁ గడు దుస్సహమగుటవలన) జీవనప్రదుఁడగు జీమూతునిద్వారా స్వకుశలవార్తను దెల్పఁబూనుటవలన ప్రాణహానావశ్యకమగు సమయమును తెలిసినవానివలె గన్పట్టుటచే సార్థకము నొందుచున్నది. “ ప్రగతవిలసజ్జీవిత ప్రత్యయా ” ఈమెజీవితము పూర్వమేఘమున యక్షుఁడు చెప్పినట్లుగా “ కుసుమసదృశ ” మై “ సద్యఃపాతి ” అప్పుడేరాలిపోవుటకు సిద్ధముగానుండగా, పరదేవతాపరిత్యక్తము, శరము పొందలగువానివలన గలిగిన యాశాబంధ మూడినది

కాని యిప్పుడు తనభర్త కుశలవార్త వినినతోడనే తనజీవితమందును నిశ్చయము కలుగుటను ప్రకటించెను. «కృత్వా» అనుశ్రవణలాభము «కాంతోదంతః సుహృదుపనతః సంగమాత్కించిదూనః» అని (ఉ. మే. 39 శ్లో.) మేఘుఁడే చెప్పియున్నాడు. ఈమాటలోనియర్థమునే యనుకరించుచున్నదివలెనున్నది. «ప్రమదాన్వితా» యనుటవలన తనభర్తకే యేవిషయములు సంతోషమును కలుగఁజేసెనో యవియన్నియు నాకును సంతోషమును చేకూర్చునవియగు తనకు పథ్యమువలె ననుభవించును. అవియే నాకును సంతోషకరములగునని తాత్పర్యము. భర్తపట్టున నీవిధానురాగమునకు దానిస్థితి యెట్లుండెనో యతఁడెట్లు కాలము గడుపుచుండెనో తెలియనట్టి నామెపాతివ్రత్యమును వెల్లడిఁ జేయుచున్నది.

శ్లో॥ నేతుర్మే తే ప్రియసచివతా ప్రాక్కథంకారమాసీ
త్తచ్చేత్తస్యావిదితమపి తే వృత్తమిత్యేవమన్యే
తస్మాచ్చంద్రః స్వకరసుధయా వాసరార్తాం చకోరీం
త్వన్మాం నేనాంచ రమణ కథయా నేతుమర్హస్యతాపం ॥౧౭॥

ఉ॥ నీకును నాదుభర్తకును స్నేహముగల్గుట యెట్లు స్నేహమే
కలిగినఁ దచ్చరిత నిక్కము గావిదితంబగాన, నా
ప్రాకటమైనతచ్చరితఁ జార్వణచంద్రుఁడు వాసరార్తనా
నాకుఁ జకోరికాకృతిగావగనన్ను వచింపవేడెదన్॥

అర్థము. మే = నాయొక్క, నేతుః = భర్తకును, తే = నీకును, ప్రాక్ = ఇదివరకు, ప్రియసచివతా = గాఢస్నేహము, కథంకారం = ఎట్లుగా, ఆసీత్ = అయెను. తచ్చేత్ = అట్టిప్రియస్నేహమున్నయెడల, తే = నీకు, తస్య = ఆనాభర్తయొక్క, వృత్తం = వృత్తాంతము, అవిదితం అపి = తెలియనిదిగాఁ దెలిసియే యుండును. (అని) ఇత్యేవ = ఈలాగుననే మన్యే = తలఁచెదను. తస్మాత్ = అందువలన, చంద్రః = చంద్రుఁడు, స్వకరసుధయా = తనకిరణామృతముచేత, వాసరార్తాం = పగటియందుబాధనొందిన, చకోరీమివ = చకోరాంగనవలె, మాం = నన్ను, రమణక

ధయా = భర్తృకథచేత, ప్రేమ్ణైవ = ప్రేమచేతనలెనే, అతాపం = చల్లదనమును, నేతుం = పొందించుటకు, అర్హసి = తగియున్నావు.

తాత్పర్యము. నాహృదయనాయకునికిని నీకునిదివరలో నిట్టిసాంగత్య మెట్లుగలిగినది. నాభర్తకు ప్రియుడైన స్నేహితుడవైన సమయమున వానివృత్తాంత మంతయు నీకుబాగుగ దెలిసియే యుండును. అందువలన నీవు, చంద్రుడు, పగలంతయు ఎండ వేడిమియుంటచే బాధనొందుచున్న చకోరాంగనను, తనకిరణామృతము నిచ్చి పోషించినటుల నే నాకునీవు నాప్రియుని వృత్తాంతమును జెప్పి నాతాపము పోగొట్టుటకు తగియున్నావు. చంద్రుడమృతకరుడగుటచే పగటియందు మాత్రమే బాధనొందు చకోరాంగనలకు తనకరంబుల నాహారంబుగ నిచ్చి ప్రోచినట్లు నీవు నాయింటికల్గు వియోగతాపముచే పరితపించుచున్న నన్ను నీవు నమృతకరుండవగుటచే ప్రవర్తకము గల్పించువాడు; ప్రియుని వృత్తాంత కథనముచే నాతాపోపశమనంబు చేయ సమర్థుడవని తాత్పర్యము. చకోరములు వెన్నెల పులుగులు. అవి రాత్రులయందు వెన్నెలనుతిని బ్రతుకునటుట శాస్త్రప్రసిద్ధము. "ప్రియసఖివత్రా" యన నవయువులను వారలకుఁ గలుగుస్నేహము సరివత్తె, అది క్షీణవయస్కులకు వారల స్నేహముకంటె నెక్కుడ పట్టుగలది. అట్టి సఖ్యోత్పాదనముగల్గుట వలననే యక్షుండీ వార్త నీచే నంపియుండునని తెలిసికొనిన దానివలె నీయుక్తి కనుపట్టుచున్నది. "కథంకారం" అనునది రామాయణమున హనుమత్సందేశము విని జనకాత్మజయడిగిన "క్వతే రామేణ సంసర్గః కథం జానాసి లక్ష్మణం వానరాణాం నరాణాంచకథ మాసీత్సమాగమః" అను ప్రశ్నను స్మరింపించుచున్నది. మేఘసందేశమున నాయకుండు "హరశిరశ్చంద్రికాధౌతహర్మ్యా" "ఇందోర్దైన్యం... బిభర్తి" "పాదానిందోరమృతశిశిరాన్" "పరిణతశరచ్చంద్రికాసు" ఇత్యాదుల పలుమారు చంద్రసామాన్యము దెచ్చుటవలనను "హరిశిరశ్చంద్రికాధౌతహర్మ్యా" యని చెప్పుటవలనను వీరికెల్లపుడు చంద్రసహవాసము గలుగుట సూచించుచు నిచ్చట నీకవి యక్షాంగనవాక్యముల ద్వారా దానిని దృఢపఱుచుచున్నట్లు కనుపట్టును. "అతాపం" ఉత్తరమేఘమున యక్షుడు తనప్రియురాలట్ల వహితయై తనవార్తను వినుటకు కారణముగా

కాని యిప్పుడు తనభర్త కుశలవార్త వినినతోడనే తనజీవితమందును నిశ్చయమగు నమ్మకము పుట్టినది. " శ్రుత్వా " ఈశ్రవణలాభము " కాంతోదంతః సుహృదుపనతః సంగమాత్కించిదూనః " అని (ఉ. మే. 39 శ్లో.) మేఘుఁడే చెప్పియున్నాడు. ఈయక్షాంగనయు దాని ననువదించుచున్నదివలెనున్నది. " ప్రమదచరితా " యనుటవలన తనభర్తకే యేవిషయములు సంతోషమును గలుగఁజేసినవోయవియె - వానికథనముచే - విరహార్తయగు తనకు పథ్యమువలె నుపచరించును. అవియే యామెకు సంతోషకరములగునని తాత్పర్యము. ఇట్లనుటవలన నీవియోగసమయమున వానిస్థితి యెట్లుండెనో యతఁడెట్లు కాలము గడపుచుండెనో తెలియగోరు నామెపాతివ్రత్యమును వెల్లడిఁజేయుచున్నది.

శ్లో. నేతుస్తే తే ప్రియసచివతా ప్రాక్కథంకారమాసీ
త్తచ్చేత్తస్యావిదితమపి తే వృత్తమిత్యేవమన్యే
తస్మాచ్చంద్రస్స్వకరసుధయా వాసరార్తాం చకోరీం
ప్రేమ్ణో వేమాం రమణ కథయా నేతుమర్హస్యతాపం ॥౧౭॥

ఉ॥ నీకును నాదుభర్తకును స్నేహముగల్గుట యెట్లు స్నేహమే
నీకు లభింపఁ దచ్చరిత నిక్కముగా విదితంబగాన, నా
ప్రాకటమైనతచ్చరితఁ బార్వణచంద్రుఁడు వాసరార్తనౌ
కాకఁ జకోరి సాకినటుగా వగ నన్ను వచింపవేడెదన్ ॥

అర్థము. మే = నాయొక్క, నేతుః = భర్తకును, తే = నీకును, ప్రాక్ = ఇదివరకు, ప్రియసచివతా = గాఢస్నేహము, కథంకారం = ఎట్లుగా, ఆసీత్ = ఆయెను. తత్ చేత్ = అట్టిప్రియస్నేహమున్నయెడల, తే = నీకు, తస్య = ఆనాభర్తయొక్క, వృత్తం = వృత్తాంతము, అవిదితం అపి = బాగుగాఁ దెలిసియే యుండును. (అని) ఇత్యేవ = ఈలాగుననే మన్యే = తలఁచెదను. తస్మాత్ = అందువలన, చంద్రః = చంద్రుఁడు, స్వకరసుధయా = తనకిరణామృతముచేత, వాసరార్తాం = పగటియందుబాధనొందిన, చకోరీమివ = చకోరాంగననువలె, మాం = నన్ను, రమణక

థయా = భర్తృకథచేత, ప్రేమ్ణైవ = ప్రేమచేతవలెనే, ఆతాపం = దల్లడన మును, నేతుం = పొందించుటకు, అర్హసి = తగియున్నావు.

తాత్పర్యము. నాప్రాణనాయకునికిని నీకునిదివరలో నిట్టిసాంగత్య మెట్లుగలిగినది. నాభర్తకు ప్రియమైన స్నేహితుఁడవైన పక్షమున వానివృత్తాంత మంతయు నీకుబాగుగఁ దెలిసియే యుండును. అందువలన నీవు, చంద్రుఁడు, పగలంతయుఁ దన నెడబాయుటచే బాధనొందుచున్న చకోరాంగనను, తనకిరణామృతము నిచ్చి పోషించినటులనే నాకునీవు నాప్రియుని వృత్తాంతమును జెప్పి నాతాపమును పోగొట్టుటకు బాగుగ తగియుందువు. చంద్రుఁడమృతకరుఁడగుటచే పగటియందు మాత్రమే బాధనొందు చకోరాంగనలకు తనకరంబులనాహారంబుగ నిచ్చిప్రోచినట్లునీవునురేయింబవళ్లు వియోగతాపముచేఁ బరితపించుచున్న నన్ను నీవు నమృతకరుండవగుటచే (ఉదకముగల్పించువాఁడు) ప్రియుని వృత్తాంత కథనముచే నాతాపోపశమనంబుఁ జేయనర్హుఁడవని తాత్పర్యము. చకోరములు వెన్నెల పులుగులు. అవి రాత్రులయందు వెన్నెలనుతిని బ్రతుకుననుట శాస్త్రప్రసిద్ధము. « ప్రియసచివతా » సమానవయస్కులగు వారలకుఁ గలుగుస్నేహము సచివత, అని భిన్నవయస్కులగు వారల స్నేహముకంటె నెక్కువ పట్టుగలది. అట్టి దృఢసౌహృదముగల్గుట వలననే యక్షుఁడీ వార్త వీనిచే నంపియుండునని తెలిసికొనినదానివలె నీయుక్తి కన్పట్టుచున్నది. « కథంకారం » అనునది రామాయణమున హనుమత్సందేశము విని జనకాత్మజయడిగిన «క్వతే రామేణ సంసర్గః కథంజానాసిలక్ష్మణం వానరాణాంనరాణాంచకథ మాసీత్సమాగమః » అను ప్రశ్నను తలపించుచున్నది. మేఘసందేశమున నాయక్షుఁడు « హరశిరశ్చంద్రికాధౌతహర్మ్యా ఇందోర్దైన్యం... బిభర్తి » « పాదానిందోరమృతశిశిరాన్ » « పరిణతశరచ్చంద్రికాసు » ఇత్యాదుల పలుమారు చంద్రసామాన్యముఁ దెచ్చుటవలనను «(హరి శిరశ్చంద్రికాధౌతహర్మ్యా » యని చెప్పుటవలన,) వీరికెల్లపుడు చంద్రసహవాసము గలుగుట సూచించుచు నిచ్చట నీకవి యక్షాంగనవాక్యముల ద్వారా దానిని దృఢపఱచుచున్నట్లు కన్పట్టును. « ఆతాపం » ఉత్తరమేఘమున యక్షుడు తనప్రియురాలట్ల వహితయై తనవార్తను వినుటకు కారణముగా

« కాంతోదంతస్సుహృదుపనతస్సంగమాత్కించిదూనః » (ఉ. మే. 39)
అని చెప్పియున్నాడు. ఇప్పుడీమెయు నట్లనే తలఁచెనని తోఁచెడిని.

శ్లో. స్యాచ్చేత్త్వే తథ్యేతరవచనతా తే హితాత్మః ప్రియో మే
తత్తద్వృత్తం రహసి జనితం కిం వదేత్ప్రత్యయేన
తస్మాత్తస్య స్థితిమవిరతం సాధు జానాసి సాధో
నిశ్శంకం మే వద వివిధమప్యద్య తత్ప్రీతిదం స్యాత్ ॥ ౧౮.

చ॥ అనృతములాడుదేనియు, రహస్యములన్నియు నీకు జెప్పునా ?
ననుబ్రియకింపనిన్నిటకు నాథుఁ డుపంపున ? కాన చెప్పు నా
ఘనచరితంబు నీకెఱుక దుఃఖమొ? తోషమొ? కూర్చుగాక శం
కనువిడి చెప్పసత్యమును, కౌతుకమయ్యెడినాకు నోఘనా ॥

అర్థము. త్వే = నీకు, తథ్యేతరవచనతా = అబద్ధమాడుట, స్యాచ్చేత్ = అయినట్టయితే, (అనగా నీవబద్ధములాడువాడవైతే) హితాత్మః = తనకు ఇష్టమైన మనస్సుగలవాఁడగు, మే ప్రియః = నాభర్త, రహసి = ఏకాంతమున, జనితం = జరిగిన, తత్తద్వృత్తం = ఆయావృత్తాంతమును, ప్రత్యయేన = నమ్మకముతో, వదేత్కిం = చెప్పనాయేమి. తస్మాత్ = అందువలన, సాధో = ఓ మహాత్ముఁడా, తస్య = వానియొక్క, స్థితిం = ఉనికిని, అవిరతం = ఎడతెగకుండఁగా, సాధు = బాగుగ, జానాసి = ఎఱిగియుందువు, మే = నాకు, నిశ్శంకం = సంశయములేక, వద = చెప్పుము. తత్ = అది, వివిధమపి = ఎట్టిదైనను, అద్య = ఈసమయమందు, ప్రీతిదం = సంతోషకరము, స్యాత్ = అవును.

తాత్పర్యము. నీవు అబద్ధము లాడువాఁడవైనచో రహస్యమైన యాయావృత్తాంతమును, నాహితమును గోరు భర్త నీకెట్లు నమ్మకముతోఁ జెప్పియుండును. కనుక నీవతని యథార్థమగు వృత్తాంతమునంతను సాకల్యముగ నెఱిగియుందువు. ఓ మహాత్ముఁడా నాప్రియుని నడవడినాకు సంతోషముఁ జేయునదైనను కాకున్నను సంశయింపక యావత్తు చెప్పుము. అది యెట్టిదియైనను నాకీసమయమున సంతోషమునే చేయును గాని విరుద్ధముగా నేరదు.

« హితాశః » మేఘునిచేత తనకుభర్తస్థితిఁజెల్పినఁగాని తనకాంత జీవింప నేరదని నమ్మినవాఁడై, యిట్లు మేఘునిచే నీవార్తఁ బంపినవాఁడు గనుక నే హితమగు యాశయము గలవాఁడగుచున్నాఁడు. అందువలన నేరహస్య వృత్తాంతములఁగూడ వీనికిఁ జెప్పియుంపెను. ఇట్లీమె చెప్పుటచేత తనయందంత ప్రేమగలవాడని తెలిసి « దయితా జీవనాలంబనార్ద్ర...త్రిం » అను మేఘసందేశమందలి వాక్యమును మారువలుకుచు నున్నట్లున్నది.] « సాధ్వో » యనునది మేఘుఁడు విశ్వాసపాత్రుఁడై, లోకోపకార మకారణముగనే (ఒకరియపేక్ష లేక వర్షాదులనిచ్చుటచే) జేయుసమర్థుఁడని చాటుచున్నది. ఆమెకు వీనియందుఁగల గౌరవాతిశయమును వెల్లడించుచున్నది. « నిశ్శంకంవద » అనుటవలన యక్షుఁడు మేఘునితో నడ్డములేక లోనికి ప్రవేశించి వర్తమానముఁ జెప్పుమనినట్లీమెయు ప్రియోదంతశ్రవణ కుతూహలముచే ప్రియాభిప్రాయాను సారిణియైనట్లు స్పష్టీకరించుచున్నది.

« వివిధమపి » భర్తయొక్క నడవడి యేకాంతముగా నుంటుటచే నన్యస్త్రీలోలత్వాది వ్యాపారముగలదై నప్పటికి జడియక చెప్పుమనుట

« తత్ప్రీతిదం » అనుటచే భర్తృసౌఖ్యము నే సదా కోరుచుండుటచే నాథుండన్యకాంతాసక్తుఁడైనను వానియందసూయాదులు లేకుండునట్లు కనబడుటవలన నీమె పాతివ్రత్యము విశదీకృతమగుచున్నది.

శ్లో॥ నష్టంహ్యానే శ్రవణ పదవీసంప్రవిష్టంనివేద్య
ప్రాణాన్భర్తుంరమణ చరితంసాధువీయామమద్య
తస్మాత్వత్త్వ్యర్విరహవిధుతం జీవితంసాంప్రతంతే
కర్తుంయుక్తంస్థిరపరిచితం సాంప్రతంయద్వశంతే ॥ ౮౯.

చ॥ చెడినదిమానసంబిపుడు నీకురభర్తృకథామృతంబుదాఁ
గదువఢ్ఢిఁబ్రాణముల్నిలుపఁగా దలపోయుచు నుండెనాథుప్రే
ముడినిఁగ్రహించి, నీచెలిమిఁబొందియు, జీవితమిప్డునీకులోఁ
బడియె, నుపేక్షసేయఁదగవా బ్రతికింపగదోయిమేఘుడా ॥

అర్థము. నష్టం = చెడిపోయిన, మేహృత్ = నామనస్సు, శ్రవణపదవీసంప్రవిష్టం = శ్రోత్రమార్గమునుపొందిన, రమణచరితం = భర్తృవృత్తాంతమనెడు, సాధు = యోగ్యమైన, పీయూషం = అమృతమును, అద్య = ఇప్పుడు, నిషేవ్య = సేవించి, ప్రాణాన్ = జీవమును, ధర్తుం = వహించుటకు, యాతతే = (అనెడు పదమధ్యాహారము) యత్నించుచున్నది. తస్మాత్ = అందువలన, పత్యుః = భర్తయొక్క, విరహవిధుతం = వియోగముచేఁబాధపడినట్టియు, సాంప్రతం = ఇప్పుడు, స్థిరపరిచితం = బాగుగపరిచయముఁగలదై, తే = నీకు, వశంయత్ = స్వాధీనమైనదో అట్టియు, జీవితం = ప్రాణము, యుక్తం = శరీరముతో గూడినదానిగా, కర్తుం = చేయుటకు, సాంప్రతం = తగినది.

తాత్పర్యము. నామనస్సు భర్తృవియోగమువలనఁ జెడిపోయినది. కాని నేనిప్పుడు వానివృత్తాంతమనెడి యమృతపానముఁజేసి బ్రతుకఁదలఁచుచున్నాను. అట్లుచెడిన నామనము నీయందధీనంబయ్యెఁ గావున సంతపరిచయము గలదాని నుపేక్షింపఁజనదు. కావున నన్నుఁబ్రదికింపుము. "నష్టం హృత్" భర్తృవియోగముచే బాహ్యవిషయాసక్తి మఱచుటెగాక, మనస్సిప్పుడు భర్తృనిష్ఠముగుటవలన నాంతరిక వ్యాపారశూన్యంబు నయ్యెననుట. "స్థిరపరిచితం" ఆమె, రమణకథాస్వాదనమునను జీవింపఁబడి, మేఘుఁడు చెప్పు వర్తమానము వినుట యందత్యంత కుతూహలముగలదయ్యెను. అందువలననే "వశం" ఆమెమనస్సు మేఘుని యధీనమయ్యెను. ఈమెమాటలకు సరిగ నుత్తరమేఘమునయక్షుఁడు "ఉత్కంఠోచ్ఛ్వసితహృదయా" శ్రోష్యత్యస్మాత్పరమవహితా" (ఉ. మే. 39 శ్లో) అని చెప్పియుండుటచే, వీరిరువురుల భావముల బాగుఁదెలిసికొని యుండిరనియు నందువలన వారియన్యోన్యమున భేదచింతయు వ్యక్తమగుచున్నది.

శ్లో॥ ఏవంతస్యాంమృదులవచసీత్యుక్త్వవత్యాంయువత్యాం
సౌహార్దాంచన్మతిధృతి తయాసంగతప్రశ్రయోసౌ
భాస్వత్కీర్తిర్మిపకుము దినీంసమ్మదంసంప్రణేతుం
చక్రైజైవాత్రృక ఇవతదాగాస్సుధామాధురీకాః ౨౦.

చ॥ మృదులములైన వాక్కులిటులింపుగఁ బల్కఁగ, యక్షకాంతనా
రిదము ప్రమోద ధైర్యముల వృద్ధిని జెందినబుద్ధి, నమ్రితన్
బాదలుచుఁ బ్రొద్దు వేఁడిమికిఁ బోడిమివీడినఁ గల్వ రాజనా
సదయత గోసుధాతతులఁ జల్లెను బెల్లుగనుల్లసిల్లగన్ ॥

అర్థము. తస్యాంయువత్యాం = ఆయక్షకాంత, మృదులవచసి = మార్దవముగల వాక్కులుగలదై, ఏవం = ఇట్లు, ఉక్తవత్యాం = చెప్పినదగుచుండగా, సౌహార్దాంచన్మతిధృతితయా, సౌహార్ద = స్నేహముతో, అంచత్ = ఒప్పుచున్న, మతిధృతితయా = బుద్ధిధైర్యములు గలవాఁడగుటచేత, సంగతప్రశ్రయః = ఒప్పుచున్న యడకువగలవాఁడై, అసౌ = ఆమేఘుడు, ఘస్రక్లిష్టాం = సూర్యకాంతివలన వాడిపోయిన, కుముదినీం = కలువతీగను, జైవాతృక ఇవ = చంద్రుఁడువలె, సమ్మదం = వికాసమును, సంప్రణేతుం = చేయుటకు, తదా = అప్పుడు, సుధామాధురీకాః = అమృతమువలె మధురములగు, గా ఇవ = కిరణములవలెనున్న వాక్కులను, చక్రే = చేసెను. అనగా చెప్పెననుట.

తాత్పర్యము. ఇట్లా యక్షకాంత మృదువులగు వాక్కులతో నామేఘునకు నమ్మకము పుట్టించుచు మాట్లాడగా, నామేఘుఁడు వృద్ధినొందిన స్నేహమును మనోధైర్యమును గలవాఁడై యడఁకువగలిగి, పగలు సూర్యకాంతిచే వాడిపోయిన కలువతీగను చంద్రుఁడు తనయమృతంపు కిరణములతో వికసింపఁజేసినట్లు, అమృతంపు తేటలను తనమాటలచే విరహార్తయై కృశించిన యామెకు సంతోషముఁ జేయుచు నిట్లనియె. "మృదులవచసి" పూర్వశ్లోకములయందు ప్రియోదంత వివరణమును, వియోగతాపోపశమనార్థిత్వమును, వివిధప్రియవార్తాశ్రవణకుతూహలంబును, జీవితదానమునుం గ్రమంబుగ గోరుచు, వినయానునయపాతివ్రత్యదైన్యాదులసూచించుటచే, నామెవాక్కులందు మృదుత్వారోపణ జేయంబడియె. "సౌహార్దాంచ...తయా" మొట్టమొదట నాయక్షిణి యెవఁడో యని శంకించినదై విముఖియగుటవలన మేఘుడు కొంత సంకోచించినవాఁడైనను, ఇట్టియామెవాక్యముల వినినతోడనే, స్నేహాతిశయమున

వాఁజెప్పఁబోవుహర్షఁ జెప్పుటకు ధైర్యమును వానిమనమున జనించినవి. కాని « సంగళత్ప్రశ్రయాః » అనుఁకువమాత్రము విడువలేదు. మఱియునిది దౌత్య లక్షణము «జైవాతృకః» అనునది జీవనదాతయందును ప్రసిద్ధముగాన, సూర్య తాపక్లిష్టమగు కలువతీగను చంద్రుఁడువలెనే, వియోగతాపఖిన్నయగు నాయ కికి కుశలవార్తఁ జెప్పి ప్రాణదానముఁ జేసి రక్షించుట సహజమని తాత్పర్యము. « గాస్సుధామాధురీకాః » పరునిచే బాధపెట్టఁబడిన కుముదుని చంద్రుని కర స్పర్శనమున నెట్లు ప్రకాశించెనో అట్లె « కాంతోదంత ... కించిదూనః » అని యక్షుఁడు చెప్పినట్లీమెను వీనిమాట లమృతప్రాయములై నిర్వృతగఁ జేయు నని తెలియుచున్నది.

శ్లో॥ యత్తే ప్రేయాన్మయి సదయమాగాత్తనూజత్వభావం
దూరేతస్మిన్నపిచభవసి ప్రేమధూర్నిర్భరాత్మా
నూనంతస్మాదహముపగతో న్యాయతస్తాతభావం
పుత్రింమత్వాతవహృదయసంభాషణం నిర్విశంకా॥

చం॥ ననుసుతుఁడంచుఁ బ్రేముడిమనంబున నెంచెను, నీప్రియుండు నీ
వునుఁగడుదూరముండియును, బుత్రునిరీతిని బ్రేమఁజూపనా
కునుదలపంగఁబాడిజనకుఁడవలెనీ పతిఁజూడనన్నునం
దనునిగనెంచినీమదిని దల్లిరొ శంకనుమానిపల్కుమా ౨౧.

అర్థము.—యత్ = ఏహేతువువలన, తే = నీయొక్క, ప్రేయాన్ = భర్తయగు, సః = ఆయక్షుఁడు, దయయా = కరుణచేత, మయి = నాయందు, తనూజత్వభావం = పుత్రుఁడనెడితలంపును. ఆగాత్ = పొందెనో, తస్మిన్ = ఆట్టినీభర్త, దూరేఽపిచ = దూరమందున్నను, ప్రేమధూర్నిర్భరాత్మా = ప్రేమాతిశయముచేనిండినమనస్సుగలదానవు, భవసి = అగుచున్నావో, నూనం = నిశ్చయముగ, తస్మాత్ = అందువలన, అహం = నేను, న్యాయతః = న్యాయముగనే, తాతభావం = తండ్రియనెడునభిప్రాయమును ఉపగతః = పొందినవాఁడను, (కావుననన్ను) పుత్రం = కుమారునిగ, మత్వా = తలఁచి, తవ = యొక్కహృద. యసంభాషణం = మనస్సునందలిమాటనుగూర్చి, నిర్విశంకా = సందేహములేనిదానవు. భవ = కమ్ము.

తాత్పర్యము.—నీభర్తయగు యక్షునికి నాయందు పుత్రప్రేమగలిగినది ఆయనదూరమందున్నను, మద్విషయకమగు వానియభిప్రాయముఁ దెలిసికొనిన దానివలెనే నీవును నాయందు, పూర్ణమగు వాత్సల్యముఁ జూపించుచున్నావు. కనుక భార్యాభర్తలగు మీరిరువురు నాయందు సమానమగు పుత్రవాత్సల్యముఁ జూపుటవలన నాకుయక్షునియందుఁ గలిగిన పితృభావము న్యాయముగనే యున్నది. అందుకని యాపుత్రభావము స్థిరపఱుప, మనమున నెంతమాత్రము సంశయింపక నీమనస్సులోని మాట చెప్పుము. "నిర్విశంకా" పూర్వమున నామెకుఁగలిగిన చోరాద్యనుమానముల మనమునుంచక, యక్షుఁడు తనయందు తనూజత్వభావము గల్గియుండుటవలన (ఆత్మావై పుత్రనామాసి యను ప్రత్యర్థమునను సరించి) వానిస్వరూపముగనే యెంచి వెనుకతీయకరహస్యసంభాషణాదికము జరుపుమనుట.

శ్లో॥ జల్పంతంతంనిజచరణ యోస్సంపతంతంయదృచ్ఛా
నారాకారంవినయ భరితంసాపయోదంనిరీక్ష్య
ఉత్తిష్ఠంతీశయనతలతః ప్రేమపూర్ణాంతరాత్మా
పశ్యంతీతందినకరకరస్ఫారనీరేజనేత్రా ॥

చ॥ తనపతివార్తనిట్లు విశదంబుగఁ జెప్పుచునారరూపముఁ
గనివినయంబునన్ నతులనంతముగా నొనరించుమేఘునిన్
గని, దిగిసెజ్జ, నానినటుఁగాంచెను, ప్రేమరసోదితాత్మయై
దినకరచారుసారఘృణిదీపితపద్మపలాశనేత్రయై ॥ ౨౨.

అర్థము.—సా = ఆయక్షాంగన, జల్పంతం = ఇట్లుచెప్పుచు, నిజచరణయోః = తనపాదములయందు, సంపతంతం = పడుచున్నటువంటియు, యదృచ్ఛానారాకారం = కామరూపుఁడగుటచే నుదకరూపధారియయినట్టియు, వినయభరితం = అడఁకువతోఁగూడినట్టియు, పయోదం = మేఘుని, నిరీక్ష్య = చూచి, శయనతలతః = పక్కనుండి, ఉత్తిష్ఠంతీ = లేచినదగుచు, తం = ఆమేఘుని, ప్రేమపూర్ణాంతరాత్మా = ప్రేమచేనిండినమనస్సుగలదై, పశ్యంతీ = చూచుచు, దినకర = సూర్యునియొక్క, కర = కిరణములచే, స్ఫార = వికసిం

చిన, నీరేజ = పద్మములవంటి, నేత్రా = కన్నులుగలదనుచు, తస్థౌ = ఉం
డెను. ఇది అధ్యాహారము.

తాత్పర్యము.—ఇట్లు చెప్పుచు నామేఘుఁడామె పాదములమీఁదఁబడి వినయముతో నామెకు నమస్కరించెను. ఇచ్ఛాధీనమగు స్వరూపముఁగలవాఁడు సుచకరూపుఁడునైన యామేఘునిఁ జూచి తానుపడుకొనియున్న శయ్యనుండి లేచినదై, పరిపూర్ణమగు ప్రేమగలదనుచు, సూర్యకిరణముల తాపుచే బాగుగ వికసించిన తమ్మిరేకులవలె ప్రకాశించుచున్న నేత్రములతో వానిని జూచెను. "చరణయోః న్యపతత్" నమస్కరించుటవలన మేఘుఁడు తన వినయగౌరవాధిక్యమును వెల్లడించుటే కాక, తనపుత్రభావము నంగీకరించి నిశ్శంకముగ నిభక్తవిషయమును వార్తఁ దెలిసికొమ్మని వేడుకొనుచున్న వానివలె నున్నాఁడు. మాతాపితలకు గురుదైవములకు సాష్టాంగ నమస్కారము ధర్మశాస్త్రవిహితముగాన, తల్లిగా భావించిన యామెకు సాష్టాంగనమస్కారము చేయుటచే జ్ఞానకాండోక్తమునఁ జెప్పినమాటను క్రియారూపమున గూడ సమర్థించినాఁడు. "యథేచ్ఛా" అనునది మేఘుఁడే సమయమున నేరూపము కావలెనన్న నారూపము ధరింపగలఁడని సూచించుచు "కామరూపం" అను యక్షునిమాటను స్మరింపఁజేయుచున్నది. "స్ఫారనీరేజనేత్రా" ఇది వలపు కన్నీళ్లతో నిండి వాడియున్న యీమెకన్నులు, మేఘునిఁ జూచుటవలనను, ఆమేఘుఁడు తనపాదములమీఁదఁబడి సానుభూతిని విశ్వాసమును జూపుటవలనను, పెనిమిటియందలి ప్రేమాతిశయముచే నామెకన్నులు విప్పారినవి. ఈవిశేషము ఉత్తరమేఘమున యక్షుఁడు చెప్పిన "త్వయ్యాసన్నే నయనముపరిస్పందిశంకే మృగాక్ష్యాః, మీనక్షోభాచ్చలకువలయశ్రీతులామేష్యతీతి" (ఉ. మే. 34 శ్లో.) యనుమాటను జ్ఞాపకము చేయుచున్నది.

శ్లో. దాక్షిణ్యంహిప్రవిదితగుణః పూరుషాణామజస్రం
మాతుస్త్వేయంత్వదృతకథ నాత్రిత్యయాన్నామకీస
సల్లాపేత్వంగళిత విశోయస్సత్యమేవానుయాంత
స్తస్యావస్థాంకథయసకలాంవంచనీయాసినాస్మి॥

చ॥ పురుషులకెల్లదక్షిణతముఖ్యమగాఁగావున నీవుసత్యవా
క్స్ఫురణినిఁజూపఁగోపపడ, సంశయమున్విడినాదువాక్కును
స్థిరమనినమ్మిసత్యముగఁజెప్పుము నాప్రియవృత్తమెల్లనో
సరసుడమోసగించుటకుఁ జాలినదాననె, నీవెఱుంగవే॥ ౬౩.

అర్థము.— పురుషాణాం = పురుషులకు, దాక్షిణ్యంహి = దక్షిణనాయకత్వమే, అజస్రం = మిక్కిలి, ప్రవిజితగుణః = ప్రసిద్ధమైనగుణము, (అంగుళిష్టు) త్వద్భృతకథనాత్ = నీవుసత్యముచెప్పుటవలన, మాపన్యాయం = కోపింపక, ప్రత్యయాత్ = విశ్వాసమువలన, మామకీనె = నాదయిన, జల్పే = మాటయందు, గళితవిశయః = పోయినసంశయముగలవాఁడవై, సత్యమేవ = యథార్థమునే, అనుయాతః = అనుసరించినవాఁడవై, సకలాం = సమస్తములైన, తస్య = నాప్రియునియొక్క, అవస్థాం = స్థితిని, కథయ = చెప్పుము. అస్మి = నేను, వంచనీయా = వంచింపతగినదానను, నాస్మి = కాను.

తాత్పర్యము.— పురుషులకు దక్షిణనాయకత్వము-అనఁగా సుదారస్వభావము వహించుట మిగుల ప్రశంసనీయము. అందువలన నీవు నే నేమియును కోపింతునో యని సంశయింపక యథార్థముగ నే యతని వృత్తాంతమును, నన్ను మోసపుచ్చక చెప్పుము.

యక్షుఁడు తనయాత్రయందు తనభార్యకు నమ్మకము గలుగుటకుగాను "త్వామపిశ్యామేకంతలగ్నాపురా మే" ఇత్యాది శ్లోకముల తమరహస్యవృత్తాంతమును చెప్పుమని మేఘునితో చెప్పియంపెను. ఆయక్షుఁడూహించినట్లుగనే, యీయక్షియు నట్టిరహస్యవృత్తాంతము నిదర్శనముగ కోరియే యిట్లు పలుకుచున్నట్లు కనుపట్టుచున్నది. "దాక్షిణ్యం" "తుల్యోఽనేకత్రదక్షిణః" అని పలువురు స్త్రీలయందు సమానభావముతో మెలఁగువాఁడు దక్షిణుఁడు. అట్టివాఁడు మిగుల సౌదార్యముగలవాఁడు కావలయును. తనభర్తయట్టివాఁడని తెలిసికొనినది గనుక నే, వానివర్తనె మెట్టిదైనను తనకు సంతోషముఁ జేయునని చెప్పినది.

శ్లో॥ తత్స్నేహార్ద్రప్రవిమలమనాజీవితేశస్యవార్తాం
శంసేదానీమితరవనితా సంగరూపాంచకామం
అస్మచ్చేతస్సమమఖిలతో వ్యక్తిభేదేపికీదృ
గ్వాస్యాత్తస్యాభిలషితమిదం సాధుపీయూషమేవ ॥

చ॥ వకుపయిసీకుఁగల్గుహితభావవి నిర్మలచిత్తవృత్తితోఁ
బరవనితానురాగమున, భాసిలియున్ననుఁగచ్చరిత్రముల్
వెఱవకచెప్పుమాప్రియునివృత్తముమాకును, మేనుభిన్నమై
పఱలినజిత్తమొక్కటియె, వానిప్రియంబె సుధారసంబగుఁ జిక

అర్థము.—తత్స్నేహార్ద్రప్రవిమలమనాః = వానిస్నేహముచేనిర్మలమైన మనస్సుగలవాఁడవై, ఇతరవనితాసంగరూపాంచ = అన్యస్త్రీసంభోగరూప మైనటువంటియు, జీవితేశస్య = భర్తయొక్క, వార్తాం = కథను, ఇదానీం = ఇప్పుడు, కామం = యథేచ్ఛముగ, శంస = చెప్పుము. వ్యక్తిభేదేపి = శరీరములువేరైనప్పటికి, అస్మచ్చేతః = మామనస్సు, అఖిలతః = అన్నివిషయములను సమం = ఒక్కటియే. తస్య = వానియొక్క, అభిలషితం = కోరిక, కీదృగ్వాస్యాత్ = ఎట్టిదైనకానిమ్ము, ఇదం = ఇది, సాధు = యోగ్యమైన, పీయూషమేవ = అమృతమువంటిదె యగును.

తాత్పర్యము. అతనిస్నేహముచేత నిర్మలమైన మనస్సుగలవాఁడవు గనుక, నన్యస్త్రీ సంగరూపమైనను సరె యతని వృత్తాంతమును యథేచ్ఛగాఁ జెప్పఁగలిగియుందువు. మేము రెండురూపములు ధరించియుండినను ప్రతికార్యమందును మామనస్సొక్కటియే. అతఁడెట్టికోరిక కోరిచేసినను ఆపని నాప్రస్తుతావస్థయందమృతతుల్యమేయగుగాని, కోపకారణంబుగానేరదు.

శ్లో॥ వ్యాధిగ్రస్తప్రకృతివికలస్స్యౌషధిస్తిక్తరూపా
పాదత్తేహిప్రకృతిమహితాసంహృతాశేషజాడ్యా
తస్మాదన్యప్రకృతి విరసంచాపివృత్తంమనోజ్ఞం
తస్యస్యాదిత్య విరతమహంసాధువృత్తంహిమన్యే ॥

చం॥ కటువుగనున్నరోగికి సుఖంబొనరించునుమంచిమందుసం
కటములనెల్లఁబాపియిటు, కాంతుమనోజ్ఞ చరిత్రమెంతయేఁ
గుటిలతనూననిమ్ము, వినగోరెద సాధుచరిత్రమట్లునా
యటమటఁదీర్పఁగాఁదగినయౌషధమింకొకఁడుండునేఘనా ౫౫.

అర్థము. ప్రకృతిసహితా = స్వభావసిద్ధమగు ఓర్వము చేనొప్పుచున్న, ఓషధిః = జాడ్యనివర్తకమగువస్తువు, తిక్తాపి = చేదుగలదైనను, సంహృతాశేషజాడ్యా = పోఁగొట్టఁబడినసమస్తరోగములుగలదై, వ్యాధిగ్రస్తప్రకృతివికలస్య = రోగమువచ్చిస్వభావముచెండి వికారముఁ బొందినవానికి, ఆదత్తేహి = పూర్వపుఆరోగ్యమును చేయుచున్నదిగదా. తస్మాత్ = అందువలన, తస్య = అట్టి, అస్య = ఈనాభర్తయొక్క, మనోజ్ఞం = స్వభావమునందు దరమైన, వృత్తం = వృత్తాంతము, ప్రకృతివిరసంచాపి = స్వభావమునుండి చెడిపోయినదైనను, అవిరతం = మిక్కిలి, సాధువృత్తంస్యాదితి = మంచిదియగువని, అహం = నేను, మన్యే = తలఁతును.

తాత్పర్యము. జాడ్యనివర్తన సామర్థ్యముగలయోషధివిశేషము చేదించునప్పుడు చెడుగానున్నను, రోగికి నారోగ్యముఁ జేయురీతి, స్వభావమునఁ దొఱగ్యముగ నాభర్తవృత్తాంతము ప్రస్తుతమున నవ్యసంగాపలచే వినుటకు కఠినముగా నుండునదైనను, ఎల్లైననతనికి సుఖము నే కోరెదు నాకు నరివిన నింపుగనే యుండును గాని కటువుగాను.

శ్లో॥ లోకేవస్త్వాన్యపికతిచన స్వస్వభావేనచేతో
వైకల్యాపాదనపటుతరాణ్యప్యనేహప్రకృత్యా ।
ఇష్టానిస్యుర్నగరలమసువ్యాధిసంగ్రస్తకాయ
స్యాస్తేకింవాతదవసరభూవైః కృతాక్షేపదక్షం ।

చం॥ కరమువికారముల్సలుపఁగాఁదగు వస్తుచయంబుకాలవై
ఖరినిమనోహరంబగుటఁగాంచవె, యెప్పుడుఁజంపఁజాలినన్
గరలముప్రాణముల్నిడుచు కాలమునందు సుధాసమంబుగా
వఱలుచుసర్వరోగములఁ బాపఁగలేదొకొజీవనప్రియా ॥ ౫౬.

అర్థము.—లోకే = ప్రపంచమందు, కతిచన = కొన్ని, వస్తూని = వస్తువులు, స్వస్వభావేన = తమస్వభావముచేత, చేతోవైకల్యాపాదనపటుతరాణ్యపి = మనస్సునకువికారము చేయుటయందు మిక్కిలి సమర్థములైనను, అనేహాప్రకృత్యా = కాలస్వభావముచేత, ఇష్టాని = ఇష్టములైనవి, స్యుః = అవును. అసువ్యాధిసంగ్రస్తకాయస్య = ప్రాణాపాయకరమైన రోగముచే పీడింపఁబడుచున్నశరీరముగలవానికి, గరలం=విషము, తదవసరభూవైకృత్యాక్షేపదక్షం, తదవసరభూ= ఆసమయమందైన, వైకృత = వికారమును, ఆక్షేప = పోఁగొట్టుటయందు, దక్షం = సమర్థమైనది, నస్యాత్ కింవా = కాదాయేమి.

తాత్పర్యము.—లోకమందు విషము ఎప్పుడును తనను సేవించినవాని ప్రాణమునుతీయు స్వభావము గలదైనను, ప్రాణాపాయసమయమున వ్యాధిపీడితుఁడైన వానిబాధపోఁగొట్టి ప్రాణమిచ్చునట్లుగా, నాప్రియునినడవడి, మఱొకప్పుడు వినుటకు కష్టముగా నుండునదేయైనను, సమయమునుబట్టి యిష్టముగనే యుండును. సమయమనగా ఎట్లైన నతడు జీవించియుండిన చాలుననియు ఆతడు సుఖముగనుండినగాని తనప్రాణములు దక్కవనియు తలంచుచున్న కాలమని తాత్పర్యము.

శ్లో॥ భర్తుర్మోదేప్రభవతి యయామోక్ష్యతేత్యక్తశంకం
సంకోచేనత్యుపగతనయాంఖిద్యతేసాసతీహి ।
ధర్మజ్ఞాస్తేసుకృతచరితాః కామసక్తాశయానా
ముద్ధారార్థంకలుష జలధేస్సంవదంత్యేవసర్వే ॥

చం॥ పెనిమిటిసంతసించుతఱి ప్రీతివహించుట, శంకమానుచుక్
పనవినభర్తదుఃఖముల బాములనొందుట,నీతివేదియా ।
ఘనతరసాధ్వీలక్షణముగా వచియింతురు ధర్మవేత్తలా
మనసిజతాపవార్ధి పరిమగ్నులనుద్ధరణంబొనర్పగాక్ ॥ ౨౭.

అర్థము. యయా = ఏస్త్రీచేతను, త్యక్తశంకం = నిస్సందేహముగా, భర్తుః = పెనిమిటికి, మోదే = సంతోషము, ప్రభవతిసతి = కలిగినదగుచుం

డగా, మోద్యతే = సంశోషించునో, సంక్షోభేసతి = విచారముసంభవింపగా ఉపగతనయం = తెలిసికొనినసీతిమార్గముగలదై, ఖిద్యతే = విచారించునో, సా = అట్టిస్త్రీ, సతీహి = పతివ్రతగదా. (అనునీమాటను) కేసుకృతచరితాః = పుణ్యాత్ములైనట్టివారు, సర్వే = సమస్తులైన, ధర్మజ్ఞాః = ధర్మశాస్త్రవేత్తలు, కలుషజలధేః = పాపసముద్రమునుండి, కామసక్తాశయానాం = మన్మథపీడితులగువారియొక్క, ఉద్ధారార్థం = రక్షించుకొఱకు, సంవదంత్యేవ = చెప్పుచునేయున్నారు.

తాత్పర్యము. మన్మథపీడితులైనవారిని పాపసముద్రమునుండి రక్షించుటకే అనగా దుర్మార్గములఁ జొరకుండునట్లు చేయుటకే, మనువు మొదలగు ధర్మజ్ఞులందఱు, భర్తసంతోషముఁ జెంద సంతసించునదియు, దుఃఖము నొందిన తానును ఖిన్నయగుస్త్రీయే పతివ్రతనుగా నెన్నుచున్నారు. అనగా భర్తగుణదోషములను గణింపక, యతనిసుఖదుఃఖములు తనవిగా నెంచినదె పతివ్రత.

“ దాక్షిణ్యంహి ” ఇత్యాది 23 వ శ్లోకము మొదలు 27 శ్లోకమువఱకు నీయక్షాంగన తనకు పుత్రసమానుఁడగు మేఘునిఁ జూచి తనభర్త యన్యవనితాసంగరూపాది వ్యాపారమున నుండినను సంశయింపక చెప్పుమని పదేపదే యడుగుట గానవచ్చుచున్నది. లోకమున పురుషుఁ డన్యస్త్రీలోలుఁడై యుండిన, స్త్రీయయినను ఖండితవ్యాపారము నవలంబించుట సహజము. ఇంతేకాక యీయక్షీ యేస్వప్నమందైనను నాథుని పరస్త్రీసంగము సహింపకుండుట నుత్తరమేఘమున “ కితవరమయతీ ” (ఉ. మె. 51) ఇత్యాది యక్షుఁడు చెప్పిన రహస్యవృత్తాంతమున స్పష్టమగు చున్నది. కాని ఇప్పుడీమె తననాథుఁడన్యస్త్రీసక్తుఁడైనను ఆతనివర్తమానము తనకమృతప్రాయమనియు, వ్యాధిగ్రస్తునికి తిక్తమగునోషధివిశేషమారోగ్యమిడునట్లు, తన తాపమును బోగొట్టి బ్రదికించుననియుఁ జెప్పుచు నత్యాశచే దానినె వినగోరుటయించుక విరుద్ధంబుగ గాన్పింపవచ్చును. కాని ఇట్లీమె తలఁచుటకు నిమిత్తంబగు పాతివ్రత్యమె కారణము. మొదట యక్షుని శాపకారణ మీయక్షీయం దత్యాసక్తతయేయనియు కుబేరుఁడందువలననే భార్యనెడబాయుటయే శిక్షగా విధించెననియు, యక్షులతికాముకు లగుటవలన నీయక్ష యక్షాంగనలు

పతిస్మరణము, పతివియోగమున జీవించియుండునో లేదోయని శంకించిరనియు మేఘసందేశమున, «విరహశయనా» «జీవితాలంబనార్థీ» యిత్యాది యక్ష వాక్యములవలన తెలియుచున్నది. అట్లు శాపగ్రస్తుఁడగు తనభర్త యెనిమిది మాసములనుండి తనకెడబాసి జీవించియుండుట దుర్లభంబని తలఁచి, అన్యస్త్రీ సంగమాభావమునైనను జీవించియుండిన చాలునని యెంచినదై, స్త్రీసహజము లగు ఈర్ష్యాద్వేషాదికముల నిశ్చయమున విడిచి, ఇతరసమయముల సహింప శక్తిని కోరుచున్నది, తనభర్తృవిషయక పరమసంతోషమువలన తనకు ప్రాణహానికల్గునని యెంచని యాత్మానురతచే వివరించినది. ఇట్లుకోరుట «ఆర్తార్తే ముదితే హృష్టా ప్రోషితే మలినా కృశా । మృతే మ్రియేత యా నారీ సా స్త్రీ జ్ఞేయా పతివ్రతా» యను సనాతన ధర్మశాస్త్రము ననుసరించుటవలన పతివ్రతకు సహజమగు గుణమే కన్పట్టుచున్నది. మరియును «భర్తుర్మిత్రమ్» యనునది ఈమెకు ధర్మశాస్త్రమందలి జ్ఞానమును, నద్దాని ననుసరించి తాను సరణియును గూడ తెలియఁజేయుచున్నది. కావున, పతివ్రతయగు స్త్రీ తనభర్తకు సంతోషకరమగు నదేదియైనను తనకొకవేళ విరుద్ధముగనున్నను, దానియందలి విరుద్ధభావమును విడిచి సౌఖ్యముగానె స్వీకరించునని తాత్పర్యము.

శ్లో॥ త్వాంతంపశ్యేరవిరతమయుం చేత్పురాకీదృగాసీ
త్యంద్రప్రత్యాస్తేకథమివ మమప్రాణనాథో వనాన్తే ।
ఉత్ప్రాతథ్యంకమణకుశలోదంత సంప్రాణితం మే
హృత్పృష్టంపృష్టంసమభిమతతద్వార్తయానంతమవ్వ ॥

మ॥ మునునానాథునిగాంచి యుంటివిగదా పూర్వంబుదానెట్టులుం
డెనో యీవేళనెటుండెనో తెలుపఁగానిన్నోరెదో మేఘ, కా
నను, నక్కంబువచింపు భర్తృకుశలానందైక సంప్రాణితం
బనినాచిత్తమెఱింగి నాథచరితాలాపంబుచేఁ బెంపుమా॥ ౨౮.

అర్థము. త్వాం = నీవు, తం = అట్టివానిని, అవిరతం = చాలపర్యాయములు, పశ్యేశ్చేత్ = చూచితివేని, మమప్రాణనాథః = నాభర్త, వనాన్తే = అరణ్యప్రదేశమున, పురా = పూర్వమందు, కీదృక్ = ఎట్టివాడు, ఆ

సీత్ = ఆయెనో, సంప్రతి = ఇప్పుడు, కథమివ = ఎట్లుగా, ఆస్తే = ఉన్నాడో తథ్యం = నిజమును, ఉక్త్వా = చెప్పి, రమణకుశలో దంతసంప్రాణితం = భర్తకుశలవార్తచేc బ్రదికింపcబడిన, మే = నాయొక్క, హృత్ = మనస్సును, సమభిమతతద్వార్తయా = ఇంపగునావృత్తాంతముచేత, సంపుష్టం = పోషింపcబడినదానిగా, సంతనుష్వ = చేయుమా.

తాత్పర్యము. నీవు నాభర్తను పలుమారులు చూచియుందువు. ఆయన యరణ్యమందు మనుపెట్లులుండెనో ఇప్పుడెటులున్నాడో చెప్పుము. ఆతని కుశలవార్తcజెప్పి నన్ను బ్రదికించినాడవుకాని యతనిస్థితినిగూడc జెప్పి బలముc గలదానిగc జేయుము.

భర్తృవియోగపీడితులగువారు తమభర్త సమీపమునుండివచ్చినవాతను తమ భర్తయొక్క రూపాదికమును, తాత్కాలికావస్థనుc జెప్పుమని యడుగుటకు రామాయణమున నొక నిదర్శనముగానగు. హనుమంతుని, తనభర్తదగ్గర నుండివచ్చిన వాతయని తెలిసికొనినగోడనే, సీత ‘‘ కీదృశంతస్యసంస్థానం, రూపం రామస్యకీదృశం ’’ అని శ్రీరాముని యవయవపన్నివేశమును గురించియు, రూపలావణ్యాదులగురించియు, చెప్పుమని కోరినది. దీనివలన భర్తయొక్క నిజావస్థ తెలియగోరుటేకాక, పీడ భర్తయొక్క మాతయయినదిc నిశ్చయింపనిలచినట్లును గనపట్టుచున్నది.

శ్లో॥ ఏవంపృష్టఃప్రియవనితయాతేస్య యక్షోత్తమస్య
ప్రత్యాహ్రైనాంతరుణపురుషాకారదీప్రఃపయోదః ।
సాభిజ్ఞానంగదితుముపచక్రామవక్రాంకఢీర
స్తత్సౌరభ్యంమరుదివ పరంవర్ధయన్ప్రత్యయర్ధిం ॥

చం॥ అడుగcగనిట్లుయక్షునిప్రియాంగన, మేఘుcడుపూరుషాకృతిన్
పడయుచునామెతో బదులువల్కcగడంగెనుప్రేమవార్ధిధీ
రుcడునుమసౌరభంబును మరుత్తునుబోలివివృద్ధిసేయుచున్
వడిమదినమ్మకంబపుడు, బల్కెనభిజ్ఞగcదచ్చరిత్రమున్ అం.

అర్థము. తస్యయక్షోత్తమస్య = ఆయక్షశ్రేష్ఠునియొక్క, ప్రియావనితయా = భార్యచేతను, ఏవం = ఇట్లు, పృష్టః = అడుగఁబడినవాఁడై, పయోదః = మేఘుఁడు, తరుణపురుషాకారదీప్రః = ఒకయౌవనపురుషునియాకారముగలవాఁడై, ఏనాం = ఈమెనుగూర్చి: ప్రత్యాహ = ప్రత్యుత్తరమిచ్చుచున్నాఁడు. నక్రాంకక్షీరః = సముద్రగంభీరుఁడైనయామేఘుఁడు, మరుత్ = వాయువు, తత్సౌరభ్యమివ = ఆపుష్పములయందలి పరిమళమునువలె, ప్రత్యయర్ధిం = విశ్వాసాధిక్యమును, వర్ధయన్ = వృద్ధిఁబొందించుచు, సాభిజ్ఞానం = గుర్తులతోఁగూడునట్లుగా, వదితుం = చెప్పుటకు, ఉపచక్రామ = ప్రారంభించెను.

తాత్పర్యము.—ఆయక్షుని భార్యయిట్లడుగఁగా మంచియౌవనముచేఁ బ్రకాశించుచున్న యాకారము వహించిన యామేఘుఁడు, సముద్రునివలె నతిగంభీరుఁడై యామెకు ప్రత్యుత్తరమీయసాగెను. అట్లామేఘుఁడామె గుర్తులను సరిగఁజెప్పుచు మాట్లాడుటవలన, వాయువు పుష్పములయందు నిమిడియుండు పరిమళమును మెల్లమెల్లగ పరిసరదేశముల వ్యాపింపఁజేయునట్లు, ఆమెకామేఘుఁడు చెప్పిన కుశలవార్తవలన బొడమిన నమ్మకమంతకంతకు వృద్ధినొందసాగెను.

"తరుణపురుషాకార" మేఘుఁడు కామరూపుఁడగుటచేత, నుత్తరమేఘమున యక్షుఁడు చెప్పిన "గత్వాసద్యః కలభతనుతాం" మనువాక్యమునను సరించి, యట్లైన యక్షకాంత కనుపడిన నామె భీతిల్లునేమోయనియు, మిగుల నార్తులగువారి నోదార్చువిషయమున, తమతో సమానులగువారి సానుభూతియే వారి తాపోపశమనమునకుఁ దోడ్పడుననియు, పురుషాకారమును దాల్చియుండును. ఇట్లుచేయుటవలన పైఁజెప్పిన యక్షాదేశమును సమయోచితముగ నిర్వర్తించినవాఁడాయెను.

శ్లో॥ తతోఽఖండదండెప్రతివిలసతః సంశ్రితావక్రభావే
శ్రౌతాచారంపరము పగతేన్నై తదాశ్చర్యపాత్రం
ఆత్మీయశ్రీవిహితకమలాక్షేపమప్యక్షియుగ్మం
నిత్యంపుష్ట ప్రచురకమలానందమేవాతిభాతి ॥

చ॥ శ్రుతివిహితత్వమొందెగద, భ్రూయుగమించుకవక్రిమయ్యునీ
పతికడరెక్కువింతయగుఁ బాడిమె. కన్నవస్వీయకాంతివి
ర్జితకమలాభయయ్యును, సమృద్ధిగఁ బోషణచేయుచుండిసం
తతకమలాప్రమోదమునఘనంబుగ నీనుచునుండెఁ గన్నులో ॥౩౦॥

అర్థము.—భ్రూకోదండౌ = వానికనుబొమ్మలు, సంశ్రిత = పొందబడిన, ఈషత్ = కొంచెము, వక్రభావౌ = వంకరతనముగలవియైనను, పరం = మిక్కిలి, శ్రోత్రతాపం = చెవులవరకు నాక్రమించుటను, వేదోక్త ప్రవర్తనమునియు నర్థాంతరము. ఉపగతే = పొందినవి. ఏతత్ = ఇట్లుండుట ఆశ్చర్యపాత్రం = విస్మయమునకుదగినది. న = కాదు, అక్షియుగ్మం = నయనయుగము, అభ్రియా = లేనట్టి, శ్రియా = శోభచేతను, విహిత = చేయబడిన, కమల = పద్మములయొక్క, ఆక్షేపమపి = తిరస్కారము గలదైనను, నిత్యం = ఎల్లప్పుడు, పుష్ట = పోషింపబడిన, ప్రచుర = విస్తారమైన, కమలా = లక్ష్మి యొక్క, ఆనందమేవ = సంతోషముగలదియే యగుచు, అతితరాం = మిక్కిలి యొప్పుచున్నది.

తాత్పర్యము.—ఆయుతుని కనుబొమ్మలు కొంచెము వంకరలై చెవులవరకు నాక్రమించియున్నవి. అతని నయనయుగ్మము పద్మశోభను తిరస్కరించినదై నెప్పటికి లక్ష్మీకిని నాసస్థానమై యున్నది. ఇట్లు వీనిసౌందర్యసంపదను వర్ణించుచున్నాడు.

“ అవక్రీభావౌ ” యనుటవలన, కొంచెము వంకరలనియు, కుటిలస్వభావము గలవనియు శ్లేషవలన స్ఫురించుచున్నది. “ శ్రోత్రాచార ” మను దానివలనను కర్ణములవరకు వ్యాపించుటయు, వేదోక్తప్రవర్తనమునని యర్థద్వయము స్ఫురించుటవలన, కుటిలస్వభావముగలవానికి వేదోక్తప్రవర్తన గల్గుట విరోధము ప్రాప్తించుచున్నది. కాని వీనిభ్రూలతలు కొంచెము వంకరలయ్యును కర్ణాంతవ్యాప్తము లయ్యెననుటవలన వీనిసౌందర్యవర్ణనమగుటయె గాక విరోధమును పరిహరింపఁబడియె “ కమలాక్షేపం ” కమల + ఆక్షేప = కమలములతిరస్కరించునట్టి అక్షియుగ్మము “ కమలానంద ” కరమనుటవిరోధము

కాని «కమలా+ఆనంద» కమలాశబ్దము లక్ష్మీపరముగాన నేత్రములు లక్ష్మీనివాసస్థానము లనుటవలన నీయక్షుని యాభిజాత్యాదివర్ణనయు పైవిరోధమునకు పరిహారమును ప్రాప్తించుచున్నవి. «దీర్ఘభ్రూ బాహుముష్కస్తు చిరంజీవీధనినరః» అను సాముద్రిక లక్షణముంబట్టి కనుబొమ్మలు విశాలములగుటయు, «నేత్రయోర్వసతేలక్ష్మీః» అనుటంబట్టి నేత్రములు లక్ష్మీనివాసస్థానములగుటయు మహాపురుషలక్షణములు «కోదండ» యనునప్పుడు ఉపమేయము కనుబొమ్మ బాహ్యములగుటవలన విషయనిగరణమలంకారము. కాళిదాసు మేఘసందేశము వ్రాసియుండెను, సీతనుగూర్చి హనుమత్సందేశము మనమున నిడుకొని వ్రాసినట్లు కన్పట్టుచుండుటవలన. నిచ్చటను ఈకవి రామాయణమున హనుమంతుడు «రామఃకమలపత్రాక్షః» ఇత్యాది మహాపురుష లక్షణప్రతిపాదనముచే శ్రీరాముని వృత్తాంతము ప్రారంభించుటను «కమలాక్షేపమప్యక్షీయమాణం» అనియక్షుని యువయవ వర్ణనములచే ననుసరించెనని తోచెడిని

శ్లో॥ స్వస్యోల్లాసంపరివిదధతః శీతభానోఃప్రమోదే
నీకైవ శ్రీరివవిలసతో వక్త్రసంవ్యాజభాజః
సంమోదోద్యత్కుముదమణినాజ్ఞాతతత్క్లుప్తభాసా
భాతో నేత్రే వదనముకురేతస్యయక్షోత్తమస్య ॥

చ॥ తనకిలశీతభానుడుముదం బొనగూర్చెనటంచు గల్వయ
క్షునిముఖకైతవంబునను శోభిలుసోమున కాత్తమోదసూ
చనముగనిచ్చుపత్రముల నంపగ బోలుచుగన్నుదోయియా
యనఘునిమోముటద్దమున నమ్రా కాంతులనీనుచుండెడిన్ ౩౧॥

అర్థము — స్వస్య = తనకు, ఉల్లాసం = వికాసమును, పరివిదధతః = చేయుచున్నట్టిన్ని, వక్త్రసంవ్యాజభాజః = ముఖమును మిషనుపొంది, విలసతః = ప్రకాశించుచున్నట్టియు, శీతభానోః = చంద్రునియొక్క, ప్రమోదే = సంతోషమువిషయమై, జ్ఞాతతత్క్లృప్తభాసా = తెలియబడినచంద్రకృతమగుతనప్రకాశముగలదగు సమ్మోదోద్యత్కుముదమణినా = సంతోషయుక్తమగు (అనగా

పరిమళయుక్తమైన) కలువచేత, నీతె = తీసికొనిరాబడిన, పత్రైరివ = (కానుకగానొసగిన) దళములవలె, తస్య = ఆ, యక్షోత్తమస్య = నిధిభర్తయగుయక్షునియొక్క, వదనముకురే = అద్దమువంటిముఖమందు, నేత్రే = వీనికన్నులు, భాతః = ప్రకాశించుచున్నవి.

తాత్పర్యము, చంద్రకాంతిసోకినతోడనే పగలంతయును కాంతిహీనమై ముడుసుకొనియున్న కలువలు వికాసమునుఁ జెందుననుట లోకప్రసిద్ధము. లోకములో తమకెవరైన నుపకారమొనర్చిన వారికి తిరిగి కృతజ్ఞతాపూర్వకముగ నేదైన కానుక నొసఁగుదురు, ఇప్పుడీ యక్షుని నేత్రము లెట్లున్నవనఁగా, వాని ముఖచంద్రుఁడు తనకు వికాసమునుఁ జేయఁగా, మిగుల సంతోషించినదై యొక కలువ వానికి తనకృతజ్ఞతఁ జూపుటకై తనయొద్ద మేమియు లేకుండుటవలన రెండురేకులను మాత్రము కానుకగ నర్పింప నిచ్ఛయించినదై వానిసమీపమున నుంచెనోయన్నట్లున్నవి. అనగా ముఖము చంద్రునివలెను, కన్నులురెండు కలువరేకులవలె నున్నవని తాత్పర్యము.

“ పత్రై ” అనుటవలన దళములనియు, “ సంమోద ” మనగా సంతోషమనియు, పరిమళమనియు నర్థాంతరములు గన్పట్టుచున్నవి. అట్లనుటచే లోకమున తమకు సంతోషముఁ జేయువారలకు వాహనాది బహుమానము నొసఁగినట్లు, ఈకలువ చంద్రునివలన వికసింపఁజేయఁబడి, పరిమళరూపమగు సంతోషముగలదై వాహనశబ్దవాచ్యములగు పత్రములను మాత్రము కానుకగ నర్పించి తనకృతజ్ఞతను జూపినది. “ వక్త్రసంవ్యాజభాజః ” లోకమున చంద్రుఁడు రాత్రికాలముననే కలువలను వికసింపఁజేయ సమర్థుఁడగుచుండ యక్షముఖమిషనొంది సర్వదా (పవలును) యుల్లాసముఁజేయ నెంచెనని తాత్పర్యము. “ కుముదమణినా ” ఇచ్చట మణిశబ్దము శ్రేష్ఠవాచకము. అశ్రేష్ఠత తనకుపకారము చేసిన చంద్రుని మఱవక శక్తివంచనలేక కృతజ్ఞతఁజూపుటచేఁ గలుగుచున్నది. “ వదనముకురె ” ఇచ్చట ముకురశబ్దము లావణ్యద్యోతనార్థము.

శ్లో॥ పర్జన్యోపాసనకృత మహాఖర్వదుర్వారగర్వ
స్తద్వక్త్రేందుంస్థగయితుమనాః కోపిజీమూతనేతా
ఆగత్యైతత్పిహితుమబలస్తస్యపాశ్చాత్యదేశే
పిండీభూతస్స్థితఇవశిఖాబంధఇంద్రోపలాభః ॥

మ॥ ఘనమొక్కండమరేంద్రసేవలకడుంగర్వించినీభర్త మో
మునుగప్పంజనుదెంచి వ్యర్థబలుండై పోఁగప్పఁగాలేకవె
న్కనుడాగంజనిముద్దయై నిలిచెనో కాకున్ననింద్రోపలా
భనుగప్పట్టునె కేశబంధమహహా వర్ణింపఁగాశక్యమే. 3 ౨౫

అర్థము. పర్జన్య = ఇంద్రునియొక్క. ఉపాసన = సేవచేత, కృత = చేయుబడిన, మహాత్ = గొప్పదైన, అఖర్వ = సంపూర్ణమైన, దుర్వార = అణపరాని, గర్వః అహంకారముగల, కోపి = ఒకానొక, జీమూతనేతా = మేఘశ్రేష్ఠము, తత్ = నీభర్తయొక్క, వక్త్రేందు = ముఖచంద్రుని, స్థగయితుమనాః = ఆవరింపనిచ్ఛగలవాడై, ఆగత్య = వచ్చి, ఏతత్ = ఈముఖ (చంద్రమండల)మును, పిహితుం = కప్పుటకు, అబలః = అసమర్థుఁడై, తస్య = ఆముఖముయొక్క, పాశ్చాత్యభాగే = వెనుకను, పిండీభూతః = ముద్దయై, స్థిత ఇవ = ఉన్నట్లుగా, ఇంద్రోపలాభః = ఇంద్రనీలమణికాంతిగల, శిఖాబంధః = జుట్టుముడి ప్రకాశించెను.

తాత్పర్యము. ఇంద్రోపాసన బలమున్నది గదా యని గర్వముచేత నల్లని యొక మబ్బు ఆతనిముఖచంద్రుని ఆవరింతమనివచ్చి, అట్లు చేయలేక వెనుకపడి పోయెనన్నట్లుగా, వీనివెనుక జుట్టుముడి నల్లగాఁ బ్రకాశించెను. ఎవడైన సామర్థ్యమెఱుగక గొప్పవాని నొకని పోడింతమని వచ్చి చేతగాక వెనుక భాగమున పడుట ప్రసిద్ధము. అతనిముఖము చంద్రునివలె జుట్టుముడి నల్లమబ్బువలెను నుండెనని సౌందర్యవర్ణనము “ పర్జన్యోపాసన ” ఇంద్రుఁడు మేఘవాహనుఁడని ప్రసిద్ధము. కనుక ఇంద్రునకు వాహనరూపమై సేవించుట ఉపాసన “ కోపి ” ఇట్లు సేవించువారిలో నొకఁడాకాశమునందు చంద్రుని నొకానొకప్పుడు గప్పగల్గుటచే, నట్లనే యతనిముఖచంద్రుని గప్ప గల్గుదుగదా

యని యింకొక మేఘము వచ్చెనని యర్థము. ("అబలః" ఉపాసనా బలర హితుఁడైనను ఈచంద్రుని నొకప్పుడైన గప్పుటకు సామర్థ్యము లేనివాఁడయ్యెను.)

శ్లో॥ ముక్తాళీనాంనివసన తయాచారురేఖాస్పదత్వా
ద్బింబగ్రాహద్యుతిపదతయాధీరతారస్వరత్వాత్
కంబుస్సామ్యందయితగళతఃకించిదభ్యేతినూనం
నోసాకల్యంతతఇవపరంపాండిమాలక్ష్యతేత్ర ॥

ఉ॥ శరణముముక్తహారలకును చక్రనిరేఖలకాస్పదంబును
స్వరముఁగఁబల్కుశక్తియును ఛాయగ్రహింపఁగఁ జాలిశబ్దవి
స్తరమునుగల్గియుక్షుగళ సామ్యముగొంచెమునొంది పూర్తిగా
వరలకకాదె యా దరము పాండిమమైగనుపట్టునీభువిన్ ౩౩.

అర్థము. ముక్తాళీనాం = ముత్యాలహారములకు, నివసనతయా = ఆధారమగుటచేతను, కంఠము (ముత్యములవరుసను నాధారమగుటవలన శంఖము) చారురేఖాస్పదత్వాత్, చారు = సుందరములైన, రేఖ = గీతలకు, ఆస్పదత్వాత్ = స్థానమగుటవలన, కంఠము (శంఖమునుమీఁదఁగూడ చక్రనిరేఖలుండును). బింబ = ప్రతిబింబమును, గ్రాహి = గ్రహించునట్టి, ద్యుతి = కాంతికి, పదతయా = స్థానమగుటచే, కంఠము (శంఖముగూడ స్నిగ్ధంబగుటవలన ప్రతిఫలించుచుండును) ధీరతారస్వరత్వాత్ = గంభీరమైనయున్నతధ్వని కలుగుటవలనను, కంఠము (శంఖమునూదినప్పుడు పెద్దధ్వనిజేయునది) కంబుః = శంఖము, దయితగళతః = నీభర్త యొక్క కంఠముతో, సామ్యం = పోలికను, కించిత్ = కొంచెము, అభ్యేతి = పొందుచున్నది. నూనం = నిశ్చయముగ సాకల్యం = సంపూర్ణత్వమును (అనగా సామాన్యమును) నో = పొందలేదు. తత ఇవ = పూర్తిగ సామాన్యమును, పొందలేక పోతినను హేతువున, అత్ర = అశంఖమందు, పరం = మిక్కిలి, పాండిమా = తెల్లఁదనము ఆలక్ష్యతే = కనఁబడుచున్నది.

తాత్పర్యము. కరీంద్రజీమూత వరాహశంఖమత్స్యాహిశుక్త్యుద్భవ వేణజాని" యనుటవలన శంఖమున ముత్యములుండుటయు, చక్రనిగీతలుం

డుటయును, నునుపుగానుండుటవలన వస్తువులు ప్రతిఫలించుటయు, గొప్పగా ధ్వని చేయుటయు శంఖమునకు స్వభావములు. యక్షునికంఠమున ముక్తాహారములు గలుగుటవలనను, శుభచిహ్నములగు రేఖలుండుటవలనను లావణ్యముగల్గుటచే వస్తువుల ప్రతిబింబమును గ్రహించుచుండుటవలనను, గంభీరస్వనముగలదౌటవలనను, శంఖమీతని కంఠముతో పోలవచ్చి సమర్థముగానుండుటచే పరాభవమునొంది తెల్లబోయెనని తాత్పర్యము. శంఖమందు ముత్యములెల్లపుడు నుండకపోవుటచేతను, కాంతిశూన్యముగలదౌటచేతను, స్వయముగా ధ్వని చేయలేకపోవుటచేతను యక్షుని కంఠమున కోడెనని ధ్వనించుచున్నది.

శ్లో॥ అంసావస్యశ్రుతిపరిచితౌ మానసంచశ్రుతీతం
తన్వంతావప్రకటనమధో పశ్యతాం దేహభాజాం
నైజాద్వృత్తాద్వలయయుగళీవృత్తతాంసంప్రకృష్టాం
వ్యాతన్వానౌపరమలసతాం శ్రేష్ఠరూపౌ ప్రకోష్ఠౌ ॥

ఉ॥ వానిభుజంబులాశ్రుతి విభాక్కులు మానసమాశ్రుతీతమా
వాని ప్రకోష్ఠముల్గనెడివారికిఁ బూర్తిగగానరాకయే
వానిస్వభావవృత్తములవారిగఁగంకణవృత్తరూపస
న్మానమొసంగ శ్రేష్ఠములనఁగఁదుశ్శోభలనీనెనమ్మరో. ౩౪.

అర్థము. అస్య = వీని, అంసౌ = భుజములు, శ్రుతిపరిచితౌ = చెవులనంటినవి, మానసం = మనస్సు, శ్రుతీతం = వేదోక్తధర్మమందాసక్తిగలది. శ్రేష్ఠరూపౌ = చక్కనివైన, ప్రకోష్ఠౌ = ముంజేతులు, పశ్యతాందేహభాజాం = చూచువారికి, అధో = పూర్ణముగ, అప్రకటనం = కానబడకుండుటను, తన్వంతౌ = చేయుచున్నవగుచు, నైజాత్ = స్వకీయమైన. (స్వభావసిద్ధమైనయనియర్థాంతరము.) వృత్తాత్ = గుండ్రతనముకంటె, వలయయుగళీవృత్తతాం = మురుగులగుండ్రతనమును, ప్రకృష్టాం = అధికమునుగా, వ్యాతన్వానౌ = చేయుచున్నవగుచు, పరం = మిక్కిలి, అలసతాం = ప్రకాశించినవి.

తాత్పర్యము. అతనిభుజాగ్రములు బలిసి కర్ణపర్యంతము వ్యాపించినవి. ఎగుభుజములు గలుగుట మహాపురుషలక్షణము. వీనిమనస్సు ధర్మాసక్త

మైనది. వీనియుంజేతులు వలయస్థానమున తమనిజస్థితి నితరుల కగుపఱుపకయు తమనాశ్రయించిన కంకణములను, నిజవృత్తములవలన, అనగా తాము గుండ్రముగ నుండుటవలన కంకణముల గుండ్రతనమును వృద్ధిచేయుచున్నవి.

“వృత్తము” అను స్వభావమర్థంబగుటవలన లోకమందు మంచిస్వభావముగలవాడు తనమంచిస్వభావమును పరులకు స్వాభావికముగా ప్రకటింపకయే, స్వాశ్రయుల వృత్తమును శ్రేష్ఠమైనదానిగా జేయుటవలన ప్రకాశించుచున్నాడని ధ్వనించుచున్నది.

శ్లో॥ పాణీ బాణాసనగుణపరిస్పర్శనోద్యత్కిణాళీ
సంజాతాంగుళ్యధికవిభవౌ హల్లకస్పర్ధిశోభౌ
దోషౌ జంభాసురకరికరాక్లృప్తదోషౌ సశేషౌ
సాదృశ్యే తావనుపమజయశ్రీపదే వ్యాపదేతౌ ।

చ॥ కరతలమల్లెరాపడిని గాయలుగాచిన వ్రేళ్లశోభచే
సరగున నెఱ్ఱగల్వలపిశంకటవృత్తి జయించెచిత్రిమా
సురకరిహస్తసంపదల సొక్కగఁజేయగఁజాలుచేతులా
దరమున వానిబోల్చుటకు ధాత్రినిగన్పడకుండెనస్తువుల్ ౩౫.

అర్థము. బాణాసన = ధనుస్సుయొక్క, గుణ = త్రాటియొక్క, పరిస్పర్శన = తాకుటచేత, ఉద్యత్ = పుట్టిన, కిణాళీ = కాయలయొక్కసంపుచేత, సంజాత = పుట్టిన, అంగుళ్యధికవిభవౌ = వ్రేళ్లయొక్క అధికమగు శోభగల, పాణీ = అతనిచేతులు, హల్లకస్పర్ధిశోభౌ = కలువలతిరస్కరించు శోభకలవి. తౌ దోషౌ = ఆహస్తములు, జంభ = జంభుడనెడిరాక్షసునియొక్క, అసుర = ప్రాణములుతీసినయింద్రునియొక్క, కరికర = ఐరావతముయొక్క తొండమునకు, ఆక్లృప్తదోషౌ = కల్పించినదోషముకలవియును, సాదృశ్యే = పోలికయందు, సశేషౌ = మిగులుతో గూడినవియు, (అనగా సాటిలేనివనుట) వ్యాపదేతౌ = సుఖముచేనొప్పినవై, అనుపమజయశ్రీపదే = సాటిలేనిజయలక్ష్మికిస్థానములునై, భాతః = ప్రకాశించుచున్నవి.

తాత్పర్యము. ధనురాకర్షణముచేత గాయలుగాచినదైనను అతనికర
తలములు వ్రేళ్లకాంతిచే భాసిల్లుచు చెఱుకులవలెఁబోలెను. కరములు ఐరావ
ణము తొండమువలె బలిష్ఠములై యుండెననియు సుఖముగ, ననాయాసముగ నే
జయలక్ష్మిని పొందువాఁడనియు తాత్పర్యము, దీనివలన విలువిద్యయందు
మిగుల నైపుణ్యముగలవాఁడగుటచే శత్రువుల సులభముగా జయింపఁగలవాఁడని
తెలియుచున్నది.

శ్లో॥ ఊరూతస్య హ్రియమనయతాం మంజురంభాతరూణాం
శుండాదండస్యచసురపతేర్దిగ్గజైరావణస్య
నాసాచాంపేయకమపిముఖవ్యాజపీయూషభానో
స్సక్తేర్వీక్షామధుపనికరానశ్రమాన్సంవిధత్తే ॥

మ॥ అరటులసిగ్గుఁగొల్పును సురాధిపదిగ్గజహస్తసంపదన్
నరగునమాపుపెందొడలు సంపగియామనుదానునాసనం
బరముగఁజూపులన్మధుపపాళికి నాస్యసుధాకరాప్తిచే
వఱలఁగఁజేయుసౌఖ్యమిల సాధ్వ్రావానినుతింపశక్యమే, కేఁటి

అర్థము. తస్య = వానియొక్క, ఊరూ = తొడలు, మంజురంభాత
రూణాం = సుందరములైన యరటిచెట్లకును, సురపతేః = ఇంద్రునియొక్క,
దిగ్గజైరావణస్య = దిగ్గజమగునైరావతముయొక్క, శుండాదండస్యచ = తొండ
మునకును, హ్రియం = సిగ్గును, అనయతాం = తెచ్చినవి, నాసాచాంపేయక
మపి = సంపంగిపువ్వువంటి యతని నాసికమును, ముఖవ్యాజ = ముఖ
మనుమిషనొందిన, పీయూషభానోః = అమృతకిరణునియొక్క, అనగా చం
ద్రునియొక్క, సక్తేః = సంబంధమువలన, వీక్షామధుపనికరాన్ = చూపులనెడి
తుమ్మెదలను, అశ్రమాన్ = బాధలేనివానినిగా, సంవిధత్తే = చేయుచున్నది.

తాత్పర్యము. వానియూరువులు సుందరములగు నరటిచెట్లను, ఐరావ
తముయొక్క, తొండమునుగూడ తిరస్కరించుచున్నవి. వానినాసిక సంపం
గివలె నున్నది. వీనిచూపులుతుమ్మెదలవలె నున్నవి. సంపంగిపువ్వు తుమ్మె

దలకు విరోధమగుట వలన నీరెండు నేకస్థలమున నుండుట యసంభవము. కాన నిచ్చట నెట్లుండెననగా ముఖమును చంద్రుడు తన యమృతధారలచే సంపంగివలన తుమ్మెదలకు గలుగు బాధను తొలఁగించుచున్నాఁడని తాత్పర్యము.

శ్లో॥ హృద్దేశో౽స్య క్షపితభృగుధర్మో౽పి జాతిప్రసూన
శ్రీమాంజుల్యం హరతి నితరాం తన్వి తత్తాదృశౌ చ
పాణీ మార్ద్వీకపణకిణప్రోల్బణౌ శోణిమానం
మాద్యత్పుష్పంధయపరివృతోత్ఫుల్లరక్తోత్పలస్య ॥

చ॥ తరుణిరొ వానిరొమ్ము విజితంబగు సద్భృగుధర్మమయ్యుసుం
దరమగు జాజిమార్దవమునన్ గనుపట్టె, కరద్వయంబు బం
భరతతిగల్గు చెంగలువ బాతిగ నెఱ్ఱగ నారిరాపిడిన్
గరముఁ గఁగాన నయ్యెఁ బెనుగాయలు గాచిన వౌటఁ జూడఁగన్ ౩౭.

అర్థము. తన్వి = ఓయఙ్గనా, అస్య = వీనియొక్క, హృద్దేశః = హృదయప్రదేశము, క్షపిత = తిరస్కరింపబడిన, భృగుధర్మాపి = కొండప్రదేశముయొక్క కాఠిన్యవైశాల్యరూపమైన ధర్మముగలదైనను, (భృగుమహర్షియొక్క ధర్మముఅనియు నర్థాంతరము) జాతిప్రసూన = జాజిపువ్వులయొక్క, శ్రీమాంజుల్యం = మంచిమార్దవమును, హరతి = తిరస్కరించుచున్నది. తత్తాదృశౌ = అట్టిప్రసిద్ధములగు, పాణీచ = చేతులున్ను, మార్ద్వీకపణః = నారిరాపిడివల్లనైన, కిణ = కాయలచేత, ప్రోల్బణౌ = ఉబ్బినవై, మాద్యత్ = మదించిన, పుష్పంధయ = తుమ్మెదలచేత, పరివృత = ఆవరింపఁబడిన, ఉత్ఫుల్లరక్తోత్పలస్య = విచ్చినయెఱ్ఱకలువయొక్క, శోణిమానం = ఎఱ్ఱఁదనమును, హరతః = తిరస్కరించుచున్నవి. (అని అధ్యాహారము.)

తాత్పర్యము. నీపెనిమిటియొక్క వక్షస్థలము కొండ చరియనుబోలి విశాలముగా నుండినను, మార్దవముచే జాజిపువ్వులను తిరస్కరించుచున్నది. హస్తములు నారిరాపిడివల్లనైన కాయలుగలవౌటచేత తుమ్మెదలతోఁగూడిన ఎఱ్ఱకలువలవలె ప్రకాశించుచున్నవి.

“ స్త్రీ శర్మ ” మీని హృదయము కాఠిన్యమును గనపఱచు స్వభావముగల దైనను (అనఁగ మీని వక్షస్థలము గట్టిదనుట) అత్యంత మృదువనుట విరోధము. కాని “ స్త్రీ ” మీనిమనస్సు స్త్రీ సుమహార్ద్రమొక్క స్వభావముగలదనుటవలన ప్రమాణగుణములకలదనుట. స్త్రీత్వమును వహించుచున్నది. వక్షస్థలము గట్టిదై విశాలమైనదై జాజిపుష్పములవలె మార్దవముగలదై లావణ్యయుక్తమని తాత్పర్యము.

శ్లో॥ ప్రోద్యన్ముక్తాంతరవిలసనే కుంభదేశేవిభానాం
యానందృష్ట్వా ప్రణయవశతశ్శశ్వదున్మీల్యచక్షుః
మందం మందం చిరతరమభిప్రేక్ష్య నిశ్వాసవాతం
కుర్వన్ దంతావళిపటుమథో భంగరమ్యం తనోతి ॥

మ॥ కరికుంభంబులు ముక్తికాంతరములై కన్పట్టుటన్ బ్రేమచే
క్షణ. హస్తివశీభూతముల్గనమునేకార్పంగఁగన్విచ్చిసం
బరమారఁ జాలనెమ్మిపెక్కు గతులన్భావించినిట్టూర్పులన్
సరగన్ జేసెను మోవిభంగముననిస్సారంబుసూచింపుచున్ వెలా॥

అర్థము ప్రోద్యత్ = ఒప్పుచున్న, ముక్తాంతర = ముత్యములుమధ్య గలుగుటచే, విలసనే = ప్రకాశించుచున్న, ఇభానాం = ఏనుగులయొక్క, కుంభదేశే = కుంభస్థలములను, యానం = వానిపైకన్ను, దృష్ట్వా = చూచి, ప్రణయవశతః = ప్రీతిసంబంధమునకలెనపైకవలెనున్నవను, స్నేహభావముచే శశ్వత్ = మాటిమాటికి, చక్షుః = నేత్రమును, ఉన్మీల్య = తెఱచి, మందం మందం = నిమ్మళముగ (అనఁగాపరిశీలనతో) చిరతరం = చాలసేపు, అభిప్రేక్ష్య = సాదృశ్యబుద్ధితోఁ జూచి, అథో = సాదృశ్యపరీక్షానంతరము, నిశ్వాసవాతం = నిట్టూర్పును, కుర్వన్ = చేయుచు, దంతావళిపటం = పెదవిని, భంగరమ్యం = విఱుగుటచే సౌందర్యముగలదానిగా, తనోతి = చేయుచున్నాఁడు.

తాత్పర్యము.—వియోగమున ప్రియురాలి యవయవ సాదృశ్యముగల వస్తువులఁ జూచి వినోదించుట విరహులకు స్వభావము గాన, ఏనుగులకుంభస్థల

ములను ముత్యాలహారములతోఁ గూడిన నీవక్షోజములు గాను, వానినడకను నీవ డకగాను, తలఁచి పరిశీలించి చూడ, నవినియవయవములతోను విలాసములతోను బోల్పదగినవి కావని కొంచోలును పెదవివిటిచి యనాదరమును జూపుచున్నాడు.

"ముక్తాంతరవిలసనౌ" ఏనుగులకుంభస్థలములయందు ముత్యములు గలుగుట రత్నశాస్త్రప్రసిద్ధము. కావున కుంభస్థలములు ముక్తాంతరములు ఆమె ముక్తాహారముల ధరించియుండుటచే నావక్షోజములును ముక్తాంతరము లగుట సాదృశ్యము సిద్ధించుచున్నది. "ఉన్మీల్య" విరహులు ప్రియాసా దృశ్యముగల వస్తువులనైనగని స్వతాపోపశమనంబుఁ జేసికొనఁ జూతురుగాన నరణ్యమున హఠాద్దృష్టములగు గజగమనంబులఁ జూచి ప్రియురాలినడలనిశ్చ యించితన్నిజానిజములనిర్ధారణజేసికొన బరిశీలించుటకు నేత్రముల బాగుగ విప్పెను. "నిశ్వాసవాతం" భ్రమపడి సంతోషముతోఁ జూచినను, పరిశీలించి చూచునప్పటి కవిప్రియురాలి నడకను గాని యవయవములను గాని సరికా కుండుటచే నాశాభంగమగుటవలన నిట్టూర్పువిడిచెను. వియోగమందు మన స్స్వస్థతలేనివారిట్లు సదృశవస్తువులచే కాలము గడపుటవలన తాపోపశమన మగుట.

> "వియోగేఽయోగవాప్రియ జనసదృశానుభవనం
> తతశ్చిత్రంకర్మస్వపనసమయే దర్శనమపి
> తదఙ్గస్పృష్టానాముపనతవతాం స్పర్శనమపి
> ప్రతీకారోఽనంగ వ్యథితమనసాంకోపిగదితః ॥ ఇట్లువర్ణింపఁబడియె.

"భంగరమ్యాంతనోతి" యనునది యుత్తరమేఘమున యక్షుఁడు చెప్పిన "హన్తైకస్మిన్క్వచిదపినతె చండిసాదృశ్యమస్తి" యని శాపమువలన ప్రత్యక్షముగా నిన్నుఁజూడలేకున్నను సాదృశ్యాదికముచేనైన మనమున కూరట గలుగ జేసికొనెదమన్ననట్టి సాదృశ్యము మెచ్చట గానరాకపోయెగదా యని యక్షుడు సందేశమున పలుకుటను జ్ఞాపకము చేయుచున్నది.

శ్లో॥ వల్లీర్వన్యారుచిర కుసుమస్తోమగుచ్ఛాభిరామా
యాతాయాతప్రసవవిలసత్పింఛలిటావలీరమ్యాః

హీరాంకూరస్ఫురణముకుళాశ్శశ్వదాలోక్య రాగీ
తీక్ష్ణశ్వాసైర్జితకిసలయం దూషితం దంతచేలం ॥

చం॥ సురుచిరపుష్పగుచ్ఛముల శోభలనీనుచు వజ్రఖండవి
స్ఫురణనవహించిమించుపువుమొగ్గల వచ్చుచుబోవుచుం జుబం
భరములఁజక్కనైనప్రసవంబులు గల్గినతీవెగుంపులన్
దరచుగఁజూచిదంతవసనంబునఁ గందగనీ వెనూర్పులన్ ॥౩౯॥

అర్థము. రుచిరకుసుమస్తోమగుచ్ఛాభిరామాః = చక్కని పూలగుత్తులచే నందముగు నట్టియు, యాతాయాతైః = రాకపోకల చేత, ప్రసవవిలసత్ = పుష్పములయందుఁ బ్రకాశించు, పుష్పలిట్పాళీ = తుమ్మెదగుంపులచే, రమ్యాః = చక్కనివైనట్టియు, హీరాంకూర = వజ్రపుముక్కలయొక్క, స్ఫురణ = రీతిగల, ముకుళాః = మొగ్గలుగలిగినట్టియు, వన్యాఃవల్లీః = అడవితీగలను, శశ్వత్ = మాటిమాటికి, ఆలోక్య = చూచి, రాగీ = ప్రేమగలవాఁడై, జితకిసలయం = చిగురుకంటె నెక్కువగానున్న, దంతచేలం = పెదవిని, తీక్ష్ణశ్వాసైః = వేఁడియూర్పులచేత, దూషితం = మలినముగా చేయుచున్నాఁడని యనువర్తింపనగును.

తాత్పర్యము. మఱియు నాయకుండు వక్షోజములబోలు పూగుత్తులను, చూపులనుబోలు, మకరందమునకై పుష్పముల పైవ్రాలు తుమ్మెదలను, నేత్రధావళ్యమును బోలు తెల్లనిమొగ్గలను, గలిగియున్న నీశరీరమువంటి లతనుజూచి ప్రేమచే నీవేగదాయని తలఁచినవాఁడై, అట్లుకాకపోవుటచే నాశాభంగము గలవాఁడై వేడి నిట్టూర్పు విడుచుటచే కిసలయమును బోలువాని యధరోష్ఠము వాడినదై మలినమయ్యెను.

శ్లో॥ కామాభోగాశయవనమృగీలోలనేత్రాంచలాంతాన్
పౌనఃపున్యప్రసృతవయసో వీక్ష్యనిష్పత్త్మపాతం
వాతాఘూతామృతధర దశాంకల్పయన్స్మర్ష దేశ
స్యానీలాక్ష్మాలకకలనతశ్వాసముష్ణంచకార ॥ ॥౪౦॥

ఉ॥ వనమునయౌవన ప్రభలబ్ధాసిలిమారవశంవదంబులై
దనరుమృగీకటాక్షములఁ, దద్దయుగాంచుచుఁగన్నుమూయకే
ఘనమగువేడియూర్పువిడి. కంపముఁజేయశిరంబునీలస
న్మణితతిఁబోలువానిశిఖమారుతకంపితయభ్రిమాయెగా. ॥౪౦॥

అర్థము పోషపుష్య = మాటిమాటికి. ప్రకటితయౌవనస్య = ప్రకటితయౌవనములైన, కామాలోలా...లాంతాన్, కామాలోల = మన్మథవశములైన, వనమృగీ = అడవిలేళ్లయొక్క, లోల = చంచలములైన, నేత్రాంచలాంతాన్ = ప్రక్కచూపులను, నిష్ప్రత్యుపాతం = రెప్పపాటులేకయే, వీక్ష్య = చూచి. నీలాశ్మాలక = ఇంద్రనీలముల కాంతిగల ముంగురులయొక్క, కిలనాత్ = ఆవరించుటవలన, శీర్షదేశస్య = శిరోభాగమునకు, వాతాహత = గాలిచేఁగంపింపబడిన, అమృతధర = మేఘముయొక్క, దశాం = స్థితిని, అనగా సాదృశ్యమును, కల్పయన్ = చేయుచు, శ్వాసం = నిట్టూర్పును, ఉష్ణం = వేడిగా, చకార = చేసెను.

తాత్పర్యము. మఱియును నాయకుఁడు, యౌవనముచే ప్రకాశించుచున్న లేళ్లయొక్క చూపులను మాటిమాటికి రెప్పవేయక చూచి, నీచూపులతో సమానముగాకపోవుటచే, వీనికి సాదృశ్యమైన లభించుట దుర్లభమాయెగదాయని శిరఃకంపముజేయుచు నిట్టూర్పువిడిచెను. అట్లుకంపించుటవలన కదలిన నల్లని ముంగురులు గలవాని శిరంబు వాయువుచే చలింపజేయబడిన మేఘమండలమువలె గన్పట్టినది.

లేడిచూపులకును, స్త్రీలచూపులకు నుపమానోపమేయ భావము. కావుననే లేడిచూపులనంత శ్రద్ధతో జూచినాడు. అందులో “కామాలోలాయ” ములగుటవలన వానిచూపులును చేష్టలును మఱింత రమ్యములై యుండును. ఈశ్లోకము ఉత్తరమేఘమున యక్షుకు చెప్పిన వృత్తాంతములో “చకితహరిణీప్రేక్షణేదృష్టిపాతం ఉత్ప్రేక్ష్యామి” యని చెప్పినదానితో సరిపోవుటవలన నీయాశయమునే మేఘుడు విశదీకరించి చెప్పినట్లున్నది.

శ్లో॥ తత్రత్యోఽప్యహ మవిరతం తస్య తత్తత్ప్రవృత్తిం
సంవీక్ష్యైవ ప్రకృతివిలసత్కాంతయా విప్రయుక్తః
తస్మాత్తస్యా అవయవచయస్యార్హతాం నో విజాన
న్నిశ్వాసాదీన్ ప్రకటయతి చేత్యేవ ముద్యద్వితర్కాః ॥

మ॥ అనయము నేను చిత్రగిరియందున వాసముసల్పువారు య
త్ననిచయిడంబులెల్ల వెసఁజూచి యితండొక సుందరాంగియౌ
వనితను బాసి యాయవయవంబులఁ బోలినవస్తువారముల్
గనమిమనోవికారమును గాంచినవానిగ నెంచినాముగా ౭౧.

అర్థము. తత్రత్యాః = ఆచిత్రకూటవాసులును, అహమపి = నేనును. అవిరతం = ఎడతెగకుండ, తస్య = వానియొక్క, తత్తత్ప్రవృత్తిం = ఆయా వ్యాపారములను, సంవీక్ష్య = చూచి, ఏషః = ఇతడు, ప్రకృతివిలసత్కాంతయా = స్వభావముచేఁ జక్కనిదియగు భార్యతో, విప్రయుక్తః = వియోగము పొందినవాఁడు, తస్మాత్ = అందువలన, తస్యాః = ఆప్రియురాలియొక్క, అవయవచయస్య = అంగసముదాయమునకు, అర్హతాం = తగియుంటను, అనఁగ తగినసాదృశ్యమును, నోవిజానన్ = ఎక్కడ తెలిసికొననివాఁడై, నిశ్వాసాదీన్ = నిట్టూర్పు మొదలుగాఁగల యనాదరసూచనలను, ప్రకటయతి = కనుపఱచుచున్నాఁడు. ఇత్యేవం = అని యీప్రకారముగా, ఉద్యద్వితర్కాః = అనుకొన్నవారమైతిమి.

తాత్పర్యము. చిత్రకూటమున వియోగావస్థ ననుభవించుచున్న నీపెనిమిటి వ్యాపారములను మేమందఱముజూచి సుకుమారియగు తనప్రియురాలి నెడబాసినకతన నామె యవయవసదృశవస్తుదర్శనముచేత దనపరితాపము మాన్పుకొనఁదలచి అట్టివస్తువులనైన నెచ్చటను గానకుండుటచే పరితాప మధికమైన నిట్టూర్పుల విడుచుచున్నాఁడని తలచితిమి.

శ్లో॥ హాతభ్రంశాద్గురుతరమురస్తస్య ఘర్మాంశుదీప్త్యా
శేషాక్షిప్తప్రచురమిహికాబిందుసందోహపాళేః

ప్రాపత్తస్యామరపదగిరేఃసాహచర్యంసుపూర్ణం
స్వాభావేనశ్రియమపహరే త్తద్ధికింభూషణంస్యాత్ ।

ఉ॥ సరములుజారనీపతి విశాలతరోరముగాంచచండభా
స్కరకరతప్తమైనహిమసంతతిచే నలరారుమేరుభూ
ధరవరసాహచర్యమునుదాల్చెను దానటలేకయున్నసుం
దరతహరింపకున్ననగ, నాజనునాదగునాధరాస్థలిన్ ॥౭౨॥

అర్థము. గురుతరం = గొప్పదైన, తస్య = వానియొక్క, ఉరః = వక్షస్థలము, హారభ్రంశాత్ = హారములుతొలగిపోవుటవలన, ఘర్మాంశుదీప్త్యా = సూర్యకాంతిచేత, ఆశేషాక్షిప్త = నిశ్శేషముగా పోగొట్టబడిన, ప్రచురమిహికాబిందుసందోహపాశైః = విశేషముగ మంచుబిందువుల వరుసగల, తస్యఅమరపదగిరేః = ఆప్రసిద్ధమైన మేరుపర్వతముయొక్క, సుపూర్ణం = పరిపూర్ణమగు, సాహచర్యం = పోలికను, ప్రాపత్ = పొందెను. యత్ = ఏది, స్వాభావే = తనులేకుండగా, శ్రియం = శోభను, నాపహరేత్ = పోగొట్టదో, తద్ధి = అదియైతే, భూషణం = అలంకారము, స్యాత్ కిం = అవునా.

తాత్పర్యము.—యక్షునివక్షస్థలము ముత్యాలహారముతో శూన్యమగుట చే, సూర్యకిరణములతాకున, పోయిన మంచుబిందువులు గలుగుటచే తళతళలాడు మేరుపర్వతపు చరియతో సమానముగా నుండెను. భూషణమనగా తన సాహచర్యము విడినపుడు నలంకృతమగుదాని శోభనుహరించునట్టిదేకాని మఱొండుగాదు. కావున సహజసౌందర్యముగల యీతని వక్షమున ముత్యాలహారము మేరుపర్వతము నావరించిన మంచుబిందువుల వరుసవలె నున్నది. అనగా సహజ సౌందర్యవంతుల ప్రకాశావకాశములకు భూషణములు కారణములుగాలేవని తాత్పర్యము.

ఇంతకు మునుపు « తత్రోద్దండవే »త్యాది ౩౦ వ శ్లోకమునుండి పైశ్లోకమువఱకును, « పురాక్రీడ్య గాసీ » త్తని ౨౭ వ శ్లోకమున యక్షకాంత తన్నడిగిన ప్రశ్నకు సరిగా యక్షుని పూర్వావస్థావర్ణన జేసి, « సంప్రత్యాశ్రితే కథమి

తమమప్రాణనాథః ” అనుదానికి నుత్తరమీయదొడంగి, కాళిదాసుని పూర్వమేఘమున, మేఘదర్శన సమయమున నవయువైక్రగహణముచే శరీరమంత యుక్కృశించిపోయుండెనని సూచించునట్లుగా “ కనకవలయభ్రంశరిక్త ప్రకోష్ఠః ” అని వర్ణింపబడిన యక్షుని యాకారము మనమున నుంచుకొని, హారభ్రంశ మొదలగు నున్మాదావస్థ సూచకములను వానితో మొదలు పెట్టెను.

శ్లో॥ జ్ఞాతాజ్ఞాతక్రమవిగళితా కల్పజాలస్యతస్య
ఛాయాహీనంప్రియసఖ మభూత్తద్వపుస్త్వేకకాలే
చూతస్యాత్యాహితదపవనాభుగ్న శాలాటవస్య
ప్రుష్వ్యాకీర్ణంతదపినముమోచాంగ మాత్మీయశోభాం ॥

ఉ॥ తెలిసియనాదరంబునను, తెల్వియొకింతయులేమిభూషణం
బులువడివోవనొక్కతఱిపోడిమి దక్కినమేనుగాలికా
యలువెసరాలుమామిడికి నాప్తమునాదగియున్నస్వేదసం
కలితముగాఁగనీమగనికాయము సాజపుకాంతివీడనే ॥౪౩॥

అర్థము.—జ్ఞాతాజ్ఞాత = తెలిసినట్టియు తెలియనట్టియు, క్రమ = రీతిచేత, విగళిత = పోయిన, ఆకల్పజాలస్య = నగలవరుసగల, తస్య = ఆయక్షునియొక్క, ఛాయాహీనం = కాంతిలేని, వపుః = శరీరము, అత్యాహితద = మిక్కిలియుపద్రవము జేయు, పవన = గాలిచే, ఆభుగ్నశాలాటవస్య = రాలిపోయినకాయలుగల, చూతస్య = మామిడిచెట్టునకు, ప్రియసఖం = సమానము, ఏకకాలె = ఒకసమయమున, అభూత్ = అయెను. తదపి = అలాగైనను, ప్రుష్వ్యాకీర్ణం = జలబిందువులచే వ్యాప్తమైన, అంగం = శరీరము, ఆత్మీయాశోభాం = నైజమైన సౌందర్యమును, నముమోచ = విడువలేదు.

తాత్పర్యము.—తెలిసినపుడు అనాస్థచేతను, తెలియనపుడు తెలియకుండుటచేతను, క్రమముగా శరీరమునుండి జారిన నగలుగల యాయక్షుని శరీరము పెద్దగాలికి రాలిపోయిన కాయలుగల మామిడిచెట్టువలె నుండెను, గాని చిరుచెమటబట్టిన యతని శరీరమునకు స్వాభావిక శోభ యెంతమాత్రము తగ్గలేదు.

"జ్ఞాతాజ్ఞాత" యనుటవలన, వియోగమున వాని యున్మాదావస్థ తెలియుచున్నది. "విగళితాకల్పజాలస్య" యనునది "కనకవలయభ్రంశరిక్తప్రకోష్ఠః" అను పూర్వమేఘ వర్ణనతో సరిపోవుచున్నది. "చూతస్య" కాయలతో నిండియున్న మామిడిచెట్టు చూచుటకు మిగుల సొంపుగానుండును. కాని పెద్దగాలివేసిన నాకాయలన్నియు రాలిపోవుటే గాక, కొమ్మలువిరిగియు, సరిగానున్న యాకులు, కొమ్మలు నడ్డదిడ్డంబులై శోభతగ్గియుండును.

శ్లో॥ మ్లానంమ్లానఁవకుల కుసుమంస్వీయసౌరభ్యలక్ష్మీ
మప్యాదత్తేతవవిరహాతఃక్లిశ్యమానంచమాతః
దేహాంతస్యప్రకృతిసుభగం శుంభతేఽదంభవృత్తేః
క్షీరంసంతప్తమపిమధురంసేవ్యతే సర్వలోకైః ॥

ఉ॥ వకులసుమంబువాఁడఁగఁను వాఁడఁగఁదావులీనునట్లుదా
వకపతిచిక్కినన్ విరహబాధలఁజిత్తమునన్యకామినీ
నికరముఁజేరకుండుటగణింపఁగనయ్యెనుమేనికాంతిపా
వకపరితప్తమౌకొలఁదిపాలురుచింపవె లోకపంక్తికిన్ ౨౨.

అర్థము.—వకుళకుసుమం = పొగడపువ్వు, మ్లానంమ్లానమపి = మిక్కిలివాడిపోయినను, స్వీయసౌరభ్యలక్ష్మీం = స్వాభావికమైన పరిమళసంపత్తును, ఆదత్తే = గ్రహించును. (ధరించుననుట) గనుక మాతః = తల్లీ, అదంభవృత్తేః = పరాంగనాసక్తి మొదలైనవాని వలన, కపటవృత్తి లేనట్టి, తస్య = వానియొక్క, ప్రకృతిసుభగం = స్వభావసుందరమైన, దేహం = శరీరము, తవవిరహాతః = నీవిరహముచేత, క్లిశ్యమానం = బాధితమైనను, శుంభతే = ప్రకాశించుచు నేయున్నది. మధురం = తియ్యనిదగు, క్షీరం = పాలు, సంతప్తమపి = కాచబడినదైనను, సర్వలోకైః = అందఱిచేతను, సేవ్యతే = అనుభవింపఁబడుచున్నవి.

తాత్పర్యము.—నీవిరహతాపముచేత బాధితమైన యతని శరీరము కృశించినను శోభతగ్గియుండలేదు. ఏలయన శాపనిహతుడైనను గర్వమునువద

లక పరాంగనాసక్తుఁడై చరించుచుండిన, వాని నైజకాంతి యాపాపసంసర్గమున క్షీణించునుగాని, యెల్లపుడు నిన్నే తలంచుచు నేకపత్నీవ్రతుఁడైన వాని శరీరము గాసిజెందినను కాంతిహీనము గాదు. మఱియు లోకమున సౌందర్యవంతులు చిక్కినను, సహజకాంతి వీడదు. ఎట్లన పొగడపువ్వు వాడినను సహజ పరిమళము విడదు. క్షీరములు తప్తములైనకొలది వానిమాధుర్యము హెచ్చును.

"వపుశ్శేషసుమ" మ్మనుటవలన వీనిశరీరమతిసుకుమారమై మృదువై నదని తెలియుచున్నది. "ఆదంభవృత్తేః" అనుట నాయత్తుఁడు గర్వించి యుండక పరాంగనా సాంగత్యమున మనసుజారనీక యింద్రియ నిగ్రహముగల వాఁడగుటచే నికముందు జెప్పఁబోవునటుల ధ్యానాదికముచేతను తపస్సుచేతను కాలము పుచ్చుచున్నాఁడని సూచించుచున్నది.

శ్లో॥ తిష్ఠత్యేవం ప్రియసుహృదయం కాయమాత్రేణతత్ర
త్వయ్యాయత్తప్రణయగురుణాంతరంగేణనిత్యం
తస్మాచ్ఛాపావధిమథకథంకారమప్యత్రసోఢుం
ఘస్రాంతంవాఖలుకుముదినీప్రార్థ్యసిత్వంముదైవ ॥

మ. నిలిచెనుగానిచిత్రగిరిసీపతిఁగాంచశరీరమాత్రుఁడై
నిలిపెనుప్రాణవర్గమును నిత్యమునీపయిఁ బ్రేమధైర్యముల్
గలిగిముదంబునన్గడుపు కాలము నెట్టులయిన సంజలో
దలఁచెడుకల్వతీవవలె, తల్లిరొ సౌఖ్యములబ్బఁగుండునే ॥౭౪॥

అర్థము.—ప్రియసుహృదయం = నీప్రియుఁడైనయక్షుఁడు, కాయమాత్రేణ = శరీరముచేత మాత్రము, తత్ర = ఆచిత్రకూటపర్వతమందు, నిత్యం = ఎల్లప్పుడు, త్వయి = నీయందు, ఆయత్త = ఆధీనమైన, ప్రణయగురుణా = స్నేహాతిశయముగల, అంతరంగేణ = మనస్సుచేత, తిష్ఠతి = ఉన్నాఁడు. తస్మాత్ = అందువలన, అథ = ఇకను, అత్ర = ఈసమయమున, కుముదినీ = కలువతీఁగె, ఘస్రాంతంవా = సాయంకాలమునువలె, త్వం = నీవు, శాపావధిం = శాపముయొక్క అంతమును, ముదైవ = సంతోషముతోనే, కథంకారమపి = ఎట్లుగానో, సోఢుం = సహించుటకు, అర్హాసిఖలు = తగియుందువు

తాత్పర్యము.—నీప్రియుడు సహజసౌందర్యము గలవాఁడైనను నీవియోగముచే కృశించి శరీరమాత్రుఁడై నీయందనురాగముచే ప్రాణముల నీయందనిలుపుకొని యున్నాఁడు. శాపాంతమున నిన్నుఁజూడఁగలుగుదుననను నాశచేతనే జీవించియున్నాఁడని తాత్పర్యము. అందువలన నిప్పుడు నీవెట్లయినను సంతోషముతో, కలువతీవె చంద్రదర్శనమునకై సాయంకాలముయొక్క రాకకై వేచియుండునట్లు స్వల్పకాలము విరహము సహించి శాపావధిని వేచియుండుము.

‘ ఘస్రాంత ’ మిత్యాదికమువలన సూర్యతాపముచే వాడిన కలువ క్షణములకొలఁది పగటికాలము తగ్గుచుండుటవలన సాయంకాలము సమీపించుచున్నదను నాశచే నెట్లుకాలముగడుపునో, యట్లే “ ఆశాబంధః కుసుమసదృశం ” అని పూర్వమేఘమున చెప్పినట్లుల శాపావధియందు ప్రియసమాగమము కాఁగలదను నాశచే బ్రదికియుండువని నమ్మియున్న యక్షాభిప్రాయాను సరణముగ, మేఘుడు తనరాకచే (అనఁగా వర్షఋతుప్రాప్తిచే) శాపావధియు సమీపించెను గాన నెట్లయినను సహించి యూరడిలియుండుమని చెప్పుచున్నాఁడు. “ కాయమాత్రేణ ” ఆయనశరీరము మాత్రమే యక్కడనున్నది కాని మనోవ్యాపారములన్నియు నీయక్షియందే లీనమైయున్నవనుట. “ తవసహచరో రామగిర్యాశ్రమస్థః అవ్యాపన్నః ” చిత్రకూటమందవ్యాపన్నుఁడై, అనఁగా శరీరకృశమాత్రము గాంచియున్నవాఁడు గాని ప్రాణములీమెనే చేరియున్నవని చెప్పియుండుటను, మేఘుడు తిరిగి చెప్పుచున్నవాఁడుగ నున్నాఁడు. మఱియు “ అంగేనాంగం ప్రతనుతనునా...... దూరవర్తీ సంకల్పైస్తైర్విశతి ” శరీరము దూరమందుండుటవలన స్పర్శాదికము గాకున్నను, మనోవ్యాపారముల నడ్డగించువారు లేనందునను ఈమనము జడశరీరము వలెగాక, యణురూపముగలదై దేశకాలవ్యవస్థల నతిక్రమింప సమర్థముగలదౌటవలన నామెశరీరమును సంకల్పరూపమున ప్రవేశించుచునేయున్నదనియు, చెప్పిన యక్షాభిప్రాయమును మాఱువలుకుచున్నాఁడు. “ ఆయత్తప్రణయగురుణా ” యనునది ఉత్తరమేఘమున “ అస్యాః ప్రణయిని మయిస్వప్నలబ్ధేకథంచిత్ ” అనునప్పటి యక్షాశయమువలన స్థిరీకృత మగుచున్నది.

శ్లో॥ శూరంవీరంసదయహృదయం సౌదరీమందిరంతం
మన్యే త్వైస్త్వైస్స్ఫుటతమపదై రంబవిశ్వాసమేహి
ప్రాగేకాసీన్నుతమతికథా శ్రూయతాంసంప్రతీతః
కాలుష్యం తే సకలమపితద్ధ్వాంతమర్కాదివేయాత్ ॥

చ॥ జననిరొ విశ్వసింపునను. చక్కదనంబులకిక్క యౌనునీ
పెనిమిటి శూరుఁడౌను మఱి వీరుఁడు సానుకృపార్ద్రచిత్తుఁడౌ
నని ఘనవిచారు చిహ్నములు చాల వినుపింతు చరిత్రమొక్కటేఁ
వినమది సంశయంబు విడు, వేడివెలుంగున ధ్వాంతమున్బలెన్ ౭౬॥

అర్థము.—అంబ = ఓతల్లీ, త్వైస్త్వైః = అయా, స్ఫుటతమపదైః = మిక్కిలిస్పష్టమైన సర్తులచేత, తం = నీభర్తను, శూరం = శూరునిగాను, వీరం = వీరునిగాను, సదయహృదయం = దయాస్వభావముగలవానినిగాను, సౌందరీమందిరం = • యాత్రాకృతిస్తత్రగుణాః ॰ అన్నట్లు సౌందర్యమునకు స్థానమైనవానిగాను, మన్యే = తలచెదను, విశ్వాసంఏహి = విశ్వాసముగలదానవగుము-నమ్ముమనుట. నుతమతి = మంచి అనగా కొనియాడతగిన బుద్ధిగలదానా, ప్రాక్ = పూర్వము, ఏకాకథా = ఒకసంగతి, ఆసీత్ = ఆయెను. సంప్రతి = ఇప్పుడు, శ్రూయతాం = వినుబడుగాక, ఇతః = ఈవినుటవలన అర్కాత్ = సూర్యునివలన, ధ్వాన్తమివ = చీకటివలెనే, సకలం = సమస్తమయిన, తే = నీయొక్క, కాలుష్యం = మనస్సందేహము, ఇయాత్ = నశించుగాక,

తాత్పర్యము.—ఓతల్లి “ పాణీబాణాసన” “ క్షుపితభృగుధర్మోపి ” ఇత్యాదిశ్లోకములః జెప్పబడిన, నీపెనిమిటి శరీరాదిలక్షణములచేత, శూరునిగను వీరునిగను, దయాశాలిగను, సహజసౌందర్యవంతునిగను తెలిసికొని, నీపెనిమిటి వృత్తాంతమును సాకల్యముగ జెప్పుటచే నన్ను వానిదూతగానమ్ముము. (నీమనమున నావిషయమై మొదటగలిగిన సందియము పోగొట్టుకొమ్మనుట)

ఓబుద్ధిమంతులారా యచ్చట జరిగిన యొకవృత్తాంతమును జెప్పెదను. అది నీభర్తృవిషయకమగు సందేహమును సూర్యోదయము చీకటినివలె నశింపజేయును.

"శూరంవీరం...... పౌంచరీమంతిరం" అని వీనివర్ణన "మహాసత్త్వోతిగంభీరః కృపావానవికత్థనః ...ధీరోదాత్తస్సమ్మతః" ఇత్యాద్యాలంకారికప్రసిద్ధములగు ధీరోదాత్తుని లక్షణములతో సరిపోవుటవలన, పూర్వమేఘమున "యాచ్ఞా మోఘా వరమధిగుణే నాధమే లబ్ధకామా" "అంతర్బాష్పశ్చిరమనుచరో రాజరాజస్య దధ్యౌ" ఇత్యాదిశ్లోకముల పద్యోక్తిక్రమము యక్షుని ధీరోదాత్తత్వమును మేఘుడన్నట్లు స్పష్టీకరించుచున్న దానివలె నున్నాడు. "అంబ" లక్ష్మీయనుటవలన నిన్ను మాతృదేవతగా నమ్మి దేవతాసాన్నిధ్యమందువలెనే నిశ్చయముగాని నే చెప్పుచున్నాను గాని నిన్నెట్టియిన సంతోషపెట్టుటకు బ్రయత్నించుటలేదని సప్రమాణముగ జెప్పుచున్నట్లు గన్పట్టుచున్నది. "కాలుష్యం" భర్తృవిషయకమగు నితర వనితాసంసర్గ రూప కాలుష్యంబని భావము. మనఃకాలుష్యమును చీకటితో బోల్చుట సుప్రసిద్ధము. ఈప్సితాంతిమనెడి సూర్యకాంతి యాచీకటిని పారద్రోలుననుట.

శ్లో॥ స్వశ్రీసంహృత్యుద్యదిత హృదయఃకశ్చిదభ్యేత్యనూనం
కర్తుంతీవ్రంతపఇతిమహాపుణ్యగణ్యాశ్రమాంతే
లక్ష్మీనేత్రంశజరఘుమణీపాదవిన్యాసపూతే
భూభృద్రత్నేసపదిచరతీతీంద్ర ఆశంకమానః ॥

చ॥ తనసంపత్తుహరింపఁగోరి, మదిశ్రద్ధాయుక్తుఁడై యెవ్వఁడో
ఘనపుణ్యాశ్రమగణ్యమానము రమాకాంతాంశసంభూతురా
మునిపాదాంకితపావనంబునగునా, భూమీధ్రశీర్షంబుసం
దునఁజేసెన్దపమన్చువజ్రివినిదాదో దూయమానాంగుఁడై ౯౭॥

అర్థము.—స్వశ్రీం = తనసంపతుయొక్క, సంహృతి = అపహరించుటయందు, ఉదిత = యత్నముగల, హృదయః = మనస్సుగలవాడై, కశ్చిత్ = ఎవడో, అభ్యేత్య = వచ్చి, నూనం = నిశ్చయముగా, ఇతి = ఈప్రకారము, తీవ్రం = కఠినమైన, తపః = తపస్సును, కర్తుం = చేయుటకు, మహాపుణ్యగణ్య= మంచిపుణ్యముచేనెన్నబడిన, ఆశ్రమ = తపస్థానములచే, అంతే=సుందరమైనట్టియు, లక్ష్మీనేత్ర = విష్ణుమూర్తియొక్క, అంశజ = అవతా

ద్రమైన, రఘుపతేః = శ్రీరాములవారియొక్క, పాదవిన్యాస = త్రొక్కుట చేత, పూతే = పవిత్రమైనట్టియు, భూభృద్రత్నే = చిత్రకూటమందు, సపది= ఇప్పుడు, చరతి = తిరుగుచున్నాడు. ఇతి = ఈలాగున, ఆశంకమానః = శంకించుచున్నవాడై.

తాత్పర్యము.—ఈయక్షుని యింద్రియనిగ్రహము, ధీరోదాత్తత్వాదిగుణముల ప్రకటించునట్టియు, వీనిపరిభావాదికమును వెల్లడిజేయునట్టియు, ఈవృత్తాంతమును జెప్పి, యక్షుడనుకూల నాయకుడనియె యక్షకాంతకు తెలియజేసి విశ్వాసమును పుట్టించి యౌదార్య జూపుచున్నాడు. ఇంద్రుడితరులు తమ తపోమహిమచే తనయింద్రపదవి నాక్రమింతురేమోయను భయము కలవాడగుట వలన, నీయక్షునిజూచి యెవడో తనసంపత్తును హరింపవలెనని ఘోరతపస్సు చేయుటకై, మహావిష్ణ్వవతారమేయగు శ్రీరాములవారి పాదస్పర్శనముచే పవిత్రమయినదై గొప్పపుణ్యక్షేత్రములగు నాశ్రమములతో సుందరమైన యీచిత్రకూటమునకు వచ్చియుండవచ్చునని వీనిని జూచి సందేహించినవాడాయెను.

“ మహాగణ్య...మాంతే ” “భూభృద్రత్నే ” ఈవిశేషణమువలనను మేఘసందేశమున జెప్పబడిన “ రఘుపతిపదై రంకితం మెఖలాసు ” “ జనకతనయాస్నానపుణ్యోదకేషు ” ఇత్యాది విశేషణములచేతను, అచ్చటి యాశ్రమములు, సుందరములనియు, పవిత్రములనియు, తపోయోగ్యములనియు తెలియుచున్నది.

శ్లో॥ గత్వాగారంనిజమమరరాట్సం విచింత్యాంతరాయం
తస్యాధాతుంనిరుపమకళాయోగరూఢాభిధానాం
రంభాదిభ్యోఽప్యధికచతురాంనాకవేశ్యాంసురూపా
మేవంప్రాహప్రముదితమతింసంవితన్వంశ్చటూక్తైః॥

చ॥ సురపతిస్వీయమందిరముఁజొచ్చి తపంబునకంతరాయముం
దిరముగయోజఁజేసియువతింగనెసార్థకనామనొక్కతెం
నిరుపమవాచమత్కృతిని, నిర్జితరంభనునాకవేశ్యసుం
దరినిసురూపనంతటముదంబునబొందచటూక్తులాడుచుం ౮౬॥

అర్థము.—అమరరాట్ = ఇంద్రుడు, నిజంఅగారం = తనయింటికి, గత్వా= వెళ్లి, సంవిచింత్య=ఆలోచించి, తస్య=వానియొక్క, అంతరాయం =ఏకపత్నీవ్రతమునకుభంగమును, ఆధాతుం=చేయుటకు, నిరుపమకలా = సాటిలేనికాంతిచేత, యోగరూఢ=సార్థకమైన, అభిధానాం = పేరుగలిగినట్టియు, రంభాదిభ్యోపి = రంభమొదలైనవారికంటెను, అధికచతురాం = మిక్కిలిచాతుర్యముగలిగినట్టియు, సురూపాం = సురూపయనెడు, నాకవేశ్యాం = దేవతావేశ్యను, చటూక్తైః = ప్రియవాక్కులచే, ప్రముదితమతిం = సంతసించినబుద్ధిగలదానిగా, వితన్వన్=చేయుచు, ఏవం = ఇట్లు, ప్రాహ = చెప్పుచున్నాడు.

తాత్పర్యము.—అప్పుడా దేవేంద్రుడు తనగృహమునకుంజని యక్షుని తపోమహిమచే తనపదవికి భంగముకలుగునని భయముచే యక్షుని తపోభంగము కావింపనెంచి, సౌందర్యవతియైనట్టియు, చాతుర్యమునరంభాదులను తలదన్నినట్టియు, సార్థకనామముగల సురూపయను దానిపిలిచి ప్రియవచనములచే దాని సంతోషపెట్టుచు ఈప్రకారముగా చెప్పెను.

“ గత్వాగారం ” అనుటవలన దేవేంద్రుడు, దేవతలకు నమస్కరింపతగినట్టియు, రామపాదాంకితమైనట్టియు, మంచిపుణ్యాశ్రమములచే నొప్పుచున్నట్టియు, నాపర్వతమువిూదికి నొకానొకప్పుడు తానువచ్చి, యక్షునిజూచెనని తెలియుచున్నది. “ యోగరూఢ ” ఈనాకవేశ్యపేరు సురూప. సురూపయనగా మంచిరూపముకలది. నిరుపమమగు కాంతిచే నొప్పుచున్నదిగనుక నీదానిపేరు యోగమున సరిపోవుచున్నది. దానికి లోకప్రసిద్ధమగుపేరు సురూపయగుటవలన నామెయందానామము రూఢము. కావున సురూపయను పేరు యోగరూఢమై పరగుచున్నది.

శ్లో॥ యక్షఃకశ్చిచ్ఛిఖరిణి భరద్వాజపుణ్యాశ్రమాంతే
తీవ్రంతప్తుంయతతఇతి విజ్ఞాయ తేఽలంమయాద్య
త్వాంద్రష్టైవత్య జతినియతింనూనమేషత్వదీయా
శ్చేష్టాద్రష్టాయదివిధువిభావిభ్రమతో వేందుకాంతః ॥

చ॥ రమణిరో ! యక్షుఁడొకఁడు రామధరాధరకూటపావనా
శ్రమమునఁదీవ్రమౌతపము సల్పుచునుండినయట్లువింటినో
సుమతిరో నీదుచేష్టలకు సాక్షితపంబును వీడునిక్కమౌ
హిమకరదీధితిన్ గనిద్రవింపక యుండునెచంద్రకాంతముర్విన్

అర్థము.—కశ్చిత్ యక్షః = ఒకయక్షుడు, శిఖరిణి = చిత్రకూటపర్వత మందు, భరద్వాజపుణ్యాశ్రమాంతే = భరద్వాజాశ్రమముచెంత, తీవ్రం = కఠినముగా, తప్తుం = తపస్సుచేయుటకు, యతత ఇతి = యత్నముచేయుచున్నాడని, మయా = నాచేత, అద్య = ఇప్పుడు, విజ్ఞాయతే = తెలియబడుచున్నది. త్వదీయాః = నీవైన, చేష్టాః = శృంగారచేష్టలు, దృష్టాయది = చూడబడినట్టయిన, ఏషః = వీడు, విధువిభావిద్రుతః = చంద్రకాంతిచేఁగఱగిన, ఇందుకాంతేవ = చంద్రకాంతమణివలె నూనం = నిశ్చయముగా, త్వాందృష్ట్వైవ = నిన్నుచూచుచునే, నియతిం = నియమమును, త్యజతి = విడుచును.

తాత్పర్యము.—యక్షుడొకడు భరద్వాజాశ్రమమువద్ద తీవ్రమగు తపస్సు గావించుచున్నాడని నాకు తెలియుచున్నది. కాని నిన్ను నీవిలాసముల జూచి నతోడనే చంద్రకిరణప్రసారమువలన, ద్రవించు చంద్రకాంతమణులవలెనే, వానిమనస్సు కఱగిపోయి నియమమును విడుచును. అనగా రాయివలె నెంత కఠినహృదయుఁడయ్యును నీవిలాసములఁ జూచినతోడనే నీయందు లీనమై యుండుననుట. చంద్రకాంతమణులు చంద్రోదయమగుటతోడనే ద్రవింప జొచ్చుననుట లోకప్రసిద్ధము.

“విధువిభా” అనుటవలన చంద్రబింబముతో సమానమగు నాసురూప యాననము జూచుటకంత యాహ్లాదకరమై యుండునని ధ్వనించుచున్నది.

శ్లో॥ తస్మాచ్ఛంకావిరహితగతిశ్చిత్రకూటాచలంతం
నానాపుష్పోత్కరసురభిళప్రాంతరంకాంతదేశం
గత్వాయక్షంనిజగుణగణాబద్ధచిత్తంవిధేహి
ప్రాప్తేరోగేప్రశమనవిధేః ప్రాక్ప్రతీకారఇష్టః ॥

ఉ॥ కావునశంకమానిచనఁగాఁదగు నీకుననేకపుష్పసం
భావితసౌరభోత్కరవిభాసి మనోహరచిత్రకూటమం
దావిధినున్న యక్షుఁగనియాత్మగుణాళినిబద్ధుఁ జేయుమా
భావిగదావినాశమె శుభంబు, శమించుటకన్న రోగముల్ ॥౫౦

అర్థము.—తస్మాత్ = అందువలన, శంకావిరహితగతిః = కొంచెమైన నుశంకలేనిదానవై, నానాపుష్ప = అనేకములగు పుష్పములయొక్క, ఉత్కర = సమూహముచేత, సురభిప్రాంతరం = పరిమళించుపరిసరప్రదేశము గలిగినట్టియు, కాంతదేశం = రమ్యమైనట్టియు, లంచిత్రకూటాచలం = ఆచిత్రకూటపర్వతమునుగూర్చి, గత్వా = వెళ్లి, యక్షం = యక్షుని, నిజగుణగణాబద్ధచిత్తం = నీగుణముల సమూహముచే నరికట్టబడిన మనస్సుగలవానిగా, విధేహి = చేయుము. రోగప్రాప్తె = రోగము ప్రాప్తించినవగుచుండగా, ప్రశమనవిధేః = కుదుర్చుకొనుటకంటె, ప్రాక్ = రోగమురాకముందు, ప్రతీకారః = నివృత్తి జేయుటయే, ఇష్టః = మంచిది.

తాత్పర్యము.—ఆహేతువువలన నీవనేక పుష్పవాసనలచే సుందరంబై యొప్పుచున్న చిత్రకూట పర్వతమున కరిగి, తపోనిష్ఠుడైన యాయక్షుని మనమును, నీవిలాసాదిగుణములచే లోబఱచుకొని తపోభంగము గావింపుము. శరీరమునకు వ్యాధిజనించునని తోఁచినపుడది సోకకమున్న, దానిని వృత్తికై ముందుగా జాగరూకత వహించుటయె శ్రేయస్కరముగదా.

శ్లో॥ ఇత్యుక్తాసాసురపతివచస్సీధుమత్తస్వభావా
స్వాంగాలంకారిత వివిధసద్భూషణాఢ్యాసమంతాత్
నానాకాంతిస్ఫురితకుసుమశ్రేణికాసంచరంతీ
వల్లీవాపక్షితిధరవరంవజ్రిణాసంప్రదిష్టం ॥

చ॥ పలుకఁగనిట్లు దేవపతివాక్సుధమత్తలుచిత్తవృత్తితో
కలికియలంకరించుకొనఁగాఁదగుభూషలు చిత్రపుష్పసం
కలితముజంగమంబునయి కాంతివహించెడు వల్లిచాడ్పునన్
పోలతిమహీధరంబుగనఁబోయె బిడౌజునియాజ్ఞపెంపునన్ ౫౧.

అర్థము.—ఇతి = ఈప్రకారముగా, ఉక్తా = చెప్పఁబడిన, సా = అనురూప, సురపతి = దేవేంద్రునియొక్క, వచః = మాటలనెడి, సీధు = మద్యముచేత, మత్త = మదించిన, స్వభావా = స్వభావముకలదై, సమంతాత్ = అంతటను, స్వాంగ = తనయవయవములయందు, అలంకారిత = అలంకరింపఁబడిన, వివిధ = అనేకములైన, సద్భూషణా = మంచినగలచేత, ఆఢ్యా = ఒప్పినదై, (గనుక నే) నానా = అనేకములగు, కాంతి = కాంతులచేత, స్ఫురిత = వెలుఁగుచున్న, కుసుమశ్రేణికా = పువ్వులపజ్క్తి గలిగి, సంచరంతీ = సంచరించుచున్న, వల్లీవ = తీగవలెనున్నదై, వజ్రిణా = ఇంద్రునిచేత, సంప్రదిష్టం = చెప్పబడిన, క్షితిధరవరం = శ్రేష్ఠమైన చిత్రకూటపర్వతమును, ఆప = పొందెను.

తాత్పర్యము.—ఇట్లనురూప ఇంద్రుని చాటూక్తులనువిని, రంభాదులకన్న తనకు నెక్కువగౌరవము గలిగినందులకు మైమఱచి, తనకుగల చక్కదనము నినుమడింప వివిధములగు భూషణముల నలంకరించుకొని చిత్రవర్ణముల గుపూగుత్తులచే నిండి, నడచుచున్న తీవయోయన్నట్లు యింద్రుని పంపున చిత్రకూటము చేరెను.

“వచస్సీధుమత్తస్వభావా” మద్యపానముచేసినవారు మైమఱచి కార్యాకార్యవిచారణయు ఎఱిఁగితమసమర్థతలు నరయఁజాలక ఎట్టియకృత్యమునకైన శంకింపక జొరపడునట్లు, సురూపయు దేవేంద్రుని ప్రియవచనములచే మదించినదై యతివ్రతభంగమున దలపడసాహసించెనని తెలియుచున్నది.

శ్లో॥ యత్కూటేష్వాత్కటకటకకంజోపలాంశూత్కరాణాం
సక్తేశ్శోణీకృతనిజరుచా వృష్ణిగోర్వాజిరాజౌ
దృష్ట్వాసంప్రత్యహికుల కృతేర్వ్యాఘ్రజాతంచరంతం
హ్యాసీద్భీభూభృత్కటకని కటేశంక తేలోకజాతః ॥

ఉ॥ ఏగిరిప్రాంశుకూటముల నిమ్ముదొలంకెడుపద్మరాగస
ద్రాగముమింటఁబ్రాకరవిరథ్యములెట్టిఁగఁగానుపించునో

ఏగిరినప్డుచూచిజను లెంతురొ తూరుపుకొండమీఁదనా
భోగివిరోధియగ్రజుఁడు పుట్టిచరింపఁగనున్న యట్టులన్ ౫౨.

అర్థము,—ఇచ్చటనుండి ౫౬ వ శ్లోకమువఱకును చిత్రకూటవర్ణన యత్కూటేషు = ఏపర్వతశిఖరములయందు, ఉత్కట = గొప్పవైన, కటక = మధ్యభాగములయందు, కంజోపల = పద్మరాగమణులయొక్క, సక్తేః = కూడిక వలన, ఉష్ణగోః = సూర్యునియొక్క, వాజిరాజౌ = గుఱ్ఱములగుంపు, శోణీకృత = ఎఱ్ఱఁగాఁజేయబడిన, నిజరుచా = తనకాంతిగలవిగాఁగ, సంప్రతి = తత్కాలమందు, లోకజాతః = జనసమూహము, దృష్ట్వా = చూచి, ఐన్ద్రిభూభృత్ = పొడుపుకొండయొక్క, కటకనికటే = మధ్యభాగమందు, చరంతం = సంచరించునట్టి, అహికుల = సర్పసమూహమందు, కృత = చేయబడిన, ఈర్ష్య = అసూయగలగరుత్మంతునికి, అగ్రజాతం = అన్నయగుఅనూరునిగ, శంకతే = ఊహించుచున్నది.

తాత్పర్యము —ఆచిత్రకూటపర్వతముయొక్క, మధ్యభాగములయందు పద్మరాగమణులు విశేషముగా నున్నవి. ఈపద్మరాగములయొక్క రిక్తమనూర్యుని గుఱ్ఱములనుగూడ నెఱ్ఱనికాంతిగల వానినిగాఁ జేయుచున్నది. ఆపర్వత పరిసరవర్తులగు వారాపర్వతముయొక్క ఉపరిభాగమున నీరొజ్జదనముఁ జూచి పొడుపుకొండపై యరుణోదయమని భ్రాంతిజెందుచున్నారు. దీనివలన నీపర్వతకూటము లాకాశమువరకు వ్యాపించెననియు నిది రత్ననిలయమనియు స్ఫురించుచున్నది.

శ్లో॥ యత్కూటాగ్రాంచిత విహృతయస్సింధుబంధుంనిరీక్ష్య
ప్రేక్షుం తేశీ్రపతివిరహతో జాతతాపార్దితాయాః
భూకాంతాయావసనమివనందీప్రసీలోపలాఢ్యం
ముక్తాపాళిగ్రథితముదయ చ్ఛీకరోర్మి ప్రభూతం॥

ఉ॥ ఏనగశృంగపంక్తి విహరించు జనంబులకబ్ధిఁజూడభూ
మానినిఖాయశ్రీవిభుడు మన్మథతాపపరీతయాఁచుఁదా

నూనిననీలవస్త్రమన నొప్పుగఁదోఁచెదరంగపంక్తులా
చానధరించుముత్యములజానగు పేరులటంచుదోఁచెడిక్ ॥ ౫౩.

అర్థము.—యత్కూటాగ్ర = ఏపర్వతశిఖరములయందు, అంచిత = ఒప్పుచున్న, విహృతయః = విహారములుగలవారు, సింధుబంధుం = సముద్రమును, నిరీక్ష్య = చూచి, శ్రీపతివిరహార్తాః = విష్ణుమూర్తి వియోగమువలన, జాతతాపార్దితాయాః, జాత = పుట్టిన, తాపార్దితాయాః = తాపముచేబాధితురాలైన, భూనాయికాయాః = భూమియనునాయికయొక్క, ఉదయచ్ఛీకరోర్మిప్రభూతం, ఉదయత్ = పుట్టుచున్న, శీకర = తుంపురులుగల, ఊర్మి = తరంగములచేత, ప్రభూతం = అధికమైనదగుటవలన, ముక్తావళిగ్రథితం = ముత్యాలవరుసచే గూర్పబడినట్టియు, సందీప్ర = వెలుగుచున్న, నీలోపలాభం = నీలమణికాంతిగలట్టియు, వసనమివ = బట్టవలె, ప్రేక్షంతే = చూచుచున్నారు.

తాత్పర్యము.—లోకమందు విరహబాధితలైనస్త్రీలుతాపనివారణార్థము నల్లనిబట్టను ముక్తాహారమును ధరించుట వాడుక. చిత్రకూటపర్వతమందు షికారుతిరుగు విలాసిజనులు సముద్రమునుజూచి, తనభర్తయగు విష్ణుమూర్తి నెడబాసినభూనాయిక, విరహతాపమునపనయింప నల్లనిబట్టను ముక్తాహారములను ధరించినట్టుగా నుత్ప్రేక్షించుచున్నారు.

విష్ణుమూర్తి చాతుర్మాస్యలందు సముద్రమున శయనించుట పురాణప్రసిద్ధము. కావున భూనాయకకు విరహకాలమగుమైనట్లు తలంచుటకల్గిన కం దలి జనులు విలాసవంతులని తెలియుచున్నది. భూమి సముద్రవసనయనుట మహాకవిప్రసిద్ధము. కావ నున్నతమగు పర్వతాగ్రమందుండి చూచువారికి దూరమునవున్న సముద్రము నల్లనివస్త్రముగను, తుంపురులతోగూడిన తరంగములు ముత్యాలహారములవలెను గన్పట్టుననుట స్వభావము.

శ్లో॥ నావశ్చాపిద్రుతతరగతీస్సాగరస్యాంతరాళే
యాతాయాతక్రమవిధి వశాత్సాధు తైమింగిలానాం

దర్పోద్రేకాదుపరిచరతాంకామమభ్యాశభాజః
పోతానేవప్రతిపదమరంజానతేయత్రలోకాః ॥

ఉ॥ జలనిధిమధ్యమందెప్పుడు జక్కఁగవచ్చుచుఁబోవుచుండనా
వలనొక వేళ దర్పమునఁ బైపయినీదు తిమింగిలంబులన్
గలయఁగఁ జేరఁ బోతములుగాఁ గలపోయఁగనవ్వుచిత్రమా
మలనివసించుభాగ్యజనమండలి పుణ్యమదేమొచూడఁగన్॥ ౫౪

అర్థము.— యత్రలోకాః = ఏచిత్రకూటపర్వతమందలిజనులు, సాగరస్య = సముద్రముయొక్క, అంతరాళే = మధ్యను, యాతాయాత = రాకపోకలయొక్క, క్రమవిధివశాత్ = సంచారవశమువలన, ద్రుతతరగతీః = శీఘ్రగమనముగలిగినట్టియు, దర్పోద్రేకాత్ = గర్వాతిరేకమువలన, ఉపరి = నీళ్లమీదను, కామం = స్వేచ్ఛగా, చరతాం = సంచరించునట్టి, తైమింగిలానాం = తిమింగిలములను పెద్దచేపలయొక్క, అభ్యాశభాజః = సమీపము నొందినట్టియు, నావశ్చాపి = పెద్దయోడలనుకూడ, ప్రతిపదం = ఒక్కొకదాని వద్దనున్న, పోతానేవ = చిన్నపడవలనుగానే, అరం = బాగుగ, జానతే = తెలిసికొనుచున్నారు.

తాత్పర్యము,— మఱియు నాపర్వతము పైవిహరించువారు సముద్రమధ్యమున తిరుగుచున్న పెద్దయోడల, నొకానొకప్పుడు మదించి నీళ్లపైభాగమున నే కదలకయుండు తిమింగిలములనెడి పెద్దచేపల సమీపమున జేరగా జూచి చిన్నపడవలనుగా తలంచుచున్నారు. ఇందువలన తిమింగిలములు దరిజేరుటకు వీలులేని పెద్దపొగయోడల వలెను, వానియందుండు వస్తువుల గైకొని దరిజేర్చుటకై వచ్చుచు బోవుచునుండెడి చిన్నపడవలవలె నీనావలును వాటికి గన్పట్టుచున్నవని తాత్పర్యము. ఇట్లు నావికాయాత్రికులు సముద్రమధ్యమున నీటిపై తేలియుండు పెద్దపెద్దచేపలను, ద్వీపములని తలచి సమీపించి యచ్చట విశ్రమింప జూచుటయు ధ్వనించుచున్నది. ఇట్టి స్వభావవర్ణనలు పూర్వగ్రంథముల విరళములుగా గన్పట్టునని తోచు.

శ్లో॥ యత్రక్షోణీధరవరశిరస్యబ్ధిస్థితాః కామిలోకా
స్తన్మధ్యస్థాచలతటభువస్సంశ్రితానక్రయోషాః
భూకాంతోరోజనివిరచితాస్సాధుశోభావిధానే
సాక్షాత్క్లుప్తా ఇవమకరికాపత్రికాజానతేఽలం ॥

ఉ॥ లలినగశృంగసీమల విలాసముగావిహరించు కాముకుల్
జలనిధిఁజూచికొండల మొసళ్లకఁ జెంతనువిశ్రమింపగా
దలఁచిరిభూసతీకుచపదంబుల శోభలసీననిక్కపూ
జలచరపత్రరేఖలివిస్పష్టముగా రచియించిరంచునెవ్వర ॥ ౫౫.

అర్థము.—యత్ర = ఏ, క్షోణీధరవరశిరసి = చిత్రకూటపర్వతాగ్రమందు, స్థితాః = ఉన్నట్టి, కామిలోకాః = కాముకజనులు, తన్మధ్యస్థ = ఆసముద్రమధ్యమందున్నట్టి, అచల = కొండలయొక్క, తటభువః = దరులను, సంశ్రితాః = ఆశ్రయించినట్టి, నక్రయోషాః = మొసలులను, సాధు = యోగ్యముగా, శోభ = అలంకారముయొక్క, విధానే = చేయుటయందు, సాక్షాత్ క్లుప్తాః = ప్రత్యక్షముగ చేయబడిన, భూకాంతా = భూనాయికయొక్క, ఉరోజని = స్తనములయందు, విరచితాః = రచింపబడిన, మకరికాపత్రికా ఇవ = మకరికాదిపత్రములవలే, అలం = బాగుగా, జానతే = తెలిసికొనుచున్నారు.

తాత్పర్యము.—ఆపర్వతమునెక్కి విహరించెడి కాముకులు సముద్రమధ్యమందుండు పర్వతముల దరిజేరిన మొసళ్లను జూచి భూనాయికాకుచమందు ప్రత్యక్షముగ రచియింపబడిన మకరికాదిపత్రములవలె నూహించుచున్నారు.

శ్లో॥ శోణద్యోతస్థగితనికటప్రోల్లసద్విద్రుమాళీ
వల్లీవ్రాతస్థగితసవిధాన్యస్యగోత్రాభృతోఽపి
ప్రోద్యత్కాక్షీరజనిరజసారంజితప్రాంతపృథ్వీ
వక్షోజాతశ్రియమనుకలంవస్త్వరంత్యేవకస్రాః ॥

ఉ॥ పవడపుఁదీవెలల్లుకొనఁ బ్రాంతనగాంతములందు నెఱ్ఱఁగా
దవులకుఁగానుపింపఁగ ముదంబున రామనగంబు సందు ప
ల్లవులు చరించుచుం క్షితిలలామ పయోధరసీమఁ బూయఁగా
దివిరినఁ గుంకుమ శ్రియ మిదే యని పొంగుచునుందు రెప్పుడుం ౫౬

అర్థము.—కర్మాః = కాముకులు, ...స్థ = విచిత్రములగు...యొక్క, శోణద్యోత = ఎఱ్ఱనికాంతిచే, స్థగిత = కప్పబడిన, నికట = సమీపమందు, ప్రోల్లసత్ = ప్రకాశించుచున్న, విద్రుమ = పగడముల యొక్క, ఆళీ = వరుస యొక్క, వల్లీ = తీగల యొక్క, వ్రాత = సమూహముచేత, స్థగిత = వ్యాప్తమయిన, సవిధాన్ = ప్రాంతములుగల, గోత్రాభృతోపి = ప్రత్యంతపర్వతముల గురించియును, ప్రోద్యత్ = ప్రకాశించుచున్న, కాశ్మీరజని = కుంకుమము యొక్క, రజసా = చూర్ణముచేత, రంజిత = పూయబడిన, ప్రాంత = పార్శ్వములుగల, పృథ్వ్యా = భూనాయిక యొక్క, వక్షోజాత = స్తనముల యొక్క, శ్రియం = శోభను, అనుకలం = నిపుణముగా, సంస్మరంత్యేవ = స్మరించుచునే యున్నారు.

తాత్పర్యము.—ఆసముద్రమందుండు పగడపుతీగెలు చుట్టుకొనుటవలన రక్తిమగలిగిన ప్రత్యంతపర్వతముల జూచి, కుంకుమపూత చేరంజితమైన ప్రాంతభాగములుగల, భూనాయిక స్తనశోభను కాముకులు మాటిమాటికి తలంచుచున్నారు.

శ్లో॥ బద్ధంస్వాంతే ప్రియపక్షసుమం మంజుమంజీరనాదై
ర్దీర్ఘాపాంగైరచితనిగళాన్ పశ్యతస్స్వాభిలాషం
తన్వానాసస్మితసముదితైరంశుజాలైశ్శరీరాత్
ప్రాంతానంతాస్సితిమకలితా స్పందథానాసురూపా॥

మ॥ తనమంజీరనినాదసంకలన చిత్తంబుం బంధించుమా
రుని మేల్గొల్పుచుఁ దన్నుఁ జూచు జనులం రుద్ధాత్ములం జేయు క్రీ

గనుఁలన్ జూచుచునవ్వులన్ దెలుపుగాఁగావించుచున్ బ్రాంతదే
శనికాయంబులఁగొండఁజేరెసురవేశ్యారత్నమందంబుగన్ ॥౫౭॥

అర్థము.—సురూపా = అనురూపా, మంజు = మృదువైన, మంజీరనాదైః = అందెలచప్పుళ్లచేతను, స్వాంతే = మనస్సునందు, ప్రసవధనుషం = మన్మథుని, బుద్ధం = మేల్కొన్నవానిగనున్నా, సాభిలాషం = కోరికతోఁగూడుకొన్నట్లుగా, పశ్యతః = చూచువారిని, దీర్ఘాపాంగైః = విశాలములగు నేత్రాంతములచేతను, రచితనిగళాన్ = బంధితులనుగాను, తన్వానా = చేయుచున్నదై, శరీరాత్ = తనశరీరమునుండి, సస్మిత = నవ్వుతోఁగూడునట్లుగా, సముదితైః = బయలుదేరిన, అంశుజాలైః = కాంతిపుంజములచేత, ప్రాంతావంతాః = సమీపభూములను, సితిమ = తెల్లదనముతో, కలితాః = కూడినవానినిగా, సందధానా = చేయుచున్నదై (యుండెను.)

తాత్పర్యము.—అనురూప తన పాదములందలి మంజీరాదుల రవముచే నచ్చటనుండు వారిమనంబుల మన్మథోద్రేకము గల్గించుచు, విశాలమగు తనచూపులచే వారిని బంధించుచు, తనచిరునగవుయొక్క కాంతులచే సమీపభూములను ప్రకాశింపఁజేయుచు నాచిత్రకూటము జేరెను. ఇది వేశ్యయే గావున నచ్చటిజనులలో బఱచుకొనుటకై ‹‹ స్త్రీణామాద్యం ప్రణయవచనం విభ్రమో హి ప్రియేషు ›› అనునట్లు గానట్టివిలాసముల నాద్య ప్రణయవచనముగ బ్రకటింపఁజేయుచున్నది.

శ్లో॥ తత్తాంబూలప్రసవసురభి ప్రాప్తలజ్జాహివల్ల్యో
మందస్పందానిలవిసరణచ్ఛద్మనాప్రక్షిప్తరూఢాః
నిస్నేహార్ద్రం ఖలుసుమనసస్తత్యజుస్తాశ్చపాంథా
మోదాధానవ్యతికరఫలాస్స్నేహపీడాఃపతన్తి ॥

చ॥ ఆలలనాశిరోమణియహార్యతటంబునసంచరింప, దాం
బూలపుదావిసిగ్గుగొని పూవులతీవెలుప్రక్షిప్తరూఢవతా

పూలనురాల్చెగాలిమిష బూర్వపుస్నేహమువీడి, పాంథులా
పూలనుజూచికూలెనివిపుష్ప శరంబులటంచు నుబ్బగన్ ॥౫౮॥

అర్థము.—తత్ = ఆసురూపయొక్క, తాంబూల = తాంబూలమువలన, ప్రసవ = పుట్టిన, సురభి = పరిమళముచేత, ప్రాప్త = పొందబడిన, లజ్జాః = సిగ్గుకలవియగుచు, వల్లీభిః = తీగలచేతనే, మందస్పంద = మందగతిగల, అనిల = వాయువుయొక్క, విసరణ = ప్రసారము (వీచుట) అనే, ఛద్మనా = మిషచేత, ప్రాక్ ప్రరూఢాః = పూర్వముపుట్టిన, సుమనసః = పువ్వులను, నిస్సౌహార్దం = స్నేహములేకుండగా, తత్యజుః = వదలిపెట్టినవి, తాశ్చ = ఆపుష్పములున్నూ, పాంథ = విరహులకు, ఆమోద = సంతోషముయొక్క, ఆధాన = చేయుట యొక్క, వ్యతికర = సంబంధమే, ఫలాః = ఫలముగకలవై, సోఢ = సహింపబడిన, పీడాః = బాధకలవగుచు, తపన్తి = క్రిందపడుచున్నవి.

తాత్పర్యము.—ఆచిత్రకూటమందలి తీవెలు మందానిలము వీచుటవలన పువ్వులను రాల్చుచున్నవి. ఇట్లురాల్చుట యచ్చటికేతెంచిన సురూపయొక్క ముఖపరిమళమును గాంచినదై యాతీవెలు తామంతకుపూర్వము వహించిన పుష్పములకిట్టి పరిమళములేకుండెగదాయని లజ్జించి వీనియందలి ప్రేమవీడి విడిచిపెట్టినట్లుగాను, ఈపువ్వులును, తాము క్రిందరాలిపోవుట విరహులకు సంతోషకరముగాన నాబాధ సహింప సమర్థములయ్యె నన్నట్లును త్రోసివేయబడియె. లోకమున సమానస్థితి నొందియుండినవారిలో నొకరొకకాలమున నాధిక్యము వహించిన నితరులు వారియాధిక్యము నోర్వలేకయు స్వసామర్థ్యమున వారితో సమానులుగాకుండుట చేతను తమకంతకు పూర్వముగలుగు విభవాదులనుగూడ పరిహరించుట ప్రసిద్ధమే. ఈసురూపపైన ౫౧ వ శ్లోకమున సంచరించుచున్న తీగవలె నీపర్వతమును ప్రవేశించినట్లు వర్ణింపఁబడినది. కావున నచ్చటనున్న తీవెలీమెను ఈమె ముఖపరిమళమును గాంచి యట్టిశోభతమకు గల్గమిచే వాయువును మిషగల్పించుకొని తమకదివఱకు గలుగు పుష్పములను పైతము విడిచివేసినవి. ఈసురూప యాప్రదేశము చేరునప్పటికి మందమందముగా గాలి వీచుచున్నదనియు, నచ్చటవికసించిన పుష్పములతో గూడిన తీవెలపైనిడ్యాలు

రిండ్లున్నవనియు, నచ్చటపాంథులు తమశ్రమలనుడుపుకొందురనియు ముఖ్య తాత్పర్యము.

“ నిస్స్నేహార్ద్రం ” అసూయాగ్రస్తులగువారు తమకుపకారకులగువారి యందలి చిరకాల స్నేహమునైన పరిగణింపరని భావము. “ సుమనసః ” మంచి మనస్సుగలవారు తాముబాధనొందిరైనను పరులకుపకారము జేయుటయందు నాసక్తి గల్గియుందురు. కాన తన్నుచ్ఛిన్నాభిన్నములగు ప్రస్ఫుటములగు తమకాధారములైన తీవెలచేవిడిచి పెట్టబడినవైనను పాంథతాపోపశమన సమర్థంబులగుటవలన తద్వియోగమును సహించి సార్థకములైనవని ధ్వనించుచున్నది.

“ పాంథామోదాధాన ” అనుటవలన పాంథులు తీవెలనుండి రాలుపువ్వులను జూచి, వియోగావస్థనున్న తమయందు బ్రయోగించుటకై యెత్తబడిన మన్మథబాణములని తలచువారగుటచే నట్టిబాణములు ప్రయోగింపబడకయే క్రిందపడిపోవుచుండుటవలన తమనింక బాధింపజాలవుగదాయని సంతసింపుదురని తెలియుచున్నది. “ పతంతి ” అనుట యున్నతస్థితిని వదలి యధోగతిపాల గుటస్ఫురించుచున్నది. పరోపకారార్థ మీశ్వరజటాజూటము వదలి యధోగతి ననుసరించి సగరుల నుత్తరింపజేయుటచే శ్లాఘ్యములగు గంగానద్యాదుల వలెనే పాంథరక్షణార్థమీసుమనసములధః పతనంబును సహించినవని తెలియుచున్నది.

శ్లో॥ దూర్వాసోగ్రేసరమునివర స్వాంతసారస్వతేజ్ఞై
ర్మంథానాద్రిప్రథితఘనతాసై ర్వ్రీలాసై ర్నోక్షైః ॥
కేయంకాస్యాత్రిదశవిభునాకస్యవాధైర్యభంగం
కర్తుంకామాస్త్రివితతిరమాప్రేషితాయాతినూనం ॥

చ॥ వాసవుఁడేనిధైర్యమునువాపగఁ బంపెనొదీనిఁజూడదూ
ర్వాసుఁడులోనుగాఁగల తపఃపరిపాకులు, చిత్తభేద్య
రాసికిమందరాద్రియనరా ! స్మరపుష్పశరేందిరాభ, యే
మోసముఁజేయనెచ్చటికిఁబోవుచునున్నదొస్త్రీయసంపదా ॥౫౯॥

అర్థము—మనోజ్ఞైః=సుందరములైన, స్వైః=తనవైన, విలాసైః=విలాసములచేత దూర్వా...ఘనతా దూర్వాసః=దూర్వాసముని, అగ్రేసర=మొదలుగాఁగల మునివర=ఋషీశ్వరులయొక్క, స్వాంత=మనస్సనెడు, సారస్వతేట్=సముద్రునకు, మంథానాద్రి=మందరపర్వతముయొక్క, ప్రథిత=ప్రసిద్ధమైన ఘనతా=గొప్పతనముగల, ఇయం=ఈ స్త్రీ, కా=ఎవతె, స్యాత్=అయియుండునో; కామాస్త్రవితతిరమా=మారునిబాణసమూహలక్ష్మి (యైనయీ స్త్రీ,) కస్యవా=ఎవనికో, ధైర్యభంగం=జితేంద్రియత్వముయొక్క నాశమును, కర్తుం=చేయుటకొఱకు, త్రిదశవిభునా=ఇంద్రునిచేత, ప్రేషితా=పంపఁబడినదై, ఆయాతి=వచ్చుచున్నది, నూనం=నిశ్చయము.

తా—తనవిలాసములచేత మునులయందతికఠినుఁడగు దుర్వాసునివంటి మునుల మనస్సును మందరపర్వతము సముద్రమునువలెనే కలఁత నొందించుచున్న యిది యెవతయయియుండు? మన్మథబాణశోభగల యీ స్త్రీ యింద్రునిచేతనే మహానుభావుని మనస్సు కలఁత నొందించి ధైర్యభంగము చేయుటకుఁ బంపఁబడెనోయన్నట్లు గావచ్చుచున్నది.

శ్లో॥ ఏవం ద్రష్టృష్వవహితమతిష్వంచితానల్పమోదా
మత్వా తం హా స్వలలితవశం కామమూ యేవదీప్రా
కాదంబిన్యామివవసభువి ప్రేక్ష్యమాణానురూపా
విద్యుద్వల్లీప్రియసహచరీ వ్యానయత్కాలమల్పం॥

ఉ॥ అచ్చటనున్న వారవహితాత్ములుగాఁగను చుండవీనిబల్
"మచ్చికసేతునిప్పుడువిలాసములంబచరించి" యంచునా
యచ్చరయానురూపవనమందుఁజరించె నొకింత సేపువా
రచ్చెరువందనంబుదచయంబునఁదోఁచు మెఱుంగుకైవడిన్॥ ౨౦

అర్థము—అవ... షు=అవహిత=జాగరూకమైన, మతిషు=బుద్ధిగలవారైన (యక్కుణివారు) ఏవం=పైనఁజెప్పిన ప్రకారము (చెప్పుచున్నవారై) ద్రష్టృషు=చూచుచున్నవారగుచుండఁగ, అంచి...మోదా=ఒప్పినయధికమైన సంతోషము

గలదై తనుఁగూర్చి యిట్లుచెప్పుకొనుచున్నారుగదా యని సగర్వయైయెనుట, తం హా=ఆనీప్రియునిఁగూడ, స్వలలితవశం=(ఇతరులవలె)తనవిలాసమునకు లోఁబడిన వానిఁగా, మత్వా=తలచి, కామమాయేవ=మన్మథమాయవలె, దీప్రా=వెలుగుచున్నదై, కాదంబిన్యామివ=మేఘమాలయందువలెనే, వనభువి=ఆయరణ్యమందు విద్యుద్వల్లీ ప్రియసహచరీ=మెఱుపుతీగకు సమానురాలైన, సురూపా=సురూపయనచ్చర, ప్రేక్ష్యమాణా=అందఱిచేఁ జూడబడినదై, అల్పం=కొంచమైన. కాలం=సమయమును; వ్యానయత్=గడిపెను.

తా—ఆయాశ్రమమందలివారు అత్యంతాసక్తితోఁ బైనఁజెప్పిన రీతిగానను కొనుచుఁ జూచుచుండగ వీరందఱునన్నుఁజూచి మోహాతురులైనన్ను బ్రశంసించుచున్నవారు. గనుక వీనినావిలాసముచే మోహింపఁ జేయుదునని తలఁచి మేఘపంక్తిలో మెఱుపుతీగవలెఁ బ్రకాశించుచు నాసురూపయక్కడఁ గాలక్షేపముచేసెను.

శ్లో॥ నిర్వేలోద్యచ్ఛుచిజలధిరాడ్భంగభంగాయమాన
ప్రోద్యల్లీలానిలయవపుషాపోషయంతీస్మితేన
జ్యోత్స్నాహారాశిపతగవనితాస్స్వీయసౌందర్యదృష్టే
ర్విల్లోలాంతర్హృదయమపితంసాసురూపావివేద॥

చ॥ చెలియలికట్టదాటిచను చెల్వపుసంద్రములోనియూర్మిమా
లలవలెవెల్లుచుండెడు విలాసములంగనుసన్నువెన్నెలల్
చిలుకుచుస్త్రీచకోరములఁ జీరువిలాసినియాసురూపతాఁ
దెలిసికొనెన్మనోహరుఁడు ధీరతతోనిరసించినట్లుగాన్॥ ౭౧

అర్థము—నిర్వేలా...వపుషా=నిర్వేల=ఒడ్డునుదాటి, ఉద్యత్=ప్రకాశించు, శుచి=శృంగారరసమనెడు, జలధిరాట్=సముద్రముయొక్క, భంగ=తరంగములకు; భంగాయమాన=నాశకమైన, ప్రోద్యత్=విస్తరించు, లీలా=విలాసములకు, నిలయ=చోటైన వపుషా=స్వరూపముగల, స్మితేన=మందహాసముచేత, జ్యోత్స్నాహారాః=వెన్నెలఁదినునట్టి; పతగవనితాః=ఆడుపిట్టలను(చకోరములనుట) పోషయంతీ=పెంచుచున్నదైన సా=ఆసురూప,స్వీయ=దృష్టేరపి=తనచక్కఁదన

ము చూచుటవలననున్న; తం=నీభర్తను; నిర్లో—దయం=ఆసక్తిలేనిమనన్నుగ వానిగ, వివేద=తెలిసికొనెను.

తా—ఒడ్డుదాటిన శృంగార సముద్రమందలి తరంగములవలె మిక్కిలి వెలుగుచున్న విలాసములుగల వెన్నెలవంటి తనమందహాసముచేత నాడు చకోరములను దృప్తిపఱచునదై యాసురూపయట్టి తనచక్కదనమును జూచినప్పటికి తనయందాసక్తిలేనివానిగానే నీభర్తను దెలిసికొన్నది సుమా.

శ్లో॥ న్యూనంధ్యానాంతరవశతయావర్తతేమామపశ్య
న్నారాదద్యప్రకటమహమేవేత్యతంరంజయామి
వీతాంతర్థానిరతమభితస్సంస్ఫురన్త్యంసుధాంశో
ర్మూర్తౌకోవానభవతిగతకాఠిన్యకశ్చంద్రకాన్తః॥

చ॥ మరియొకచింతయందు తనమానసముంగదగిలించియుంట జూ
పరయఁడునాడువంకనిఁకనాతనిడగ్గఱివానిమోహముం
బొరయఁగఁజేతునేనశశిమూర్తినిఁజూచినమాత్రనేసుధా
కరశిలయేనియుండనదు కాఠిన్యమువీడి ద్రవింపకుండునే॥ ౬౨

అర్థము—ధ్యానాంతరవశతయా=పరధ్యానమునకులోఁబడుటచేత, మాం=నన్ను అపశ్యన్=చూడనివాఁడగుచు, వర్తతే=ఉన్నాఁడు, నూనం=అదేనిశ్చయము, కనుక, అద్య=ఇప్పుడు, ఆరాత్=దగ్గిరకు, అహమేవ=నేనే, ఏత్య=వెళ్ళి, ప్రకటం=స్పష్టముగా, తం=వానిని, రంజయామి=మోహింపఁజేతును, (అదియెట్టులనఁగ) సుధాంశోః=చంద్రునియొక్క, మూర్తౌ=స్వరూపము, నిరంతరం=బాగుగ, వీతాంతర్థా=పోయిన యావరణగలదై, అభితః=అంతటను, సంస్ఫురంత్యాం=వెలుగుచుండఁగ, కోవాచంద్రకాంతః=ఏచంద్రకాంతరత్నము, గతకాఠిన్యకః=పోయినకాఠిన్యముగలది (ద్రవించునది) నభవతి=కాదు.

తా—అటులు తనయందాసక్తి వానికిలేదని తెలిసియు సురూపయనఁ గొనుచున్నది. యక్షుఁడు తాను పరధ్యానముచేనన్ను చూడలేదుగనుక నేనేదగ్గిరకువెళ్ళి మోహింపఁజేయుదును. చూచినయడల మోహింపకమానఁడు. ఎటులనఁగా, చం

ద్రకాంతి యేమియునడ్డులేక ప్రకాశించుచుండగాఁ జంద్రికాంత మనెడి రత్నము ద్రవింపకమానునా? వెన్నెలసన్నిధిఁ జంద్రికాంత మణివలెనాయెదుట యక్షుఁడు మనను కరగకుండునాయని తాత్పర్యము.

శ్లో॥ సంచింత్యాత్మన్యుచితనియమంతంసురూపావలేపా
ద్గత్వాతస్యాన్తికమమసృణచ్ఛాయమాలక్ష్యశాఖం
తస్యాగారంవిటపినమధోవీక్షమాణాస్మితశ్రీ
సంస్పృష్టోద్యత్ప్రసవజరమాస్వాధరస్యాజగామ॥

చ॥ నిరుపమసువ్రతాత్ముఁడగు నీపతినాసనముగ్రహించియుగ
వెరువకయాసురూపసిజవృత్తి సమాహితగర్వచిత్తయై
తరుణనుమోహమస్మితవిధానము దోఁచెడుమోముపంచి తా
నరిగె రవంతనీడనిడునల్పపు గొమ్మలచెట్టుక్రిందికిగ॥ ౬౩

అర్థము—సురూపా=సురూప, తం=నీభర్తను, ఉచితనియమం=తగ్గనట్టి వ్రతముగలవానిగా, ఆత్మనిసంచింత్య=మనస్సునననుకొనియు, అవలేపాత్=గర్వమువలన, తస్య=వానియొక్క, అంతికం=దగ్గిరకు, గత్వా=వెళ్ళి; అమసృణచ్ఛాయం=కొంచెమునీడగలదియు, ఆలక్ష్యశాఖం=విడిగానున్న కొమ్మలుగలదియు, తస్యఅగారం=నీపతికి నివాసమైనదియునగు, విటపినం=వృక్షమును, అధో=క్రిందుగ, వీక్షమాణా=చూచుచున్నదై, స్వాధరస్య=తనపెదవికి, స్మిత...రమా=స్మితా=మందహాసముయొక్క, శ్రీ=శోభచేత, సంస్పృష్ట=స్పృశింపఁబడి, ఉద్యత్=ప్రకాశించు, ప్రసవ=పుష్పములవలన, జ=పుట్టిన, రమా=సంపత్తుగలదై, ఆజగామ=పొందెను.

తా—అనురూప నీభర్త నియతుఁడైయున్నవాఁడని తెలిసియు గర్వముచే వాని సమీపమునకువెళ్ళి, కొంచెము కొమ్మలుగలది గనుకనే అట్టేనీడలేని (అతఁడుకూరుచున్న) చెట్టుక్రింద,దలవంచుకునిచెట్టునకుఁ బూలశోభవలెనే మందహాసము పెదవినిండగా నుండెను. అనగాఁ జిరునవ్వుతో వృక్షముక్రింద నిలుచుండెను.

శ్లో॥ దృష్ట్వావిష్వక్కృతకితవతావ్రీడితా గూఢహాసా
నమ్రాఘుల్ఘుల్లలితరశనాస్పృష్టతత్పాదపద్మా
తద్దత్తాశీరభిముఖమథోసంస్థితాతత్పురస్తా
దూచేవాచంసరసకదళీసత్ఫలస్పర్థిసారాం॥

చ॥ అటునిటుజూఁచియున్ గపటమైనటియించుటచేతసిగ్గునన్
దటుకునఁగోననవ్వి మొలత్రాటనుగజ్జెలుమ్రోయవాసిముం
గిటనతశీర్షయైవనితకేలుమొగిడ్చియువానిదీవనల్
చటులతనందియిట్లనియె సత్కదళీఫలసారవాక్కులన్॥ ౬౪

అర్థము—విష్వక్=అంతట, దృష్ట్వా=చూచి, కృతకితవతావ్రీడితా=చేయఁబడిన తనకపటంపుతనముచే సిగ్గుపడినదై. (అందులకే) గూఢహాసా=నిగూఢముగనున్న నవ్వుగలదై, ఘుల్ఘులితరశనం=ఘులఘులమనుచున్న మొలనూలుగలుగునట్లుగా, నమ్రా=వంగినదై, స్పృష్టతత్పాదపద్మా=తాకినవానియడుగుదామరలుగలదై, తద్దత్తాశీః=వానిచేనీఁబడిన దీవనగలదై, అభిముఖం=ఎదురుగా, అథో=క్రిందుగా, సంస్థితా=నిలుచున్నదై, తత్పురస్తాత్=వానియెదుట, సరస...సారాం=సరస=బాగుగఁబండిన, కదళీసత్ఫల—అరటిపండును, స్పర్థి=ఎక్కిరించు, సారాం=రుచిగల, వాచం=వాక్కును ఊచే=పలికెను.

తా—అంతటను జూచి తాను కపట కావున సిగ్గుపడినదై, నవ్వునణచుకొని మొలనూలు ఘల్లుఘల్లుమనునట్లుగా విలాసముతో వానిపాదములఁ బట్టుకొనెను. అతఁడాశీర్వచించెను. అంతనడకువతో 'పరిణతిసరసం కదళీఫలమ్మును' నీయమున నరటి పండువలె మధురమైన మాటలనిట్లనియె.

శ్లో॥ మాకుప్యేస్త్వంమయిసదయహ్యాత్త్వమతఃప్రీతివాక్యం
వ్యాహర్తుంమేర్హసిచపలతానంచితాహంబ్రవీమి
ఛాయాపూర్ణచ్ఛదపరివృతేషూన్నతేష్వద్రుమేషు
ప్రాన్తేసత్సుత్యజసికిమితిగ్లానిభావానతేకిం॥

ఉ॥ కోపముఁ గాంచనెంచకుము కూరిమితోడ దయాసహుండవై
నాపలుకాలకించి వచనమ్ముదు మెప్పెదు రీతి నేనునుం
జాపలచిత్తనై యడుగఁ జాలితి, నేలొకొ యిట్లు నీవు ఛా
యాపరిపూర్ణవృక్షసుఖమారడిపుచ్చుచు నెండ నుండుటల్॥ ౬౫

అర్థము—మయి=నావిషయమై, త్వం=నీవు, మాకుప్యేః=కోపింపకుమా, ప్రేమతః=స్నేహమువలన, సదయహృత్=దయతోగూడిన మనస్సుగలవాఁడవై, మే=నాకు, ప్రీతివాక్యం=ఇష్టమైనమాటను, వ్యాహర్తుం=చెప్పుటకొఱకు, అర్హసి=తగుదువు. అహం=నేను, చపలతావంచితా=చలచిత్తముచే మోసపోయి, బ్రవీమి=చెప్పుచున్నాను. ఛాయా-తేషు=ఛాయా=నీడచే, పూర్ణ=నిండిన, ఛద=ఆకులచే, పరివృతేషు=ఆవరింపఁబడిన, ఉన్నతేషు=ఎత్తైన, ద్రుమేషు=చెట్లు, ప్రాన్తే=దగ్గిర, సత్సు=ఉండగా, కిమితి=ఏమని, త్యజసి=విడిచితివి, తే=నీకు, గ్లానిభావః=ఆయాసము, నకిం=లేదా.

తా—నామీఁద కోపము చేయకు. దయాంతఃకరణముతో నాకు జవాబు చెప్పుము. నేను చపలచిత్తురాలనై యడుగుచున్నాను. ఏమనగా, ఇక్కడ దగ్గిరనే చాల యాకులుగలిగి నీడనిచ్చు చెట్లుండఁగా వానిని విడిచితివి. నీకు నెండవలని శ్రమము లేదాయేమి ?

శ్లో॥ ఆకారేణామరపసుతో రాజరాజాత్మజః కిం
నో చేద్వీతాంకకహరిః భృత్సాంగపుష్పాంబకః కిం
త్వాం పశ్యం త్యాఇతి భవతి ధీర్మే మహాత్మన్విపస్య
ద్ద్యోతేనాలంగ్లపిత ఇవ మే భాసి కింతిష్ఠసీహ॥

తే॥ గీ॥ నీదు నందంబుఁ జూచిన నిష్కళంక
శశియొ, నలకూబరుఁడొ, యింద్రజాతుఁడో, శ
రీరవన్మదనుఁడో యన్నరీతిఁదోఁచు
నెండబడలితివిచ్చట నేలయుంటి॥ ౬౬

అర్థము—మహాత్మన్=ఓమహాత్ముఁడా, త్వాం=నిన్ను, పశ్యంత్యాః=చూచుచున్నట్టి, మే=నాకు, ఇతి=ముందుజెప్పఁబోవు, ధీః=బుద్ధి, భవతి=కలుగుచున్నది. ఏదన—ఆకారేణ=సౌందర్యముచేత, అమరవరసుతఃకిం =జయంతుఁడా? రాజరాజాత్మజఃకిం = నలకూబరుఁడా ? నోచ్చేత్ = అట్లుకాదేని; వీతాంకక = కళంకములేని, హరిణభృత్కిం =చంద్రుఁడా? సాంగ = శరీరముతోఁగూడిన, పుష్పాంబకఃకిం = మన్మథుఁడా? వివస్వద్ద్యోతేన= ఎండచేత, అలం = బాగుగ, గ్లపితఇవ= వాడినవాఁడువలె, మే = నాకు, భాసి = కనఁబడుచున్నావు. ఇహ = ఇక్కడ కింతిష్ఠసి = ఎందునకున్నావు ?

తా—నిన్ను జూచిన మాత్రనే చక్కదనంబున జయంతుఁడో, నలకూబరుఁడో లేక కళంకములేని చందమామయో సశరీరుడైన మన్మథుఁడో యనెడుబుద్ధిగలిగెడును. బాగుగనెండగొట్టినవాడువలె నుంటివి. ఇక్కడ నెందుకుంటివి ?

శ్లో॥ శ్రీఖండాహిక్షతబలతయామందసంస్పందమానై
ర్వాతాంకూరైర్విచలితదళాగ్రేషుకుంజోదరేషు
నీరంధ్రోద్యత్ప్రసవకశిపువ్యాస్తృతేషూపకంఠే
కింవాధత్సేసువిరళదళేసన్నివేశంద్రుమాంతే॥

చ॥ చందనసర్పనిర్దళితసారబలుండయిమెల్లవీచునీ
మందపుగాడ్పుచేఁగదలుమ్రోకులయాకులతోడదట్టమై
చిందెడుపూవుమొత్తములసెజ్జలఁగూడునికుంజములుండఁగా
నెందుకుపత్రహీనమగువృక్షముక్రిందవసించఁగావలెన్॥   ౬౭

అర్థము—శ్రీఖండ = మంచిగంధము చెట్లయందలి, అహి = పాములచేత, క్షత = పోఁగొట్టఁబడిన, బలతయా =బలముకలవగుటచే, మంద = నిమ్మళముగా, స్పందమానైః =వీచుచున్న, వాతాంకూరైః = గాలిమొలకలచే, విచలిత = కదల్పబడిన, దళాగ్రేషు = ఆకులచివరలుగలవియు, నీరంధ్ర =దట్టముగ, ఉద్యత్ = బయలుదేరిన, ప్రసవ = పూలమొక్క, కశిపు = సెజ్జలచేత, వ్యాస్తృతేషు = ఆవరింపఁబడిన, కుంజోదరేషు = పొదరిండ్లు, ఉపకంఠే =సమీపమందు ఉండగా,

సువిరళదళే = పలుచనియాకులుగల, దుర్మిమాంతే = చెట్టుదగ్గిర, సన్నివేశం = ఉనికిని, కింధత్సే = ఎందుకుఁజేయుచున్నావు ?

తా—దక్షిణదిక్కునందుఁ జందన వృక్షములయందు సర్పములుండు. అవి వాయుభక్షకములు గాన మందములైనవో యనునటులు, మందమారుతము వీచుచుండఁగా బాగదట్టముగ నాకులచేవ్యాప్తమైౖ పూలురాలి సెజ్జలు మెత్తగానున్న పొదరిండ్లు దగ్గిరనుండగా నందుండక యాకులులేని చెట్టుక్రింద నేమనియున్నావు ?

శ్లో॥ శ్రాంత్యోత్థాతుంయదివనిపుణస్సంప్రతిత్వంవిధేయాం
మత్వాపాణింమమకరుణయాసంగృహాణాశునిర్వ్యే
వల్లీగేహంమృదుసురభిలంశీతవాతప్రభూతం
భాస్వద్భానుప్రతతమవనీజాతమాసేవసేకిం॥

తే॥ గీ॥ శాంతినిప్పుడు లేవఁగాఁజాలవేని
యావిధేయనిపాణిగ్రహింపు చల్ల
గాలిపరిమళమగు లతాగారమునకుఁ
జేర్తునెండనించెడువృక్షసేవ యేల॥ ౬౫

అర్థము—సంప్రతి = ఇపుడు, శ్రాంత్యా = ఆయాసముచేత, ఉత్థాతుం = లేచుటకు, ననిపుణోయది = చేతకానివాఁడవైతే, త్వం = నీవు, విధేయాం = నన్ను నిధేయురాలినిగ, మత్వా = తలఁచి, కరుణయా = దయచేత, మమ = నాయొక్క, పాణిం = చేతిని, సంగృహాణ = పట్టుకొమ్ము, ఆశు = చప్పున మృదు సురభిలం = మెత్తనిదై పరిమళించునదియు, శీతవాతప్రభూతం = చల్లనిగాలి యధికముగలదియునైన, వల్లీగేహం = లతాగృహమును, నిర్వే = చేర్చుదును. భాస్వద్భానుప్రతతం = సూర్యకిరణములచే వ్యాప్తమైన, అవనీజాతం = చెట్టును, కిమాసేవసే = ఎందులకాశ్రయించెదవు ?

తా—ఇపుడు నీకుఁగదలుటకు ఓపికలేకపోయిన యెడల నన్నువిధేయురాలనుగనెంచి నాచేయిపట్టుకొనుము. చల్లనిగాలి పరిమళముగల యాలతాగృహమును వెంటనే చేర్చెదను. అంతేగాని, నీడలేక ఎండతోనున్న యీచెట్టునేలయాశ్రయించెదవు ? అనఁగా నెండలో నీచెట్టుక్రింద నేలకూర్చుండెదవు ?

శ్లో॥ సేవార్థానామభిమతకరీత్యూచిరే ధర్మవృద్ధా
స్తత్త్వం కో వా భవతు మహితప్రాభవో భవ్యమూర్తిః
తన్మత్సేవాం స్వబలవిహితాం సాధు సంగృహ్య కామం
ప్రాప్తశ్రీకాం రచయితుమలం ప్రార్థయేఽనుగ్రహేణ॥

తే॥ గీ॥ అర్హజనసేవ యిష్టద మనుచు పెద్ద
లందు రందుచే నీవెవ్వఁడైనఁ గాని
శక్తుఁడవు భవ్యమూర్తివి శక్తికొలఁది
సేవ సేసెద నను ధన్యుఁ జేయు దయను॥ ౧౯॥

అర్థము—అర్హాణాం = పూజ్యులైనవారియొక్క, సేవా = కొలువు, అభిమత కరీ = ఇష్టముచేయునది, ఇతి = అని, ధర్మవృద్ధాః = పెద్దలు, ఊచిరే = చెప్పిరి, తత్ = అందుకని, త్వం = నీవు, కోవా = ఎవఁడవైన, భవతు = అగుఁగాక, మహిత = ఒప్పుచున్న, ప్రాభవః = సామర్థ్యముగలవాఁడవును, భవ్యమూర్తిః = మంగళవిగ్రహుఁడవును, తత్ = గనుక, స్వబలవిహితాం = నాశక్తిచేఁ జేయఁబడిన, మత్సేవాం = నాకొలువును, సాధు = లెస్సగ, సంగృహ్య = గ్రహించి, కామం = మిక్కిలీ, ప్రాప్తశ్రీకాం = పొందబడిన శోభగలదానిగ, అనుగ్రహేణ = దయచేత, రచయితుం = చేయుటకొఱకు, అలం = మిక్కిలీ, ప్రార్థయే = వేడుకొందు.

తా—పూజ్యులసేవ మేలుచేయునదని పెద్దలు చెప్పుదురు. అందుకని నీవెవఁడవైనసరే, మంచిసామర్థ్యముగలవాఁడవు. మంగళమూర్తివి గనుక పూజ్యుఁడవు. గనుక నాశక్తికొలది నేఁజేయుసేవనంగీకరించి యనుగ్రహముచేతనన్ను కృతార్థురాలినిగఁ జేయవేడుచున్నాను.

శ్లో॥ ప్రాప్తే కుంజాంతరమయి పరం పాదసంవాహనాది
వ్యాపారేణ వ్యపగతపరిశ్రాన్తిమూలం విధాతుం
తస్మాదస్మత్కరముపగృహాణాశు నీత్వా నికుంజం
విశ్రాన్తం త్వాం ప్రణయిహృదయం సంవిధాస్యే భవంతం॥

తే॥ గీ॥ పొదను జేరిననొత్తెద పదయుగంబు
శ్రాంతి దీర్చెద కేల్వట్టి రమ్ము పూవు
టీరమునఁ జేర్చి సుఖపెట్టి యోలమితోడ
నిన్నుఁ బ్రియాత్ముఁగాఁ జేయ నేర్తునేను॥ ౨౦॥

అర్థము—అయి = ఓయి, నీవు, కుంజాంతరం = పొదరింటిని, ప్రాప్తే = పొందినవాఁడవగుచుండఁగ, పాదసంవాహనాదివ్యాపారేణ = పాదములొత్తుట మొదలుగాఁగల కొలువుచే, వ్యపగత = పోయిన, పరిశ్రాన్తి నిమూలం = ఆయాసకారణముగలవానిగ, విధాతుం = చేయుటకు, పరం = మిక్కిలికోరుచున్నాను. తస్మాత్ = అందుకని, అస్మత్కరం = మాచేతిని, ఉపగృహాణ = పట్టుకొమ్ము, ఆశు = శీఘ్రముగా, నికుంజం = పొదను, నీత్వా = చేర్చి, త్వాం = నిన్ను, విశ్రాంతం = శ్రమపోయినవానిగాఁజేసి, భవంతం = నిన్ను, ప్రణయిహృదయం = స్నేహముగలమనస్సుగలవానిగా, సంవిధాస్యే = చేయఁగలను.

తా—ఓయియక్షుఁడా నీవు పొదలోనికి వచ్చితివా. నీపాదములొత్తి యుపచారములుచేసి నీకాయాసము పోఁగొట్టెదను. గనుక నాచెయిపట్టుకుని లేచిరమ్ము. పొదరింటినిఁజేర్చి నిన్ను సుఖపెట్టి స్నేహమతిశయించునట్టు చేసెదను.

శ్లో॥ ఏవంవక్త్ర్యామమరవిభునా ప్రేషితాయాం యువత్యాం
తత్తచ్చిహ్నైస్స్వవశమనిశం నేతుకామేతి మత్వా
శాపప్రాప్తవ్యథితహృదయస్సంస్మరంస్త్వామజస్రం
ప్రత్యూచే త్వాం యతనరచితస్మేరకాంతం వక్త్రః॥

చ॥ సురపతిపంపునన్ యువతి పొప్పడఁ జెప్పినయక్షుఁడావె వై
ఖరులనుబట్టి తన్నువశగామినిఁ జేయఁగవచ్చినట్లు లో
నెఱిఁగియు శాపతప్తహృదయుండయి నిన్నుఁదలంచి లేని సం
బరము ముఖంబునం గదురభామినికిం బ్రతిసెప్పె నీగతిన్॥ ౭౧॥

అర్థము—అమరవిభునా = ఇంద్రునిచేత, ప్రేషితాయాం = పంపబడిన, యువత్యాం = స్త్రీ, (అనురూప) ఏవం = ఈప్రకారము, వక్త్ర్యాం = చెప్పినదగుచుండగ, అనిశం – మిక్కిలి, స్వవశం = తనయధీనమును, నేతుకామేతి = చేయనిచ్ఛగలదని తత్తచ్చిహ్నైః – అయాగుఱుతులచే, మత్వా = తెలుసుకుని శాపప్రాప్తవ్యథితహృదయః = కుబేరశాపముచేతసంభవిల్లిన వ్యథగలమనస్సుగల యామయక్షుఁడు, త్వాం = నిన్ను, అజస్రం = మిక్కిలి, సంస్మరన్ = తలంచుచున్నవారై, యతన = ప్రయత్నముచేత, రచిత = చేయఁబడిన, స్మేరతా = చిరునగవుచేత, కాంత = సుందరమగు, వక్త్రః = ముఖముగలవాఁడై, తాం = సూరూపను, ప్రత్యూచే = ప్రత్యుత్తరమిచ్చెను.

తా—ఇంద్రుఁడుపంపిన సురూపయనాలాగుననఁగ నాయక్షుఁడు, తననుస్వాధీనము చేసికోవలెనని తలఁచినదని యాయాచేష్టలచేఁ దెలిసికొని శాపపీడితహృదయుఁడై నిన్నుఁదలఁచి తలఁచి తెచ్చిపెట్టికొనిన నవ్వుచేనొప్పిన ముఖముగలవాఁడై దానికిఁ బ్రత్యుత్తరమిచ్చెను.

శ్లో॥ ధన్యాసిత్వంపరహితకృతిప్రేప్సయాభవ్యరూపే
దృష్టాఏవప్రకృతిమధురాస్సాధుకుంజాస్సుగుంజాః
స్వస్థేచిత్తేగుణముపనయంత్యుజ్జ్వలంప్రజ్వలంతం
నోచేద్వ్యర్థానిహిహతరయంరమ్యవస్తూనిలోకే॥

చ॥ ఒరులకుమేలుసేయు గుణముండుటచేతఁ గృతార్థురాలవై
పరగితివీవు, నేనుసుస్వభావమనోజ్ఞము లైనపుష్పమం
దిరములఁ గాంచియుంటిని, సుఖంగనురమ్యపదార్థముల్ మన
స్థిరతవహించియున్నపుడు, చేటగు లేనప్రుడవ్విసుందరీ. ౭౨॥

అర్థము—భవ్యరూపే=చక్రనిదానా, పరహితకృతిప్రేప్సయా=ఇతరులకు మేలుచేయునిచ్ఛచేత, త్వం=నీవు, కృతకృత్యురాలవు, ప్రకృతిమధురాః=స్వభావసుందరములైనవియు, సుగుంజాః= మంచికృష్ణలయనెడితీగలుకలవియువైన, కుంజాః=పొదలు, సాధు=బాగుగ, దృష్టాఏవ=చూడఁబడినవియే, లోకే=లోకమందు, రమ్యవస్తూని=చక్రనిదవ్యములు, చిత్తే=మనస్సు, స్వస్థే=సుఖముగనుండినచో, ఉజ్జ్వలం=శృంగారమునుగూర్చి, ఉజ్జ్వలంతం=వెలుగుచున్న, గుణం= ప్రాశస్త్యమును, ఉపనయంతి=పొందించుచున్నవి, నోచేత్=అటుకాదేని, హతరయం=పోయిన స్వగుణవేగము గలుగునట్టుగ, వ్యర్థానిహి=నిష్ఫలములుగదా?

తా—ఇతరుల కుపకారముచేయవలెనని బుద్ధిగలుగుటచే నీవు కృతార్థురాలవే యోచక్రనిదానా! నేనును స్వభావసుందరములై చక్రనితీగెలచే వ్యాప్తములైన పొదగిండ్లను బాగచూచినవాడనే లోకమందురమ్యపదార్థములు మనస్సుసుఖముగానున్న వానికి శృంగారప్రకాశమునుచేయును గాని సుఖస్థితిలేనివానికిఁ జేయలేక వ్యర్థములగును.

శ్లో॥ ఛ్వచ్ఛందోమేసపదివిదితశ్లేషయా సాధుచేదం
వ్యాప్తేగంధేసురభిః సుమంగోచరం నాపిలోకే
నోజానీతేవసతిః ఏతే స్త్రీతకో వారసజ్జ
స్స్వైరంప్రయోజనవిరహతస్సంహతాత్మానితాంతం॥

చ॥ ఎఱిగితి నీమతంబుఁ దగనిప్పటి చేష్టలచేతదిక్కులం
బరిమళమల్లకొన్నఁగుసుమంబు నెఱుంగఁగ లేరె? దగ్గరం
బరగెడువేళ నేరయినఁ బ్రాజ్ఞులెఱుంగరుదు రట్టిఁడయ్యె నే
సరసిజనేత్రఁ బాయుటను స్వస్తమనస్కుఁడనైతిఁ ద్యోదన్॥ ౭౩

అర్థము—చేష్టయా=వ్యాపారముచేత, త్వచ్ఛందః=నీయభిప్రాయము, మే=నాకు, సపది=ఇపుడు, విదితః=తెలియఁబడినది. ఇదంచ=ఈపనియు, సాధు=మంచిదే. లోకే=జగమందు, గంధే=పరిమళము, వ్యాప్తే=వ్యాపించినదగుచుండఁగ కుసుమం=పువ్వు, గోచరం=తెలియబడునది, నాపి=కాదా, నికటే=సమీపమందు వసతి (ఒకడు) నివసించియుండగ, కోవారసజ్ఞః=ఏతెలివిగలవాఁడు, నోజానీతే-తెలిసికొనడు? అహం=నేనును, సః=అట్టితెలిసికొనువాడనే; అయితే, ప్రియాజనవిరహాతః=భార్యావియోగమువలన, నితాంతం=మిక్కిలి, సంహతాత్మా=నష్టమనస్కుఁడను అయితిని.

తా—చేష్టలచేనీయభిప్రాయము తెలిసినదిలే. వాసనకొట్టుచుండఁగఁబుష్పము తెలియకుండునా? దగ్గిరనుండఁగ ఏమాత్రము తెలివిగలవాడైనను తెలిసికొనలేడా? నేనుకూడ నట్టితెలివిగలవాడనే అయితే ఇపుడుభార్యను నెడబాసిన వాఁడనుగనుక బుద్ధిదగ్గిరలేకుండ నున్నాను. అంతే.

శ్లో॥ చేష్టాయాస్తాస్సముపరచితా యత్నతో మత్ప్రియాయా
శ్చేష్టాగంధంస్పృశతినమనాక్ తావకం రూపమేవం
స్వర్గంగాయాఃపయసివిహరద్రాజహంసస్యకుల్యా
నిత్వంయాహిద్రుతతరమితోయాహికుంజాంతరంతత్॥

తే॥ గీ॥ యత్నకృతములౌనీ చేష్టలట్టునీదు
రూపమునునాప్రియాంగనారూపమునకు
జేరదాకాశగంగా విహారహంస
కాల్వఁదిరుగునే? వేగంబకదలిపొమ్ము॥ ౨౪॥

అర్థము—యాః చేష్టాః=ఏయేవిలాసచేష్టలు, (నీచేత) యత్నతః=మహాప్రయత్నముతో, సముపరచితాః=చేయఁబడినవో, తాః=ఆనీచేష్టలు, మత్ప్రియాయాః=నాప్రియురాలియొక్క, చేష్టాగంధం=విలాసలేశముకైన, నస్పృశంతి=తాకవు, ఏవం=ఈప్రకారముగానే, తావకం=నీదైన, రూపం=సౌందర్యమున్ను, నాప్రియురాలిరూపమును-మనాక్=కొంచమైన, నస్పృశతి=అంటదు, స్వర్గంగాయాః=గంగానదియొక్క, పయసి=ఉదకమందు, విహరద్రాజహంసస్య=సంచరించురాయంచకు, కుల్యా=చిన్నకాలువ, యొట్టులో యటులు-త్వం=నీవు, అసి=అగుదువు, గనుక, ఇతః=ఇక్కఁడనుండి, ద్రుతతరం=అతిశీఘ్రముగ, యాహి=వెళ్ళు, తత్=ఆనీవుచెప్పిన కుంజాంతరం=పొదరింటిని (గూర్చి) యాహి=నీవే వెళ్ళుము.

తా॥ నీవు మహాప్రయత్నముతోఁ జేసిన శృంగారచేష్టాదులు నాప్రియురాలి విలాసములో నల్పాంశమైనను కానసరిరావు. నీవిలాసములకంటె నాప్రియురాలి

విలాసములే యెక్కువైనవి. నీచక్కఁదనమును నాప్రియురాలి చక్కఁదనమునకుఁ బోలదు. గంగానదిలో విహరించు రాజహంసకుఁ జిన్న కాలువవంటి దానవు. కనుక వెంటనే యిక్కడనుండి వెళ్ళిపో, అపాదరింటికిఁ గావలసియుంటే నీవే వెళ్ళిపో.

శ్లో॥ ఇత్యుక్తైవ త్రపితహృదయా పద్మినీ వేందుపాదై
స్సంస్పృష్టా సా సమవదదితి స్విన్న వక్త్రాంబుజన్మా
నైవం వాచ్యం సరస రసికాస్స్వస్త్రియోఽప్యన్యకాంతా
మాలంబంతేఽమితసుఖభర ప్రేప్సయా కుత్సితాః కిం॥

చ॥ అనవినియాలతాంగి మిహికాంశుకిరమ్ములు సోకునీరజం
బునుబలెనోడి సిగ్గుపడి మోముగినవక్త్రసరోజపత్రయై
యనియెరిసజ్ఞులీసరణి నందురె పండితు లాత్మపత్నినిం
దనివిసుఖింపనన్యవనితామణిఁ గాంతురు వారు నింద్యులే॥ ౭౫॥

అర్థము—ఇతి=ఈరీతిని, ఉక్తైవ=చెప్పఁబడినదగుచునే, ఇందుపాదైః= చంద్రికిరణములచే, సంస్పృష్టా=తాకఁబడిన, పద్మినీఇవ=తామరతీగవలె, త్రపిత హృదయా=సిగ్గుపొందినమనస్సుగలదై, సా=సురూప, స్విన్నవక్త్రాంబుజాతా= చెమటపట్టినముఖపద్మముగలదగుచు, ఇతి=ఇట్లు, సమవదత్=చెప్పెను, సరస= ఓయిసరసుడవైనయత్నుఁడా, ఏవం=ఇట్లు, నవాచ్యం=అనఁగూడదు, రసికాః= పండితులు, స్వస్త్రియః=తమకాంతలను, అపి=ఇంకను, అమితసుఖభరప్రేప్స యా=అధికసుఖముపొందనిచ్ఛచేత, అన్యకాంతాం=పరస్త్రీనికూడ, ఆలంబంతే= స్వీకరించుచున్నారు, అట్టివారు కుత్సితాః కిం=నిందితులాయేమి?

తా—ఇటుచెప్పఁగానే యాసురూపవెన్నెలతాకిన తామరతీగవలె కాంతి హీనయై సిగ్గుపడి ముఖముమీఁద చెమటపుట్టి యిట్లనియె. ఓయి సరసుఁడా, నీవి ట్లు అనవచ్చునా! లోకములో సరసులైనవారు తమ భార్యలతో విహరించువారై నను సుఖచమత్కారాదుల పరీక్షకై పరస్త్రీలనుగూడ రమించుచుందురు. అట్టివా రందఱు తక్కువవారాయేమి? (అందుకని నన్ను గ్రహింపవచ్చునని భార్యనుతలఁ చి విడిచిపెట్టకుమాయని తనకులోఁబరచుకొను విధమునచెప్పెను.)

శ్లో॥ సాధ్వీనామేతరకరపరిస్వీకృతిస్సిందనీయా
రాజర్షీణామపి చ విహితస్సాధు దాక్షిణ్యభావః
ఇత్యాదీస్స్వశ్రుతిక టుశిరస్సంవదన్తీం సుదంతీ
మంతస్స్థాపోఽప్యగదదితితాం సంశ్రయస్వధర్మమార్గం॥

చ॥ పరులనుగూడ సాధ్వులకుఁ బాపము దక్షిణనాయకాగ్రగణ్యుల్
నరపతులట్టివారు పరనారులఁ గూడుటయొప్పునన్న త
త్పురుషపు భాషలాడెను సుదంతిని గాంచివిచారమొందియుం
సరసవచోనిరూఢిమెయిఁ జానకి నిట్లని పల్కెనాతఁడున్॥ ౭౬

అర్థము—ఇతరకరస్వీకృతిః=పరకరగ్రహణము, సాధ్వీనాం=పతివ్రతలకు అలం=మిక్కిలి, నిందనీయా=నిందింపఁదగినది. సాధు=అత్యంతము, దాక్షిణ్యభావః=అనేకత్రతుల్యత్వము, రాజర్షీణామపి=రాజర్షులకును, విహితశ్చ=ఏర్పడినదే. ఇత్యాదిః=ఈమొదలుగాఁగల, స్వశ్రుతికటుగిరః=తనచెవులకుఁ గఠినములైనవాక్కులను, సంవదంతీం=చెప్పుచున్న, సుదంతీం=చక్కనిపలువరుసగల, తాం=సురూపను, అంతస్తాపోపి=లోపలసంతాపముగలవాఁడైనను, ధర్మమార్గం=న్యాయపద్ధతిని, సంశ్రయన్=అవలంబించుచు, ఇతి=ఇట్లు, అగదత్=పలికెను.

తా॥ ఇల్లాండ్రకు నితరసంగము కూడదు. (గానిమాకేమి) రాజులు మొదలగువారుదక్షిణనాయకులున్నారుగదా. అనగా "తుల్యోనేకత్రదక్షిణ" యనున్యాయమునను౯రించి. అనేకస్త్రీసంగతి తగునుగదా యనితాత్పర్యము. ఈవిధముగాతనచెవికి కఠినముగానుండు మాటలనుచు మాటాడుచున్నపుడు తనదంతకాంతిచే సుందరియగు సురూపను గూర్చిన్యాయమార్గావలంబనముచే నిట్లనియె.

శ్లో॥ విశ్వామిత్రోఽపినసమభవం వైధసస్పర్ధిభావ
శ్శక్తేఃపుత్రోఽపినసమభవం ధర్మశాస్త్రప్రణేతా
నాహంభూభృజ్జనిసహచరో దారుకారణ్యచారీ
నాహంసాధువ్రతనియమినా మంతరేయక్షకీటః॥

ఉ॥ ఏనువసిష్ఠుతోఁ దగఁ గలహించిన గాధిసుతుండఁ గాను ధ
ర్మానుగతిన్సుశాస్త్రముల నారసివ్రాయుపరాశరుండ నుం
గానఁ దారుకావనము నందిరుగాడుశివుండఁ గాను స
ద్ధ్యానపరాత్ములౌమునుల యందొకరుండను గానుయక్షుఁడన్॥ ౭౭

అర్థము— వైధసస్పర్ధిభావః=వసిష్ఠునితోఁ గలహించిన, విశ్వామిత్రోపి=విశ్వామిత్రుఁడనెడు ఋషినైన, నసమభవం=కానైతి ధర్మశాస్త్రప్రణేతా=ధర్మశాస్త్రకర్తయగు, శక్తేఃపుత్రోపి=పరాశరుడనైన, నసమభవం=కానైతి, దారుకారణ్యచారీ= దారుకారణ్యమందు మునిస్త్రీలతోఁ సంచరించిన, భూభృజ్జనిసహచరః=శివుఁడనైన, అహం=నేను, న=కాను, అహం=నేను, సాధువ్రతనియమి

నాం=మంచివ్రతములుచేయు మునులయొక్క. అంతరే=మధ్యను, (ఒకానొకడను) న=కాను. ఇక నేమనిన, యక్షకీటః=అల్పుఁడైన యక్షుఁడను.

తా—వసిష్ఠునంతవానితోఁ బోరిన విశ్వామిత్రుఁడఁగాను. ధర్మశాస్త్రకర్త యగు పరాశరుడఁగాను. దారుకారణ్యమున మునిస్త్రీలతోఁగూడిన శివుడనుగాను. ఇంక తపోధనులగు మునులలో నొకడను గాను. చాలతక్కువవాఁడయిన యక్షుడను. (నీవుచెప్పిన దాక్షిణ్యాదులు వారివారికిఁగాని పరస్పరానురాగయుక్తులగు మాదంపతుల విషయమట్లుగాదని తాత్పర్యము.)

శ్లో॥ నేత్రేబాష్పప్రతతిపతితేనీరజాతోపమానే
నాసాక్లిన్నామలినజలతశ్చంపకేనాత్రధన్యా
మాంసాతోఁద్రోభవయుగమపిస్వర్ణకుంభోపమానం
మూఢానామేవమితికిమితిజ్ఞాతతత్త్వాత్మకానాం॥

ఉ॥ నీరునుగార్చుకన్నులను నీరజసామ్యముగాంచుశ్లేష్మ సం
చారకమైననాసికను జంపకముంచును గాంచిన సం
పూరకమైనచన్నుగవ పుత్తడికుండలటంచుమూర్ఖులో
వారలుచెప్పుచుందురు పండితులెన్నఁడుఁ జెప్పరాగతిన్॥ ౭౪

అర్థము—బాష్పప్రతతిపతితే=కన్నీటివెల్లువచే వ్యాపమైన, నేత్రే=నయనములు, నీరజాతోపమానే=పద్మసదృశములు మలినజలతః=పడిసెమువలన, క్లిన్నా-తడిసిన, నాసా=ముక్కు, చంపకేన=సంపంగిపువ్వుతో, ఆ తన్యా=సరియైనది, మాంసాతోఁద్రోభవయుగమపి=మాంసవికారమైన స్తనద్వయము కూడ, స్వర్ణకుంభోపమానం=కనకకలశసమానము, ఏవమితి=ఈలాగనెడుబుద్ధి, మూఢానాం=తెలివితక్కువవారికే, జ్ఞాతతత్త్వాత్మకానాం=వాస్తవమయిన జ్ఞానముకలవారికి, కిమితి = ఇదియేమి?

తా—లోకమందు తెలివితక్కువవారు కన్నీళ్లుకార్చు నేత్రములను పద్మసమములని, పడిసెముచే మలినమయినముక్కును సంపంగికీడని మాంసపుముద్దలయిన స్తనముల బంగారుకుండలని యనుకొంచు వర్ణింతురుగాని యథార్థవేత్తలట్లు పిచ్చిభ్రమపడుదురా?

శ్లో॥ ఏతాదృక్స్యాత్త్వదితవచసాన్నిశ్చయస్స్వప్రియాయా
విశ్లేషేణప్రకృతిరహితోలక్ష్యసేకింనిమిత్తం
నైవంవాచ్యంశ్రుతిషువిహితాస్వప్రియా నిత్యసక్తిః
శిష్టావాచాలిబహులతమయాగచ్ఛయాదృచ్ఛికేహం॥

తే॥ గీ॥ జ్ఞానశూన్యుని యట్లనీసతినిఁ గూర్చి
యార్తిఁగన నేలయంచు నన్నడుగరాదు
నిగమవిహితంబు యాత్మపత్నీరతంబు
పలుకులేటికిఁ బోమ్మింక వలయుకడకు॥ ౭౯

అర్థము—సపది=ఇపుడు, తవ = నీయొక్క, హృన్నిశ్చయః = మనోనిశ్చయము, ఏతాదృక్ = ఇట్టిది, స్యాత్ = అయ్యెనా, స్వప్రియాయాః = నీభార్యయొక్క, విశ్లేషేణ = వియోగముచేత, ప్రకృతిరహితః = జ్ఞానశూన్యుఁడవు(అయి) కింనిమిత్తం = ఎందుకని, లక్ష్యసే = కనఁబడుచున్నావు, అని ఏవం = ఇట్లు, నవాచ్యం = అనఁగూడదు. శ్రుతిషు = వేదములయందు, స్వప్రియా నిత్యసక్తిః = తన భార్యయందునను రాగము, విహితా = ఏర్పడినది. బహులతమయా = అధికమగు, వాచా = వాగ్వాదముతో, కింవా = ఏమిప్రయోజనము, యాదృచ్ఛికేహం = ఇష్టమువచ్చినట్లు, గచ్ఛ = వెళ్లుమా.

తా—అంతతత్త్వవే తనయినచోనిట్లు ప్రియురాలి వియోగముచేత మతిలేనివాఁడవెట్లయితివని నన్నాక్షేపింపకుము. శాస్త్రమందునను రాగము తనభార్యయందే యుండవలయునని యున్నది. ఊరక అధికసంభాషణముతో నేమిప్రయోజనము నీకుతోచినట్లు వెళ్ళిపొమ్ము.

శ్లో॥ ఏవంవక్తర్యనుదితరసే ధీరతాక్రాంతచిత్తే
భృంగీవాంచత్కనకకుసుమామోదతఃక్లిశ్యమానా
లజ్జాక్రాంతాతదుదితవచశ్శ్రావణాత్సాన్యగాదీ
త్కామోచ్ఛేదకకువలయదృశాంపంచతాపంచకస్స్యాత్॥

చ॥ అతఁడొకయింతమోహమును నందకధైర్యముగాంచిపల్క నా
చతురయుజంపకప్రసవ సౌరభముంగను ముంగియట్లు క్లి
న్నతగనివానిపల్కులు వినంగడుసిగ్గిలిపల్కె కామినీ
ప్రతతికి కామభంగురము ప్రాణమువీడుటకంటెనెక్కుడో॥ ౮౦॥

అర్థము—ధీరతాక్రాంతచిత్తే= ధైర్యముతోఁగూడిన మనస్సుగలవాఁడు గనుకనే, అనుదితరసే= తనయందుఁబుట్టని పేరిమగలవాడై, ఏవం=ఈప్రకారముగా వక్తరి=చెప్పినవాఁడగుచుండఁగ, అంచత్కనకకుసుమామోదతః=వికసించిన సంపెంగపువ్వు వాసనవలన, భృంగీవ=ఆడుతుమ్మెదవలె, క్లిశ్యమానా = బాధనొందినదై, తదుదితవచశ్శ్రావణాత్ = వానిమాటలవిన్నందున, లజ్జాక్రాంతా = సిగ్గుచేపాడినదై, సా = సురూప, న్యగాదీత్ = తిరిగిపలికెను. కువలయదృశాం = స్త్రీలకు,

కామోచ్ఛేదః = కామముయొక్క హాని, పంచతావంచకః = చావును దిరస్కరించు నదికూడ, స్యాత్ = అవును

తా—ధీరుఁడై దానియందనురాగము లేనివాఁడై యిట్లు చెప్పఁగా నానురూపవికసించిన సంపంగిపూవాసనవలన నాడుతుమ్మెదవలె బాధపడినదై వాడిపోయియుంతియకాక వానిమాటల విన్నందున సిగ్గుపడినదైయును నింకచూతమను న్యాయమున నేమోయనుచున్నది. ఏలయనగా స్త్రీలకు దమకామవిషయమైన పరాభవముచావుకంటె నెక్కువ యగునుగదా.

శ్లో॥ నాహంకన్యాసురగురువధూర్నాప్యహల్యావతారా
నానావేదప్రథితసవనోద్భూతధర్మైకలభ్యా
స్వీకర్తుర్నోగురుతరకలంకార్జనే కాభిలాషా
రంభాదిభ్యోఽప్యధినుతగుణావజ్రిణానిర్జరీణాం॥

ఉ॥ కన్నియఁగాను కాను గురుకాంతనుగౌతమపత్నిఁగాను నే
నెన్నఁగ తారనుగానునిగమైకహితంబగుధర్మయజ్ఞసం
పన్నతఁగాంచుపూరుషులు పజ్జను జేరఁగనబ్బుదానఁ బా
పోన్నతిఁగోరవజ్రిదివిజోత్తమఁగానను నాత్మనెంచెదున్॥ ౭౧

అర్థము—అహం = నేను, కన్యా = సత్యవతిని, న = కాను, సురగురువధూః = బృహస్పతిభార్యతారను, న = కాను, అహల్యాపి = అహల్యను, న = కాను, తారా = తారను, న = కాను, ఇక నేమన్న, నానా = అనేకములగు, వేద = శాస్త్రములయందు, ప్రథిత = ప్రసిద్ధమైన, సవన = యజ్ఞములనుండి, ఉద్భూత = ఏర్పడిన, ధర్మ = పుణ్యముచేత, ఏక = ముఖ్యముగ, లభ్యా = పొందఁదగినదానను, స్వీకర్తుః = నన్నుఁజేపట్టినవానికి, గురుతర = అధికమైన కలంక = పాపముయొక్క, అర్జన = సంపాదనయందు, అభిలాషా = కోరికగలదానను, నో = కాను, నిర్జరీణాం = దేవతాస్త్రీలలో, రంభాదిభ్యోపి = రంభమొదలైనవారికంటెను, వజ్రిణా = ఇంద్రునిచేత, అధినుతగుణా-మిక్కిలి, కొనియాడఁబడినగుణములఁగలదానను

తా—పరాశరసంగతయగు సత్యవతియను గన్యనుకాను చంద్రస్వీకృతయగు గురుభార్యనుగాను ఇంద్రగృహీతయగు గౌతమభార్య యహల్యనుగాను వాలిగృహీతతారనుగాను వారివలె ప్రత్యవాయముకల్పించుదానగాను శాస్త్రోక్తవిధిగా యజ్ఞములఁజేసిన పుణ్యమున లభింపఁదగినదాన. అందువలన నన్ను గ్రహించినవానికిఁ బాపముసంపాదించుదానకాను అట్టి దేవతాస్త్రీలలో నల్పురాలనుగాను రంభమొదలైన వారగండజీలోను దేవేంద్రుండు నన్నే యెక్కువగామన్నించును.

శ్లో॥ పుణ్యాలంబాత్తవసమయుతస్తావకాలోకలోలా
స్సారోద్వేగాపదమిదమహంమయ్యసిక్లీబబుద్ధిః

లోకేయోషిద్వరణహననంకింనజానాసిపాపం
విశ్వామిత్రప్రభృతిమునయో మేనకాద్యాభికానో॥

ఉ॥ కాలము చేతఁ బుణ్యమునఁగాంచెలభించితి నీకు నిన్ను నే
వేళను జూచినానొస్మరవేదనఁ గట్టుటనిట్లు పల్కి నా
కేలాకొక్లీబబుద్ధివహియించితి వీవు వరించు కాంత ని
ర్మూలము సేతువే! మునుపుపాండడె మేనకఁ గౌశికుండొగిన్॥ ౮౨

అర్థము—అహం = నేను. సమయతః = కాలవశమున, పుణ్యాత్ = పుణ్యమువలన, తవ = నీకు, లబ్ధా = దొరికినదానను. తావక = నీదైన, ఆలోక = చూచుటచే, లోలా = చంచలనై, స్మరోద్వేగా = మన్మథోద్రిక్తురాలను అయి, ఇదం ఇట్లు, అవదం = అంటిని. అయితే. నీవు మయి = నాయందు, క్లీబబుద్ధిః నపుంసకమతివి, అసి = అయితివి. లోకే = జగత్తున, యోషిద్వరణహననం = స్త్రీకోరికను గాదని త్రోసిపుచ్చుట, పాపం = పాతకమని, నజానాసి = ఎఱుఁగవా! విశ్వామిత్రప్రభృతిమునయః = విశ్వామిత్రుఁడు మొదలుగాఁగల ఋషులు, మేనకాద్యాభికాః మేనక మొదలైన వారలను కామించినవారు, నో = కారా?

తా—కాలవశమున నీపుణ్యమున దొరకి నిన్ను జూచి చపలనైకామోద్రిక్తనయితిని. నీవుమాత్రము నన్ను కామింపక నపుంసక సమానుఁడవయితివి లోకములో స్త్రీకామమును దీర్పకున్న దోషమేకదా ? అట్టిదోషనివారణమునకే విశ్వామిత్రాదులు మేనకాదులను గామించిన వారుకారా.

శ్లో॥ త్వంకింతేభ్యోఽప్యధికనియమీసాధువేత్తాసికచ్చి
చ్ఛిష్టాచారఃపరిచయపదంసర్వసాధుప్రజానాం
కామార్తాయాహృదయదళనంపాపమిత్యేవనోకిం
జ్ఞాతంధీమన్కలుషకలితఃకింకరోషీహతస్మాత్॥

ఉ॥ వారలకంటెనీవు బలవద్వ్రతశాలివొ? వేత్తవో ! తప
శ్చారులకేనివృద్ధకృతి సాదరణీయము మోహితాత్మలం
దూరుటపాపమంచు మదిఁదోఁచెనొ లేదొ ననుం దృజించుటన్
ఘోరపుఁ బాపముం గను మఁ గుందఁగఁజేసెడి దేమి ధీమతీ॥ ౮౩

అర్థము—త్వం = నీవు, తేభ్యోఽపి = వారికంటెనున్ను, అధికనియమీ = ఎక్కువవ్రతములుగలవాడవును, సాధు = బాగా, వేత్తా = తెలిసినవాడవును, అసికచ్చిత్ = అగుదువాయేమి? సర్వసాధుప్రజానాం = అందఱుసత్పురుషులకు, శిష్టాచారః = పెద్దలయాచారము, పరిచయపదం = చేయఁదగినది, ధీమన్ = బుద్ధిమంతుఁడా, కామార్తాయాః = మన్మథపీడితురాలియొక్క, హృదయదళనం = మనస్సుబాధించుట,

పాపమిత్యేవ=పాతకమేయని, నజ్ఞాతంకిం=తెలియఁబడలేదా? తస్మాత్=నన్ను నిరాకరించినందున, కలుషకలితః=పాపయుక్తుఁడవై, ఇహ=ఇప్పుడు, కింకరోషి= ఏమిచేయుదువు?

తా—వారికంటె నీవు నియమముగలవాఁడవును బాగ తెలిసినవాఁడవునా? పెద్దలయాచారము సత్పురుషులందఱికి నాచరింపతగినదే. ఈసంగతులన్ని తెలిసిన వాఁడా, నేను కామాతురాలనయినిన్ను కామించినపుడు నామనస్సును బాధించుట నీకు పాతకమని తెలియదా? ఇట్టి పాతకముతోఁ గూడినవాఁడవై ఇపుడేమిచేయుదువు? ఈపాపమెట్లుతొలగుదువని తాత్పర్యము.

శ్లో॥ లీలాసృష్టోజ్జ్వలసుమధనూన్ముక్తనారాచ లక్ష్మీ
 లక్ష్మప్రోద్యన్మధురలలితాం తామువాచాథధీరః
 ప్రత్యూహానాంప్రమదసమయేఽప్యంతరం నిర్వికారం
 యేషాంనస్యాద్భువికిమివతే ధీరగణ్యానితాంతం॥

చ॥ మదనవిలాససృష్టమగు మన్మథచాపవిముక్తబాణ సం
 పదలకుఁ జిహ్నమైతనరు భావముగాంచిన యాలతాంగికై
 హృదయము గోలుపోకయపుడిట్లను స్త్రీకృతమోహదష్టుఁడై
 నదనుసధీరతా గుణమునందని వాఁడొక ధీరగణ్యుఁడే॥ ౧౮

అర్థము—లీలా...లలితాం=లీలా=విలాసముచే, సృష్ట=నిర్మితమై, ఉజ్వల=వెలుగుచున్న, సుమధను=పూలవింటినుండి, ఉన్ముక్త=విడువఁబడిన, నారాచ= బాణములయొక్క—లక్ష్మీ=సంపదకు, లక్ష్మ=చిహ్నమై, ప్రోద్యత్=ప్రకాశించు,మధురలలితాం=శృంగారచేష్టలుగల, తాం=సురూపనుగూర్చి, ధీరః = మెత్తపడనివాడైనయక్షుఁడు, అథ=అంతట, ఉవాచ=పలికెను. ప్రత్యూహానాం=వికారహేతువులయొక్క—, ప్రమదసమయేఽపి= విజృంభణకాలమందును, యేషాం=ఎవరియొక్క— అంతరం=మనస్సు, నిర్వికారం=వికారములేనిది నస్యాత్=కాదో, తే=వారు, భువి=భూమియందు, నితాంతం=మిక్కిలీ, ధీరగణ్యాః=ధీరులనిలెక్కింపఁ దగినవారు, కిమివ=ఏట్లుగానాదురు.

తా॥—ఇట్టిమాటలాడుచున్న సురూపశృంగారచేష్టలు మన్మథుఁడు విలాసముగపూలవింటినుండి విడిచిన బాణములవలె నున్నప్పటికి వానికిలోఁబడని ధీరుడైన యక్షుఁడు తిరిగియిట్లనియె. (ఆధీరత్వమునకు నర్థాంతరన్యాసము) వికారకారణము లెక్కువయిన కాలది యేవారియొక్క— మనస్సు వికారము పొందునోవారుధీరులగుదురా లోకమందని తాత్పర్యము.

శ్లో॥ అగ్నిష్టోమాదిక్రతికిరణద్రవ్యవిక్రేయకాయ
 స్ఫూర్తీనాంవాబహుజనసముచ్ఛిష్టదంతచ్ఛదానాం

ఘోరేయుద్ధేతృణవదభినిర్ముక్తగాత్రోజ్జ్వలానాం
పాణ్యుత్పీడాద్గ్లపితవపుషాంసంగమేనాలమేవ॥

ఉ॥ క్రతుకృతపుణ్యవిత్తమునఁ గాంచఁగఁదగ్గతనూవిలాసముల్
హితశతమానుమోవులును నేపగుయుద్ధమునందుజచ్చి స్వ
స్థతఁగనువారిచేఁబడలి సారమువాసిన కాయముల్ నిజ
స్థితులివిమీ యెడలఁ జెందెడుసౌఖ్యము లాభకారియే॥ ౮౫

అర్థము-అగ్ని... త్రీనాంఅగ్నిష్టోమాదిక్రుతి=అగ్నిష్టోమము మొదలైనకర్మల ను, కరణ=చేయుటవలను, ద్రవ్య=ధనముచేత, విక్రీయ=కొనఁదగిన,కాయస్ఫూర్తీ నాం=శరీరశోభగలట్టియు, బహుజన=అనేకులచేత, సముచ్ఛిష్ట=స్వీకరించివిడువఁ బడిన, దంతచ్ఛదానాం=పెదవులుగలట్టియు, ఘోరే=భయంకరమైన, యుద్ధే= పోరునందు, తృణవత్=గడ్డిపరకవలె, అభినిర్ముక్త=విడువబడిన, గాత్ర=శరీరము లచేత, ఉజ్జ్వలానాం=ప్రకాశించు భటులయొక్క, పాణ్యుత్పీడాత్=కరగ్రహణ మువలన, గ్లపితవపుషాం=వాడినశరీరములుగలట్టియు, వః=మీయొక్క, సంగమే న=సంభోగముతో, నాలమేవ=ప్రయోజనమే లేదుసుమా.

తా—యాగాదులవలననైన పుణ్యధనమున కమ్ముకొనిన శరీరశోభగలవారు ను (వేశ్యలనుట) అట్టి కర్మఠులనేకులచేత ననుభవింపఁబడినవారును (యుద్ధమం దుఁ జచ్చినవారికి దేవతాస్త్రీసంభోగమను న్యాయమున) భయంకరయుద్ధముల యందుఁ జచ్చినవారందఱచేత లాగఁబడినవారును ఇట్టివారు మీరు. మీసంభోగము ఆసహ్యకరమైనిష్ప్రయోజనముసుమా.

శ్లో॥ లోకేనానాజనకృతపరిష్వంగసందూషితానాం
సంగంసంతశ్శిఖిలుసమగదం స్త్రంరసాభాసమూలం
తస్మాత్త్వంమేనరుచివిషయష్షండమేవాథమత్వా
మామిష్టేనవ్రజవిజయినీసాధునాస్వాయనేవ॥

కలుపురాలింగనముఃచేసివదలినట్టియువతితో బొందునీగసంబంధుబుధులు
వంకుగానన్ను నెంచిదేజయముగాంచియిచ్చవచ్చుచోటికిమేగుమికను॥

అర్థము—లోకే=జగతున, సంతః=సత్పురుషులు, నానాజన=అనేకపురు షులచేత, కృత=చేయఁబడిన, పరిష్వంగ=ఆలింగనముచేత, సందూషితానాం=నిం దింపఁబడిన స్త్రీలయొక్క, తం=ఆనీచమైన, సంగం=సంబంధమును, రసాభాస మూలం=నీరసకారణమని, సమగదన్ ఖలు=చెప్పిరిగదా? తస్మాత్=అందువలన త్వం=నీవు, మే=నాకు, రుచివిషయః=అభిలాషస్థానము, న=కావు. అథ=ఇకను మాం=నన్ను, షండమేవ=నపుంసకునిగానే, మత్వా=తలఁచి, విజయినీ=గెల్పు

గలదానవై, సాధునా=యోగ్యమైన, ఇష్టేన=నీయిచ్చవచ్చిన, స్వాయనేన=స్వకీయమార్గముచేత, వ్రజ=వెళ్లుమా.

తా—బహుపురుషులచే నాలింగతలైన స్త్రీల సంగమము [యోషితాబహుసక్తాశ్చ యనున్యాయమున] ఆనందాదిశూన్యమని పెద్దలు జెప్పుచున్నారుగదా? నన్ను నపుంసకునిగాఁ దలచియైన నీవేగెల్చినదానవై నీయిష్టప్రకారము నీకుతోఁచినమార్గమున వెళ్లుమా [నపుంసకుఁడనియైనను నన్నువదలివెళ్ళితేచాలును. అంతే కాని నేనునీసంగతినొల్లనని తాత్పర్యము.]

శ్లో॥ స్వీయాసాధ్వీసుమహితగుణాచేద్రతారంభకాలే
మందాక్షాంచత్ప్రకృతిసుభగా కామపూర్ణాంతరంగా
కాంచిస్పర్శాపగతవినయా కామహేలావిలాసా
కామంప్రీతింనయతిరమణంసాప్రియా న్యాన కాపి॥

చ॥ సతియయిస్వీయకాంతయయి, సారగుణోత్తరయైరతాది సం
చితమగుసిగ్గునూనుచును జెన్నగుకోర్కెఁగలట్టిదెప్పి యో
ద్గతమదనానురక్తయయి కాంచినిఁదాకిన నొప్పనట్టియా
యతివయెభర్తృనా నసము నందెడుగాక మరొక్క తెల్లగున్॥ ౮౭

అర్థము—స్వీయా=తనదియు, సాధ్వీ=సతియు, సుమహితగుణా=ఒప్పినగుణములుగలదియు, రతారంభకాలే= సంభోగారంభకాలమందు, మందాక్షాంచత్ప్రకృతిసుభగా=సిగ్గుచేనొప్పిన స్వభావముచేనొప్పినదియు, కామపూర్ణాంతరంగా=కోరికతోనిండినమనస్సుగలదియు, కాంచీస్పర్శాపగతవినయా=పోకముడితాకుననశించినయడకువగలదియు, కామహేలావిలాసా=మన్మథవిభ్రమములుగలదియు, నగుస్త్రీ, రమణం=భర్తను, కామం=మిక్కిలీ, ప్రీతిం=సంతోషమును, నయతిచేత్=పొందించినట్లాయనా, సా=అట్టిస్త్రీ, ప్రియా=ప్రియురాలనిపించుకొనును, కాప్యన్యా=ఇతరయొవతయును, న=కాదు.

తా—"ఏకత్రైవానురాగశ్చేల్లజ్జా పరంభూణం మంగనానా" మిత్యాదిన్యాయములననుసరించి స్వకామగుణాదులచేనొప్పి యితరకాలములయందు సిగ్గుచేనొప్పినను రతప్రవేశసూచక నీవీస్పర్శాదులయందు ప్రాగల్భ్యాదుల నొప్పి మన్మథవిలాసములుగలదై భర్తను తోషింపఁజేయునదే ప్రియురాలు, తదితరకాదు.

శ్లో॥ యేకామేషుప్రహతమనసో ఽప్యర్థధర్మాభిరక్షా
భీరుస్త్వాంతాస్సుకృతగళనే నిర్విచారాః పుమాంసః
సేవంతాంతామితరవసితాసంగమోద్భూతపాపం
పశ్చాత్కష్టాగ్రతమనియమాన్నాశయంతూఢధైర్యాః

తే॥ ధర్మవర్తనులంగజాస్త్రములకోడి।పుణ్యనాశంబునకుజింతఁబొందిరేని

ఋన్యాకాంతాసమాగమం బైన పిదప
దపము గావింతురి తత్పాపదళనమరయ॥ ౮౮॥

అర్థము — అర్హ = తగిన, ధర్మ = విధియొక్క, అభిరక్షా = రక్షణవలన, భీరు = జడిసిన, స్వాంతా అపి = మనస్సుగలవారైనను, పుమాంసః = పురుషులు, యే = ఎవరు, కామేషుప్రహతమనసః = కామబాణములచే గొట్టబడినమనస్సుగలవారై, సుకృతగళనే = పుణ్యనాశమందు, నిర్విచారాః = విచారము లేని వారగుదురో యట్టివారు, తాం అపరస్త్రీని, సేవంతాం = సేవింతురుగాక. పశ్చాత్ = పరస్త్రీసంగమానంతరము, ఇతరవనితా సంగమోద్భూతపాపం = పరస్త్రీసంభోగమున నైన పాపమును, క్లేశోగ్రతమనియమాత్ = చేయఁబడిన పెద్దతపస్సువలన, ఊఢధైర్యాః = వహింపబడిన ధైర్యముగలవారై, నాశయంతు = పోగొట్టుదురుగాక.

తా॥ ధర్మలోపమవునేమోయని జడిసిన వారైనను పుణ్యము నశించుననియ నుకొనక మన్మథబాణ పీడితులైయట్టి పరస్త్రీసంగమమును కొందఱు పురుషులుచేయుదురు. తరువాత ధైర్యముతో తపస్సునధికముగాఁజేసి యాపాపమును బోగొట్టుదురు.

శ్లో॥ నాహం దక్షో వ్యుభయమపి తత్సంవిధాతుం స్వకామా
త్పాదం శాదేసుమసృణతమే న్యస్య సంపాద్య నీరం
తస్య ప్రక్షాళనకరణతస్సంనివృత్తిస్తతశ్చే
ద్యుక్తం మన్యే సుముఖి పురుషా మాం కథం వావదేయుః॥

తే॥ గీ॥ వెలఁదియాఁ రెంటిఁగూడఁ గావింపఁజాల
త్రొక్కి బురదను జలముచేఁ దోలుచుకంటె
ద్రొక్కకుండుట యేమేలు తోయజాక్షి
యెవ్వరేమన్న నేనొప్ప నిట్టిపనికి॥ ౮౯॥

అర్థము — సుముఖి = మంచిదానా, అహం = నేను, తత్ = ఆ, ఉభయమపి = పరస్త్రీ సంగపాపము-తన్నాశమనునెడి రెంటినికూడ-సంవిధాతుం = చేయుటకొఱకు, దక్షః = సమర్థుఁడను, నహి = కానునుమా, స్వకామాత్ = తనయిష్టప్రకారము, సుమసృణతమే = మిక్కిలిదట్టమయిన, శాదే = బురదయందు, పాదం = అడుగును, న్యస్య = ఉంచి, నీరం = ఉదకమును, సంపాద్య = తెచ్చి, తస్య = ఆబురదయొక్క, ప్రక్షాళనకరణతః = కడుగుటకంటె, తతః = ఆబురదత్రొక్కుటవలన, సంనివృత్తిః = మరలుటయే, చేత్ = అయినట్లయిన, యుక్తం = దగినదిగా, మన్యే = తలంచెదను. పురుషాః = లోకులు, మాం = నన్ను, కథం వా వదేయుః = ఎట్లు అనుకొనినను సరే.

తా — ఓసీ నేను పరస్త్రీసంభోగజన్యపాపము, దానిని పోగొట్టునట్టి తపోర్వ్రతప్రాయశ్చిత్తాదికమును నీరెండుపనులనుగూఁడ జేయలేను. పెద్దబురదలో నె

తీగియు పాదమునుబెట్టి తర్వాత నీరుదెచ్చి కడిగికొనుటకంటె బురద త్రొక్కకుం డుటయే మేలని తలంచెద. నన్నెవ్వరేమనుకొనినను సరే.

శ్లో॥ ఇత్యుక్తాయాంవిఫలతదుపశ్లేషణౌత్సుక్యబుద్ధ్యా
నిర్యాతాయాంనిజనిలయనంతంస్మరంత్యాంహితస్యాం
సర్వేఽభూమస్స్మృతమహితతద్ధైర్యభారావయంత
ద్వృత్తాభిజ్ఞా స్త్వదసుదయితోనిర్జితానంగఏవ॥

తే॥ గీ॥ ఇటుతిరస్కృతయయ్యనయ్యంతివానిఁ। గూర్చితలఁపున నింటికే
గుటయు మేము। వానిధైర్యమ్ముకొనియాడివచ్చినాము। నిర్జితా
నంగుఁడయ్యెను నీదుమగడు॥ ౯౦

అర్థము—ఇతి=ఇట్లు, ఉక్తాయాం=చెప్పఁబడినదై, విఫల=వ్యర్థమైన, తదుపశ్లేషణ=వానిగవయుటయందలి, ఔత్సుక్యబుద్ధ్యా=ఆసక్తిగలదై, తం=ఆయ త్నుని, స్మరంత్యాం=తలంచుచున్నదై, తస్యాం=ఆసురూప, నిజనిలయనం = తన యింటికి, నిర్యాతాయాం = వెళ్లినదగుచుండఁగ, సర్వే = అందఱము, వయం = మే ము (మేఘాదులు) తద్వృత్తాభిజ్ఞాః = అతనివృత్తాంతము నెఱిగినవారమై, స్మృతమహిత తద్ధైర్యభారాః = స్మరింపఁబడినవాని మంచి ధైర్యముగలవారము, అభూమ = అయితి మి, దీనిబట్టి, త్వదసుదయితః = నీప్రాణప్రియుడు, నిర్జితానంగ ఏవ = గెలువఁబడి నకాముఁడుగలవాఁడేసుమా.

తా—ఈప్రకారము సురూపవానిచే జెప్పఁబడినదై వానిఁబొందరాదని యా సక్తినివిడిచినదై వానినేతలఁచుచుఁ దనయింటికి వెళ్లినతర్వాత వాని వృత్తాంతమెఱి గిన మేమందఱము వానియొక్కధైర్యమును ప్రశంసించినవారమైతిమి. దీనిబట్టి నీభర్తపరాంగనా విముఖుఁడై మన్మథుని గెల్చినవాఁడునుమా యని మేఘుఁడు యక్షు భార్యతో చెప్పెనని తాత్పర్యము.

శ్లో॥ నైదాఘార్కజ్వలనవశత స్త్వద్వియోగేనసోఽయం
కార్శ్యంయాతః క్రమసముదితం దుర్నివారంనదోవ
చిహ్నై స్సైరయముపగతో వంచితస్స్వప్రియాయా
విశ్లేషేణేత్యఖిలమున యశ్చ్యకు కేవలవితర్కం॥

తే॥ గీ॥ అతఁడునీవియోగముచేత నధికముగను। నలిగివేసఁగి యెండచే
నదములింకు। నట్లులున్నాఁడటంచు మేమందరమును। దలచి
తిమివానిచేష్టల వలననబల॥ ౯౧

అర్థము—సోఽయం=నీభర్త, తద్వియోగేన=నీయడబాపుచే, నదః = పురుషవ్రి

వాహము, నైదాఘార్కజ్వలనవశతః ఇవ = వేసవికాలపుఁటెండకుటకునధీనముగుటవలన వలెనే, క్రిమపముపితం = పురుగు నెక్కుడైనట్టిది గనుకనే, దుర్నివారం = అణపరాని, కార్శ్యం = చిక్కుటను, యాతః = పొందినవాఁడు, తైస్తైః = ఆయా, చిహ్నైః = గుర్తులచే, అయం = ఇతఁడు, స్వప్రియాయాః = భార్యయొక్క, విశ్లేషేణ = వియోగముచేత, వంచితః = బాధితుఁడుఅని, ఉపగతః = తెలియఁబడినవాఁడు. ఇతి ఈలాగున, అఖిలమునయః = మునులందఱు, ఏవంవితర్కం = ఇట్టియూహను, చక్రుః = చేసిరి.

తా॥ వేసవికాలమందు వేడిమిచే నింకిపోయిన నదమువలె నితడు ప్రియురాలివియోగముచేత చిక్కినాడుసుమా. అక్కడనున్న మునులందఱు ఇతడుప్రియావియోగముగలవాడని యాయాగుర్తులచే నెఱింగి యిట్టివాఁడునుమా యని యనుకొనిరి.

శ్లో॥ తూష్ణీంభూతేవచనమిదముచ్చార్యతస్మిన్ పయోదే
పీత్వా గాథాం ప్రియవిషయిణీం శ్రోత్రయుగ్మేనసాధ్వీం
ధారాం సౌధీం తదుపజనితానంద సంజీవితాత్మా
ప్రాప్తైవాసీదనితరవిధాసంతతంసౌమనస్యం॥

తే॥ గీ॥ మేఘుఁడిటుభర్తృసంగతుల్ మేలుగతెలిపెఁ। జెప్పనానంద సుధ
గ్రోలి చెలువప్రబలెనె। మగనివిధులందు నుంతయే మరనిప్రీతి।
నెమ్మనమ్మునఁ బడసె నాకొమ్మయపుడు॥ ౯౨॥

అర్థము—తస్మిన్ = ఆ, పయోదే = మేఘుడు, ఇదం = ఈపెఁజెప్పిన, వచనం = ప్రియవృత్తాంతరూపమైన మాటను, ఉచ్చార్య = చెప్పి, తూష్ణీంభూతే = ఊరకున్నవాఁడుకాఁగా, అథ = అప్పుడు, సా = ఆయక్షుభార్య, శ్రోత్రయుగ్మేన = చెవులజంటచేత, ప్రియవిషయిణీం = భర్తనుద్దేశించిన, గాథాం = కథయను, సౌధీం = అమృతవికారమైన, ధారాం = ఎడతెగనిపాటును, పీత్వా = త్రాగి, (వినియనుట) తదుపజనిత = వినుటవలనబుట్టిన, ఆనంద = సంతోషముచేత, సంజీవిత = బ్రతికింపఁబడిన, ఆత్మా = మనస్సుగలదై, అనితర = భర్తయొక్క, విధా = వ్యాపారమందు, సంతతం = ఎడతెగని, సౌమనస్యం = ప్రీతిని, ప్రాప్తైవ = పొందినదియే, ఆసీత్ = ఆయెను.

తా॥ మేఘుఁడు ప్రియవృత్తాంతమునిటు చెప్పిచాలింపఁగాభర్తృవృత్తాంతమనెడి యమృతధారాపానము చేసియానందమునబ్రదికినదై యతని వృత్తాంత శ్రవణమువలన నధిక ప్రీతిని బొందినదాయెను.

ఇతి శ్రీత్యాది.

శ్రీమంతుఁడై పూజ్యకవియగు కోరాడ రామచంద్ర కృతమైన ఘనవృత్తంబను మహాప్రబంధంబున మొదటిసర్గమిది. "వర్ణ్యంతేనగరార్ణవాచల"

శ్రీగణేశాయనమః.

ఘనవృత్తి.

ద్వితీయస్సర్గః.

శ్లో॥ కాంతోదంతశ్రవణజనితానందసమ్మోహితాయాం
తస్యాం ప్రేయస్యుదితవచనాధానదక్షం పయోదం।
పత్యుర్గత్యాఉపరిచరితంసాధుసఖ్యావదేయుః
శ్రోతవ్యంతేనసముచితమితిప్రాహతస్యావయస్యా॥

చ॥ తనప్రియువార్తలన్నిని ముదంబున మోహపయోధిమగ్నయ
క్షునిసతియామెకుంబ్రియముఁ గూర్చెడివార్తను జెప్పమేఘునిం
గని చెలికత్తెయక్షసతి కాంతునికేగినదారివృత్తముం
వినఁదగునీకటంచువినిపించెను, వీనులవిందుసేయుచుం॥ ౧

అర్థము—తస్యాం=ఆయక్షకాంత, కాంతో......తాయాం, కాంత=ప్రియునియొక్క, ఉదంత=వృత్తాంతముయొక్క, శ్రవణ=వినుటచేతను, జనిత=పుట్టిన, ఆనంద=సంతోషముచేత, సమ్మోహితాయాం=మూర్ఛనొందినదగుచుండగా, తస్యాః=ఆయక్షకాంతయొక్క, వయస్యా=చెలికత్తె, ప్రేయస్యు......దక్షం, ప్రేయసి=తనస్నేహితురాలివిషయమై, ఉచిత=తగిన, వచనాధాన=మాటలను (వార్తను) చెప్పుటయందు, దక్షం=సమర్థుడైన, పయోదం=మేఘునిగూర్చి, పత్యుర్గత్యాః=భర్తయైనయాయక్షునియొక్క వెళ్ళుట మొదలు, సఖ్యాః=తనసఖియైనయా యక్షాంగనయొక్క, ఉపరిచరితం=తరువాతివృత్తాంతమును, సాధు=బాగుగా, వదే

యం=చెప్పెదను, తే=నీకు, సముచితం=తగినట్లుగా=బాగుగా, శ్రోతవ్యం=వి నదగినది, ఇతి=ఈలాగునని, ప్రాహ=చెప్పెను.

తాత్పర్యము — ఈప్రకారము మేఘునిచేఁ జెప్పఁబడిన సురూపాదర్శనాది వృత్తాంతమును వినుటచే నాయక్షకాంత తనభర్తయొక్క (ఏకపత్నీవ్రతాదికమును గ్రహించి) మనోనిగ్రహమున కానందమునొంది, భర్తృస్మృతిగల్గుటచే మూర్ఛిల్లెను. మిగుల ప్రేమాస్పదులగు వారిని వెడఁబాసియుండి వారివృత్తాంతము వినునప్పుడు గలిగినసంతోషాతిశయముచే మూర్ఛనొందుటయను విషయము పురాణప్రసిద్ధము "ఇతి సాపిలలాపోచ్చైః కథునానాథస్మృతింగతా నవివేదనిజంకించిత్ పరకీయం విమోహితా" ఇట్లు శ్రీరాముని వార్తవినినప్పుడు జానకిస్థితిఁ దెల్పుచున్నది (పద్మపురాణం పాతాళఖండం) ఇట్లామె మూర్ఛిల్లగా నాచెలికత్తె శీతోపచారాదులు సల్పుచు యత్నమునఁ దెప్పఁబాసినవాసియామె వృత్తాంతమును మేఘునితోఁ జెప్పఁబోఁదగినదై శ్రద్ధాళువు గమ్మనికోరెను. "ఉచితవచనాధానదక్షం" అనుటవలన పూర్వభాగమున "అన్యవనితాసంగరహాపాంచశతః" ఇత్యాదియత్నాంగన వాక్యములయందలి యభిప్రాయమును గ్రహించినవాఁడై, దానికుత్తరంబుగ 46 శ్లోకమున "ప్రాఙ్నేకాసీత్... అనార్హవివేకమాత్" ఇత్యాదికమువలన సంశయమును నివర్తింపసమర్థుండగునట్లు చెప్పుటవలన వీనినైపుణ్యము వెల్లడియగుచున్నది. "పయోద" శబ్దప్రయోగము వలన నుపకారానపేక్షితుఁడై సర్వజనంబులకు జీవనంబొసంగినట్లు, వియోగార్తయగుయక్షకాంతను ప్రియవార్తామృతవర్షమున సేదదేర్చెననుట. "సముచితంశ్రోతవ్యం" ఈశబ్దములవలన నాయక్షకాంతయొక్క పాతివ్రత్యనైష్ఠికత మనోనిగ్రహాది విషయంబులతో వెల్లివిరియు నీవృత్తాంతము సరసాగ్రగణ్యుడవగు నీవువినదగి యున్నదనియు నద్దానివలన నీమెమహిమయు నీకువిశదముకాగలదనియు చెప్పినట్లున్నది. "సమ్మోహితాయాం" తనభర్త జీవించియుండుటనే సంశయంబుగనెంచి దేవీ ప్రత్యక్షానంతరము మరలనాసగలదయ్యెను, అన్యవనితాసక్తుఁడై యుండి తనవలనఁ గలిగిన వియోగతాపమునపనయించునదెడి తలఁపుగలదై యుండ, మేఘుడిట్లాయక్షుని నియమపరిభావాదికమును వర్ణింపమూర్ఛజెందెను.

శ్లో॥ స్త్రీయాజ్ఞాతిక్రమణజనిత క్రోధసంక్షుబ్ధబుద్ధా
శాపంయచ్ఛత్యలమిలబిలానందనేమందసత్త్వే

కాంతాయోగాకలనవశత స్స్వాపదం సంవిచింత్య
స్వప్రస్థానం పరమకథయన్యత్ర కుత్ర ప్రయాతః॥

చ॥ తనయాజ్ఞన్నెరవేర్చ లేదనుచు గ్రోధంబూని యక్షేశుఁ డా
తనికిన్ శాప మొసంగ దుర్బలతఁ గాంతన్ బాయఁ గాఁ గల్గు పె
వనటన్ యోజనఁ జేసియాతఁడు మదిన్ ప్రస్థానమున్ స్వల్పమే
వ్వనికిన్ జెప్పక యెప్పుడో యెచటికో ప్రారబ్ధయూహించుచున్॥౨

అర్థము—ఇలబిలానందనః=కుబేరుడు, స్వీయా...ఖః, స్వీయా=తనయొక్క, ఆజ్ఞా=ఆజ్ఞయొక్క, అతిక్రమణ=అతిక్రమించుటవలన=తనమాట వినకుండుటవలన, జనిత=పుట్టిన, క్రోధ=కోపముచేత, సంక్షుబ్ధ=కలతఁజెందిన, బుద్ధిః=మనస్సుకలవాఁడగుచు, శాపంయచ్ఛతిసతి=శపించినవాఁడగుచుండఁగా, అలం=మిక్కిలి మందసత్వః=(బలహీనుఁడై) పోయినమహిమకలవాఁడై, సః=ఆయక్షుఁడు, కాంతాయోగాకలనవశతః. కాంతా=తనప్రియురాలియొక్క—అయోగ=విరహముయొక్క ఆకలన=ప్రాప్తియొక్క, వశతః=ఆధీనమువలన, స్వ+ఆపదం=తనయొక్క ఆపత్తును, సంవిచింత్య=ఆలోచించి, స్వప్రస్థానం=తనపయనమునుగూర్చి, అకథయన్ పరం=చెప్పకుండఁగనే, యత్రకుత్ర=ఎక్కడికో, ప్రయాతః=వెళ్ళెను.

తాత్పర్యము—కుబేరుడు తనపరిచరుఁడగు యక్షుని పరిచర్యాలోపమునకు వాని భార్యయే కారణమగుటవలన తద్వియోగముచే శాపంబుగనొసఁగెను. అంతనా యక్షుఁడు పోయిన శక్తిగలవాఁడై తాఁబోవు ప్రసంగతి తనవనితకైనఁ జెప్పక యే తావునకు వెళ్ళెనని యాచెలికత్తె చెప్పుచున్నది.

“ఆజ్ఞాతిక్రమణ” ఒకప్పుడు, కుబేరుని దేవతాపూజకై పుష్పముల సమకూర్చనీయక్షుఁడు, తనభార్యతో సల్లాపంబుసల్పుచుండి తనకార్యమునగూర్చి మఱచుటచేఁ గినిసి యొకవత్సరంబు ప్రియురాలినెడఁబాసియుండునట్లు శపియించె “మందసత్వః” శాపవశమున కామగమనాది మహిమలు నశించినవనుట. ఇది పూర్వమేఘమున కాళిదాసునిచేఁ జెప్పఁబడిన “అస్తంగమితమహిమా అను దానిజ్ఞాపకము చేయుచున్నది” “కాంతాయోగా...స్వాపదం ఇందువలన దేవతాజాతులగువారికి మోహంబె

నెంచియుండుటచే కుబేరుని యందలి సాత్త్వికాదిగుణములు ప్రకటితములగుచున్నది. మహాత్ములు వ్యవహారవిషయముల కాఠిన్యము నిమిత్తమాత్రముగ వహించినను తత్క్షణమే ప్రసన్నహృదయులగుదురని తెలియుచున్నది.

శ్లో॥ త్వయ్యాస్తే మే ప్రియసహచరో వత్సలత్వావృతాత్మా
ధీరస్వాంతాం రచయితుమహం ప్రేషితా తేనచ త్వాం
ఏతత్కాలోదితవిరహతో యాహి మా విక్లబత్వం
కాలే కా వా న భవతి సతీ వంచితా రుష్టదిష్టాత్ ॥

చ॥ ఐలబిలుండు నీయెడఁగ్ర * హాన్వితుఁ డైతలంచు నీదు వంతను
న్నాలముఁ జేయ నీమదికి * బూన్పఁగ ధైర్యము నన్నుఁ బంపెనీ
కాలమున న్వియోగజవి * కారము బొందకు నెమ్మి జూడఁగా
గాలము రాగ దుఃఖముల * గాంచరె సాధ్వులు దైవవంచనన్ ॥ ౫౧॥

అర్థము— మే=నాయొక్క, ప్రియసహచరః=భర్త, త్వయి=నీయందు, వత్సలత్వావృతాత్మా=ప్రేమతోఁగూడిన మనస్సుగలవాడై, ఆస్తే=ఉంచున్నాడు, తేనచ=ఆనాప్రియుడైన కుబేరునిచేతనే, త్వాం=నిన్ను, ధీరస్వాంతాం=ధైర్యముగలమనస్సుగలదానిగా, రచయితుం=చేయుటకొరకు, అహం=నేను, ప్రేషితా=పంపబడితిని, ఏతత్......హతః, ఏతత్కాల=ఈకాలమందు, ఉదిత=పుట్టిన, విరహతః=వియోగమువలన, విక్లబత్వం=కాలుష్యమును, మాయాహి=పొందకుము, కాలె=సమయమువచ్చినప్పుడు, కావాసతీ=ఏపతివ్రత, రుష్టదిష్టాత్=ప్రతికూలదైవమువలన, వంచితా=వంచింపబడినది. నభవతి=కాదు.

తా— నాప్రియుడగు కుబేరుడు నీయందనుగ్రహము కలవాడైయుండుటవలన నీకు ధైర్యము చెప్పుటకు నన్నుఁబంపియున్నాడు. ఈసమయమున కలిగినవియోగమునుగూర్చి విచారపడకుము. కాలమునుబట్టి ఎట్టిపతివ్రతలైనను ప్రతికూలదైవముచే వంచితలై దుఃఖమునొందుదురు. "ధీరస్వాంతాం" ప్రియవియోగమువలనదుర్బలమైనను మసదృశమ్మగు మనమునకు భర్తృపునరాగమాది వాక్యంబుల నాశగల్గించి దేవ్యుపాసనావ్యాపృత మనస్కను జేయుటచే ధైర్యమునుకలుగఁజేసెను. లోకము

ననార్తులగువారు ధీరులైయెననాయిక్కట్టు వోపఁజాలమైనతరి, పరులచేనాశ్వాసింపఁబడి నగాని ధైర్యమువహింపజాలరు. పరులసానుభూతియు దుఃఖమును కొంతతగ్గించు తమకంటె యున్నతపదవినున్నవారే కష్టపరంపరలను యిడుమలఁబొల్పడుట జూచిన తమయిక్కట్టులంతే దుర్భరముగఁబోవవు.

శ్లో॥ ప్రాగింద్రాణీ ప్రియసహచరేపద్మనాభేనిలీనే
దుఃఖంప్రాపచ్చిరవిరహజంక్లేశమాపచ్చలక్ష్మీః
తాదృశ్యోఽన్యా అపిసమభవన్ ప్రాయశోఽస్మద్విధానాం
కావా గాథాభవతి విహితం కర్మభోక్తవ్యమేవ।

చ॥ సురపతిపద్మనాళమునఁ జొచ్చినవేళ వియోగదుఃఖసా
గరమునమున్గె దేశచియు కాంతుని బాసి రమావధూటియుఁ
గరముఁగృశింప దేమతియుఁ గాంచరెదుఃఖము లెందఱెందఱో
ధరమనమేమి లెక్క విహితంబగు కర్మము భోజ్యమేకదా॥ ౨॥

అర్థము—ప్రాక్ =పూర్వకాలమున, ఇంద్రాణీ=శచీదేవి, ప్రియసహచరే= ప్రాణనాథుఁడగు దేవేంద్రుఁడు, పద్మనాభే=తామరతూఁడునందు, నిలీనే=దాగియుండఁగా, చిరవిరహజం=చిరకాలవియోగమువలనఁ గలిగిన, దుఃఖం=బాధను, ప్రాపత్ =పొందెను. లక్ష్మీశ్చ=లక్ష్మీదేవియు, క్లేశం=దుఃఖమును, ఆపత్ =పొందెను. అన్యా అపి=దమయంతి మొదలగు నితరులును, తాదృశ్యః=అట్టిదుఃఖము ననుభవించిన వారు సమభవన్ =అయిరి. ప్రాయశః=తఱుచుగా, అస్మద్విధానాం=మనబోఁట్లవిషయమై, కావాగాథాభవతి=చెప్పవలసినదేమి. విహితంకర్మ=విధింపఁబడిన (చేసుకొనిన) పాపపుణ్యాది రూపకమగు కర్మ, భోక్తవ్యమేవ=అనుభవింపతగినదే.

తాత్పర్యము—వృత్రాసురవధానంతరము, బ్రహ్మహత్యవలన నింద్రుఁడు స్వపదభ్రష్టుఁడై సూక్ష్మశరీరముతో పద్మనాళములోవసించియుండుటవలన శచీదేవికి వియోగముకలిగెననుట. విష్ణుని దశావతారసమయములయందు లక్ష్మి వానివియోగమును సహించెనను కథలిచ్చటననుసంధేయములు. పూర్వకాలమున, శచీ, లక్ష్మీ మున్నగువారలే విరహమువలన క్లేశమునొందియుండఁగా మనబోఁటివారి లెక్క యేమి

యనియు, పురాకృతము కర్మననుభవింపక తీరదనియుఁ జెప్పి యాకుబేరపత్నియా పెనోదార్చె. ఇచ్చటకావ్యార్థాపత్తియలంకారము.

"అవశ్యంకర్మభోక్తవ్య" మనుటవలన "సుఖస్యదుఃఖస్యనకోపిదాతాపరోదదాతీతికుబుద్ధిరేషా" అనున్యాయంబునదేహికి, సుఖదుఃఖంబులు కర్మనియతంబులనియు, తదనుకూలముగా నితరులునిమిత్తమాత్రులనియు నందువలన కుబేరునియందు దోషారోపణమనవసరమయించి తత్త్వార్థమును చెప్పఁదలఁచినదని ఈవక్ష్యమాణంబులగు నేటివాక్యముల ఫలితార్థమును సూచించుచున్నది.

శ్లో॥ ధాతాప్యుద్యన్నిగమనిచయప్రాక్ప్రణేతాపిభిన్న
శీర్షస్థానేనిటలనయనః ప్రాక్సతీవిప్రయోగం
శ్రీరామోపిక్షితిచరసుతావిప్రయోగంవిషేహే
కేవానస్యుఃపరిభవపదంకర్మణాస్వార్జితేన॥ ౭

చ॥ నలువశిరంబుఁ గొట్టఁ బడి నాడుగడానిగ మాళికొజ్జయై
చెలఁగియుఁ గాంతఁ బాసిశశి శేఖరుఁ డెంతయు వంతనొందెదాఁ
గలసతిఁ వీడి రాఘవుఁడు గుందడె స్వార్జితనైజకర్మచే
బలిసిపరాభవంబులకుఁ బొల్పడకుండెడి వారలుందురే॥

అర్థము—ఉద్యన్నిగమనిచయప్రాక్ప్రణేతా, ఉద్యత్=ప్రకాశించుచున్న నిగమనిచయ=వేదసమూహముయొక్క, ప్రాక్ప్రణేతా= ప్రథమోపదేష్టయగు, ధాతాపి=బ్రహ్మయును శీర్షస్థానే=శిరఃప్రదేశమున, భిన్నః=ఖండింపఁబడెను, నిటలనయనః=సాంబమూర్తియు ప్రాక్, పూర్వము, సతీవిప్రయోగం=భార్యావియోగమును, విషేహే=సహించెను, శ్రీరామోపి=శ్రీరాముడున్నూ క్షితివరసుతావిప్రయోగం=సీతాదేవి నెడబాయుటను, విషేహే=సహించెను, స్వార్జితేన=స్వయముగసంపాదించిన కర్మణా=కర్మచేతను, కేవా=ఎవరు, పరిభవపదం=తిరస్కారమునకుస్థానము, నస్యుః=కారు, అందఱునగుదురనుట.

తా—ఈప్రకారమా కుబేరపత్నియక్షకాంతనుగూర్చి పూర్వము లోకములను సృజించుటకైన సామర్థ్యంబుగల బ్రహ్మయు, లోకముల సంహరించుటకు

సమర్థుండగు రుద్రుండును, జగదేకవీరుండగు రాముండును, స్వార్జితకర్మచే పరిభూతులయిరని చెప్పి ప్రస్తుతమున యక్షకాంతకుఁగలిగిన వియోగమును పూర్వకర్మజనితంబేయనియు కావున ప్రతివారును కర్మబద్ధులుగాక తప్పదనియుచెప్పె. ఇచ్చటయర్థాంతరన్యాస యలంకారము. బ్రహ్మయు విష్ణువును కలహించినప్పుడు వన్నతంబాడిన బ్రహ్మపంచమశిరంబు రుద్రుండుద్ర్తుంచెననియు దక్షునియజ్ఞంబున తండ్రితిరస్కారంబునందేసి సతీదేవి శరీరత్యాగముఁజేయ, తిరిగి హిమవత్పుత్రికయై వివాహమగువరకు కల్గిన వియోగమును శివుడుసహించెననియు, దండకారణ్యవాసియగు రాముండు సీత రావణాపహృతగా యొకవత్సరంబును, లోకాపవాదమై జానకిని స్వయముగావీడియును తద్వియోగమునుసహించిరనువిషయము పురాణప్రసిద్ధములు.

శ్లో॥ నస్త్రీ నా మోతముభయవపుర్నాప్యనిర్వాచ్యరూపా
బ్రహ్మాదీనామపిచజననీ లోకరక్షాప్రసంగాత్ ।
నానారూపావిరచితకృతిః పూజితా చక్రిముఖ్యై
ర్నిస్త్రైగుణ్యే మహసికుసుమే సౌరభశ్రీరివాస్తే॥

చ॥ పురుషుఁడుతన్వియున్ననపుంసకమైనను గాకబ్రహ్మకున్
హరిముఖదేవతాతతికి నందనిరూపముఁగల్గివంద్యయై
వఱలు మదల్లినాగపలుభంగులరూపముఁదాల్చిపుష్పసం
బరిమళమట్లునిర్గుణవిభాస్వరతేజమునన్ వెలింగెడిన్॥ ౮॥

అర్థము — స్త్రీ = స్త్రీస్వరూపముగలది, న = కాదు, నా = పురుషాకృతిగలది, న = కాదు, తదుభయవపురపి = స్త్రీపురుషోభయాకృతి గలదియును న = కాదు, బ్రహ్మాదీనామపి = బ్రహ్మమొదలగువారికిన్ని. అనిర్వాచ్యరూపా = వచింపతగని స్వరూపముకలదై, లోకరక్షాప్రసంగాత్ = లోకములను కాపాడుటవలన, జననీ = తల్లియైనట్టియు, నానారూపా = చండికాలలిత మొదలగు నేక రూపములుగలదై, విరచితకృతిః = చేయబడినఆయా రాక్షసులవధాదిరూపవ్యాపారముకలదగుచు, చక్రిముఖ్యైః = విష్ణు మొదలగువారిచేతను, పూజితా సతీ = పూజింపఁబడినదగుచు, నిస్త్రైగుణ్యే = సత్త్వాదిగుణరహితమైన మహసి = తేజస్సునందు, కుసుమే = పుష్పమునందు, సౌరభశ్రీరివ = పరిమళసంపదవలెనే, ఆస్తే = ఉంచున్నది.

తా— స్త్రీపురుషరూపములుగానట్టియు, నానారూపములఁబొందెనట్టియు, ఒ కకక్షణమేము ట్స్యమగు పనిగాగలదనుటవలన జగన్మాతయని పేరొందనదగినదియు, బ్రహ్మవిష్ణుమొదలగు దేవతలచేఁ బూజింపఁ బడినదియునగు అపరదేవత, పుష్పము లయందు ఘ్రాణేంద్రియ మాత్రగోచరమగు పరిమళమువలెనే, త్రిగుణరహితమగు శేజస్సునందు వ్యాపించినదై తేజోమయస్వరూపమొకటిగలదని చెప్పెను.

"బ్రహ్మోపేంద్రమహేంద్రాది దేవసంస్తుతవైభవా" యనియు "కరాంగుళి నఖోత్పన్ననారాయణదశాకృతిః" "పంచప్రేతాసనాసీనాపరబ్రహ్మస్వరూపిణీ" ఇత్యాది లలితోపాఖ్యానవాక్యాదులనుబట్టి, విష్ణ్వాదులచే నుతింపఁదగినదై వారివారికి సృష్ట్యాది సామర్థ్యంబుల నొసంగుచు, లీలామాత్రముగ నవతారములఁ గల్పనఁజే యుచు, తాను ననేకరూపములవహించినదైనను గుణరహితంబగు శుద్ధసత్వమున శ్రీరంబుల ష్ఫూతంబువలె సర్వవ్యాపినియై "పతివ్రతాభీష్టఫలదా" యనిపతివ్రత యగు నిన్నుఁగాపాడు సామర్థ్యంబుగలదిగావున నామెనుపాసింపుమని చెప్పెనని తాత్పర్యము.

శ్లో॥ సైవాశేషాన్హరిహరముఖాన్ మోదభేదానయంతీ
తత్తత్కాలేనిజపదనలానక్తచిత్తప్రభూణాం
ఇష్టానేగానిహపరసుఖప్రాపకంజ్ఞానమాద్యం
యచ్ఛన్తీదీమతివిజయతేశ్రీపరాశక్తిరాద్యా॥

చ॥ హరిహరులాదిసర్వవిబుధాళులఁగాలముచేతమోదదుః
ఖరసములందుదేల్చుపద కంజములన్వినుతించుభక్తులన్
సరగునబ్రోచుజ్ఞానమునొసంగిపరంబునిహమ్ములిచ్చియో
వరమతియాపరాంబికప్రభావతియైవిలసిల్లుగావుతన్॥ ౯॥

అర్థము— హేధీమతలీ= ఓబుద్ధిమంతురాలా! సాఆద్యా=ఆదిపర్వమునకుమొ దటికారణమైన, శ్రీపరాశక్తిదేవ= శోభాయుక్తయగు నాపరదేవతయే, అశేషాన్= సమస్తులైన, హరిహరముఖాన్=హరిహరులు మొదలుగాగలవారిని, మోదభేదా= సంతోషమును=దుఃఖమును తత్తత్కాలే=ఆయాఅనుభవకాలమందు, నయన్తీ=

పొందించుచున్నదై, నిజపదనలా=తనపాదపద్మములయందు, ఆసక్త=కలుగుకొన్న చిత్త=మనస్సుగలిగిన, ప్రభూణాం=ప్రభువులైనభక్తులకు, ఇష్టాన్=కోరికలను, భోగాన్ = ఐశ్వర్యాదిభోగములనున్నూ, ఇహపరసుఖప్రాపకం=ఇహపరసుఖముల నిచ్చెడి, ఈడ్యం = స్తుతింపఁదగిన, జ్ఞానం = బుద్ధివికాసమును, యచ్ఛంతీ = ఇచ్చుచున్నదై, విజయతే = సర్వోత్కృష్టచే ప్రకాశించుచున్నది.

తా—హరిహరాదులకైనను సుఖదుఃఖము లొసంగుసామర్థ్యముగల నాపరదేవతను నీవుపాసించిన నీవియోగదుఃఖముపశమించుటేగాక, జ్ఞానోదయంబగుటవలన, విషయవిముఖురాలవై యానందము పొందగలవని తాత్పర్యము

శ్లో॥ తస్మాదద్యత్వమపినియతాహారచర్యాకదర్యా
సన్మర్యాదాశ్రియభగవతీంపాపతామిస్రచాంద్రీం।
సాసంతుష్టానిజభజనతస్తద్వియోగేనజాతం
తాపంసర్వంహరతితదనుస్వేష్టలక్ష్మీంతనోతి॥

ఉ॥ ఆపరశక్తికోర్కులనయుంబునొసంగును గాననిప్పుడీ
యాపదఁబాపఁగానియమ హారవిహారముచేసినింద్యవై।
పాపతమిస్రచంద్రికశుభంకరిఁగొల్చినమెచ్చినీమన।
స్తాపముఁదీర్చునిష్టములొసంగునునీదగుభక్తిపెంపున్॥ ౧౦॥

అర్థము—తస్మాత్=అందువలన, ఆ పరశక్తియైహికాముష్మికసుఖములనిచ్చునదిగావున, త్వమపి=నీవును, నియతాహారచర్యాకదర్యా, నియత=నియమితమగు, ఆహార=ఆహారముయొక్క, చర్యా=అనుచరణచేతను, అకదర్యా=నిందింపబడనిదానవై, సన్మర్యాదా = యోగ్యమైననడతగలదానవగుచు, పాప...చాంద్రీం పాపతామిస్ర = పాపమనెడిచీకటికి, చాంద్రీం = చంద్రికయైన, భగవతీం = ఆఈశ్వరిని, ఆశ్రియ = ఆశ్రయింపుమా, సా = ఆభగవతియు, నిజభజనతః = నీదగుసేవవలన, సంతుష్టా = సంతసించినదై, తద్వియోగేన = నీవియోగమువలన, జాతం = పుట్టిన, తాపం = మనోవ్యాకులతను, హరతి = హరింపజేయును, తదను = తరువాతను, స్వేష్టలక్ష్మీం = తమతమకోరికలను సంపత్తునున్నూ, తనోతి = కలుగజేయుచున్నది

తా—కావున సర్వపాపములఁబోఁగొట్టు యాయీశ్వరినితఁబోనియమముల సత్త్వవర్తనగల వాఁడవగుచు ధ్యానింపుము. ఆమెయు నీసేవవలన సంతుష్టిఁజెందినదై నీవిరహతాపమును శమింపఁజేయఁగలదు, అవిూద నీకోరికలు లభించునని యాకుబే రుని భార్యచెప్పెను.— "నియతా......అకదర్యా" అహారనియమంబు, నఖశ్మ యనాదులును వర్జితంబులుగల్గువారై, చిత్తమన్యాక్రాంతంబుగా కుండునట్లొనర్చి, కామమోహాదుల శమింపఁజేయు గావున, నీమెయునట్లుండవలయునని చెప్పుచున్నది.

శ్లో॥ ఇత్యుక్త్వైవశ్రవసికిమపివ్యాహృతంసావితీర్య
ప్రాపాగారంనిజమథసఖీసాధువృత్తిః కుబేరీ।
తత్కాలాదివ్యపగతమహాశుక్క్రమాప్రాప్తధైర్యా
లక్ష్మీసేవాకృతిమతిరభూత్త్యక్తలోకప్రచారా॥

చ॥ ధనదునికాంతయాఁగతిని ధైర్యముఁ జెప్పుచు నాపె శ్రోత్రమం।
దుననొకమంత్రమెద్దియొకు తూహలమందఁగఁ జెప్పిదానికే।
తనమునకేగనీపెమదిఁ దాపమువాయుచునప్డెధీరయై।
మనమునన్యచింతలను, మానిభజించెసదాపరాంబికన్॥ ౧౧॥

అర్థము— అథ=తరువాతను, సఖీసాధువృత్తిః; సఖీ= స్నేహితులయందు, సాధువృత్తిః= యోగ్యమైన వ్యాపారముగల, కుబేరీ=ఆకుబేరుని భార్య, ఇతి= ఈలాగున, ఉక్త్వైవ=చెప్పినదగుచునే, శ్రవసి=శ్రోత్రమందు, కిమపి=ఏదోయొక, వ్యాహృతం=మంత్రరూపమగుమాటను, వితీర్య=చెప్పి, అనగానుపదేశించి, నిజం=స్వకీయమైన, అగారం=గృహమును, ప్రాప=పొందెను. (ఇకనాయక్షకాంత) తత్కాలా......క్రమా, తత్కాలాది=ఆకాలముమొదలుకొని, వ్యపగత=పోయిన, శుక్క్రమా=దుఃఖముయొక్కరీతిగలదై, ప్రాప్తధైర్యా= ధైర్యముతెచ్చుకొని, త్యక్తలోకప్రచారా=విడువఁబడిన ప్రపంచకప్రసంగముకలదై, లక్ష్మీసేవాకృతిమతిః=లక్ష్మినుపాసించుటయందు కృతనిశ్చయురాలైనది, అభూత్=ఆయెను,

తా—ఈప్రకారము చెప్పినదై యాకుబేరపత్ని యక్షకాంత శ్రోత్రమం దొకమంత్రము నుపదేశించి తనగృహమునకు నిర్గమించెను. అనంతరమందు (ఆ

నగానాకు జేరాంగన మంత్రోపదేశము చేసినదివెంబడి యక్షకాంతయు శోకమువి డిచి, లక్ష్మీసేవాయత్తైక చిత్తయగుట వలన ప్రాపంచక విషయములనుండి తొలఁ గినదై తత్సేవాసక్తురాలయ్యెను.

శ్లో॥ వ్యాఖ్యాతీవ ప్రకృతిమహితం పద్మినీత్వంచ బుధ్వా
కల్యేకల్యప్రసరణ కలాలోచనోత్ఫుల్లపద్మా
స్నాత్వాసీనాసు రుచిరపదపీఠదేశే దృశాళి
ప్రోతఘ్రాణా కిమపిజపతి స్మాధ్వనివ్యాహరంతీ।

చ। తెలిపెను, పద్మినీత్వమును తేటగమానసతీయుంచుకొంచఁగా
జలజనిభంబులోకనులు చక్కఁగఁగల్యనువిప్పుచున్ గ్రాదా
దోఁగి పవిత్రనీరములఁ దోఁగిసుఖాసనమందుఁ జేరిమూ
పులుపడినాసఁ జేర్చి, జప మున్సదినిమ్ముగఁ జేసెనెద్దియో॥ ౧౨॥

అర్థము—ప్రకృతి=స్వభావముచేత, మహితం=ఒప్పుచున్న, పద్మినీత్వం చ=పద్మినీత్వము నైతే(అనగ. పద్మినీజాతి స్త్రీత్వమును, తామరతీగతనమునున్నూ) వ్యాఖ్యాతీవ=ప్రకటించునదివలెనే, కల్యే=ప్రత్యూషమందే=కల్య...పద్మా కల్య=యోగ్యమైన, ప్రసరణ=వికాసమనెడు, కలా=కళలతోగూడిన, లోచనో త్ఫుల్లపద్మా=వికసించినపద్మములవంటి నేత్రములుగలదై, బుధ్వా=మేలుకొని, స్నాత్వా=స్నానముఁజేసి, సురుచిరపద=మంచిచిహ్నములుగల, పీఠదేశే=ఆసన మందు, ఆసీనా=ఉపవిసించినదై, దృశాళిప్రోతఘ్రాణా, దృశా=చూపులయొక్క, ఆళి=వరుసచేత, ప్రోత=కూర్పఁబడిన, ఘ్రాణా=నాసికగలదై, అధ్వని=ధ్వనిలే కుండగా, కిమపి=ఏదోఒకదానిని, వ్యాహరంతీ=ఉచ్చరించుచున్నదై, జపతిస్మ= జపముచేసినదాయెను.

తా—ఆయక్షకాంత తపఃప్రకారం బెట్టిదనిన. తానుపద్మినీజాతి స్త్రీయగు టచే ప్రాతఃకాలమున తామరతీగె యెట్లువికసించునోయట్లేతన కనుదమ్ములనువి ప్పితనపద్మినీత్వమును ప్రకటించుచున్నదై, స్నానముఁజేసి శుభప్రదమైనసుఖా

...నముననూర్చుచున్నదై, నాసాగ్రమందు దృష్టినుంచి నిశ్శబ్దముగ జపముచేయ చూచుచున్నది.

“ప్రోక్తున్మీలతమహాంతంపద్మోపీప్సం” ప్రాతఃకాలంబున పద్మములు వికసించుట ప్రసిద్ధము. అట్లనే సీయక్షాంగనయు పద్మసదృశంబులగు నేత్రంబులవిప్పి యున్నది, శ్లేషచే, ఈమె పద్మినీజాతిస్త్రీయగుటచే పద్మినీత్వమును ప్రకటింపజే యుచున్నదని తెలియుచున్నది. మఱియు “సురుచిరపదేపీతదేశే” అనునది అభీష్టప్రదంబులగు వ్యాఖ్యానసంబుల నాసీనయగుటయు, “దృశా...ఘ్రాణా” నాసాగ్రన్యస్త దృష్టియగుటవలన తపోనియమదార్ఢ్యార్థము ముద్రికాధారిణియగుటయును, “అస్పష్ట” జపమునవలంబించినదై మానసికజపముచేయుచుండుటవలన నిషాణాత్మనోనియమములను నైష్ఠికతను జాటుచున్నది.

శ్లో॥ ఫుల్లాంభోజప్రభవరసనంభావితంశీతమంభ
స్సంపుష్టోస్రాస్రుతమపిపయఃకల్పితేనాదనాయ
స్వాంతర్గంధార్జనమతిమరుత్సంగతప్రాణవర్గా
దేవీధ్యానాపహృతమహితాగారకృత్యేయమాసీత్ ॥

చ॥ జలజమరందసక్తమగు చల్లని, నీరముత్రావనింటిలో
పలగలయావుపాలయిన పానము సేయక గాలిమాత్రమే
పాలఁతిగ్రహించిభుక్తిగను మోదముతోడపరాంబికాపదం
బులుమదినిల్పియింటిపని బూనకధ్యానముసేయుచుండెడిన్ ॥ ౧౩॥

అర్థము—ఫుల్లాం......వితం, ఫుల్లాంభోజ=వికసించినతామరపుష్పముల నుండి, ప్రభవ=పుట్టిన, రస=మకరందముతో, సంభావితం=కూడుకొనిన, శీతం చల్లని, అంభః=ఉదకమును, సంపు.....స్రుతం, సంపుష్ట=బాగుగపోషింపబడిన, ఉస్రా=ఆవునుండి, స్రుత=పితుకబడిన, పయఃఅపి=పాలున్నూ, అదనాయ=భు క్తికొఱకు, నకల్పితే=ఉపయోగింపబడలేదు, ఇయం=ఈయక్షకాంత, స్వాంత... వర్గా, స్వ=తనయొక్క, అంతర్గంధ=అంతస్సంబంధముయొక్క, ఆర్జన=సంపాద నయందు,మతి=బుద్ధిగల, మరుత్=గాలితో, సంగత=కలుసుకొన్న, ప్రాణవర్గా=

ప్రాణసమూహముగలదై, అనగారాయుక్తక్షణమాత్రిమైయనుట, దేవీధ్యానా......కృత్యా, దేవీధ్యానా=ఆపరాశక్తి ధ్యానముచేత, అపహృత=విడిచిపెట్టబడిన, మహితా= ఒప్పుచున్న, అగారకృత్యా=గృహవ్యాపారములుగలదై, ఆసీత్=ఉండెను.

తా—తపంబాచరించుచున్నసి యక్షకాంతపరదేవతాధ్యాన పరవశయగుట చే పద్మసంవాసితంబులను శీతలోదకంబులనుగాని, పక్వఫలములనుగాని యాహారముగా గ్రహింపక పోయెను. మఱియు నాపెప్రాణవాయువులతో సంబంధము నొందవలెనని కోరికతో వెలుపలిపిల్లవాయువులు, మెల్లగా నాపెశరీరమున, జొచ్చి బయలు వెడలుచున్నవాయన్నట్లేనా నిశ్వాసోశ్వాసములనుసేయుచుండె. కావున నాపెకు వాయువుమాత్రిమే జీవనాధారంబనియు, నదియుబుద్ధిపూర్వకముగ గ్రహింపకుండెననియు "స్వాంతర్గంధా" ఇత్యాదివిశేషణముచే తెలియుచున్నది. "నానిశ్వాసకల్పితే" శరీరసుఖదాయకంబులగు నీవస్తువుల నిశ్శేషముగా విడిచెననుటవలన నీమెనైష్ఠికతయు తపోమహిమయు పరిచునమగుచున్నది.

శ్లో॥ ఏవంజాతేకియతిమహతేఽకే హాసిక్లేశలబ్దే
స్వప్నే దేవీవిహితవిలసత్సన్నిధానైవమూచే
తుష్టైవాహంతవనియమతస్త్యక్తతీవ్రవ్రతాస్యా
మత్కారుణ్యాదుపరిమహితేభోక్ష్యసేభవ్యభోగాన్॥

చ॥ జగగగనొంతకాలమిటు స్వప్నమునందగనుపించియాపరా
త్పరయిటువల్కెనీదయిన భక్తికిమెచ్చితిసాధ్విసేవ్రన
త్వరముగవీడుమీతపము భవ్యసుఖంబులనందెదింకను
త్కరుణకుబాత్రురాలైభువిముదంబునుబొందనివారలుండురే॥ ౧౪॥

అర్థము—ఏవం=ఈప్రకారముగా, కియతి=కొంత, మహతే అనెహసి=తపస్సుచేనొప్పుచున్నకాలము, జాతే=జరుగగా, క్లేశలబ్ధే=కష్టసాధ్యమైన, స్వప్నే=స్వప్నమందు, విహిత=చేయబడిన, విలసత్=ప్రకాశించుచున్న, సన్నిధానా=సాన్నిధ్యముకలదై, దేవీ=ఆపరదేవత, ఏవం=ఈప్రకారము, ఊచే=పలికెను, మహితే=ఓపూజ్యురాలా, తవ=నీయొక్క, నియమతః=వ్రతమువలన, అ

హం=నేను, తుష్టిః=సంతోషించినవాఁడనై. త్యక్త...వ్రతా: త్యక్త=విడువఁబడిన, తపస్విని, తా=తీవ్రమైన వ్రతముకవాఁడవు, స్యాః=అగుమా, ఉపరి=ఇకమీఁదను, మత్ప్రసాదాత్ = నాప్రసాదమువలన భవ్యభోగాన్= మంచిసంపత్తులను, భోక్ష్యసే=అనుభవింపఁగలవు.

తా॥ ఇట్లుకొంతకాలము తపస్సుచేసినపిమ్మట ఆపరదేవత స్వప్నమందు ప్రత్యక్షమై, "నీతపమునకు మెచ్చితి" ఇట్టికఠినవ్రతముక నల్పుజనను. నాయనుగ్రహము వలననీకుసుఖములు గలుగునని చెప్పెను.

శ్లో॥ భక్తశ్రేణీపరతరళతస్తస్య యక్షేశ్వరస్య
వ్యాహారం మే ఽద్య విఫలయితుం నోచితం సత్యమేతత్
మత్సేవాతస్సముదితరసాప్యస్మి వాం విప్రయోగం
నేచ్ఛామ్యుద్యద్విఘటయితుం వర్తతే బీజమన్యత్ ॥

చ॥ ఇలబిలుఁడు భక్తగణహారచిరత్నము వానివాక్యమే
జాలను ద్రిప్పనీ వొడఁబడంతసమందితినీదుసేవకో
బాలవియోగదుఃఖమెడఁబాపఁగఁజాలను దీనిబీజమే
పోలఁగఁ జెప్పెదన్వినుము పూర్వకృతమ్మిది విస్తరమ్ముగన్॥ ౧౫॥

అర్థము—భక్త......తః, భక్త=భక్తులయొక్క, శ్రేణీ=సమూహమనెడు సర=హారమునకు, తరళతః=మధ్యమణియైనట్టి, అనగా భక్తాగ్రేసరుడైన, తస్య= ఆ, యక్షోత్తమస్య=కుబేరునియొక్క వ్యాహారం=మాటను, విఫలయితుం=వ్యర్థము చేయుటకొఱకు అద్య=ఇప్పుడు, మే=నాకు, నోచితం=తగినదికాదు, ఏతత్=ఇది సత్యం=సత్యము, మత్సేవాతః=నన్నుసేవించుటవలన, సముదితరసాపి=పుట్టినసంతోషముకలదాననైనను, అస్మి=నేను, వాం=మీయొక్క, విప్రయోగం=వియోగమును, విఘటయితుం=పోఁగొట్టుటకు, నేచ్ఛామి=ఇష్టపడను, అన్యత్=ఇతరమైన, బీజం=కారణము, వర్తతే = ఉన్నది.

తా—భక్తులలో నగ్రగణ్యుఁడగు నాకుబేరునియొక్క వాక్యముల వ్యర్థముగాఁ జేయుట దుర్లభము. (భక్తవాత్సల్యమువలన మామూర్తులైన కట్టుబడుదురనుట)

నీనియమపూర్వకముగు సేవకు మిగుల సంతసించిన దానవైనప్పటికి, జన్మాంతరకర్మవిశేషమువలని ప్రాప్తించిన యీవియోగము పోగొట్టసాధ్యముకాదు. కావున సంతాపంబుడుగుము. " నాభోగాత్క్షీయతేకర్మ " అనున్యాయంబున, సత్కర్మదుష్కర్మాదులవల ననాగామిసంచితములు నశించినను, ఆరబ్ధముయొక్క వేగమాపశక్యముగాదనియు, నొకజన్మమున ననుభవము కానిదైనఁ దరువాతిజన్మయందైనఁ వదలేనుబట్టియుండుననియు సూచింపబడుచున్నది.

" బీజమన్యత్ " పుణ్యపాపరూపములగు కర్మలయొక్క (నా॰ సం॥)

శ్లో॥ పూర్వోత్పత్తౌ దుహితృవరయోర్దర్పకో ద్యద్రిరంసాం
జ్ఞాత్వాప్యేకో మతివిరహతో లగ్నకో భూన్నదైవాత్
సోస్మిన్జన్మన్యధతవపతిః ప్రాప్తబాధో వియోగా
త్కిం నో కర్మన్స్వఫలము చితం సంతనోతీహజంతోః ॥

చ॥ మునుపటి మేననీ మగఁడు మోహితుఁడై వలరాజు కాకలన్
గనలిసకూతునల్లురను గాంచియు వారలగూర్పకుండె గా
వునతడీభవంబునను బొందెవియోగకుచంబుదప్పిపో
వునతనకర్మకుఁ ఫలము బొందకజీవులకెందుమానిసీ॥ ౧౬॥

అర్థము—ఏకః=ఒకడు, (నీభర్తయేయనుట) పూర్వోత్పత్తౌ=పూర్వజన్మమందు, దుహితృవరయోః=తనకుమార్తెకునల్లునికిని, దర్పకోద్యత్=మన్మథునివలన గలిగిన, రిరంసాం=సంభోగేచ్ఛను, జ్ఞాత్వాపి=తెలిసికొనియును, మతివిరహతః = మతిలేక, దైవాత్ = దైవవశమువలన, లగ్నకః= సంధాత, నాభూత్ — కాలేదు, (సః=ఆపురుషుడు) (అథ=తరువాతను,) అస్మిన్ జన్మని= ఈజన్మయందు, తవ= నీకు, పతిః=భర్తయై, వియోగాత్ =విరహమువలన, ప్రాప్తబాధః= బాధనుపొందినవాడు, ఇహ=ఈలోకమునందు, జంతోః=జంతువుయొక్క, కర్మ=కర్మము, ఉచితం=తగిన, స్వఫలం=తనఫలమును, నోసంతనోతికిం=చేయదాయేమి.

తా—పైజెప్పినకారణమేమనగా, నీపతి వెనుకటిజన్మమున తన పుత్రికయు నల్లుడును నొండొరులపై మరులుగొనియుండుట దెలిసియును, తెలివిలేమిచే వారి

సమాగమమును బడకూర్పకపోయె, కాన నీజన్మమున తాను పూర్వమొనరించిన వియోగఫలము నిప్పుడు నన్నెడబాయుటచే ననుభవింపవలసె. తా మొనరిచిన కర్మఫలమెంతటి వారికైన ననుభవింపక తీరదుగదా, "వియోగాత్ప్రాప్తబాధః" అనుటవలన జన్మాంతరమునందే పాపమొనరించిన తదనురూపంబగు ఫలంబుననుభవము ని పుట్టువునఁ బ్రాప్తించుటను సూచించుచున్నది" అనగా దానహీనునకు దరిద్రత, కర్మహీనునకు నీచజన్మలు, కృతఘ్నులకు బలవన్మరణము మొదలగునవి యాయా పాపంబుల కనురూపయనుభవంబులు సంప్రాప్తమగుట "కర్మస్వఫలం" కర్మయొక్క ఫలము దేవతాదులకైన ననుభవించినగాని క్షీణింపదు, అద్దానిపోనడచుట వలనుపడదు. ఇందుకు 'ప్రారబ్ధంభోగతోనశ్యేత్తనియు' హాతవిధిపరిపాకఃకేనవాలంఘనీయః (భర్తృహరి) ఇత్యాదియాప్తవాక్యంబుల, చంద్రుడు తత్తమాశ్రయము కలవాడయ్యు క్షీణదశవిడువజాలనటుల నెంతవారికైనపూర్వకృతకర్మ యనుభవనీయమని తెలియుచున్నది, మఱియు రామాయణోత్తరకాండమున దేవతారూపమునొందినయొకరాజు పూర్వమున తానన్నదానాదులుచేయనికతంబున నాకలిదప్పులచెకడుబడలికఁ జభోజనుడయ్యెననుటయు ప్రసిద్ధము.

శ్లో॥ అన్యోన్యోద్యత్ప్రణయవశతాజాతకందర్పదర్ప
క్రాంతక్రీడావశగమనసోరర్థయూనోఃకయోశ్చిత్
ఆళీహిత్వంస్వపదవినయంబోద్ధుకామావకాశం
వాదావంతదసివిధురాశాపవిచప్రసహ్యాః॥

చ॥ స్మరవశులైనయూనలకు శంబళ్ళవై తొలిమేననీవు వా
రిరువురుక్రీడసల్పుతరి నేగతినివ్వడనెంచినారొ నీ
వఱియఁగ వారికూటమికివడ్డముగానటియించియుంటవో
తరుణిలభించె నీవిరహతాపముశాపముచేతభోగ్యమై॥ ౧౭॥

అర్థము—అన్యోన్య...మనసోః, అన్యోన్య=ఒకరొకరియందు, ఉద్యతీ=పుట్టుచున్న, ప్రణయ=స్నేహమునకు, వశతః=స్వాధీనులగుటవలన, జాత, పుట్టిన,కందర్పదర్ప=మదనోద్రేకముచేత, క్రాంత=వ్యాప్తమైన, క్రీడా=సంభోగమునకు, వశగమనసోః=ఆధీనమైనమనస్సుగలిగిన, కయోశ్చిత్-ఒకానొకరగు, అర్థాయూ

నోః=తగిన యౌవనవంతులకు, ఆళీ=చెలికత్తెవైన, త్వంహి=నీవైతే, స్వపదవిన యం=తనయందు వారికిఁగలయడఁకువను, బోద్ధుకామా=తెలిసికొననిశ్చయించినదాన వై, అవకాశం=వారికియవకాశమును, నాదాః=ఇచ్చినదానవుకావు. తత్=ఆహే తువువలన, ఏవం=ఈవిధముగా, విసురా, విరహవతివి, అసి, అయితివి. గనుక, శా పవిపః=శాపమే, పరిసహ్యః=అనుభవింపతగినది.

తా—తొలిబాముననీవొకరికడ చెలికత్తెవై యుండి మోహావశంబున మదన క్రీడకై వేడుకపడుచున్న జవ్వనులకు నాశాభంగముగ నీయందువారికిగల వినయా దుల బరీక్షించుటకై (అనగ తనను తిరస్కరించి క్రీడార్థమెందొకలావుకేగెదరా, తనయందలి యాదరముచేతమకుతుకంబు వెలిబుచ్చుకుండెదరా యను పరీక్షలనకై) వారి ప్రేమాంకురముల వృద్ధిజెంది ఫలింపనవకాశమియ్యవైతివి, కావుననేడీవియో గముసంభవించె. స్వయంకృతమగుకర్మననుభవించినగానితీరదు.

ఈశ్లోకద్వయమువలన జీవులు కర్మవశగులై జన్మాంతరమునందునూ పర స్పరసంబంధముకలవారై, తదనురూపఫలంబుల ననుభవించుటకొఱకు ప్రేమావశం బున కాష్ఠాదులేకీభవించినట్లు కొంతకాలమన్యోన్యాశ్రయ సుఖదుఃఖములనుభవించు టకై నొకచోటగూడుచుందురనియు తెలియుచున్నది.

శ్లో॥ ఇత్యాదిశ్యస్ఫురితకరుణాసారమంతర్హితాయాం
తస్యాం కామేశ్వరవరతనావుత్థితైవాస్మదాళీ
తద్వృత్తాంతం సమగదదరం సంప్రసన్నాత్మవృత్తి
స్సైనాభూచ్ఛవ్యపగతమహాదైన్యతాపాతిరేకా॥

చ॥ పరశివ కాంతయిట్టులని వార్యకృపాపగయత్తు కాంతపై
వరవివియోగ కారణముబల్కి శుభంబనిచెప్పిపోవఁగా
సరగున మేలుకాంచిచెలిస్వప్నకథావిధిమాకుశీఘ్రమూ
దరమునఁజెప్పిదైన్యపరితాపము వాసిదొలంగె మేఘుఁడా॥ ౧౮॥

అర్థము—కామేశ్వరవరతనా=కామేశ్వరునిభార్యయగు, తస్యాం=ఆపర దేవత, స్ఫురితకరుణాసారం, స్ఫురిత=స్పష్టమైన, కరుణాసారం=దయారసముగలఁ

రునట్లుగ, ఇతి=ఈప్రకారముగా, ఆదిశ్య=చెప్పి, అంతర్హితాయాం=అంతర్ధానము పొందినదగుచుండగా, అస్మదాళీ=మాచెలి, ఉత్థితైవ=లేచుచునే, తద్వృత్తాంతం=ఆస్వప్నవృత్తాంతమును, సంప్రసన్నాత్మవృత్తిః=నిర్మలమైనమనోవ్యాపారముగలదై, అరం=శీఘ్రముగా, సమగదత్=చెప్పెను, తేన=దానిచేత, వ్యపగత......శోకా, వ్యపగత=పోయిన, మహాదైన్య=గొప్పదీనత్వమువల్లనైన, తాపాతిశోకా=సంతాపాతిశయముగలది, అభూత్=ఆయెను,

తా—ఈప్రకారము లలితామహాదేవి కరుణారసము వెల్లివిరియునట్లుగా, తో బ్రేమమున నీకొసరిచ్చినయపరాధముల నెలిబుచ్చి, మీదశుభంబొనగూడునని చెప్పి యంతర్ధానము నొందె. పిదప నీయక్షకాంతయు దుఃఖమునువీడి దేవీవాక్యములవలన శోభాన్వితయై నిర్మలమనస్కురాలై యీవృత్తాంతమును మాకుం జెప్పె ''అస్తం'' ఉత్థితైవ పదమువలన సౌమ్యమగు స్వప్నముగాంచినపుడు సత్వరముగా లేచుటయు, మరల నిద్రాధీనులుగాకుంటయు నీమొదలగు స్వప్నశాస్త్రానుగుణ్య ప్రవర్తనలు సూచింపబడుచున్నవి.

శ్లో॥ అప్యేవంసామమసహచరీత్యక్తభోగానుషక్తి
శ్రీదేవీముత్కరణకరణవ్యాపృతిర్వీతఖేదా
తత్సేవాసుప్రియతహృదయాసాయకాపీతదుగ్ధా
తత్కారుణ్యోదితశితమతిర్వర్తతేసాధువృత్తా॥

చ॥ లలితవచించినట్టిసుఖములన్మదిఁ గోరకయక్షకాంతలో
దలఁచిపరాంబికాపదముదంబొదవంగఁ సేవలిమ్ముగా
సలుపుటవీతఖేదయయి సంధ్యలఁబాలను గ్రోలిశ్రీసతీ
లలితకటాక్ష వీక్షణములన్మెలఁగెన్సతిసచ్చరిత్రయై॥ ౧౯॥

అర్థము—మమ—నాకు, ప్రియసహచరీ=స్నేహితురాలగు నా యక్షకాంత, ఏవమపి=ఈప్రకారము లలితనుండి వరముపొందినదైనను, త్యక్తభోగానుషక్తిః=విడువఁబడినవిషయేచ్ఛగలదై, శ్రీదేవీ...వృతిః, శ్రీదేవీ=ఆలలితకు, ముత్కరణ=సంతోషముచేయునట్టి, కరణ=వ్యాపారములందు, వ్యాపృతిః=వ్యాప్తికలదై, వీత

ఖేదా=విచారమునువదలి తత్సేవాసు=ఆలలితాపూజలయందు, ప్రయతహృదయా=నియతమైనమనస్సుగలదై, సాయం=సాయంకాలమందు, అప్తీతదుగ్ధా=క్షీరపానము చేయునదియై, తస్యాః...మతిః, తస్యాః=కరుణ్యా=ఆదేవియొక్క దయచేతను, ఉదిత=కలిగిన,సితమతిః=చురుకైనబుద్ధికలదై, సాధువృత్తా= సద్వ్యాపారముకలదై, వర్తతే=ఉన్నది.

తా—ఓ మేఘుడా ! ఈప్రకారము నాచెలియగు యక్షపత్ని వేపతచేనోదార్పఁబడినను, ఐహికసుఖేచ్ఛలనువీడి లలితాంబికనింకను మెప్పించుటకై ప్రార్థించుచు, తత్పూజాపరవశయగుటచే దుఃఖోపశమనంబునొంది, దివసావసానమువరకు భుజింపకయే నిర్మలమానసయై సద్వ్యాపారంబుల కాలంబుపుచ్చుచు, క్షీరోపహారిణియై యున్నది.

శ్లో॥ గానస్థానేపరశివవధూదివ్యనామావళీనాం
గాథాస్థానేభువనజననీ భవ్యలీలాకథానాం
క్రీడాస్థానేచిదనలజనేర్భండదైతేయయుద్ధ
ప్రాగల్భ్యానాంప్రతిదినమహో భోభవీతిప్రసక్తిః॥

చ॥ పరశివకాంతనామములె పాడును గానము సేయ నెంచినన్
దరుచుగ నాజగజ్జననినవ్యకథాస్వళులాలకించు సుం
దరముగ నాటలాడలలితాకృతభండసురారిభండనసం
బరయగజూపుకాలమిటుయాపనసేయును భక్తిమిత్రమా॥ ౧౦॥

అర్థము-గానస్థానే, సంగీతకాలక్షేపమునకుబదులు, పరశివవధూ=లలితయొక్క దివ్యనామావళీనాం=సహస్రనామములయొక్కయు, గాథాస్థానే=పురాణకాలక్షేపసమయమున, భువన=......కథానాంభువనజననీ=ఆలోకమాతయొక్క, భవ్య=మంగళప్రదమైన, లీలాకథానాం=విలాసవృత్తాంతముల యొక్కయు, క్రీడాస్థానే ఆటలకుబదులు, చిదనలజనేః = లలితయొక్క, భండదైతేయయుద్ధ=ప్రాగల్భ్యానాం, భండదైతేయ=భండాసురునితోడైన, యుద్ధప్రాగల్భ్యానాం=యుద్ధనైపుణ్యములయొక్కయు. ప్రసక్తిః=ప్రసంగము, ప్రతిదినం=ఎప్పుడును, భోభవీతి=అత్యంతము జరుగుచున్నయది, అహో=ఆశ్చర్యము.

తా—పవిత్రమైనటువంటి సంగీతస్థానమున లలితాసహస్రనామావళీ పఠనమును, పురాణశ్రవణ సమయమందు జగజ్జననిలీలాకథలను వినుటను, ఆటలస్థానమునందలి దేవియొక్క భండాసురవధ నైపుణ్యావలోకనము చేతను, నాయక్షకాంతకాలయాపనము చేయుచున్నది. ఎల్లప్పుడును సమస్తకార్యకరణంబున నామె మనము పరదేవతాయత్తమయియుండెనటుట.

“చిదగ్నికుండసంభూతా” ఇత్యాదిలలితాభాష్యాదుల విశేషణములచేతను ఒకానొకకల్పమందు భండాసురునిచే దేవతలు బాధింపఁబడుచుండ నాబాధాపనోదనంబునకై ముమ్మూర్తులమ్మహాశక్తి నారాధింప, చిదగ్నినుండి యాపరాశక్తి లలితారూపంబున నవతరించి తద్వధఁగావించెనని లలితాఖండమున ప్రసిద్ధము “గానస్థానె” ఇత్యాదికముచే,

శ్లో॥ శారీయాసీత్సురతసమయవ్యాహృతోద్ఘాటనేన
వ్రీడాహాసస్ఫురణజనితామోదభారప్రదాత్రీ
తాంమార్జాలిమివనగణయత్యేవసాస్మద్వయస్యా
శార్యాహారేవిగళితమనాః కార్శ్యమాలంబతేఽపి॥

చ॥ రతిసమయోక్తులన్ జిలుకరహస్యతరంబుగఁబల్కఁ బైటనం
చితముగనొప్పసిగ్గునొక చెంపనుహాసముమోదమందుసం
స్తుతమతియాశుకంబిపుడ, సాకుచునుండినఁదిండిలేక మా
సతిగనివిల్లిరీతిగ నసహ్యముఁజెందుచునుండెనక్కటా॥ ౨౦॥

అర్థము—యా=ఏ, శారీ=గోరింక, సురత...నేన, సురతసమయ=క్రీడాసమయమందలి, వ్యాహృత=మాటలయొక్క, ఉద్ఘాటనేన=ప్రకటించుటచేత, వ్రీడాహాస....... దాత్రీ, వ్రీడా=లజ్జయొక్కయు, హాస=నవ్వులాటయొక్కయు స్ఫురించుటచేతను, జనిత=పుట్టిన, ఆమోదభార=సంతోషాతిశయమును, ప్రదాత్రీ=చేయుచున్నదై, ఆసీత్=ఉండెనో, సా=ఆ, శారీ=గోరింక, ఆహారే=ఆహారమందు, విగళితమనాః=ఆసక్తిలేకయుండి, కార్శ్యం=కృశత్వమును, ఆలంబతేఽపి

పొందుచున్నప్పటికి, అస్మద్వయస్యా=నాసఖురాలగు యక్షి, తాం=ఆశారికను, మార్జాలీమివ=మార్జాలమునువలెనే, నగణయత్యేవ=లెక్కచేయుటయే లేదు.

తా—మఱియుపూర్వము కేళీమందిరమున క్రీడాసమయమందలి రహస్యవచనములను కాలాంతరమున వెల్లడించితనకుసిగ్గును నవ్వును మాటమాటికి గల్గించెడి పెంపుడు గోరువంకను గాంచి యమితానందమునొందు, నీ మెయిప్పుడు వియోగముచే చిత్తస్వాస్థ్యము లేక యాహారాదుల జోక్యము కలుగకేనుకొనకుండుటచే తినసొల్లక చిక్కుచున్న నాపక్షినిగాంచి లెక్కజేయకయే మార్జాలమునువలెతిరస్కరించుచున్నది. అనగ "దుఃఖితేమనసిసర్వమసహ్యా" మ్మనునట్లు చిత్తస్వాస్థ్యము లేనియీమెకుదేవ్యుపాసనగాక మఱేమియు రుచించుటలేదని తాత్పర్యము "మార్జాలీమివ" యనునది "శ్వానకుక్కుటమార్జాలఃపోషయంతి దినత్రయం ఇహజన్మనిశూద్రత్వంభండాలః కోటిజన్మసు" అనునట్లుమార్జాల పోషణముశాస్త్ర నిషిద్ధంబగుట ప్రసిద్ధము "శారీఆహారేవిగళితమనాః" ఈయక్షవియోగతాపమును జూచి పక్షులుకూడ యాహారాదులనుపేక్షించుటచే నట్లుగన్పట్టుటచే నివియు తమసానుభూతిని గన్పఱచుచున్నట్లు స్ఫురించుచున్నది.

శ్లో॥ పున్నాగస్యచ్ఛదవిటపిసంక్లప్తనీలాభ్రబుద్ధే
ర్మూలేమార్గ్యాసితమరకతగ్రావసందీప్తవీతే
బర్హ్యాసీనోరిపుమవిశరశ్యాలమాశాంత్వతేఽహాః
ధీమాన్ భావిప్రమదహృదయశ్శాత్రవంమాంత్వతేయః॥

చ॥ దళములుచాలఁగల్గజలదంబనువిభ్రమఁజేయుపొన్నక్రిం
దలలితఘూసనీలరుచిశార్క్ష్యశిలాసనమందునిల్చిని
శ్చలతఁదలంచెనెమ్మితనశత్రువమైనశరత్సమాగమం
బలఘుమనీషికష్టమిపుడైననుభావిశుభంబుగోరఁడే॥ ౨౨॥

అర్థము—ఛదవిటపిసంక్లప్తనీలాభ్రబుద్ధేః, ఛద=ఆకులయొక్క, విటపి=వైశాల్యముచేత, సంక్లప్త=చేయబడిన, నీలాభ్రబుద్ధేః=నల్లనిమేఘమనుబుద్ధికల, పున్నాగస్య=పొన్నచెట్టుయొక్క, మూలె=మూలమందు, దూర్వా......పీఠే,

దూర్వా=పచ్చిగడ్డివలె, అసిత=నల్లనైన, మరకతగ్రావ=గరుడపచ్చలచేత, సంచేప్రి=ప్రకాశించుచున్న, పీఠే=ఆసనమందు, ఆసీనః=కూర్చున్న, బర్హీ=నెమలి (ఇప్పుడు)రిపుమపి=శత్రువైనను. శరత్కాలం=శరదృతువును, ఆకాంక్షతే=కోరుచున్నది, యః=ఎవడు, భావి=రాబోవు, ప్రమదహృదయః=సంతోషమును మనస్సునందుకలవాడై, శాత్రవం=శత్రుసంబంధమైనదానినైన, కాంక్షతే=కోరుచున్నాడో, సః=వాడే, ధీమాన్=బుద్ధిమంతుడు

తా—ఆకులయొక్క వైశాల్యముచేత మేఘమను భ్రాంతిని కలుగజేయుచున్నా గవృక్షముయొక్క మూలమందు, దూర్వాంకురములవలె పచ్చనైనపచ్చరాపీటపై నుండిన నెమలియును, ఇప్పుడు తనకు శత్రువయినను, యక్షునిశాపావధియగు శరత్కాలాగమమునే కోరుచున్నదివలె నెయున్నది. భావిశుభంబులగోరి యప్పటికష్టగండ్లకుజాల్పడ సమకట్టువాడే బుద్ధిమంతుడు.

"రిపుమపి,, స్వామిహితమును గోరుసేవకులు తమకష్టములను గణింపక యజమానునికి సుఖంబొనగూర్చుటయె యవశ్యకర్తవ్యంబుగ పరిగణింతురు.

శ్లో॥ కీరేబింబభ్రమపరవశే స్వాధరాస్వాదనోత్కే
గచ్ఛత్యారాత్స్వవలయమణిశ్రేణికాదర్శనేన
కారుణ్యాద్వ్యాకరకఫలభూపేజబుద్ధింవ్యతానీ
త్సాపోపశ్యత్యవివిధురితాదుఃఖినఃకిన్నుసేవ్యం

చ॥ తనయధరంబుబింబమనిదాపునఁజేరినజిల్కనొక్కరా
దనవలయాగ్రరత్నములదాడిమబీజపుటాసనిల్పిదా
ననుపుగనాథుచానవిరహంబునఁజూడదుదానినిప్పుడా
స్తనకుముదంబుగానొకఁడుతోచుటఁగాంచితిమేధరాస్థలిన్॥ ౨౩॥

అర్థము—బింబభ్రమపరవశే, బింబభ్రమ=దొండపండనుభ్రాంతికి, పరవశే=లోబడినదై, స్వాధరాస్వాదనోత్కే=స్వాధర=తనయధరముయొక్క, ఆస్వాదన=స్పృశించుటయందు, ఉత్కే=ఆసక్తి కలదై, ఆరాత్=సమీపమునకు, కీరే=

చిలుక, గచ్ఛతి=వచ్చినదగుచుండగా, యా = ఏసఖి, కారుణ్యాత్=దయవలన స్వవల......నేన, స్వవలయ = తనకంకణమందలి, మణిశ్రేణికా = రత్నములవరుసయొక్క,దర్శనేన = చూపుటచేత, కరకఫలభూబీజ = దానిమ్మగింజలయొక్క బుద్ధిం = మతిని, వ్యతానీత్ = చేసెనో, సా = అట్టిచెలి, విధురితా = విరహవతియై, నోపశ్యత్యపి = దానిచూచుటయైనలేదు. దుఃఖినః = దుఃఖము నొందినవానికి, సేవ్యం = సేవింపతగినది, కిం = ఏమున్నది.

తా—నాచెలియొకప్పుడు విలాసముగ చిలుకనుజేరదీయునప్పుడది దొండపండను భ్రమచేనీమె మోవిని గఱవయత్నింప, దనముంజేతికంకణమందలి మాణిక్యముల వరుసనుజూపిదానికాహారంబగు దాడిమబీజముల భ్రమగల్గించి తనయధరస్పర్శనమునుండి తొలగించుచు విలాసముగ కాలముపుచ్చుచుండెడిది. ఇప్పుడట్టిసంతోషమునువీడి వానినిచెంతనైన జేరనిచ్చుటలేదు. దుఃఖవంతునకెవ్వియుముదంబొసగ సమర్థములు గావు.

శ్లో॥ ప్రోద్యత్ప్రోష్ఠీనిచయలలితైః కర్కశైః పద్మకోశైః
శోణాంభోజచ్ఛదసురుచిభిర్మందమందైశ్చభంగైః
యానశ్రీభిర్విశదగరుతాంతీరభూరుట్ప్రికానాం
నాద్యైర్వాపీస్వమనుచరతీతీర్ష్యయేవేక్షితే నో॥

చ॥ చంచలమీనసంపదను, సారసకర్కశకుట్మలైఖరిక
మించినయొప్పుకల్వపస మెల్లఁగవచ్చు తరంగశోభరా
యంచలయానపుంగరిమ నాదరిచెట్ల పికస్వనంబు దా
నెంచుచునాకునిద్దిసరియేయని వాపినిఁజూడదీర్ష్యచే॥ ౨౮॥

అర్థము—ప్రోద్య......లితైః, ప్రోద్యత్=ఎగురుచున్న,ప్రోష్ఠీ=చేపలయొక్క, నిచయ=సమూహముయొక్క, లలితైః= విలాసములచేతను, అనగ=తత్సదృశనేత్రవిలాసములచేతననిభావము, కర్కశైః=మిగుల బిగువుగల, పద్మకోశైః = తామరమొగ్గలచేతనూ, తత్సదృశస్తనములచేతననుట, శోణాంభోజచ్ఛదసురుచిభిః శోణాంభోజ=ఎఱ్ఱకలువలయొక్క, చ్ఛద=దళములయొక్క, సురుచిభిః=కాంతు

లచేతను, తత్సదృశరదచ్ఛదములచేతననుట, మందమందైః = అత్యంతము మందములైన, భంగైః = తరంగములచేతను, తత్సదృశవళీభంగములచేతననుట, విశదగరుతాం = హంసలయొక్క, యానశ్రీభిః = గమనసంపత్తిచేతను, తీరభూరుట్పికానాం = ఒడ్డునయుండెడి చెట్లయందలి కోకిలలయొక్క, నాదైః = ధ్వనులచేతను, (తత్సదృశమగు స్వనముచేతను) మాటలచేతను, వాపీ = సరస్సు, స్వం = తనను, అనుచరతీతి = అనుసరించునని, ఈర్ష్యయైవ = అసూయచేతను వలెనే, నోఈక్షతే = చూడను.

తా—వియోగదుఃఖార్తయగు నాయికయొక్క, జలక్రీడాదులఁబరిత్యజించుటేగాక, క్రీడార్థంబనుపెంచుడుబావి తనయవయవవిలాసంబున కనురూపంబులగు మత్స్యాది వస్తుసముదాయము గ్రహించి శృంగారాకృతివహించిన యొకస్త్రీవలెనే, ఇప్పుడు కృశించియున్న తననధిక్షేపించుననితలఁచియీర్ష్యజెందిన దానివలెనే దానిగనుగొననైనతలపెట్టదు. లోకమునకష్టదశలో నుండువారు పూర్వమునతారనుభవించినట్టి సౌఖ్యమునను భవించుచు విలాసముగ నుండెడివారిగాంచిన, తమపూర్వస్థితిస్మరణకు వచ్చుటచేదుఃఖంబధికంబగుననియెంచి నట్టివారివిషయమైయీర్ష్యజెందిన వారివలెనె వారిఁజూడనొల్లరనుటలోకానుభవప్రసిద్ధము.

శ్లో॥ స్వాజ్ఞాకర్తర్యపిపరిజనే హాస్యయం ప్రేమభావా
దాగారాంతస్థగితలలితా లేఖ్యలావణ్యహేతోః
వక్షోజాతాంబరవిలసనం యావిధత్తేస్మసేయం
నైవాపశ్యత్తదుదితశుచా తానిమాలిన్యభాంజి॥

చ॥ పరిజనమాజ్ఞలేచి నిలువంబడియుండిననైన సంట చి
త్తరువులు స్వచ్ఛమైనను ముదంబునఁబయ్యెదతోడదానెవే
మరుదళుకొత్తఁగాఁమడుచు మానినియిప్పుడు మాసియున్న చి
త్తరువులఁజూడదీవిరహతాపమునన్నది గుంది మేఘమా॥ ౨౫॥

అర్థము—పరిజనే = పరిజనము, స్వాజ్ఞాకర్తర్యపిహి = తనయాజ్ఞనుచేయుచుండగానే, యా = ఏనాచలి, ప్రేమభావాత్ = ఆసక్తివలన, ఆగారాంతస్థగిత=

ఇంటిలోపల నుంచబడిన, లలిత=చక్కని, ఆలేఖ్య=పటములయొక్క, లావణ్యహేతోః=సౌందర్యము నిమిత్తము, వక్షోజాతాంబర=పైటకొంగుయొక్క, విలసనం=ప్రసారము, తుడుచుటకై యనుట, విధత్తేస్మ=చేసెనో, సేయం= ఆయీయక్షకాంత, తదుదితశుచా= ఆవిరహమునవలన బుట్టినదుఃఖముచేత, మాలిన్యభాంజి= మాలిన్యము పొందిన, తాని=ఆపటములను, నైవాపశ్యత్=చూడనేరదు.

తా—పూర్వమందు సేవకులున్నను స్వయముగనే తన క్రీడాగృహమందలి చిత్రలేఖ్యముల ప్రేమచే, తన పైటకొంగుచేతనే శుభ్రముచేయుచుండెడిది. అట్టి యీమె ఈ విరహదుఃఖముచేత వానివంక జూచుటయైన లేదని యాయక్షిచెలకత్తె మేఘునితో చెప్పెను.

శ్లో॥ ఇత్యాఖ్యాత్యామిద మృతచరితం సాధుసఖ్యాం ప్రవృత్తం
ధ్యానాధీనామలినమనసా ముక్తకల్పా౽థయక్షీ
ఆసీనాసాచరణనికటె సన్నిషణ్ణంపయోదం
ప్రేమ్ణాలోక్యప్రకృతముచితం వ్యాహృతం వ్యాజహార॥

చ॥ చెలియిటుబల్కఁగాసుధలు జిమ్మెడు తచ్చరితంబు యక్షిలో
దలఁచి పరాంబికాచరణ తామరసంబుల చింతదుఃఖయై
జలదుని గాంచిపాదముల సన్నిధినుండఁగఁ బ్రేమచిట్లుగా
బలికె హితోక్తి ప్రస్తుతము బల్కఁగ యోగ్యముగాఁగ మోదయై॥

అర్థము—ఇతి=ఈప్రకారము, సఖ్యాం=చెలికత్తె, అమృతచరితం=అమృతస్వరూపమగు, ప్రవృత్తం=తమవృత్తాంతమును, సాధు=బాగుగా, ఆఖ్యాత్యాం=చెప్పినదగుచుండగా, అథ=అటుతర్వాతను, సాయక్షీ=ఆయక్షాంగన, ధ్యానాధీనా=దేవతాధ్యానమునకధీనురాలై, మలినమనసా=దుఃఖితమగుమనస్సుచేత, ముక్తకల్పా=విడువబడినదివలెనే, ఆసీనా=కూరుచున్నదై, చరణనికటే=పాదసమీపమందు, సన్నిషణ్ణం=నివసించిన, పయోదం= మేఘుని, ప్రేమ్ణా=ప్రేమచేతను, ఆలోక్య=చూచి, ప్రకృతం=ప్రస్తుతమై, ఉచితం=తగిన, వ్యాహృతం=మాటను, వ్యాజహార= చెప్పెను.

తా—త్రిజటాలికర్తె యీపత్రికాసమును తనవృత్తాంతమును చెప్పినతర్వాత దివతాఖ్యానముచే స్థిమితపడిన మనస్సుకలదై యీయక్షిలేచి కూర్చుని, తనసమీప మునసున్న మేఘునిజూచి చెప్పదొడంగెను.

"అమృతచరితం" అనుటవలన తనహితుండగు యక్షుండు తనప్రియురాలి పాతివ్రత్యమునుగూర్చి చెప్పినవాక్యము లీమె ప్రవృత్తితో సరిపోవుచుండుటవలన, మేఘుని కీచెలికత్తెమాట లమృతప్రాయములై మనంబలరించెనని తాత్పర్యము. "ముక్తకల్ప" యక్షోదంతము దూతవలన విన్నదగుటచే దుఃఖము కొంతయుపశమించినను, భర్తృసమాగమము ప్రాప్తించనందున పరిపూర్ణముగా విడువలేదనుట.

శ్లో॥ అభ్యాశేతేనకిమపి మయావత్ససంగోపనీయం
యత్త్వం తేనాత్మతనుజధియా ప్రేయసాస్వీకృతోసి
తస్మాదద్యోచితమపినవాకథ్యతేమత్ప్రియస్య
శ్రోత్రాతిథ్యంకురుచపరతోవిస్మరేదంవచోమే॥

చ॥ వారిదనీసమీపమునఁ బల్కఁగ దాచువచస్సునాకు లే।
దారయనిన్ను నాదయితుఁ డాత్మజురీతిగఁ బ్రేమనెంచు టే।
గారణమేయవాచమ్యది కాదనియెంచక చెప్పుసర్వమూ।
నీవునిశ్రోత్రపేయముగ దెల్పియవెంటనె విస్మరింపుమా॥ ౧౭॥

అర్థము—ఓవత్స=ఓమేఘుడా, తే=నీయొక్క, అభ్యాశే=సమీపమునందు, మయా=నాచేత, సంగోపనీయం=దాచతగినది, కిమపిన= కొంచెమును లేదు యత్=ఏలనన= త్వం=నీవు, తేన ప్రేయసా=ఆనాప్రియునిచేత, ఆత్మతనుజధియా=పుత్రబుద్ధిచేతను, స్వీకృతోసి=గ్రహింపఁబడితివి, తస్మాత్=అందువలన, ఉచితమపినవా=తగనిదైనను, కథ్యతే=చెప్పబడుచున్నది, మత్ప్రియస్య=నా ప్రియునకు, ఇదంమేవచః=ఈనావాక్కును, శ్రోత్రాతిథ్యంకురు=చెప్పుము. పరతః=వెంటనే, విస్మర=మఱువుము.

తా—ఓమేఘుడా! నాభర్తచేతను నీవుపుత్రబుద్ధిచే స్వీకరింపబడితివి గావున నీయెదుటదాచతగినదేదియు లేదు. కావున రహస్యమగుటవలనచెప్పకూడని విషయ

ములెవ్వియు నుండవుగాన, చెప్పుచుంటిని ఈవృత్తాంతమును నాప్రియుని మనంబలరించు నట్లు చెప్పి వెంటనే మఱచిపొమ్ము. ఇంకొకచో ప్రకటింపఁదగినది కాదని తాత్పర్యము.

శ్లో॥ హాస్యేనాపిప్రియఇతిమహాన్ వంచనీయోనలోకై
స్తచ్చేత్తేషాంభవతివిపదాసత్యమేనంబ్రవీమి
అస్మత్క్లృప్తోఽయమితితిమిరధ్వంసనేచేదగారే
స్పృష్టోదీపోనదహతికరంతత్క్షణేనైవకర్తుః

చ॥ మోసముచేయఁగూడదొకపూజ్యునిలోకముమోసగించినన్
వాసిదొలంగుపూజ్యునకవశ్యముబాధలుకల్గునిక్కమౌ
వాసమునందుఁజీకటినిబాపఁగఁబెట్టినదివ్వెముట్టినన్
గాసియొసంగుకర్తకునుగావునవెల్లడిసేయకీనుడిన్ ॥ ౮-౨॥

అర్థము—మహాన్=పూజ్యుడు, ప్రియఇతి=ఇష్టుడుగదాయని, హాస్యేనాపి=పరిహాసముచేతనైనను, లోకైః=జనులచేతను, వంచనీయః=వంచింపఁదగినవాడు, న=కాదు, తచ్చేత్=అట్లువంచించుటగలిగినట్టయిన, తేషాం=వారికి, విపదా=ఆపత్తు, భవతి=అగుచున్నది, ఏవం=ఈప్రకారం, సత్యం=నిజముగా, బ్రవీమి=చెప్పుచున్నాను, అయం=ఈదీపము, అగారే=గృహమందు, తిమిరధ్వంసనే=చీకటిపోఁగొట్టుటకై, అస్మత్క్లృప్తం=మనచేతకల్పింపబడినది. ఇతి=ఈలాగునని, స్పృష్టశ్చేత్=స్పృశింపబడినచో, తత్క్షణేనైవ=వెంటనే, కర్తుః=స్పృశించినవానియొక్క, కరం=చేతిని, నదహతికిం=కాల్పదా యేమి.

తా—లోకమున పూజ్యుడైనవాడు ఇష్టుడుగదాయని పరిహాసమునకైన వంచింపఁదగినవాడుకాడు అట్లువంచించినయెడల వారికి అనగా అట్లువంచింపబడినవారికి కీడుమూడుననుమాట సత్యము చీకటిని పోఁగొట్టుటకొఱకు దివ్వె మనచేనిర్మింపబడినదేగదాయని స్పృశించినచో చేతిని కాల్పకుండునా ? అట్లనే దీపమును స్పృశించివంచింపఁబడి దుఃఖించినటుల నీయందలి విశ్వాసముచే తెల్పిన మానర్మాలాపముల వెళిబుచ్చినచో మేము దుఃఖాస్పదులమగుదుము. కావున నట్లుచేయఁదగదని భావము

"త్రిభిః స్వైః నైజదీపః" ఇచ్చట దంపతులకన్యోన్యము సౌఖ్యముసల్పి వారివియోగ బాధనపనయించు నేఁటుము, గృహమున నంధకారము బోఁగొట్టుటకైన దీపమువంటి వాఁడని తెలియఁజేయుచున్నది. 'స్పృష్టః దీపఃదహతి' సోపయోగమునకై తాను వెలిగించిన దివ్వెయైనను పరిహాసపూర్వకముగ స్పృశించిన నెట్లుదహించునో, అట్లేమావిరహార్తి నొంగించి నీవనంబోసంగుటకు నీకడ వెలువరించిన మానర్మసంభాషణంబుల నిత్రపములతోఁ బయలుపఱచిన మాకపకారమొనరించినవాఁడవగుదువని తాత్పర్యము.

శ్లో॥ మదూర్ప్రపాణాం మహితమహసాం హేమపాంచాలికానాం
కాంచిత్కామార్దితతమమనాః శ్చుంబతిస్మస్వబుద్ధ్యా
మధ్యేతాసాంవిహితవసతిస్తన్నిరీక్ష్యాత్తమోదా
కార్షంహాసంసపదిజనితవ్రీడయామాంవివేద॥

చ॥ నెలఁతగ నెజ్జగీమునను నిల్పిన మేల్మిపసిండిబొమ్మలన్
నిలిచిననన్నుఁ గాంచకయె నీసఖుఁడొక్కెడమన్మథార్తుఁడై
వలపున బొమ్మనేననెడువాంఛను ముద్దిడఁజూచి గొబ్బునన్
కిలకిలనవ్వఁగాంచెఁగను వ్రీడలసిగ్గుచలింపనన్నటన్॥ ౭౯॥

అర్థము-మహిత=ఒప్పుచున్న, మహసాం=కాంతిగల, మదూర్ప్రపాణాం=నాప్రతిబింబములైన, హేమపాంచాలికానాం=బంగారుబొమ్మలలో, కాంచిత్=ఒకానొకదానిని, కామార్దితతమమనాః, కామ=మన్మధునిచేతను, అర్దితతమ=మిక్కిలివేధింపబడిన, మనాః=మనస్సుకలవాఁడై, స్వబుద్ధ్యా=నేననెడిబుద్ధితో, చుంబతిస్మ=ముద్దుపెట్టుకొనెను, తాసాంమధ్యే=ఆబొమ్మలయొక్క మధ్యయందు, విహితవసతిః=ఉన్నదాననై, తత్=ఆప్రియకృత్యమును, నిరీక్ష్య=చూచి, ఆత్తమోదా=సంతోషమునుపొందినదాననై, హాసం=నవ్వును, అకార్షం=చేసితిని, సపది= ఆనవ్వినప్పుడు, జనితవ్రీడయా=పుట్టినసిగ్గుగలవాఁడగుటచేత, మాం=నన్ను, వివేద=తెలుసుకొనెను, తనపతియని యధ్యాహారము

తా—పూర్వమొకానొకప్పుడు మాకేళీమందిరముల విలాసార్థమై యుంచిన నాప్రతిబింబములనందగు బంగారుబొమ్మలనడుమనుండగా నాప్రియుండు మఱులు

గొని, నాప్రతిబింబమునే నన్నుగా భావించి ముద్దిడ సమీపమున నున్న నేను, నాయందు వానికి గలయనురాగాతిశయమున గలిగిన పులకంబును హాసపూర్వకముగ వెలువరింప కొంచెము సిగ్గుజెందినవాడగుచు నన్ను సరసపట్టుట జూచితినని సంతోసించితి. ఇందువలన వీరి యైశ్వర్యమును నిత్యమును చూచుచున్న తనపతితే నూతనపాంచాలికవలె కన్పట్టుటవలన నా మేలావణ్యాతిశయమును, వీరియమితంబగు సన్మోహానురాగంబును వెల్లడియగుచున్నవి.

శ్లో॥ తత్రాత్రేసాహ్యుదితవలితానుందరత్వంతయాహం
సంక్రీడస్వప్రియతమమితి వ్యాహరంధీరభావా
పశ్చాత్తాపవ్యథితహృదయం వీక్ష్యతంక్లాన్తబుద్ధిః
మత్పీనోరువ్యథితజఘనస్యాస్యవక్త్రంవ్యచుంబం

చ॥ అప్పుడు జూపసుందర [illegible] యా పెనుగూడి సుఖించ [illegible] చే
తెప్పున ధీరురాలనయి తెల్పగ దుఃఖిచిత్తుడై [illegible] డా
చెప్పగలేక యుత్తరము చింతవహింపగ జూచి [illegible]
యొప్పగ బోయి ముద్దిడితి నూరుల జుట్టి కటిప్రదేశమున్ ॥ ౩౦॥

అర్థము.—తత్రాసెహసి = ఆకాలమందు, ఉదితవలితా = పుట్టినవికాసము కలదానినై, సుందర = ఓసుందరుడా! త్వం = నీవు, తయా = ఆబొమ్మతో సంక్రీడస్వ = క్రీడింపుమూ, ఇతి = ఈలాగని, ప్రియతమం = భర్తను, ధీరభావా = ప్రౌఢనై, వ్యాహరం = చెప్పితిని, పశ్చాత్ = పిమ్మట, తాపవ్యథితహృదయం = తాపముచేకలతనొందిన మనస్సుకలిగినటువంటి, తం = ఆప్రియుని, క్లాంతబుద్ధిః = యుక్తిశూన్యునిగా, వీక్ష్య = చూచి, మత్పీనోరువ్యథితజఘనస్య, మత్ = నాయొక్క, పీనోరు = బలమైనతొడలచేత, వ్యథిత = పీడింపబడిన, జఘనస్య = కటిప్రదేశముగల, అస్య = ఇతనియొక్క, వక్త్రం = ముఖమును, వ్యచుంబం = ముద్దుపెట్టికొంటిని.

తా—ఆసమయమున నేనుమిగులనవ్వి, ఓసుందరుడా! నీ నా బంగారుబొమ్మతో నేనీయభీష్టములనెరవేర్చికొమ్ము అనిధీరత్వముతో పలుకనాతడుపరితపించిన మనస్సుకలవాడగుటచే నిరుత్తరుడగుటజూచియాలింగన విశేషములచే నాతనిమోము ముద్దిడితిని.

శ్లో॥ కాలేకస్మింశ్చనరతివిధాభేదతస్సంప్రసక్తం
లాక్షారాగంహృదయకలితంమత్పదారోపితంతం
సందర్శ్యైవంపదవిసరణంకిన్నుతేయుక్తమాళి
త్యుక్త్వావ్రీడాచకితమనసంమాంనినాయాతిమోదం॥

చ॥ స్మరసమరాంతరంబునను మైమరపోరతిభేదరీతియో
వరహృదయాంతరంబునను పాదముసోఁకఁగయావకాంకమా
చరణమునాకుఁజూపిసరసంబిటులుంచు నెతన్నన్యాయమే
గరితయసంగలజ్జభయకంపితనౌనను గ్రుచ్చిముద్దిడెన్॥ ౩౧॥

అన్వయము—కస్మింశ్చనకాలే=ఒకానొకసమయమందు, రతివిధాభేదతః=బంధవిశేషమందు, మత్పదారోపితం= నాపాదమందుంచబడినదియు, హృదయకలితం = వానిహృదయదేశమునంటినదై, సంప్రసక్తం = లగ్నమైన, తంలాక్షారాగం = ఆలత్తుకంగును, సందర్శ్య = చూపెంచి, ఆళి = ఓసీ, ఏవం = ఈప్రకారముగా, పదవిసరణం = తన్నుట, తే = నీకు, యుక్తంకిన్ను = తగినదా, ఇతి = ఈలాగున, ఉక్త్వా = చెప్పి, వ్రీడాచకితమనసం = సిగ్గుచె జెదరినమనస్సుగల, మాం= నన్ను, అతిమోదం = మిగులసంతోషమును, నినాయ = పొందించెను.

తా— ఒకానొకప్పుడు రతిబంధవిశేషమందు తన హృదయమున నంటిన లత్తుకను జూపి, తననిటుల తన్నుటతగునాయనియడిగి, సిగ్గుచే జడిసిననన్ను నూతనవధూసంగమసౌఖ్య ప్రకటనపూర్వకముగ, మిక్కిలి సంతోషపెట్టెను. వీని హృదయములాక్షారస చిహ్నితమయినదనుటవలన ధేనుకాదిబంధలక్షణముల తెలియ చేయుచున్నది. 'వ్రీడాచకితం'

శ్లో॥ నైతత్సభ్యాలవినిగదితం వ్రీడితంవత్సతావ
త్వత్ప్రజ్ఞానాగ్ర్యంమనసిజకృతవ్యాధిపాథోధిపోతం
చేతస్సంపీడనకృతియుజామాప్తసన్నిధానే
వాచాముచ్చారణమయి భవత్యేవకించిత్సుఖాఢ్యం॥

చ॥ చెలికిఁజెప్పలజ్జయగు చేష్టలె నీకడవత్స సెప్పఁగా
దలచితిగొప్ప చిహ్నమిది దర్పకశోకసముద్రపోత మా
జలదమనోరుజాకర వచస్సులనాప్తసమక్షమందు వే
బలుకుటకొద్దిసౌఖ్యమని భావమునందలపోయగాదగున్॥ 3౨॥

అర్థము—వత్స=ఓ మేఘుడా, వ్రీడితం=లజ్జాపాదకంబగు, ఏతత్=ఈవృత్తాంతమును, సఖ్యా అపి=చెలికత్తెకును, ననిగదితం=చెప్పబడ లేదు. మనసి...పోతం, మనసిజకృత=మన్మథునిచేజేయబడిన, వ్యాధిపాథోధి=దుఃఖసముద్రమునకు, పోతం=తెప్పయగు, ప్రజ్ఞానాగ్ర్యం=ఈమేటిగుర్తును, తావత్=ఇప్పుడు తెలిపితిని. ఆప్తసత్సన్నిధానె=ఆప్తులైన సత్పురుషులఎదుట, చేతస్సంపీడనకృతియుజాం=మనస్సునకు బాధకలుగఁజేయునట్టి, వాచాం=వాక్కులయొక్క, ఉచ్చారణం=చెప్పుట, కించిత్=కొంచెము, సుఖాఢ్యం=సుఖముతోగూడునది అయిభవత్యేవ = అగుచున్నదేగదా.

తా—ఓ మేఘుడా, లజ్జాకరంబైన యీమాటలను నేనాసఖురాలితోనైనఁ జెప్పియుండ లేదు. మన్మథబాధాసముద్రమునుతరింప తెప్పయగు సిరహస్యమగు యీనవాలును పుత్రునివలె విశ్వసించి నీతోనిప్పుడు జెప్పితి. లోకమున యాప్తులయొద్ద తమకష్టముల వెల్లడించుకొనుటచే, కొంతమనోవిశ్రాంతి కలుగుటయు, వారిసానుభూతికిని యుపకారమునకును పాత్రులజేయుట ప్రసిద్ధమే. కావున నాదుఃఖమును జూచి కరుణగలవాడవై నాభర్తకీయుదంతము తప్పకచెప్పి మాబాధతొలగింపుమని తాత్పర్యము.

శ్లో॥ ఏతాదృగ్వాక్తతికథనతస్స్వాం పత్రంమామవజ్ఞా
పాత్రంనాప్యోచితమచిపరిజ్ఞానశూన్యాంనిబోధ
కామార్తఃకింనకథయతిభోఃకాలతస్సంయతాత్మా
వక్త్యేవాపత్రపమవికల స్వేహితంత్యక్తమానః॥

చ॥ పలుకులనిట్టివాక్యములవజ్ఞతకున్దగినట్టిదానిగా
దలపకునన్నుసూరి జనతాదరబు, ద్ధివిశేషశూన్యగా

జ. దవచింపఁజేది స్మరసంజ్వరుఁడక్కట త్యక్తమానుఁడై
పలుకుసుమా మనోరథము పత్రిపఁగాలము చేఁబద్ధుఁడై ॥ ౩౩॥

అన్వయ — ఏతాదృక్ = ఇటువంటి, వార్తతి = వాక్సమూహము యొక్క, కథనతః = చెప్పుటవలన, సాంప్రతం = ఇప్పుడు, మాం = నన్ను, అవజ్ఞాపాత్రం = తిరస్కరింపఁదగిన దానినిగాను, ఆరోచిత.....కాన్యాం, ఆరోచితమతి = పెద్దలకు తగినబుద్ధియొక్క, పరిజ్ఞాన = జ్ఞానముతో, కాన్యాం = కాన్యరాలనుగా, ననిబోధ = తలపకుము, భోః = ఓ మేఘుడా, కామార్తః = మన్మథపీడితుడు, కింనకథయతి = ఏమిచెప్పడు, కాలతః = కాలముబట్టి, సంయతాత్మా = బద్ధచిత్తుఁడై, త్యక్తమానః = వీడినయభిమానము కలవాడై, అవికలం = వికారము లేకుండా, అపత్రపం = పోయినసిగ్గుకలుగునట్లుగా, స్వేహితం = తనకోరికను, వక్త్యేవ = చెప్పనే చెప్పును,

తా — ఇట్టిలజ్జాకరంబులగు విషయములఁ జెప్పుటచె, యోగ్యతావిహీనురాలగను, తిరస్కారపాత్రముగను నన్నుతలచుటతగదు. కామార్తుడైనవాడు తనలాభముసే కోరుచు, నభిమానమువీడి, యుక్తాయుక్తవిచక్షణ చేయజాలక సిగ్గునువిడనాడి తనరహస్యముల వెల్లడించుకొనును.

"ఆరోచితమతి" "........ధీరత్వముచితజ్ఞతా.........చత్వారస్సహజాగుణాః" అనున్యాయంబున సహజగుణంబులగు నౌచిత్యాదుల కాలవైపరీత్యమువలని గలిగిన నీవియోగావస్థయందు కామార్తనగుటచే నొకవిధముగ నుల్లంఘించితిగాని బొత్తుగా నెఱుగననుకొనకుమనుట మఱియునిది "కామార్తాహిప్రకృతికృపణాశ్చేతనాచేతనేషు" అను పూర్వమేఘమున కాళిదాసుని వచనమును జ్ఞాపించుచున్నది.

శ్లో॥ యత్పాధీశప్రహితభిదురచ్ఛాపసంవీడితాత్మా
ముక్తైశ్శ్వాసైరశిశిరతరైర్దంతవాసోరుణాభం
కింస్వీత్కుర్వన్నతిమపివిభుంవక్తతేసప్రియోమే
నాడీలక్ష్మ్యాకృతిరసతాజ్ఞేయకామోఽద్యహంత॥

చ॥ పిడుగును బోలు శాపము కుబేరుఁడొసంగఁగ దుఃఖితాత్ముఁడై
కడువడిఁ జేడియాకృతిఁ గందఁగ నెఱ్ఱని మోవినల్లగా
నొడలు నసన్న నానరములొప్పఁగ నెక్కుడుఁ జాలి దాగనం
బడునొకొ, యానవాలిడఁగ వచ్చునొ రాదొకొ నాకుఁ జెప్పుమా॥

అర్థము—యక్షాధీశ.....తాత్మా, యక్షాధీశ=కుబేరుని చేత, ప్రహిత=ఇవ్వబడిన, భిదురచ్ఛాప=పిడుగువంటిశాపముచేత, పీడితాత్మా=బాధితాత్ముడై, ముక్తైః=విడువబడిన, అతితరతప్తైః=మిక్కిలివెచ్చని, శ్వాసైః=నిట్టూర్పులచేత, అరుణాభం=ఎఱ్ఱనికాంతిగల, దంతవాసః=అధరమును, అతిమషివిభం=మిక్కిలి కాటుక చేనల్లనిదానినిగా, కుర్వన్=చేయుచు, అద్య=ఇప్పుడు, మేసప్రియః=ఆనాప్రియుడు, నాడీలక్ష్యాకృతిః=నాళ్ళచేసూచింపతగిన ఆకృతికలవాడై, అరసతాక్షేయకాయః, అరసతా=కృశించుటచే, అక్షేయ=ఆనవాలుపట్ట శక్యముకాని, హంత=అయ్యో, వర్తతేకింస్విత్=ఉన్నాడుకాబోలును.

తా—పిడుగునుబోలి హఠాత్ప్రాప్తంబైన కుబేరశాపమువలన బాధితమైన మనస్సుగలవాడై, వెచ్చనినిట్టూర్పులచే నరుణంబగు తనయధరము కందుచుండ, నాహారాదులులేక కృశించిన కాయము గలవాడగుటచే నరములు బైటపడి యాన వాలు పట్టతగనట్టు మాఱురూపమును నొందినవానిగా నాభర్తను తలచుచున్నాను. 'మషివిభందంతవాసః' 'నాడీలక్ష్యాకృతి' ఇత్యాది విశేషణముల చేవిప్రలంభశృంగారవయములను నరతిక్రశతాద్యవస్థలును, శోకాదిస్థాయిభావములును నిశ్వాసాది వ్యభిచారభావములును వ్యక్తీకృతములగుచున్నవి. మఱియు నివిసమానావస్థయందుండి, తనభార్యనుగురించి చెప్పిన 'పద్మినీవాన్యరూపాం' (ఉ. మే 23) అనియు 'భిన్నవర్ణాధరోష్ఠం' (ఉ. మె. 24) అనియు చెప్పిన వాక్యముల జ్ఞాపకము చేయుచున్నది.

శ్లో॥ మన్నేత్రాంతర్విహితమహితేనాంజనేన ప్రకామం
నీలంతన్వాధరదళమహో గౌరవాలోకభీత్యా
చుంబంతీతం ప్రతిముహురహంకచ్చరత్వచ్యుతం వా
తస్మింతాదృగ్భువికపదవీక్ష్యాస్త్వితీహాంకరోమి।

చ॥ కనులనునున్నపై చెలఁగు కాటుకనాపతిమోవినంటఁగాఁ
గనిగురుతెవ్వరైనఁగనఁగానగు గౌరవహాని వానికం
చనిమదిలోఁదలంచి యధరామృతమానఁగఁ గజ్జలంబుపో
వెను మునుసౌఖ్యమిట్టిదిలభించునె యెన్నటికైనఁజెప్పమా॥౩౫॥

అర్థము—మత్ = నాయొక్క, నేత్రాంతః= నేత్రప్రాంతమున, విహిత= రచింపబడినదై, మహితేన=ఒప్పుచున్న, అంజనేన=కాటుకచేత, ప్రకామం= మిక్కిలి, నీలం=నల్లనైన (నేత్రచుంబనముచేత ననిభావము) తస్య=ఆప్రియుని యొక్క, తం అధరదళం= ఆచిగురుమోవిని, అథో= అటుతరువాతను బహిర్గమనానంతమని తాత్పర్యము. గౌరవాలోకభీత్యా, గౌరవ= గురుసమూహముయొక్క, ఆలోకభీత్యా= దర్శనభయముచేత, ప్రతిముహుః= మాటిమాటికి, చుంబంతీ=చుంబించుచున్నదాననై, అహం=నేను, కచ్చరత్వ చ్యుతం = పోయిన మారిన్యముకలదానినిగా, వ్యాతన్వం=చేసితిని. తాదృగ్భవుకపదవీ = అటువంటి మంగళప్రాప్తి, క్వ= ఎప్పుడు లేకఎక్కడ, అస్తి=అగును. ఇతి= ఈలాగునని ఈహాం=కోరికను కరోమి=చేయుచున్నాను.

తా—ఒకానొకప్పుడేకాంతమున నానాథుడు ముద్దిడుటకు యోగ్యస్థానమై కాటుకచేనలంకరింపబడిననాకన్గవనుముద్దిడ, నాతనిమోవిపైనంటిన కాటుకను పరులుచూచెదరేమో యను భీతిచే, పలుమరు నాతనిమోవి తేనియనానుటయందాశక్తి జూపి ముద్దిడుటచే నాయంజనముచేనైన కళంకమును పోగొట్టితిని. అట్టి శుభమైనకాలము మరలనాకెప్పుడు సంప్రాప్తమగునోకదా.

శ్లో॥ త్వద్విశ్లేషానలవిలయనేమానసే మేప్రభూతా
న్సంకల్పాంస్త్రాన్నతివిషయకానుల్లికానిజ్వాలంతి
గాఢాశ్లేషప్రణయనవిధాలబ్ధనంప్రార్థితార్థా
చూర్ణీకర్తుంహిదయితయతేతేనివేద్యం కిమస్తి॥

చ॥ జలధర! నీకుఁజెప్పుటకు సందియమేమి? వియోగవహ్నికిన్
నిలయముగాఁగనామది జనించుచుబిట్టుగఁ బ్రజ్వలించిని

ప్రజ్వలవలెఁ గాల్చుచుండు సంభోగమనోరథపంక్తి నీదు కౌ
గిళులనశింపఁ జేయఁ గమకించితి నా దయ [illegible] జెప్పను!! 3౬॥

అర్థము—దయిత=ఓప్రియుఁడా, త్వద్విశ్లేషానలనిలయనె= నీవిరహాగ్నికిస్థానమైన, మేమానసె=నామనస్సునందు, ప్రభూతాన్=పుట్టినట్టియు, జ్వలంతి=మండుచున్నట్టియు, ఉల్కాకాని=కొరవులైనట్టియు, రతివిషయకాన్=సంభోగసంబంధులగు తాన్ తాన్ సంకల్పాన్=ఆయామనోరథములను, గాఢాశ్లేష......తార్థా గాఢాశ్లేష=గాఢాలింగనముయొక్క, ప్రణయన=చేయుటయొక్క, నిర్వ=రీతిచేత లబ్ధ=పొందబడిన, సంప్రార్థితార్థా= కోరికలుకలదాననై= చూర్ణీకర్తుం=పొడిచేయుటకొఱకు, ఆకొరవులనునశింపఁజేయుటకొఱకు, యత్నె=యత్నించుచున్నాను కావునయిటులని, తే=నీకు, (మేఘునికనుట) అనివేద్యం=చెప్పతగనిది, కిం=ఏమున్నది.

తా—విరహాగ్నిచే నెఱయుచున్న మనస్సునందు పుట్టి ప్రజ్వలించుచున్నని ప్పుకణికలవంటి యాసంభోగ సంకల్పములను నీ గాఢాలింగనముచే కృతార్థురాలనై నశింపజేయుటకై కోరుచున్నాను. మనమునకు సంతాపకరములగుటచే సంకల్పములకు నుల్కాకములకునుపమేయోపమేయభావము. చూర్ణీకరణమువలన కొరవులునశింగ నట్లు నిన్నెడబాసినపుడు నామనమున గలిగెడికోర్కెలు సంతాపహేతువులుగాన, నీసంయోగముచె నాసంతాపమును నశింపకేయ నెంచితిననితనభర్తనుద్దేశించి మేఘునితో చెప్పెననుట. మాకుప్రాణదాతవగు మేఘుమా ! యీసందర్భమున నీతోచెప్పకూడనిదెద్దికలదు.

“ సంకల్పాన్......ఉల్కాకాని ” కాళిదాసుని యుత్తరమేఘమున॥ సంభోగంవాహ్యాదయనిహితారంభమాస్వాదయంతీ (ఉ. మె. శ్లో 27) ఇత్యాది వాక్యములచే, తన ప్రియురాలిమనంబున నుద్భవించు ఆలింగనచుంబన విషయక మనోరథంబు లామెకు కాలయాపన కనుకూలించునని యక్షుడు మేఘునితోఁ జెప్పియున్నాడు. కాని అట్టి సంకల్పములు మనోరథమాత్రంబులే యగుటవలన, ప్రథమమున కాలయాపనకై యుద్దేశింపబడినను, తుదకామె కవియుల్కాకంబులవలె సంతాపజనకంబులైనవని తెలియజేయుచున్నదివలె నున్నది.

శ్లో॥ ప్రాణాస్స్యుశ్చేద్భవతి భవుకశ్రేణిసంవీక్షితేతి
జ్ఞాత్వా వాక్యం ప్రమితివిషయం చిన్తయన్తీసమన్తాత్
త్వద్విశ్లేషోదితవిపులశుచ్ఝర్ఝరీకృచ్ఛ్రకృచ్ఛ్రా
త్సోఢా భావీప్సితశుభధియా చక్రవాక్యేవరాత్రిః॥

చ॥ బ్రతికినఁ బొందనయ్యెడు శుభంబులు పెక్కు లటంచు పెద్దలం
చితగతిఁ బల్కు బల్కులను చిత్తమునందలపోసి త్వద్వియో
గతతశుచోగ్రనిర్ఝరిని గష్టముచే సహియించి భావియీ
ప్సితములఁ గోరి రాత్రికయి వేచు రథాంగిని బోలియుంటిగా॥ ౩౭

అర్థము—ప్రాణాః=ప్రాణములు, స్యుశ్చేత్= ఉండినట్లయిన, భవుక శ్రేణిసంవీక్షితా= శుభపరంపరనుపొందువాడు, భవతి= అనుచున్నాడు. ఇతి= ఈలాగనెడి, ప్రమితివిషయం= అనుభవవిషయమగు, వాక్యం= వాక్యమును, జ్ఞాత్వా= తెలిసికొని, సమన్తాత్=చాలమారము, చింతయంతీ=ఆలోచించినదానను, అభూత్=అయితిని, త్వద్విశ్లే......నిర్ఝరీ, త్వద్విశ్లేష=నిన్నెడబాయుటవలన, ఉదిత=సంభవించిన, విపుల=విస్తారమైన శుచ్ఝర్ఝరీ= దుఃఖప్రవాహము, భావీప్సిత శుభధియా= భావి= రాగల, ఈప్సిత= ఇష్టమైన, శుభ= సుఖములయందలి, ధియా=బుద్ధిచేతను, చక్రవాక్యా= చక్రవాకాంగనచేతను, రాత్రిరివ= రాత్రివలెనే, కృఛ్రకృఛ్రాత్= అతికష్టముచేత, సోఢా= సహింపబడినది.

తా—'జీవన్భద్రాణిపశ్యతీ' యనునార్యోక్తి ననుభవమునకు తెచ్చుకొని భావిశుభముల నిరీక్షించుచూ, నీవియోగమువలన సంప్రాప్తంబైన నీవిపులంబగు దుఃఖప్రవాహమును చక్రవాకాంగన తనకు వియోగకారణంబగు రాత్రిని ప్రాతఃకాలమున తిరిగిసుఖముల బడయవచ్చునను యాశచేనెట్లు గడపుచుండునో, యట్లే శాపావసానంబున భవత్సమాగమసుఖాశాబద్ధురాలనై, యతికష్టముచే తరింపనుంకించుచున్నాను.

'భవుకశ్రేణి సంవీక్షితా' వాల్మీకంబున సీతయాంజనేయులచే 'జీవన్భద్రాణిపశ్యతి' అను న్యాయంబున నీపునస్సమాగమాశచే బ్రతికియుంటినని రామునకు సందేశము పంపినట్లు తెలియుచున్నది. అట్లనే యీయక్షాంగనయును, నట్టివా

ర్త నే వంపదలచినట్లును,యక్షుడుచెప్పినట్లాశాబంధమే వియోగమున స్త్రీలజీవితము నరికట్టుచున్నదనియు, నీమాటలవలన విశదమగుచున్నది. "చక్రవాక్యేవరాత్రిః" మేఘసందేశమున "మాసీభూతేమయిసహచరే చక్రవాకీమివైకాం" (ఉ. మే. 23) అని యక్షుడు నీమెయవస్థ నిట్లె తలచియున్నాడు.

శ్లో॥ జానీషేత్వంతు నవిదితం మామకంఛందవృత్తం
జ్ఞాతేస్వీయాశయనిగదనం దీపవచ్చంద్రికాయాం
తస్మాత్ప్రాజ్యం వచనమిహనోవచ్మి కింతేనిగాద్యం
తుల్యావస్థా ఖలుతే వచమే దైవక్లుప్తానితాంతం॥

చ॥ ఎఱుగుదువీవు సర్వమునికేమివచించెద నాదుచిత్తమీ
వెఱిగినదేకదా యదియిప్పుడుచెప్పుట గవ్వవెన్నెలన్
బఱపినయట్లు దైవగతివచ్చిన నీవిరహార్తిగుందుటి
ద్దఱికిసమానమౌట మదిదల్పనుచెప్పఁగ నించుకేనియున్॥ ౩౨॥

అర్థము—త్వం=నీవు, జానీషే=ఎఱుగుదువు, మామకం=నాదైన, ఛందవృత్తం=మనోవ్యాపారము, తవ=నీకు, నవిదితం=తెలియకయుండునా, జ్ఞాతే=తెలియబడినదగుచుండగా, స్వీయాశయనిగదనం=తనయభిప్రాయముచెప్పుట, చంద్రికాయాం=వెన్నెలయందు, దీపవత్=దీపమువంటిది, తస్మాత్=అందువలన, ప్రాజ్యం=విస్తారముగా, వచనం =మాటను, ఇహ = ఇప్పుడు, నోవచ్మి = చెప్పను. తే = నీకు, నిగాద్యం = చెప్పదగినది, కిం = ఏమున్నది, నితాంతః = మిక్కిలి, తే = నీకునూ, మె = నాకునూ, తుల్యా = సమానమైన, అవస్థా=దశ, దైవక్లుప్తా=దైవముచేఁ జేయబడినది.

తా—సర్వము నెఱింగిన నీకు నామనోవృత్తము మఱలదెలియజెప్పుట వెన్నెలలోదీపంబిడినయట్లు విఫలమేగాన నింకనేజెప్పదగినదెద్దియు గానరాదు. దైవయోగమున ప్రాప్తించిన నీవియోగమున మనమిరువురము సమానదుఃఖమునే యనుభవించుచూ సమానాభిప్రాయములుగల వారమగుటచే నేచెప్పవలసినదేమున్నది. "మామకంఛందవృత్తంనవిదితంకిం" అని చెప్పుట యక్షుడు మేఘునితో "నిశ్వా

సానాం అశేశితయా ఛిన్నవర్ణాధరోష్ఠం '' ఇత్యాదికముచే తనప్రియురాలి రూపా వేకము 'సంభోగంవాహృదయనిహితా రంభమాస్వాదయంతీ ' త్యాదికముచే నా మెభావావేకమును తనమనోనేత్రంబున గుర్తెఱింగినవానివోలె నాయాదశలనూహించే వర్ణించిచెప్పి ప్రియురాలికి జీవితాశగల్పించుటకై వానినిపంపగా, నట్టివానికి నిజము గాతదవస్థకే పాల్పడియున్న నిపెతనస్థితిని తిరిగిచెప్పుటయనవసరమనిచెప్పుచున్నది.

శ్లో॥ నీహారార్తౌగతవతివనీ శ్రీతనూజాప్రసంగం
గ్రీష్మేఽతీతేతదనువరటా మానసంసారసేశం
ఘస్రేఽతీతేకుముదినీకైరవాప్తంయథాహం
శాపస్యాంతేత్వదభిగమనం కామయేదుర్బలాత్మా॥

చ॥ వనసతీయంచుకాలమెడఁబాసివసంతునిగోరునట్లుగా
చనగను గ్రీష్మమావరట చయ్యనమానసమేగునట్లుగా
దివముగతింపఁగాఁగలువ తీగెశశాంకునిగోరినట్లు నే
నునుజనశాపకాలమునినుంగననెంచెదదుర్బలాత్మనై॥ ౩౯॥

అర్థము—నీహారార్తౌ = హేమంతఋతువు, గతవతి = వెళ్ళినదగుచుండగ, వనీ = వనము, శ్రీతనూజాప్రసంగం = మన్మధునకుస్నేహితుడైన వసంతుని సంబంధమును. గ్రీష్మే = గ్రీష్మకాలము, అతీతే=గడచినదగుచుండగా, తదను=వర్ష కాలమందు, వరటా=హంసాంగన సారశేశం=సరశ్రేష్ఠమగు, మానసం=మానస సరస్సునున్నా, ఘస్రే=పగలు, అతీతే=గడచినదగుచుండగా, కుముదినీ=కలువ తీగె, కైరవాప్తం=చంద్రునిని, యథాఖలు=ఏవిధముగానో, ఆప్రకారముగానే, దుర్బలాత్మా=కృశించిన, అహం=నేను, శాపస్యాంతే=శాపావసానమున, త్వద భిగమనం=నీరాకను, కామయే=కోరుచున్నాను.

తా—ఆకురాలుకాలమందు కృశించినవని వసంతకాలమును, గ్రీష్మముగడ చినదగుచుండగా వర్షకాలమున హంసమానససరస్సునున్నపగలుకాంతిహీనమైయు న్న కలువతీగె, రాత్రిరి చంద్రుని యాశించినట్లును, శాపాంతమున నీసంయోగము నాశించియున్నదానను. వర్షకాలమందు హంసలకు, ఇతరప్రదేశముల వర్షపునీరు రోగహేతువుగాన మానస సరోవరమునకేగునని ప్రసిద్ధి.

శ్లో॥ మద్వాక్యేన ప్రియసహచరం మత్ప్రణామాళిపూర్వం
క్షిప్రంగత్వా కథయతమిహోజ్జీవయాతిప్రయత్నాత్
పశ్చాద్వర్షాచలనయనయా భుక్తయా భూరికాలా
త్సంగమ్యేష్టాన్యనుభవశుభాన్యద్యవత్సప్రయాహి॥

చ॥ ఘనచనుమా వడిన్ పతిని గాంచుము చెప్పుము ముందు సాధువం
దనముల యత్నపూర్వకమునన్ బ్రతికింపుము నాదు కోటికే
చని గనువర్షకాలమను చానను గూడియు సౌఖ్యమందు మో
తనయసుఖంబులం గని ముదంబును బొందుము పొమ్ము వేగమే ౪౦॥

అర్థము—మద్వాక్యేన = నామాటచేతను, ప్రియసహచరం = నాథ్రుని, మత్ప్రణామాళి పూర్వం = నానమస్కారపరంపర పూర్వమందుగలుగునట్లు, నమస్కారపూర్వకముగ, క్షిప్రం = శీఘ్రముగా, గత్వా = వెళ్ళి, కథయ = చెప్పుమా, తం = ఆనాథ్రుని, అతిప్రయత్నాత్ = మిక్కిలియత్నమువలన, ఇహ = ఇప్పుడు, ఉజ్జీవయ = బ్రతికింపుమా. పశ్చాత్ = అనంతరమందు, వత్స = ఓ మేఘుడా, భూరికాలాత్ = చాలకాలముక్రిందట, భుక్తయా = అనుభవింపబడిన, వర్షాచలనయనయా = వర్షా = వర్షకాలమనెడి, చలనయనయా = స్త్రీతో, సంగమ్య = కలుసుకొని, ఇష్టానిశుభాని = ఇష్టములైన శుభములను, అనుభవ = అనుభవింపుమా. అద్య = ఇప్పుడే, ప్రయాహి = వెళ్లుమా.

తా—ఓ మేఘుడా! నీవాయక్షునిజూచిముందుగా నానమస్కారములఁజెప్పి నేనింతకుమున్ను నీతోఁజెప్పిన రహస్యములై విశ్వాసార్హములైన వాక్యములను, వియోగావస్థయందు కృశించినవాని రూపాదులమనమునభావించినప్పుడెల్ల నేఁజెందు దుఃఖమునున్నా (అనగా=మదూహ్యాణా "యక్షాధీశపరిహితశ్చేదిదం" ఇత్యాపి శ్లోకాభిప్రాయమను) శీఘ్రముగా నాప్రియునికి విశదపఱచి మైల్లైనవానిని బ్రతికింపుము. అనంతరము మాకుపకారమొనర్చుటకుగా చిరకాలమునుండి నిన్నెడబాసిన వర్షాంగననుగూడి సర్వదా సుఖించుచుండుము. సత్వరంబుగజనుము.

"ఉజ్జీవయాతిప్రయత్నాత్" మేఘుడు చెప్పినట్లింతకుమున్నే యున్మాదావస్థజెందియున్న యక్షుడు వర్షాకాలము వియోగులకు మృత్యుప్రదంబగుటచే, మా

ర్వాద్యవస్థల జెందెయుండునని తలంచి, తనక్షేమవృత్తాంతము నుపదేశపదేశ చెప్పి యె క్కైన మాటలతో లగించి ధైర్యముకలవానిగా జేయుమని చెప్పుచున్నది, "వర్షాచల నయనయా...సంగవ్య" పరదేవత, మేము పూర్వజన్మమున దంపతుల నెడబాపు టచే నిట్టి దుఃఖముసంప్రాప్తమైనట్లు చెప్పినది గావున నిపుడు మాకుపకారమునకై నీభార్య నెడబాసితివి గాన నట్టిదోషము మఱల మాకు సంప్రాప్తింపకుండునటుల ను, మఱియు నీవియోగావస్థయందు నేననుభవించు దుఃఖము నిన్ను విడచియున్న పర్యాంతమైనలేకుండునట్లుగను, నీవుశీఘ్రమెపోయి యామెను కలునుకొమ్మని. త్వర పెట్టుచున్నది, "శుభాన్యనుభవ, వత్స" ఇత్యాదివాక్యములచే తనకు ప్రాణదాన మొసంగుటచే నామేఘుని పుత్రునిగాఁదలచి యాశీర్వాదమొనర్చుచు తనవృత్తాంత ము నుపసంహరించుచున్నది.

శ్లో॥ ఇత్యాఖ్యాతం ప్రియతమసఖం సాధుసమ్మాన్యరత్నై
ర్విద్యుద్యోషారుచికరపదైర్విస్మయాధానదక్షైః
సఖ్యాసాకం ప్రముదితమనాః పూర్వవద్రమ్యవృత్తా
కాష్ఠాఃకల్పానివచగమయన్త్యేవతత్రోపభృష్టా॥

చ॥ పలుకుచుభర్తృమిత్రుఁడగు వారిదుఁగూర్చి ప్రియంబునట్లు చం
చలయనుకాంతకచ్చెరువు సల్పెడువస్తువు లిచ్చికొన్కగా
జెలఁగుచునాళితోఁగలసి, చిత్తమునన్ నిముసంబుకల్పమై
వలగొనరమ్యవృత్తయయి, భాసిలెపూర్వపురీతినొప్పగన్॥ ౧౧॥

అర్థము — ఇతి = ఈలాగున, ప్రియతమసఖం = తనభర్తకు స్నేహితుడైన, తం = ఆమేఘునిగూర్చి, ఉక్త్వా = చెప్పి, విద్యుద్యోషారుచికరపదైః, విద్యుద్యోషా = మెఱుపనెడిస్త్రీకి, రుచికరపదైః = సంతోషకరములైనట్టియు, విస్మయాధానదక్షైః = ఆశ్చర్యమును పుట్టించుటయందు సమర్థములైనట్టియు, రత్నైః = శ్రేష్ఠవస్తువులచే తను, సాధు = బాగుగా, సమ్మాన్య = గౌరవించి, సఖ్యాసాకం = తనచెలికత్తెతో కూ డా, ప్రముదితమనాః = సంతోషించినమనస్సుకలదై, పూర్వవత్ = మునుపటివలె నే, రమ్యవృత్తా = సత్కాలక్షేపముగలదై, కాష్ఠాః = అల్పకాలమును, కల్పానివ = కల్ప

ములవలె, గమయంతీ=గడుప్రమన్నదై, పరిహృష్టఇవ= సంతోషము కలదివలెనే, తస్థౌ=ఉండెను.

తా—ఈవిధముగా మేఘునితోఁ జెప్పి మెయుపదేశిడియక్షునిసహచరిని సుగలయూశ్చర్యజనకములగు కానుకలచేబహుమానించి, తనభర్త వృత్తాంతము దెలిసె నాయుని తనచెలికత్తియతోఁగూడి సంతసించి, మునుపటివలెనే పరదేశతాపూజనల్లుచు నిటు సమొకకల్పముగడపుచు సంతోషముకలదానివలెనే యుండెను.

''విద్యు......పదైః సమ్మాన్య'' మేఘుడుయక్షసహచరియను మెయుపులతో కూడజనినట్లు ''విద్యుద్దామస్ఫురితచకితైః'' (పూ. మే. 39) ఇత్యాదులచె తెలియుచున్నది. కావుననిచ్చట నీయక్షాంగన సమీపమందున్న మేఘునిసహచరియను నాకి ద్యుద్యోషను సత్కరించినట్లును, వెనుకటి 40 వ శ్లోకమునచెప్పిన వక్షాచలనయన అదిఇంకనూ ఆషాఢమాస మేగనుక వర్షఋతువురాకుండుటచే దూరమందుండెగాష్ర న శీఘ్రముగాబోయికలసి సుఖించుమనియు చెప్పినట్లును స్పష్టమగుచున్నది.

శ్లో॥ యక్షామోదోదయకరకథాలాభసంతుష్టచేతా
స్తత్సన్మానాచ్ఛశభృదుదయాదుత్కటానందవార్ధిః
స్వప్రస్థానోచితసుసుహితామంత్రిణాం కాంతవర్ణం
కుర్వాణోఽయం జలభృదకరోద్గర్జితం వర్జితాధిః॥

చ॥ ఘనుఁడాయక్షుదావహంబగున వాక్యార్థముదంబందిత
ద్వనితాదత్తబహూకృతోడు పలసత్సంతోషవార్ధీశుఁడై
వినియక్షాంగనసచ్చరిత్రముమదిన్ బేర్మించియాదేవిచే
జనఁగానాజ్ఞనుగోరినట్టు లొకగర్జంజేసె శ్రావ్యంబుగాఁ॥ ౪౨॥

అర్థము—యక్షా.........చేతాః, యక్ష=యక్షునకు, ఆమోదోదయకర=సంతోషకరమైన, కథ=వృత్తాంతముయొక్క, లాభ=ప్రాప్తిచే, సంతుష్ట=సంతోషించిన, చేతాః=మనస్సుగలిగినట్టియు, తత్సమ్మానాత్=ఆయక్షకాంతజేసినబహుమానమనెడు, శశభృదుదయాత్=చంద్రోదయమువలన, ఉత్కటానందవార్ధిః=ఉప్పొంగినసంతోషసముద్రముగలవాడునగు, అయంజలభృత్=ఈమేఘుడు, వర్జితా

శీ=సుర్యోత్తరశ్రీనయమనోవ్యథలేనివాడై, స్వప్రస్థాన= తనబయలుదేరుటకు, ఉచితే=యోగ్యమై, సుమహిత=ఒప్పుచున్న, ఆమంత్రణం= సెలవుకొనుటవిషయముగ, కాంతవస్తం=మంచివాక్యమును, కుర్వాణం= చేయుచున్నవానివలె, గర్జితం= గర్జనమును, అకరోత్=చేసెను.

తా—యక్షునకు సంతోషకరమగు వార్తలభించుటచేతను, యక్షకాంతయొసర్చిన సన్మానమునను, మిగులసంతసించినవాడై మేఘుడు, తానుబయలుదేరునపుడు సెలవుపుచ్చుకొను వాక్యమాయుననట్లు గర్జనముచేసెను. ఇచ్చట మేఘునికి స్వాభావికమగు గర్జనము యక్షకాంతవలన ననుజ్ఞపుచ్చుకొను వాక్యమువలె నుత్ప్రేక్షింపఁబడెను.

శ్లో॥ తత్ప్రాగుక్తాయనగతివశస్తత్రతత్రాతిచిత్రా
ణ్యాతన్వానోంబకవిషయతాంతద్వితీయాగుణౌఘాన్
తత్సంపత్తింమనసికలయశ్చిత్రకూటంసమేత్యా
ద్రాక్షీద్యక్షంవిరహకృశతాక్షిప్తబాలేందుపక్షం॥

చ॥ మును పాయక్షుఁడు సెప్పుమార్గమున నేపొల్పొంద గాఁబోవుచున్
గను పట్టఁ జేత్రములందు యక్షయువతీకళ్యాణ చారిత్రముల్
ధనసంపత్తియుఁ లోఁదలంచుచుఁ జడిఁ దా చిత్రకూటంబునన్
గనె బాలేందుని రీతి యక్షు విరహాగ్రాకృశున్ సుందరున్॥ ౭౩

అర్థము—తత్ప్రాగు......వశః తత్=ఆయక్షునిచేత, ప్రాగుక్త=పూర్వమందు చెప్పబడిన, అయన=మార్గమందు, గతి=నడకను, వశః=వశుడై, తత్రతత్ర= అక్కడక్కడను, అతిచిత్రాణి=విశేషములగు చమత్కారములను అంబకవిషయతాం= దృగ్గోచరమును, ఆతన్వానః=చేయుచున్నవాడై తద్వితీయాగుణౌఘాన్= ఆయక్షభార్యగుణసమూహములను, తత్సంపత్తిం= వారిసంపదను, మనసి=మనస్సునందు, కలయన్= తలఁచుకొనుచు, చిత్రకూటం—ఆచిత్రకూటపర్వతమును, సమేత్య=పొంది, విరహ......పక్షం, విరహముచేతనైన, కృశత, కృశత్వముచేత ఆక్షిప్త=తిరస్కరింపబడిన, బాలేందుపక్షం= బాలచంద్రునిరీతి గలిగినట్టి, యక్షం= ఆయక్షుని, అద్రాక్షీత్=చూచెను.

తా—పూర్వమున నాయకునిచే 'మార్గంతావచ్ఛృణుకథయతః' ఇత్యాది శ్లోకములఁ జెప్పబడిన మార్గమునుబట్టి పశ్చిమమున తొందరచే వచ్చియుండుటచే చూచుటకువీలులేక విడువఁబడిన యా యాచమతాకారముల నిప్పుడు సావకాశముగ జూచుచున్నవాడై, యాయక్షభార్యగుణాతిశయమును, సంపత్సమృద్ధిని మనమున శంకించుచూ చిత్రకూటపర్వతముఁజేరి బాలచంద్రునివలె కృశించియున్న నాయకుని యాకారమును జూచెను.

శ్లో॥ క్లాంతంవృష్టేరననుగమత స్తద్వియోగేన కామం
సస్యక్షేత్రంబిసమివరవిద్యోతసన్తాపితాంగం
గర్తేస్ఫీతేనిపతితమివక్షీబమాతంగనాథం
సత్వోద్రేకక్షయకరజరాశ్లిష్టకంఠీరవాభం॥

చ॥ వానలులేమివాఁడి చనుపైరులఁబోలి, గభ స్తివేడిమిన్
మ్లానతగాంచినట్టి బిసమాయనశుష్కతగాంచి, మోదమున్
గానకకూలినట్టి కరినాథునిరీతి కృశించివృద్ధతన్
హీనబలప్రభావమయి యేపునశించుమృగేంద్రుఁడోయనన్॥ ౧౪

అర్థము—వృష్టేః=వర్షముయొక్క, అననుగమతః= లేకుండుటవలన, తద్వియోగేన=ఆవియోగమువలన, కామం=బాగుగ, క్లాంతం=వాడిన, సస్యక్షేత్రం=పైరువలెను, రవి.........తాంగం, రవి=సూర్యునియొక్క, ద్యోత=కాంతిచేతను, సంతాపితాంగం=వాడిపోయిన స్వరూపముగల, బిసమివ = తామరతూడువలెను, స్ఫీతే=గొప్పదియగు, గర్తే=గోతియందు, నిపతితం=పడిన, క్షీబమాతంగనాథం= మదపుటేనుగువలెనున్నా, సత్వ=బలముయొక్క, ఉద్రేక=అతిశయమునకు, క్షయకర=నాశకరమైన, జర=ముసలితనముతో, ఆశ్లిష్ట=కూడుకొనిన, కంఠీరవాభం= సింహమువలెనున్నవానిని, అద్రాక్షీత్ అనిపైకి యన్వయము ఇవియక్షునికి విశేషణములు.

తా—మేఘుడు వెళ్ళిచూచునప్పటి కాయక్షుడు, వర్షములేక యెండిన పొలమువలెను, ఎండచేవాడిన తామరతూటివలెను, ఓద (ఏనుగులనుపట్టుటకు గొయ్యి)

మంచుచదసులొంగిన మచపుమేనుగువలెను ముపలితనముచే బలహీనమగు సింహముపలె నున్నవాడు.

శ్లో॥ లోపాముద్రాసహచరకరగ్రస్తపాథోనిధానం
బాణాశ్రేణీశరణకరణాక్షిప్తకల్మాషకాయం
నీలాంభోభృచ్ఛకలవికలద్యోతపీయూషపాదం
రాహుస్ఫూర్త్యాదివనిహతగోవిభ్రమంపద్మబంధుం॥

చ॥ కలశజహస్తసంగ్రథితకంధినిబోలి, వినీలకాంతిసం
కలితపయోదఖండములు గ్రమ్మినచందురుబోలిరాహు దం
ష్ట్రలజగిబాయునట్టికిరణంబులుగలిగినసూర్యుబోలియు\
సీలుగునఁగంటకావనివసించెను మానినమానజింతచేఁ ౧౫

అర్థము—లోపాముద్రా.........నిధానం, లోపాముద్రాసహచర=అగస్త్యమహామునియొక్క, కర=హస్తముచేత, గ్రస్త=గ్రహింపబడిన, పాథోనిధానం=సముద్రమువలెనున్నవాడును, బాణాశ్రేణీ.........కాయం, బాణాశ్రేణీ=ముళ్లచెట్లవరుసకు, శరణ=ఉనికిపట్టయిన, కరణ=క్షేత్రమందు, ఆక్షిప్త=ఉంచబడినదినగుకనే, కల్మాష=మలినమైన, కాయం=శరీరముకలవాడును, నీలాంభో...పాదం, నీలాంభోభృత్=నల్లమబ్బులయొక్క, శకల=ఖండములచేతను, వికల=వికారయుక్తమైన, ద్యోత=కాంతిగలిగిన, పీయూషపాదం=చంద్రునివలెనున్నవాడును, రాహుస్ఫూర్త్యా=గ్రహణమువలన, నిహత=పోయిన, గోవిభ్రమం=కిరణములవిలాసముగల, పద్మబంధుం=సూర్యునివలెనున్నవాడును.

తా—విరహబాధచేనాయత్తుడు, అగస్త్యచులుకగతుడైనసముద్రునివలెచిక్కినవాడును, ఉన్మాదావస్థయందుకంటకప్రదేశముల పరుండుటచేమలినమైనశరీరముకలవాడును, నల్లనిచిన్నచిన్నమబ్బులచే క్రమ్మకొనబడినవాడై ప్రకాశముతగ్గినచంద్రునివలెనున్నవాడును, గ్రహణసమయమున కాంతిశూన్యుడగు సూర్యునివలెనున్నవాడు.

శ్లో॥ వన్యామార్గాగమనచరణా లగ్నతత్కంటకాళిం
నానాభూమీశయనజకిణశ్రేణికాదంతురాంగం

ప్రాతశ్చోరాపహృతసకల శ్రీరాకాశశాంకా
వస్థాపన్నం శిశిరహృతతత్పత్ర జాతం యథాగం॥

చ॥ వనులనమార్గసంచరణ, బాదములందిగబడ్డముండ్లఘా
మినిపడిదొర్లుటన్ మివుల, మేనునఁగాఁచిన కాయలుంటచే
గనలినవాని, సత్కళలఁ, గల్యహరించిన చంద్రుమైవడిన్
గనుగొనెనాకురాలిన, నగంబనయక్షుని మేఘుఁడచ్చటన్॥ ౮౬

అర్థము—వన్యా......కాళిం, వన్యా=అడవియందైన, అమార్గ= మార్గములేనిచోట్లను, ఆగమన=నడుచుటచే, చరణాలగ్న=పాదములయందు గ్రుచ్చుకొనిన, తత్కంటకాళిం=ఆయడవిముళ్ళుకలవానును, నానాభూమి=వివిధప్రదేశముల, శయన=పరుండుటవలన జ=పుట్టిన, కిణ=కాయలయొక్క, శ్రేణికా=వరుసచే, దంతుర=ఎచ్చుతగ్గైన, అంగం= శరీరము కలవానును. ప్రాతః...పన్నం, ప్రాతః=ప్రాతఃకాలమనెడు, చోర=దొంగచేత, అపహృత=అపహరింపఁబడిన, సకలశ్రీక=కళలనెడు సంపత్తుతో గూడిన, రాకాశశాంక=పూర్ణచంద్రునియొక్క, అవస్థాపన్నం=దశనుపొందినవాడును, శిశిరహృత=శిశిరఋతువునందు రాల్పఁబడిన, తత్పత్రజాతం= ఆయాకులగుంపు గలిగిన, అగంయథా= చెట్టువలె నున్నవాడును

తా—మఱియు నున్మాదవశంబున యడవియందు త్రోవలేనిచోట్ల సంచరించుటచే కంటకపీడితములగు పాదములు గలిగినట్టియు, నచ్చటచ్చటమూర్ఛచే శిలాప్రదేశములపడి పొర్లాడుటచేనుబ్బి కాయలుకాచిన శరీరము గలిగినట్టియు, ప్రాతఃకాలమున కాంతి రహితమైన పూర్ణచంద్రునివలెను ఆకురాలు కాలమందలి వృక్షమువలెనున్న నాయక్షుని జూచెను.

శ్లో॥ పశ్యన్నేవంవ్యతనుతమతౌచింతయాసంవృతాత్మా
సోయంశక్రస్యచవరవధూరస్యతద్యోషితశ్చ
భోగాస్వాదక్రమనిగదనేశక్తరూపప్రబోధా
దుష్టావస్థాబతహతవిధేరాగతాచైతయోర్హా॥

చ॥ జలముఁడుయక్షుఁగాంచియిటు స్వాంతమునందల పోసెయక్షుఁడా
బలపరిపంథిభాగ్యమును వానిసతీమణి యింద్రుకరాణికిన్
గలిగినరూపసంపద సుఖంబులఁదెల్పఁగఁ జాలువారికిన్
గలిగెను దైవయోగమున గష్టములంచుఁ గలంగినెమ్మదిన్॥ ౮౭

అర్థము—పశ్యన్=చూచుచునే, చింతయా=దుఃఖమును, సంవృతాత్మా=కూడుకొనినవాఁడగు మేఘుఁడు, మతౌ=బుద్ధియందు, ఏవం= ఈచెప్పబోవు ప్రకారము, వ్యతనుత = చేసెను (తలచెననుట) సోయం=అట్టి ఈ యక్షుడు, శక్రస్య చ=దేవేంద్రునియొక్కయు, అస్య=ఈయక్షునియొక్క,పరవధూః=భార్య, తద్యోషితశ్చ=అయింద్రునిభార్యయగు శచీదేవియొక్కయు, భోగాస్వాదక్రమనిగదనే, భోగ=అనుభవములయొక్క, ఆస్వాద=రుచియొక్క, క్రమ=రీతిని, నిగదనే=చెప్పుటయందు, శక్త=సమర్థమైన, రూప=సౌందర్యమును, పరిబోధా=జ్ఞానమునుకలవారుగానున్నారు, హతవిధేః=దౌర్భాగ్యము వలన, ఏతయోః=వీరికి, దుష్టావస్థా=దుర్దశ, ఆగతా హాబత=అయ్యోవచ్చెగదా!

తా—అట్టియక్షునిజూచుచునే, ఓహో! యీయక్షుఁడు నీయక్షాంగనయు, నింద్రునియొక్కయుశచీదేవియొక్కయు భోగసంపత్తుయొక్క యనుభవంబిట్టిదిగదాయని తెలియఁజేయు సామర్థ్యముగల సౌందర్యభోగములగలవారు. ఆహా ఇట్టివారికిని ఎట్టిదురవస్థ సంభవించెనని మేఘుఁడు తనలోతాను చింతించెననితాత్పర్యము.

శ్లో॥ వృంతస్స్రోస్వృకురుత మహార్ఘ్యప్రసూనాంచితాయాం
తచ్ఛాయాయాం ప్రచురతరతత్కంటకానీతబాధాం
సంప్రత్యేతౌకఠినవిషమక్షోణిదేశేశయాతే
కింవాకార్యంస్వవిరచితదుష్కర్మణి ప్రాణిజాతే॥

చ॥ తలిరులశయ్యవృంతములతాకునకోర్వక పూర్వమెంతయున్
గలఁతనుజెందు వారిపుడనారతమీకఠినంపునేలపై
నలుగులబోలుఖుండులన, నాస్తరణంబుగఁబండిగుందఁగా
వలసెనుజంతుసంతతికవార్యముగాదె పురాకృతంబిలన్॥ ౮౮

అర్థము—మహార్హ=మిక్కిలివిలువగల, ప్రసూన=పుష్పములచే, అంచిత=ఒప్పుచున్న, తచ్ఛయ్యాయాం=వారిపక్కయందు, వృంతస్పర్శోపి=తొడిమె తాకుటయును, ప్రచుర........హితబాధాం, పరిచరతర=మిక్కిలి అధికమైన, తత్కంటకా=ఆముళ్లచే, అనీతిబాధాం=చేయబడినబాధను, అనురత=చేసెనో సంప్రతి=ఇప్పుడు, ఏతౌ=అట్టివీరిద్దరు, కఠిన=కట్టిదై, విషమ=ఎచ్చుతగ్గైన, క్షోణిదేశే=భూప్రదేశమున, శయానౌ=శయనించుచున్నవారు. ప్రాణిజాతే=జంతుసమూహము, స్వవిరచితదుష్కర్మణి=తముచేసే యఁబడినదుష్కర్మకలదగుచునుండగా, కింవాకార్యం=ఏమిచేయతగినది.

తా—శాపమునకు పూర్వము వీరుభిగుల సమ్యంబైమృదువైనపూలసెజ్జయందు శయనింప తొడిమెతాకును గూడ వీరిశరీరము సహింపలేకపోయెను. అట్టివీరిప్పుడు నిమ్నోన్నతమగు కఠినకనేలల శయనింపనలసివచ్చెగదా! లోకమున జంతువులు తాముచేసిన కర్మంబనుభవింపకతీరదుగదాయని మేఘుడు వీరినిగూర్చి విచారపడెను.

శ్లో॥ ధాతాప్యాసీద్విదళితశిరాభిక్షుకస్సోళికాక్షః
పద్మాక్షోపి శ్రితబహుతరాకారగర్భాధివాసః
సర్వంచైతత్స్వవిరచితదుష్కర్మణాంసిద్ధరూపం
తత్సాన్నాహంకిమసమయతోవృద్ధ్యవృద్ధ్యోర్విపాత్రం॥

చ॥ నలువశిరంబుఁగోట్టఁబడినాఁడుకపర్దికిబిక్షమెత్తెఁగా
వలసెజనార్దనుండుపలుబొములనెత్తసనేకగర్భసం
కలనముఁజెందెపూర్వకృతకర్మఫలంబివినేనుహెచ్చుతగ్గులకునులోనుగానొ భువిఁగాలవశంబనఁజితమేమిటక! ౮౯

అర్థము—ధాతాపి=బ్రహ్మయునున్న, విదళిత=ఛేదింపబడిన, శిరాః=శిరస్సుగలవాడు, ఆసీత్—ఆయెను. సః=అళికాక్షః=ఆయీశ్వరుడును, భిక్షకఃఅభూత్=బిచ్చమెత్తువాడాయెను. పద్మాక్షోపి=విష్ణువుగూడ, శ్రిత=ఆశ్రయింపఁబడిన, బహుతరాకార=అనేకావతారములయందు, గర్భాధివాసఃఅభూత్=గర్భమందువసించినవాడాయెను. ఏతత్=ఈ, సర్వంచ=సమస్తమును, విరచితదుష్క-

ర్మణాం=(పూర్వజన్మమందు) చేయబడిన పాపములయొక్క, సిద్ధిరూపం=పరిణామము స్యాత్=అగుచున్నది అహం=నేను, సమయతః=కాలవశమువలన, వృద్ధ్యోః=హెచ్చుతగ్గులకు, పాత్రల=భాజనము నకిముహి=అగుచుండుట లేదా ఏమి

తా—పూర్వము బ్రహ్మదేవుడనృత మాడుటచే యపూజ్యుఁడైనట్లును, తల గొట్టబడినట్లును, బ్రహ్మశిరంబు ఖండించిన యీశ్వరుడు భిక్షుకుడైనట్లును, భృగుమహర్షి శాపంబున నవతారాంతరములయందు గర్భవాసదుఃఖము పొందినట్లును, పురాణప్రసిద్ధములు గావునఁ సృష్టిస్థితిలయాధికారులైన ముమ్మూర్తులంతటివారికిని దురత్యయంబగు దుష్కర్మము సామాన్యుల పరిభవింపకమానదు. కాలవిశేషముచేతనట్టి వికాస సంకోచములకు మేఘుడునూ పాత్రుడగుచున్నవాడే వర్షాకాలమున పూర్ణుడైయుండి, శరత్కాలమున గౌరవహీనుడై నామమాత్రవశేషుడగుట లోకప్రసిద్ధము.

శ్లో॥ ఏవంమత్వానిజవిలసనోత్ఫుల్లజాతిప్రసూన
వ్యాజాత్సంపాదితమృదుహాసశ్రీవిరాజన్ముఖేందుః
గంభీరేణ స్తనితవచసా భవ్యపాత్రంవధూటీ
భావత్కేతిస్ఫుటమకథయద్రామమేవాంబుజనేయః॥

చ॥ తలచుచునిట్లునైజపద దర్శనవిస్ఫుటజాజిదంభ సం
కలితమృదుస్మితాననవిఖండిత శీతమయూఖతిగ్ముఁడై
జలదముగర్జవాక్కులను, సౌఖ్యమెనీసతిశంచుఁ బ్రేమచే
పలికెనురామచంద్రునకు భావనిపల్కినయట్లులిమ్ముగన్॥ ౧౭౦

అర్థము—ఏవం=ఈప్రకారముగా, మత్వా=తలఁచి, నిజ......వ్యాజాత్ నిజ=తనయొక్క, విలసన=ప్రకాశముచేతను, ఉత్ఫుల్ల=వికసించిన, జాతిప్రసూన=జాజిపువ్వులయొక్క, వ్యాజాత్=మిషవలన, సంపాది......ముఖేందుః, సంపాదిత=చేయబడిన, మృదుహాసశ్రీ=మందహాసలక్ష్మిచేతను, విరాజత్=ప్రకాశించుచున్న, ముఖేందుః=ముఖచంద్రుడు కలవాడై, యామేఘుడు, గంభీరేణ=గంభీరమైన, స్తనితవచసా=ఉరుమనెడివాక్కుచేతను, భావత్క=నీదైన, వధూటీ=స్త్రీ, నీభార్యయనుట, భవ్యపాత్రం=శుభములకుస్థానమై, భవతి=అగుచున్నది.

ఇతి=ఈలాగునని, ఆంజనేయః=హనుమంతుడు రామమివ=రామునిగూర్చివలెనే, అ=అత్యంతము, స్ఫుటం=స్పష్టముగా, అకథయత్=పలికెను.

తా—ఈప్రకాపము, వర్షకాలమందు వికసించిన జాజిపూవులనెడి నవ్వుచే విలాసముగల ముఖచంద్రుడు గలవాడై, యామేఘుఁడు గంభీరములగు యురుము లనెడి వాక్యములచే నీసతి క్షేమవతియని, హనుమంతుడు రామునకువలెనే యూఁక్షునకు మిక్కిలి స్పష్టముగా చెప్పెను.

శ్లో॥ వ్యాకోచత్వోపహితసుషమా విభ్రమేణేవపద్మం
వాసంతాప్త్యాసితకరఇవప్రాంసుచంద్రోదయేన
యాదోనాథకెప్రియసుహృదాజీవనాధానకర్త్రా
శ్రుత్వావార్తామమృతమధురాం కామపిప్రాపశోభాం॥

చ॥ వికసనమంది కాంతితతి, విభ్రమమూనినసారసంబ నా
బ్రికటముగావసంతమిల, భాసిలుసోమునిరీతిసోము రా
కకువడిఁబొంగుసంద్రమనఁగాఁదగె, జీవనదోక్తిసత్సుధా
నికరముయక్షుశోత్రముల, నిండఁగమెండగుశోభలూరఁగన్॥ ౫౧

అర్థము—వ్యాకోచ......విభ్రమేణ, వ్యాకోచత్వ=వికసించుటచే, ఉప హిత=కూర్పబడిన, సుషమావిభ్రమేణ=కాంతివిలాసముచేత, పద్మమివ=పద్మమువ లెను, వాసంతాప్త్యా=వసంతఋతుప్రాప్తిచేత, సితకరఇవ=చంద్రునివలెను, ప్రాం శుచంద్రోదయేన=పూర్ణచంద్రోదయము వలన యాదోనాథ ఇవ=సముద్రునివలె ను, జీవనాధానకర్త్రా=ప్రాణధారణను చేయునట్టి (ఉదకమునిచ్చు వాడగు మేఘు డనియు) ప్రియసుహృదా=ప్రియస్నేహితుడైన యామేఘునివలన అమృతమధు రాం=అమృతమువలె మధురమైనట్టి వార్తాం=వృత్తాంతమును, శ్రుత్వా=విని, కామ పి=అనిర్వాచ్యమైన, శోభా=శోభను, ప్రాప=పొందెను.

తా—తనకుజీవనదానం బొసగిన ప్రియస్నేహితుడగు మేఘునివలన నమృత సమానమగు వార్తనువిని యాయక్షుడు, వికసించుటచే శోభతోగూడిన పద్మమువ లెను, వసంతాగమముచే చంద్రునివలెను, పూర్ణచంద్రోదయమున సముద్రమువ

లెను చెప్పనలవిగాని శోభనుపొందెను. ప్రియురాలి శుభవర్తమానము వినుటచే వియోగముచే కృశించినయాతనికి మరల, శోభకలిగెనని తాత్పర్యము.

శ్లో॥ క్షేమోదన్తశ్రవణజనితానందవారాసిమగ్న
స్తత్సంలగ్నాశయ ఇవకలామాత్రము త్తిష్టమానః
సమ్మోదోద్యద్వికృతివిలసద్భాషితః కింకిమాచే
సా ప్రోవాచేత్యధిగతరసస్తం జగాదేతియక్షః॥

చ॥ తనసతిక్షేమవార్తవిని దద్దయుమోదపయోధిమున్ని దా
క్షణమొకఁడూరకుండివివ, శక్యమునన్మదిఁబొంగి, పొర్లుప్రే
మనువిలసిల్లువాక్యముల మాటికినాసతియేమిచెప్పనే
మనియెనువారిదాయనుచు, యక్షుఁడువల్కెనుసాదరంబుగన్॥౧౯౦

అర్థము—యక్షః=యక్షుఁడు, తత్సంలగ్నాశయః=తన ప్రియురాలియందు లీనమైన మనస్సుకలవాఁడై, క్షేమోదంత......మగ్నః, క్షేమోదంత=క్షేమవృత్తాంతముయొక్క, శ్రవణ=వినుటచే, జనిత=పుట్టిన, ఆనందవారాశి=సంతోషసముద్రమందు, మగ్నః=మునిగినవాఁడై, కలామాత్రం=కొంచెముసేపు, ఉత్తిష్ఠమానఇవ=ప్రయత్నించిన వాఁడువలెనె, సంమోదో......షితః, సమ్మోద=సంతోషముచేత, ఉద్యత్=పుట్టిన,వికృతి=వికారముచేత, విలసత్ భాషితః=ఒప్పుచున్నమాటలు కలవాఁడై, సా=ఆనాప్రియురాలు, కిమాచే=ఏమిచెప్పినది, కింప్రోవాచ=ఏమిచెప్పెను ఇతి=ఈలాగునని, అధిగతరసః=పొందబడిన యనురాగముకలవాఁడై, తం=ఆమేఘునిగూర్చి, జగాద=పలికెను.

తా—ఆయక్షుఁడు ప్రియురాలి క్షేమ సమాచారమునువిని యానందించినవాఁడై యొకక్షణమాలోచించు వానివలెనుండి అనగ నానందపరవశముచె మైమఱచి సమ్మోదవికారముచే నొప్పుచున్న ప్రియభాషణుండై, తనప్రియురాలేమి చెప్పె నేమి చెప్పెనని యాసక్తితో నామేఘు నడిగెను.

శ్లో॥ తత్సమ్మోదోచితమమృతదస్సన్నిగద్యప్రియోక్తి
స్తేనాక్లిష్టప్రియసువచనస్సాధుశిశ్రాయనాకం

స్మారంస్మారంసచసహచరీ సంగమార్థాభిలాషాం
స్తస్థౌ శాపావధిమజగురోర్బోధ మాకాంక్షమాణః॥

చ॥ అమృతదుఁడంతసంతసములో వచనంబులు నల్కి యక్షు చే
బ్రిముదితమానుతింగొనిన, భంబున కేఁగెను వేగ యక్షుఁడు న్
దమిఁబ్రియురాలిసంగమముఁ, దద్దయుఁ గోరుచు శాపమంత్యమా
సమయము గానఁ జిత్తమున శార్ఙ్గి ప్రబోధము కాంక్షఁ జేసెడున్॥ ౫౩

అర్థము—అమృతదః=మేఘుడు, తత్సమ్మోదోచితం, తత్=ఆయక్షునకు, సమ్మోదోచితం=సంతోషకరములగు, ప్రియోక్తీః=ప్రియములగువాక్కులను, స్నిగద్య=బాగుగాచెప్పి, తేన=వానిచే, ఆక్లుప్త=చేయబడిన, ప్రియనుతవచనః=ప్రశంసావాక్యములు గలవాడై, సాదు=యోగ్యమానట్లుగా, నాకం=స్వర్గమును, ఆకాశముననుట, శిశ్రియ=ఆశ్రయించెను. సచ=ఆయక్షుడున్నూ, సహచరీ... లాషాన్, సహచరీ=ప్రియురాలియొక్క, సంగమార్థాభిలాషాన్=సంగమే ప్రయోజనముగాగల కోరికలను, స్మారంస్మారం=మిక్కిలి తలఁచి, శాపావధిం=శాపాంత్యమునుగూర్చి, అజగురోః=విష్ణుమూర్తియొక్క, బోధం=మేల్కొనుటను, ఆకాంక్షమాణః=కోరుచున్నవాడై, తస్థౌ=ఉండెను.

తా—మేఘుడిట్లు యక్షాంగన వృత్తాంతమును చెప్పి, యాయక్షునిచే ప్రశంసింపబడినవాడై తానాకాశము నాశ్రయించెను అనగా తనమార్గమున బోయెనను ట. ఇచ్చట నీయక్షుడును ప్రియురాలి సంయోగమునకై యువ్విళ్ళూరుచు, శాపావధినిగూర్చి యుత్థానైకాదశియందు విష్ణుమూర్తి ప్రబోధమును నిరీక్షించుచుండెను

"శాపాంతో మే భుజగశయనాదుత్థితే శార్ఙ్గపాణౌ" అనియక్షుడు కాళిదాసుని యుత్తరమేఘమునచెప్పినట్లు ద్దానైకాదశి తనకుశాపావధియగుటచే నద్దానికై నిరీక్షించుచుండె.

శ్లో॥ ప్రావృట్ప్రాప్తాసపదివిరహిక్షోభ సంధానదక్షా
కేతక్యాదిప్రసవరజసా స్వాదమత్తద్విరేఫా

గర్జానాదక్షణరుచిహత శ్రోత్రనేత్రప్రశస్తిః
ప్రాంచద్ఘాసాంతరితవసుధా పూరితాశేషవాపీ॥

చ॥ విరహమనోవ్యథాకరము, విస్తృతనూతనకేతకాదిపు
ష్పరసవిలోలబంభర రవంబును బూరితదీర్ఘికాళియై
యురుముఁలుమిం చుటన్ శ్రవణ యుగ్మదృగార్తినొసంగఘాస సం
భరితధరాతలంబగుచువచ్చెను, వర్షపువేళయయ్యెడున్॥ ౫౪

అర్థము—సపది = అప్పుడు, విరహి......దక్షా, విరహి = వియోగముజెందినవారికి క్షోభ = కలతను, సంధాన = కూర్చుటయందు, దక్షా = సమర్థమైనట్టియు, కేతక్యా......ద్విరేఫా, కేతక్యాది = మొగలి మొదలగు, ప్రసవజ = పుష్పములవలనబుట్టిన, రస = తేనెయొక్క, ఆస్వాద = తినుటచేతను, మత్త = మదించిన, ద్విరేఫా = తుమ్మెదలుకలదెన్ని, గర్జా......ప్రశస్తిః, గర్జానాద = ఉరుముచేతను, క్షణరుచి = మెరుపుచేతను హత = పోఁగొట్టబడిన, శ్రోత్రనేత్రప్రశస్తిః = వీనులయొక్కయు నయనములయొక్కయు శక్తికలదెన్ని, ప్రాంచ......వసుధా, ప్రాంచత్ = ఒప్పుచున్న, ఘాస = పచ్చికలచేతను, అంతరిత = కప్పబడిన, వసుధా = భూమికలదెన్ని, పూరిత = నిండింపబడిన, అశేషవాపి = సమస్తమైన సరస్సులుగలదియునై, ప్రావృట్ = వర్షకాలము, ప్రాప్తా = వచ్చినది.

తా—మేఘుఁడాకాశము నంటగానే, వర్షకాలము ప్రాప్తించి, విరహిజనుల ధైర్యమును పోఁగొట్టుచు, మొగలిమొదలగు పుష్పముల వికసింపఁజేసి తుమ్మెదల మదెంపజేయుచునూ, ఉరుములచే కర్ణములకు వేదనగావించుచూ, మెఱుపులచేనేత్రముల మిరుమిట్లుగొల్పుచు, భూప్రదేశంబుల పచ్చికచేతను, దిగుడుబావుల నుదకముచేతను నింపినదాయెను.

"విరహిక్షోభ......దక్షా" యనునది కాళిదాసుని పూర్వమేఘమున "కస్సన్నద్ధే విరహవిధురాంత్వయ్యుపేక్షేత జాయాం" అను యక్షవాక్యమును జ్ఞాపకముచేయుచున్నది.

శ్లో॥ మేఘారావస్ఫుటితహృదయాలంబనార్థం ప్రియాళీ
కాశ్మీరశ్రీలసదురసిజా సంగసంగోప్యమానం

కృత్వాగాఢంహృదయమథతద్బాహువల్లీనిబద్ధా
యస్యాంసర్వేవ్యపగతశుచశ్శేరతే కామినోకాః॥

చ॥ విరహగణంబు మేఘరవ విస్ఫుటితాత్మసుఖాశ్రియుర్థమై
యురమును ప్రియసీగుహప యోధరయుగ్మమునందు దాపనా
దరుణులు బాహువల్లరుల, దద్దయు బద్ధము సేయ గ పము౯
దొరగిన యథేచ్ఛగాని కురదోగునో, యాతజీవచ్చెనిమ్మగ౯ ౫౫

అర్థము—యస్యాం = వివర్షకాలమందు, సర్వే = సమస్తమైన, కామినోకాః = కాముకులైనజనులు, మేఘా......నార్థం, మేఘారావ = మేఘధ్వనిచేత, స్ఫుటిత = విడిపోయిన, హృదయ = మనస్సుయొక్క, ఆలంబనార్థం = స్థిమితపఱచుకొనుటకై, హృదయం = వక్షస్థలమును, ప్రియాళీ......మానం, ప్రియాళీ = ప్రియురాండ్ర యొక్క, కాశ్మీరశ్రీలసత్ = కుంకుమశోభచే ప్రకాశించుచున్న, ఉరసిజ = స్తనములయొక్క, ఆసంగ = సంబంధముచేత, సంగోప్యమానం = రక్షింపఁబడుచున్నది గనుకనే, గాఢం = దృఢమైనదానినిగా, కృత్వా = చేసి, అథ = తరువాతను, తద్బాహువల్లీనిబద్ధాః = భుజలతికలచే కప్పబడినవారై, వ్యపగతశుచః = పోయినదుఃఖము కలవారగుచూ, శేరతే = విశ్రమించుచున్నవారు.

తా—ఆవర్షకాలమందు కాముకులు మేఘధ్వనికి జడిసిన తమహృదయములప్రియురాండ్ర స్తనాంతరమున సంగోప్యంబొనర్చినవారై, వారిచే దృఢముగ నాశ్లేషింపబడినవారగుచూ మనమును దృఢపఱచికొని పోగొట్టబడిన వియోగతాపముకలవారై నిరాతంకముగ శయనించుచున్నారు. వర్షకాలముద్దీపనవిభావమగుటచే, వృద్ధినొందుచున్న విరహతాపముగల కాముకులు, తమప్రియురాండ్ర సాంగత్యము బడసి యథేచ్ఛగ సుఖించుచుండిరని తాత్పర్యము.

శ్లో॥ రంగేతారాపథపరిసరే నూత్రిధారేణనవ్యాం
భోవాహేన స్తటితమురజధ్వానసక్రాంతరాశే
ప్రాద్యజ్ఞాతిప్రసవగసనం స్వాదనత్సుబభ్రంగా
ధావేగానేలసతితటితో భ్రాన్తిసంక్లుప్తలాస్యాః॥

నాట్యంబన నృత్యగీతవాద్యముల కూడిక నాటకార్థానుకరణం నాట్యం స్యాత్'' అనిభరతుడు. ఇట్టినాట్యమును ప్రవర్తింపజేయువాడు సూత్రధారుఁడనబడు ''సూత్రంధరతీతిసూత్రధార్య'' యనివ్యుత్పత్తి సూత్రమనగానూచన. సూచనమన గాచతుర్విధాభినయాత్మకంబగునాట్యము'' సాత్వికాద్యైరభినయైః ప్రేక్షకాణాం యతోభవేత్ నటేనాయకతాదాత్మ్యబుద్ధిస్తన్నాట్యముచ్యతే''మఱియుసూత్రంబన ''నాట్యోపకరణాదీని సూత్రమిత్యభిధీయతే'' నాట్యోపకరణంబులనియు ''అసూత్రయన్ గుణాన్నేతుః కవేరపిచవస్తునః రంగప్రసాధనప్రౌఢ స్సూత్రధారఇతీరితః'' ఇట్టిరంగప్రసాధనమందుసమర్థుండు సూత్రధారుఁడని యు కొందఱిమతము. ఇక రంగమనగ నటుడు నటితోఁగూడి సంగీతాభినయంబులతో నాయకావస్థల తాదాత్మ్యంబున జూపుచు సభ్యులసంతసింపఁ జేయుప్రదేశము ''సభాపతిస్సభాసభ్యా గాయకా వాదకాఅపి, నటీనటశ్చమోదంతే యత్రాన్యోన్యానురంజనాత్, అతో రంగ ఇతిజ్ఞేయః'' అనిభరతుడు ''తౌర్యత్రికంనృత్తగీతం వాద్యనాట్యమిదం త్రయం'' అని అమరనిఘంటువు. కావుననిట్టిచ్చట, భృంగారావము గీతముగను, మేఘగర్జనములు వాద్యముగను, క్షణకాలముమెఱసి మిగులచంచలములగు మెరుపు తీవెలను నాట్యస్త్రీలుగను జేయుటచే నృత్యగీతవాద్యములతో గూడిన నాట్యంబు సార్థకంబయ్యె.

శ్లో॥ యక్షావస్థాకలన జనిదీప్రానుకంపేవశంపా
వల్లీపాథోరహిత జలదాదత్తహంసప్రసంగా
సంఫుల్లశ్రీకలితకమలా మోదభాస్వద్దిగంతా
ప్రావిర్భూతాశరదుపగత స్వాగతాహంసనాదైః॥

చ॥ జలజపరీమళంబులుది, శ్వాసము వాయుముల్ ప్రకమింపమిం
చులనుజలంబులన్విడిచి, శుభ్రఘనంబులు గాలయక్షునై
గలుగఁగఁ బ్రేమవచ్చెననఁగా వడిశారదవేళవచ్చె హం
సలకలనాదముల్ దెలఁగ స్వాగతవాక్యములై మనోజ్ఞమై॥ ౫౭

అర్థము.—యక్ష=యక్షునియొక్క, అవస్థా=దశయొక్క, ఆకలన=చూచుటచేత, జని=పుట్టుకకలదై, దీప్ర=స్పష్టమైన, అనుకంపేవ=దయకలదివ

చ॥ ఘనుఁడను సూత్రధారినవగర్జితనిస్స్వనమే మృదంగమై
దనరఁగ జాజితేనెలను, ద్రావుమిళిందరవంబె గానమై
మనమున కింపు సేయఁగను, మారుతమార్గమె నాట్యరంగమై
గనుపడ మించులఞ్జెలులు, గమ్మననాట్యము సల్పఁ జేసెనుఁ॥ ౧౯౬

అర్థము — స్తనిత......రాళే, స్తనిత = ఉరుములనెడు, మురజధ్వాన మద్దెలనాదముతో, సక్తా = కలుసుకొనిన, అంతరాళే = మధ్యభాగముకల, తారాపథపరిసరె = ఆకాశప్రాంతమనెడు, రంగే = నాట్యస్థలమందు, ప్రోద్యజ్జా......రావే, ప్రోద్యత్ = వికసించిన, జాతిప్రసవ = జాజిపూవులయొక్క — రస = తేనెయొక్క — సంస్వాదన = తినుటచే, క్షీబ = మదించిన, భృంగ = తుమ్మెదలయొక్క, ఆరావే = ధ్వనియనెడు, గానే = సంగీతము, లసతి = ఒప్పుచుండగా, నవ్యాంభోవాహేన = నూతనమేఘమనెడు, సూత్రధారేణ = సూత్రధారునిచే, సంక్లుప్తలాస్యాః = ప్రవర్తింపఁజేయఁబడిన నాట్యముకల, వైతటితః = విద్యుల్లతలు, భాంతి = ప్రకాశించుచున్నవి.

తా — ఆకాలమందాకాశ మనెడి నాట్యరంగమునందు, మేఘగర్జనము మృదంగధ్వనిగను, జాజిపూవుల తేనెఁగ్రోలి మదించిన తుమ్మెదల ఝంకారము సంగీతముగా నుండఁగ, మేఘుఁడనెడు సూత్రధారునిచే నాట్యము చేయింపఁబడు స్త్రీలవలె మెఱుపులు ప్రకాశించెను.

ఈవర్షకాలమున స్వాభావికములగు గర్జాది చిహ్నముల పరికించినవది యొక విలాసినీ నాట్యమును సూచించుచున్నది. ఇక నాట్యమునకు వలయు రంగప్రసాధనాదులిట్లు నిరూపింపఁబడియె.

ఇందు నాట్యమునకు ప్రధానకర్తయగు మేఘుఁడను సూత్రధారునిచే నాకాశమను రంగస్థలమున, ఉరుములను మృదంగధ్వనులును, తుమ్మెదఝంకారములను గానంబును, రంగప్రసాధనంబులుగ నమర్చి, మించులను మించుబోఁడుల నర్తకులుగఁజేసి యొక నాట్యంబు ప్రవర్తింపఁజేయబడినట్లు కవిచే నిరూపింపబడియె.

నాట్యంబన నృత్యగీతవాద్యముల కూడిక నాటకార్థానుకరణం నాట్యం స్యాత్'' అనిభరతుడు. ఇట్టినాట్యమును ప్రవర్తింపజేయువాడు సూత్రధారుండనబడు "సూత్రంధరతీతి సూత్రధార్య" యనివ్యుత్పత్తి సూత్రమనగా సూచన. సూచనమన గాచతుర్విధాభినయాత్మకంబగునాట్యము "సాత్వికాద్యైరభినయైః ప్రేక్షకాణాం యతోభవేత్ నటేనాయకతాదాత్మ్యబుద్ధిస్తన్నాట్యముచ్యతే'' మఱియుసూత్రంబ న "నాట్యోపకరణాదిని సూత్రమిత్యభిధీయతే'' నాట్యోపకరణంబులనియు "అ సూత్రయన్ గుణాన్నేతుః కవేరపిచవస్తునః రంగప్రసాధనప్రౌఢః సూత్రధారఇతీ రితః'' ఇట్టిరంగప్రసాధనమందుసమర్థుండు సూత్రధారుడ[ని]యు కొందఱిమతము. ఇక రంగమనగ నటుడు నటితోగూడి సంగీతాభినయంబులతో నాయకావస్థల తాదా త్మ్యంబున జూపుచు సభ్యులసంతసింపఁజేయుప్రదేశము "సభాపతిస్సభాసభ్యా గాయకా వాదకాఅపి, నటీనటశ్చమోదంతే యత్రాన్యోన్యానురంజనాత్, అతో రంగ ఇతిజ్ఞేయః'' అనిభరతుడు "తౌర్యత్రికంనృత్తగీతం వాద్యనాట్యమిదం త్రియం'' అని అమరనిఘంటువు. కావుననిట్టిచ్చట, భృంగారావము గీతముగను, మేఘగర్జనములు వాద్యముగను, క్షణకాలముమెఱసి మిగులచంచలములగు మెరుపు తీవెలను నాట్యస్త్రీలుగను జేయుటచే నృత్యగీతవాద్యములతో గూడిన నాట్యంబు సార్థకంబయ్యె.

శ్లో॥ యత్నావస్థాకలన జనిదీప్రానుకంపేవశంపా
వల్లీపాథోరహిత జలదాదత్తహాంసప్రసంగా
సంఫుల్లశ్రీకలితకమలా మోదభాస్వద్దిగంతా
ప్రావిర్భూతాశరదుపగత స్వాగతాహంసనాదైః॥

చ॥ జలజపరీమళంబులుది, శాసముదాయములాక్రమింపమిం
ములనుజలంబులన్విడిచి, శుభ్రఘనంబులుగాలయత్నులై
గలుగఁగఁబ్రేమవచ్చెననఁగా వడిశారదవేళవచ్చె హం
సలకలనాదముల్జెలఁగ స్వాగతవాక్యములై మనోజ్ఞమై॥ ౫౭

అర్థము.—యత్న=యత్నునియొక్క, అవస్థా=దశయొక్క, ఆకలన= చూచుటచేత, జని=పుట్టుకకలదై, దీప్ర=స్పష్టమైన, అనుకంపేవ=దయకలదీవ

లెనే శంపావల్లీ=మెరుపుతీగెలతోడను, పాథః=ఉదకముతోడను, రహిత=శూన్యమైన, జలదా=మేఘముకలిగినటువంటియు, దత్తహంసప్రసంగా, దత్త=చేయబడిన, హంస=హంసల యొక్క, ప్రసంగా=క్రేంకార ధ్వనులుకలదియు, సంఫుల్ల......దిగంతా, సఫుల్ల శ్రీవికాస శోభతో, కలిత=కూడిన, కమల=పద్మముల యొక్క, ఆమోద=పరిమళము చేత, భాస్వత్=ప్రకాశించుచున్న, దిగంతా=దిక్ప్రదేశములు కలదియునగు, శరత్=శరత్కాలము, హంసనాదైః=హంసధ్వనులచే, ఉపగత స్వాగతా=పొందబడిన స్వాగతము గలదై, ప్రావిర్భూతా=ఆవిర్భవించినది.

తా—శాపావధియగు నుత్థానైకాదశి శరత్కాల మందగుటచే ప్రావృట్కాలానంతరము శరత్కాలమువర్ణింప బడుచున్నది. ఆశరత్కాలము మెరుపులు లేకనుదశూన్యంబు లగుటచే తెల్లనివగు మేఘములు కలదియును, వికసించిన కమలముల పరిమళముచే వ్యాపించిన దిక్కులుకలదియు, హంసక్రేంకారములచే స్వాగతమీయబడినదియునై, వియోగావస్థయందు దుఃఖించుచున్న యక్షునిగని జాలినొందినదివలెనె శీఘ్రముగ నావిర్భవించి నట్లుత్ప్రేక్షింపబడియె.

శ్లో॥ యక్షీభూయస్స్వముపహసతి స్వప్రసూతప్రసూన
చ్ఛాయాభారఃకిమితిసుమనా జాతిరాశాంతజృంభా
స్వాపత్యాంభోజనివదనత శ్శ్రీస్సమేత్యద్ధితాత్ర
వ్యాఖ్యాతీవభ్రమరమధురా రావకైః పద్మినీయం॥

చ॥ ననుగనియక్షినవ్వుతటి, నానుమకాంతులఁ కేలనంచులో
ననుకొనిజాజిదాసుమన, యాచుఁబ్రశాంతివహించెమిక్కిలిఁ
వనిజినితమ్మిమోమునను, బంభరనాదముచేతఁబద్మినీ
ఘనతవహించె యక్షియని, గక్కునఁజాటెడులీలదోచెడుఁ॥ ౫౮

అర్థము—జాతిః=జాజితీగె, యక్షీ=ఆయక్షాంగన, భూయః=తిరిగి,శాపావసాన మందని తాత్పర్యము. స్వం=తనను. అపహసతి=పరిహసించునని, స్వప్రసూత ప్రసూనఛాయాభారః, స్వప్రసూత=తననుండిపుట్టిన, ప్రసూన=పువ్వులయొక్క, ఛాయాభారః=కాంత్యతిశయము, కిమితి=ఎందుకని, సుమనాః=మంచి

మనస్సుగల (దనుసార్థకమైనామముకల) దై, అశాంత=మిక్కిలిశోభించిన, జృంభా=వికాసముకలది, అభూత్=ఆయెను, ఇయం=పద్మినీ=ఈతామరతీగెయును, భ్రమర......రావకైః, భ్రమర=తుమ్మెదలయొక్క, మధురావకైః=మధురధ్వనులచేత, స్వాపత్య=స్వసంతానమగు, అంభోజని=పద్మమునెడు, వదనతః=ముఖమునుండి (తద్వారా) శ్రీః=శోభ, అనగాపద్మినీజాతిస్త్రీకి స్వభావమగుశోభ అత్ర=ఈయక్షియందు, సమేత్య=కలుసుకొని, స్థితా=ఉన్నదని, వ్యాఖ్యాత్రీవ=చెప్పుచున్నదివలెనున్నది.

తా—వర్షకాలమున జాజులు విస్తారముగ పుష్పించి శరత్కాలమున తగ్గిపోవును, అతగ్గుట, కొద్దికాలములో భర్తృసమాగమానందమున వికాసము జెందునాయక్షాంగన చిరునవ్వుతనను పరిహసించునని (నవ్వునకును తెల్లని పుష్పములకు నుపమానోపమేయభావముగాన) "సుమన" (జాజిచెట్టునకు మఱియొకపేరు, మంచిమనస్సుకలదియనియు నర్థము) యనుతననామమును సార్థకము నొందించు కొనుటకు, తన వికాసమును చాలించెనాయన్నట్లుత్ప్రేక్షింపఁబడియె. మఱియు శరత్కాలంబున పద్మములకు వికాసంబధికము. కావుననప్పుడు పద్మిని (తామరతీగె) పద్మంబను తనముఖంబునుండి బయలువెడలు మిళింద బృంద ఝుంకారరూపంబులగు పలుకులచే, యక్షాంగనా ముఖంబు పద్మసమాన సంపత్తుగలదని (పద్మినీజాతిస్త్రీయగుటనున్నా) నలుదెసలఁ బ్రకటించుచున్నది వలెనేయుండె. పద్మము లక్ష్మీనివాసస్థలంబుగాన నామెముఖమును పద్మసదృశంబగుటజేసి, సిరి తులదూగుచుండె నని తాత్పర్యము.

శ్లో॥ సోయంనిత్యంప్రియసుహృదితి ప్రత్యయోనైవకార్య
స్స్వస్యాత్మాపిస్వవిపదిభవేన్నైవకార్యాత్రశంకా
యస్మాద్వక్షిప్రాగ్జలధరతతే రాత్మభూతోనితాన్తం
తద్విచ్ఛేత్తాభవతిఘనతా పాయతోమాతరిశ్వా॥

చ॥ ఇతఁడేఁకక్షపుమితుడంచుమది నుంతేనమ్మరాదేని సం
తతమాత్మాకృతినున్నవాఁడ శోభముకుందావాటనిక్కంబె, మే

ఘుతతిక్ మారుతుఁడాత్మరూపుఁడయినన్ గాలంబువత్యస్తమా
గతిరాగా ఘనతాపనోదనముగాఁ గల్పింపఁడే నాశమున్॥ ౫౯

అర్థము—సోయం=వీఁడు, నిత్యం=ఎల్లప్పుడు, ప్రియసుహృదితి=ప్రియస్నేహితుఁడని, ప్రత్యయః=విశ్వాసము, నైవకార్యః=చేయతగినదికాదు. స్వస్య=తనకు ఆత్మాపి=స్వరూపమైనప్పటికి, స్వవిపది=తనయాపత్తు విషయమై, భవతి=అగుచున్నది, అత్ర=ఈవిషయమందు, శంకా=సందేహము, నైవకార్యా=కూడదు. యస్మాత్=ఎందువలననగా యః=ఏవాయువు, ప్రాక్=వర్షకాలమందు, జలధరతతేః=మేఘసమూహమునకు, ఆత్మభూతః=“ధూమజ్యోతిస్సలిల మరుతాంసన్నిపాతః” ఇత్యాది ప్రమాణమువలన, స్వరూపమయ్యెనో, మాతరిశ్వా=అట్టివాయువు, ఘనతాపాయతః=ఘనత్వనాశనమువలన, (ఘనత్వమన గౌరవమును, గట్టితనమును స్ఫురించుచున్నవి.) నితాంతం=మిక్కిలి, తద్విచ్ఛేత్తా=ఆమేఘస్వరూపనాశకుఁడు, భవతి=అగుచున్నాఁడు

తా—లోకమందొకనిని వీఁడు మనస్నేహితుఁడుగదాయని యెల్లప్పుడును విశ్వసింపఁగూడదు. తనస్వరూపమైనను తనకొకప్పుడు విపత్కారణమగుచుండును. ఇదియథార్థమే. ఏలనన వర్షకాలమందు మేఘమునకు స్వరూపమగు వాయువీశరత్కాలమున ధూమాదులు విడుటచే తేలికయైన, తనస్వరూపమేయగు మేఘమును ఛేదింప సమర్థమగుచున్నది. అనగ శరత్కాలమున నుదకశూన్యంబులగుటచే మబ్బులు తెల్లనై ఖండఖండములుగ వాయువుచే నెగరగొట్టబడుచుండుట స్వభావమని తాత్పర్యము.

శ్లో॥ లక్ష్మీవక్షోరుహాశిఖర సంఘర్షణాద్వ్యాత్తనూనో
శ్చంద్రస్య శ్రీవ్యతికరవిరీక్షాప్రమోదాశ్రితస్య
సంరంభాద్వ్యాముఖరితదిశస్సింధుబంధోరమేశో
నిద్రాముద్రాం సపదివిజహా పాణిసంస్పృష్టనేత్రః॥

చ॥ కలువలఱేనిమైశిరిని గాంచి కుమారుఁడు గానుబ్బుచున్
జలనిధి మాఱుమ్రోయఁగది, శ్వాసముదాయము ప్రేమఘోషమున్

సలుపటనో రమాగురుకుచంబుల రాయిడినో మురారి చే
తులస్పృశియించి విప్పికను, దోయిఁ, నిద్రను వీఁడె గొబ్బునన్॥ ౮౦

అర్థము—లక్ష్మీః.....ణాద్వా, లక్ష్మీః=లక్ష్మీ దేవియొక్క, వక్షోరుహ= స్తనములయొక్క, శిఖర= అగ్రభాగములయొక్క, సంఘర్షణాద్వా=రాపిడి వలననో (తాకుటవలననో,) ఆత్మసూనోః=తన కుమారుడైన, చంద్రస్య=చంద్రుని యొక్క, నిరీక్ష=చూచుట వలననైన, ప్రమోద=సంతోషముచేతను, ఆశ్రితస్య= ఆధారమైనట్టియు, ముఖరితదిశః=శబ్దాయమానములైన దిక్కులుకలిగినట్టియు, సింధుబంధోః=సముద్రుని యొక్క, సంరంభాద్వా=అతిశయమువలననో, రమేశః=విష్ణువు, సపది=తత్కాలమందు, పాణిసంస్పృష్టనేత్రః=చేతులచేస్పృశింపఁబడిన నేత్రములు కలవాడై, నిద్రాముద్రాం=నిద్రా రీతిని, విజహౌ=విడిచెను.

తా—లక్ష్మీస్తనసంఘర్షణము చేతనో, శరత్కాలమందు చంద్రునికి విశేష కాంతికలుగుటచే నైనసంతోషము చే గంభీరనాదముగల సముద్రునిసంరంభము చేతనో, యన్నట్లు విష్ణుమూర్తి మేల్కాంచెను లోకమున నిద్రించెందువారికి కఠినవస్తుస్పర్శనము చేతను, గొప్పధ్వనిచేతను నిద్రాభంగ మగుట స్వభావము, ప్రబోధనైకాదశి కార్తీక శుద్ధమందగుటచే, చంద్రునకు పూర్ణత్వము, శరత్సమయవికాసత్వము నందువలన, సముద్రమునకు గంభీరఘోష కలుగుటయు సంభవించుచున్నయది. నిద్రలేచునపుడు హస్తాగ్రంబుల నేత్రంబులస్పృశించి, వానిగాంచుట ధర్మశాస్త్రవిహితము "కరాగ్రేవసతేలక్ష్మీః కరమధ్యేసరస్వతీ" అనిప్రసిద్ధము. జగత్కర్తయగు విష్ణువును ధర్మసంగ్రహార్థమిట్లాచరించెనని తాత్పర్యము.

శ్లో॥ సమ్యక్త్యక్త్వా ప్రకృతివికృతే రాత్తసమ్మోదవృద్ధే
రుద్యత్స్నానసగతివశాత్క్రేంకృతైర్హంసపాళేః
శ్రుత్వానందప్రకటనచణైర్భవ్యవాక్యప్రసారై
రున్నిద్రోఽభూత్సపదికమలాకాముకశ్శేషతల్పాత్॥

ఉ॥ చక్కఁగ పీడఁగాఁ బ్రకృతి, జాడ్యము మానస వానభోగ మిం
పెక్కఁగ నాత్తమోదులయి, హేలఁ జెలించెడు హంసపాళిపె

న్నక్కవసల్పుచుండ శ్రుతిమండనవాఙ్నుతికేంకృతాళిదా
గ్రక్కనమేలుకాంచె హరికంధినసౌంద్రవణాళిపిమ్మగన్॥ ౬౧

అర్థము—సమ్యక్=బాగుగా, త్యక్త=విడువబడిన, ప్రకృతి=స్వభావము యొక్కయు, మాయయొక్కయు, వికృతేః=వికారముకలిగినట్టియు, ఉద్యత్=ప్రకాశించుచున్న, సత్=యోగ్యమైన, మానసగతివశాత్=మానససరస్సంచారవశము వలనను, విష్ణునామమన నాదివశమువలనను, ఆత్తసమ్మోదవద్భిః=పొందబడిన సంతోషాతిశయముగల, హంసపాళీః=హంససమూహము యొక్కయు, యోగిసమూహము యొక్కయు, శృత్యానంద=శ్రోత్రానందమును, వేదపఠనమువలన గలిగిన యానందమును, ప్రకటనచణైః=ప్రకటించుటయందు ప్రసిద్ధములైనట్టియు, భవ్యవాక్యప్రసాదైః=శుభవాక్కుల ప్రసాదముగలట్టియు, క్రేంకృతైః=క్రేంకారములను, మధురధ్వనులచేత, సపది=తత్కాలమందు, కమలాకాముకః=విష్ణుమూర్తి, శేషతల్పాత్=భుజగశయనమునుండి, ఉన్నిద్రః=మేలుకొన్నవాడు, అభూత్=ఆయెను.

తా—వర్షకాల జన్యమగు వికారమును విడచి మానససరస్సునందు సంచరించుటవలన సంతోషాతిశయముగల హంసలయొక్క శ్రవణానందకరములై శుభములగు క్రేంకారములచేతను, మాయావికారమును విడనాడి మానసికపూజచే బ్రహ్మానందమును పొందిన యోగిసమూహముయొక్క పరమానందమును ప్రకటించునట్టి స్వస్తివచనముల చేతనువలె విష్ణుమూర్తి శేషశయ్యనుండి లేచెను.

హంసలనగా యోగులలో నొకతెగ, వారు మాయాకృత వికారముల నతిక్రమించి యాషాఢశుద్ధ ఏకాదశి మొదలుకొని కార్తీకశుద్ధ ఏకాదశి పర్యంతము చాతుర్మాస్య వ్రతమును విధ్యుక్తముగా నాచరించి పరమేశ్వరుని నామముల స్మరించుచు వానిప్రబోధము కొఱకు స్తుతిపాఠముల జదువుచుందురనుట పురాణ ప్రసిద్ధము.

శ్లో॥ శయ్యాంముచత్యహిపతిమయీం మాధవేసోపియత్ర
శ్చాపోన్నీతక్రశిమరహితః పూర్ణిమాచంద్రశోభః
కాంతాందృష్టుంత్వరితహృదయ స్సాంపురీంసంప్రయాతుం
తస్మాద్దేశాన్నిరగమదతి ప్రీతిసంసక్తచిత్తః॥

చ॥ హరియహిశయ్యవీడిచన, యక్షుఁడు శాపజకార్శ్యమంత స
త్వరముగ వీడిపూర్ణశశి భంగిని శోభిలి కాంతఁ జూడఁగా
త్వరితమనస్కుఁడై చనిజ పట్టణమున్ గను వేడ్కతోడఁ దా
గిరిదిగిపోయెఁ బ్రేమమది గ్రిక్కిరియ న్నంబరమే సువేసుచున్ ౭౨

అర్థము—మాధవే=విష్ణుమూర్తి, అహిపతిమయీం=శేష వికారంబగు, శయ్యాం = తల్పమును, ముంచతి=విడిచిన వాఁడగుచుండఁగా, సయక్షోపి=ఆయక్షుఁడున్నూ, శాపోన్న......రహితః, శాప=కుబేరశాపముచేత, ఉన్నిత=ప్రకటమైన, కృశిమ=కార్శ్యమును, రహితః=విడిచిపెట్టినవాఁడై, పూర్ణిమాచంద్రశోభః = పున్నమచంద్రుని శోభకలవాఁడై, కాంతాం=భార్యను, ద్రష్టుం=చూచుటకొఱకు. త్వరితహృదయః=తొందరపడిన మనస్సుగలవాఁడై, అతిప్రీతిసంసక్తచిత్తః= మిక్కిలి ప్రేమతోఁ గూడినమనస్సుగలవాఁడై, స్వాంపురీం = తనపట్టణమునుగూర్చి, సంప్రయాతుం = వెళ్లుటకొఱకు, తస్మాత్ దేశాత్ = ఆచిత్రకూటపర్వతమునుండి, నిరగమత్=వెళ్లెను.

తా—విష్ణుమూర్తి నిద్రిమేల్కొంచినతోడనే ఆయక్షుఁడు శాపమువలనైన దుఃఖములను విడిచి రాకాచంద్రునివలె వెలుఁగుచు, భార్యను జూచుతొందరతో నా చిత్రకూటమును వదలి తనపట్టణమునకు సత్వరంబుగ జనియె.

శ్లో॥ మధ్యేవ్యోమ్నః పవనపదవీం ప్రేష్యయక్షేశభృత్యం
తద్విజ్ఞాతస్త్వయువతిశుభో దంతనిష్ఠాతఖేదః
శాపోన్ముక్తస్తవసహచరస్త్వద్విదృక్షావశాత్తే
వాయాతీతి ప్రవదతుభవాన్ నిత్యహోచద్విసాత్సః॥

చ॥ మారుతమార్గమందున విమానముపై జను దెంచుయక్షు రా
ట్టూరిమిభృత్యుఁ గాంచి తనకోమలిసౌఖ్యపువార్తవిన్నలన్
జేరఁగవీతఖేదుఁడయి, చెప్పఁగఁ బుచ్చెనునీదుభర్తకున్
దీరెనుశాపమియ్యెడల, నిన్నుఁగనుంగొనుసంచువానిచేన్ ॥ ౭౩

అర్థము—అథ=తరువాతను, పథః=మార్గముయొక్క, మధ్యే=మధ్యమందు, వైమానికం=విమానముచే సంచరించుచున్న, యక్షేశభృత్యం=ఒకకుబేరభటుని, ప్రేక్ష్య=చూచి, దన్వాజ్ఞా......క్షేమః, స్వయువతి=తనభార్యయొక్క, శుభోదంత=క్షేమవృత్తాంతముచేత, నిర్ధూతఖేదః=నిర్విచారుడై, తవసహచరః= నీప్రియుడు, శాపోన్ముక్తః=శాపమునుండి విడువబడినవాడై, త్వద్దిదృక్షావశాత్మైవ=నిన్నుచూడవలెనని మనస్సుకలవాడైయే, ఆయాతి = వచ్చుచున్నాడు, ఇతి = ఈలాగునని, భవాన్ ప్రవదతు = నీవుచెప్పుమా, ఇతి = ఇటు, సః = ఆయక్షుడు, రసాత్ = సంతోషముతో, అవోచత్ = చెప్పెను.

తా—ఈ విధముగా వెళ్ళుచూ, మార్గమధ్యమందలకనుండి వచ్చుచుండిన యొకకుబేర భటునిఁజూచి, తనభార్య క్షేమవృత్తాంతమునువిని మిగులసంతోషించినవాడై, విమానమువలన శీఘ్రముగవెళ్ళగలవుగావున, నీప్రియుడు శాపావధిగడచుటచే నిన్నుజూచుటకు వచ్చుచున్నాడని యాయక్షతో జెప్పుమాయని సంతోషముతోఁ బలికెను.

శ్లో॥ తంవీక్ష్యాయంసపదిముదితో వారివాహావలోకా
త్కేకీవాలంద్రుతతరగతి స్తాముహాచప్రవృత్తిం
పుష్పానేహాగమనవశతస్సద్వనీవాభిపూర్ణ
శ్రీసంసక్తాసమభవదసౌ విహ్వాలాసమ్మదేన॥

చ॥ వానినిఁజూచిఖేచరుఁడు, వారిదుఁగాంచిననెమ్మినో లెదా
మానసమందుఁబొంగుచు, విమానముపైజనివానివార్తయా
మానినితోడఁజెప్ప మధుమాససమాగమసద్వనీప్రభా
నూన విలాససంపద, విమాత్మవికాసమునొందె ముక్షియుఁ॥ ౭౮

అర్థము—అయం = ఈవైమానికుడు, తం = ఆయక్షుని, వీక్ష్య = చూచి, వారివాహావలోకాత్ = మేఘదర్శనమువలన, కేకీవ = నెమలివలెనే, ముదితః = సంతోషించినవాడై, అలం = మిక్కిలి, ద్రుతతరగతిః = శీఘ్రగమనముకలవాడై, ప్రవృత్తిం = ఆవృత్తాంతమును, తాం = ఆయక్షకాంతనుగూర్చి, ఉవాచ = చెప్పెను.

ఆసా = ఈయక్షపత్ని సమ్మదేన = సంతోషముచేత, విహ్వలా = సంభ్రమము జెందినదై, పుష్పాసేహ = వసంతకాలముయొక్క, ఆగమనవశతః = ప్రాప్తివలన, సద్వనీవ = వనమువలె, అభిపూర్ణశ్రీసంసక్తా = పరిపూర్ణమైన శోభకలది, సమభవత్ = ఆయెను.

తా—ఆవైమానికుడు తనస్నేహితుడైన యక్షునిఁజూచి మేఘదర్శనమునను ప్పొంగు నెమలివలెనే మిగుల సంతసించినవాడై శీఘ్రముగాబోయి యక్షాగమనమును వానిప్రియురాలి కెఱింగించెను, ఆమెయు వసంతాగమమున నూతన శోభవహించు వనలక్ష్మివలె పూర్ణమైన శోభకలదై మిక్కిలి సంతోషించె.

శ్లో॥ భర్తాగచ్ఛేదితిసరభసా సంయమత్యాగలోలా
శ్రీదేవీసమ్మదకృతికృతే పూజనాయైవసాధూన్
ఆప్తైరర్హైరధివినయమాహ్వాపయత్తేపిసన్త
శ్శృత్వాగర్జామివవినృతు ర్నీలకంఠాఇహాలం॥

చ॥ పెనిమిటివచ్చుచుండెనని భృత్యుఁడుచెప్పఁగనాలకించి దా
మునుపచరించునవ్ర్వతముఁ బూర్తినొనర్పఁగనెంచి దేవికిన్
మనమలరంగసాధుజనమండలిఁబూజకుఁబిల్వఁబంపఁగా
ఘనుగనినట్టినెమ్మివలెఁ గౌతుకమందెనులోకమాపురిన్॥ ౬౫

అర్థము—భర్తా=ప్రియుడు, ఆగచ్ఛేదితి=రాగలడని, సరభసా=తొందరగలదై, సంయమత్యాగలోలా, సంయమ=పూజానియమమునను, త్యాగ=విడిచిపెట్టుటయందు, లోలా=ఆసక్తికలదై, శ్రీదేవీసమ్మదకృతికృతే=పరదేవతయొక్క సంతోషముకొరకు, పూజనాయైవ=పూజించుటకే, సాధూన్=పెద్దలను, అర్హైః=తగినటువంటి, ఆప్తైః=బంధువులచే అతివినయం=మిక్కిలియణకువతో, ఆహ్వాపయత్=పిలిపించెను. తేపిసంతః=ఆసజ్జనులున్నూ, నీలకంఠాః=నెమళ్ళు, గర్జామివ=మేఘధ్వనినివలెనే, శృత్వా=ఆవృత్తాంతమునువిని, అలం=మిక్కిలి, వినృతుదిశ=ఆనందముచే నాట్యముచేసినవారువలె నుండిరి.

తా—ఆయక్షాంగన తనభర్తవచ్చుచున్నాడని విని యంతకుమున్నాచరించుచున్న పరదేవతా పూజాదీక్షను సమాప్తినొందింపఁ దలఁచి దేవీప్రీతికొరకు భోజనాదుల నిమిత్తమై యచ్చటి సత్పురుషులను వినయవిశేషయుక్తురాలై యాప్తులచే పిలిపించెను. అప్పుడావార్తను విని యాజనులు ఘనాగమంబునం దాండవమాడు నెమళ్ళవలె మిక్కిలి సంతోషముతో నుప్పొంగిరి. ఇదివరలో నీయక్షాంగన ప్రోషితభర్తృకగను నీసమయమున సమాగచ్ఛత్పతికగను నలంకార శాస్త్రజ్ఞులచే పరిగణింపఁబడును.

శ్లో॥ తస్మిన్నేవప్రక్కృతసమయే సర్వవస్తుప్రశస్తి
వ్యాప్తే గేహే సకలసుజనే తత్తదర్చాప్రవృత్తే
గేహిన్యాం చ ప్రకృతకృతిషు వ్యాపృతాయాం సయక్షః
ప్రాప్తః శ్రీదేవ్యధిగతవరప్రీత సౌభాగ్యపుంజః॥

చ॥ వలయుపదార్థజాలములు భాసిలు గేహములోన సజ్జనా
వళినియమంబుపేడఁదగు పట్లనొనర్చు పూజభక్తిమై
సలుపుచునుండనాసతియు, శాంకరిఁగొల్చుచుండఁదత్తపో
ఫలపరిపాకపుంజమన వచ్చెనుగుహ్యకుఁడింటి కాతఱిన్ ౬౬

అర్థము—తస్మిన్ ప్రకృతసమయ ఏవ=ఆసమయానుకూలముగ, సర్వవస్తుప్రశస్తివ్యాప్తే=సమస్తపదార్థములచేతనునిండినట్టి, గేహే=గృహమందు, సకలసుజనే=సమస్తమైన సత్పురుషులు, తత్తదర్చాప్రవృత్తే=ఆయాపూజలయందు ప్రవర్తించినవారుకాగ గేహిన్యాంచ=యక్షాంగనయు, ప్రకృతకృతిషు=ప్రస్తుతవ్యాపారములయందు; వ్యాపృతాయాం=ప్రవర్తించియుండగా, శ్రీదేవ్యధిగత వరప్రీతసౌభాగ్యపుంజః, శ్రీదేవి=ఆపరదేవతవలన, అధిగత=పొందబడిన, వర=వరముచేత, ప్రీత=కూర్చబడిన, సౌభాగ్యపుంజః=అదృష్టసమూహమాయన్నట్లు, సయక్షః=ఆయక్షుఁడు, ప్రాప్తః=వచ్చెను.

తా—ఆదినమునసే బ్రాహ్మణ భోజనాదికమునకు వలయు సమస్తపదార్థంబులచే తులతూగుచుండు నాగృహమందు, బ్రాహ్మణోత్తములు నియమత్యాగశాలో

చిత హోమాదికంబుల నెరవేర్చుచుండగా, నాయక్షియు నాయాపూజావ్యాపారముల పరవశచిత్తయైయుండ, పూజాదికముచే ప్రసన్నురాలైన శ్రీదేవీవరప్రభావసంజనితఫలోదయమాయను నట్లాయక్షుడును గృహంబుసేరె.

శ్లో॥ పశ్చాదేషా ప్రణయినిమహాగంధతైలావసేకా
దున్మృష్టాంగేమహితపయసా కల్పితస్నానశుద్ధే
స్నాతాదివ్యాంబరవరధరాక్లుప్తనానావిభూషా
వల్లీవాభాన్నిబిడకుసుమాసక్తతారేవరాత్రిః॥

చ॥ పరిమళతైలమంటుకొని పావనవారిని దోఁగినవ్యమా
వరవసనంబుగట్టితనభర్తను జూచి యుయక్షిస్నానమా
దరమునఁ జేసివస్త్రములఁ దాల్చినగన్గొనఁజుక్కలన్విభా
వరివలెఁబుష్పసంతతిని వల్లివలెన్ గనుపట్టెశోభచేన్॥ ౬౭

అర్థము—పశ్చాత్=అనంతరమందు, ప్రణయిని=భర్త, మహాగంధతైలావసేకాత్, మహాగంధ=మంచిపరిమళముగల, తైల=నూనెయొక్క అవసేకాత్=పూయుటవలన, ఉన్మృష్టాంగే=శుభ్రమైన శరీరముగలవాడై, మహితపయసా=శుద్ధోదకముచేత, కల్పితస్నానశుద్ధే కల్పిత=చేయబడిన, స్నాన=స్నానముచేత, శుద్ధే=పరిశుభ్రుడగుచుండగా, ఏషా=ఈయక్షకాంత, స్నాతా=స్నానముచేసినదై, దివ్యాంబరధరా=మేలైనబట్టలుధరించి, క్లుప్తనానావిభూషా=అమర్చుకొనిన యనేకములగు నగలుకలదై, నిబిడకుసుమా=విశేషము పుష్పములుగల వల్లీవ=తీగెవలెను, సక్తతారా=నక్షత్రములుగల, రాత్రిరివ=రాత్రివలెను అభాత్=ప్రకాశించెను.

తా—యక్షుడు గృహమున కరుదేరగా సుగంధతైలముచే నభ్యంగనముగావించి యనంతరమాయక్షాంగనయు స్నానంబుజేసి పరిశుభ్రురాలై దివ్యాంబరముల ధరించి, యాభరణంబుల నలంకరించుకొనుటచే, పుష్పించిన తీగెవలెనూ, నక్షత్రయుక్తమైన రాత్రివలెను ప్రకాశించెను.

శ్లో॥ జాతేపాకేపరముపగతాన్భూరిసాధూన్సుగంధై
రామోదాఢ్యైర్వివిధకుసుమస్రగ్భిరగ్ర్యాంబరైశ్చ

రత్నవ్రాతైర్ద్రవిణనికరైః కామధేనూపమాసా
కార్షీత్సర్వానపి చ ముదితాన్ దేవతాబుద్ధిసక్తా॥

ఉ॥ సురగవి బోలు యత్నసతి, సుష్ఠుగఁ బాకము గాఁగ నింటికిన్
సరగున వచ్చు సాధుజన సంతతి వేల్పులగాఁ దలంచి పా
దజమున భోజనమ్మిడి ముదంబుగ వారికి దివ్యచందనాం
బరకుసుమస్రజద్రవిణవాక మొసంగె నుభక్తి నిష్ఠ గాన్॥ ౭౮

అర్థము—పాకె=వంటకము, పరం=సుష్ఠుగా, జాతే=అయినదగుచుండగా ఉపగతాన్=ఏతెంచిన, సర్వానపి=సమస్తులైనట్టి, భూరిసాధూన్=పెద్దలను, కామధేనూపమా=కామధేనుతో సమానురాలైన, సా=ఆయత్నకాంత, దేవతాబుద్ధిసక్తా=దేవతలను బుద్ధితోకూడినదై, ఆమోదాఢ్యైః=పరిమళముతోగూడిన, సుగంధైః=మంచిగంధములచేతను వివిధ=అనేకములైన, కుసుమస్రగ్భిః=పూలదండలచేతను, అర్ఘ్యాంబరైశ్చ=యోగ్యమగు వస్త్రములచేతను, రత్నవ్రాతైః=రత్నసమూహములచేతను, ద్రవిణనికరైః=ద్రవ్యసమూహములచేతను, ముదితాన్=సంతోషించినవారినిగా, అకార్షీత్—చేసెను.

తా—వంటయైనతర్వాత కామధేనువుతో సమానురాలైన నాయత్నకాంత వచ్చిన పెద్దలనందఱిని కస్తూర్యాదులచే మిళితమగు చందనములచేతను, అనేకవిధములగు పుష్పమాలికలతోడను. అర్ఘ్యాంబరములచేతను, రత్నసమూహములచేతను దేవతాబుద్ధితో వారినిపూజించె.

శ్లో॥ సా సంశుద్ధాంబరవరధరా సౌరభేయీఘృతాక్తైః
దీపైస్సజ్యోతిషమివదివం మేదినీం స్వాకృతిం తాం
కుర్వాణాలంమహితతులసీ మంటపే రత్నక్లృప్తే
సంపూజ్య శ్రీవరతనుధియా సర్వచర్యావదోషాన్॥

ఉ॥ ఆసతి శుభ్రవస్త్రధరయై తులసీవనరత్నమంటపా
భ్యాసమునందు గోఘృతమయంబులు దివ్వెలు పెక్కు పెట్టఁగా

భాసిలభూమిరిక్కలనభంబునుబోలెపరాంబికామణీ
దోసిలియొగ్గిపండితులు తోషమునొందఁగఁబూజసల్పెపెఁ॥ ౬౯

అర్థము—సా=ఆయక్షి, శుద్ధాంబరవరధరా=పరిశుభ్రములైన వస్త్రములధరించి సౌరభేయాఘృతాక్తైః=ఆవునేతి చే వెలిగింపఁబడిన, దీపైః=దీపములచేత, దివం=ఆకసమును, సజ్యోతిషమివ=నక్షత్రములతోకూడిన దానినిఁబలెను, తాం మేదినీం=ఆభూమిని, స్వాకృతిం=మంచిరూపము కలదానినిఁగాను, కుర్వాణా=చేయుచున్నదై, రత్నసంక్లృప్తే=రత్నఖచితమైనట్టియు, అలంకృతే=అలంకరింపబడిన, తులసీమంటపే=తులసివృక్షముల మంటపమందు, సర్వాన్ద్విజౌఘాన్=పండితసమూహమును, సంపూజ్య=గౌరవించి, శ్రీవరతనుశ్రియా=పరదేవతా స్వరూపబుద్ధితో ఆనర్చ=పూజించెను.

తా—అంతట నాయక్షాంగన శుభ్రవస్త్రధారిణియై, యావు నేతిదీపముల, రత్నాలంకృతంబగు తులసిమంటపమందమర్చి పరదేవతాబుద్ధితో పండితుల నప్పుట పూజించెను. కార్తీకద్వాదశికి విష్ణుమూర్తి క్షీరాబ్ధియందు బృందావనజన్మంబగు తులసీ సన్నిధానంబున కేతెంచునుగాన నాదినమున తులసీమంటపమున నామలకఫలంబుల గోఘృతంబుచే దివ్వెలనుంచి, దానంబొసంగిన, నక్షత్రలోకముచేరుదురని పురాణప్రసిద్ధముగాన భక్తినమ్రిరాలగు నాయక్షియిట్లొనర్చె.

శ్లో॥ ఏతద్దత్తద్రవిణభరతస్తానితానిప్రశస్తా
న్యాదేయాన్యాభరణకరణాన్యశ్రీమంతిశర్మోఽభూత్
కార్యంతత్రద్రవ్యతనుమహితో ద్యాపనంచేతితేషా
మామోదోద్యత్ప్రణయవచనా న్యాబభూవుస్సమంతాత్॥

గీ॥ యక్షుఁడొసఁగినధనముల, నందిబుధులు
శ్రేష్ఠమైనట్టిభూషలు చేకొనంగ
దగనవీకఁజాలఁసద్రవ్యతో, ద్యాపనంబు
సలుపుఁడనుచును శ్రేమవా, క్స్వరణిసనిరి॥ ౭౦

అర్థము — శితత్=ఈయజ్ఞునిచేతను, దత్త=ఇవ్వబడిన, దక్షిణాభరతః=ద్రవ్యాతిశయమువలన, తానితాని=ఆయా, ప్రశస్తాని=శ్రేష్ఠములగు, ఆభరణకరణాని=అలంకారసామగ్రిలు, ఆదేయాని=గ్రహింపతగినవి, అశ్రమం=సుఖముగా, విశ్రమః=విశ్రాంతి, అభూత్=అయెను. తత్త......ద్యాపనం, తత్తత్=ఆయా, వ్రత=వ్రతములయొక్క, సమహిత=శ్రేష్ఠమైన ,ఉద్యాపనం=సమాప్తికర్మవిశేషమును, కార్యం=చేయఁతగినది. ఇతి=ఈప్రకారము, తేషాం=ఆబ్రాహ్మణులయొక్క, ఆమోదోద్యత్ప్రణయవచనాని, ఆమోద=సంతోషముచేత, ఉద్యత్=ప్రకాశించుచున్న, ప్రణయవచనాని=స్నేహవాక్యలు, సమన్తాత్=అంతటను, ఆబభూవుః=వ్యాపించినవి.

తా — ఈయజ్ఞుఁడు సత్కరించిన ద్రవ్యముచేనాయాయాభరణములకు గావలసిన రత్నాదుల సంపాదింపవచ్చుననియు, సుఖవిశ్రాంతి గలిగెననియు, తాము ప్రారంభించిన వ్రతములకుద్యాపనంబు జేసికొనవచ్చుననియు, నాబ్రాహ్మణాలు పలువిధముల సంతోషవాక్యలను పలికిరి.

శ్లో॥ అన్నైర్నానాఫలరసహితై రద్భుతాస్వాదరూపై
ర్నానాభక్ష్యైరతిరసభరై స్సాధుసంభుక్తశిష్టైః
తాదృక్ప్రత్నైకరకలనతస్సంభృతాస్వాదభారై
ర్భుక్త్వాప్రీతింసమగమదసౌ నిర్జరాధీశమాన్యః॥

చ॥ ఫలరసమిశ్రితంబుమృదు భక్ష్యమనోహరమార్యభుక్తమై
లలితరసప్రపూరశుభ లక్షణలక్షితమైనయన్నముల్
వలపులఁగుమ్మరించుతనభార్య స్వహస్తముచేనొసంగమి
క్కిలిచవులుప్పతిల్లమదిఁగ్రొళ్ళురకఁ భుజియించెప్రీతిమై॥ ౭౧

అర్థము — నిర్జరాధీశమాన్యః=ఇంద్రపూజ్యుడైన, అసౌ=ఈయజ్ఞుఁడు, నానాఫలరసహితైః=అనేకములగు ఫలరసముతోఁగూడినట్టియు అద్భుతాస్వాదరూపైః=వింతలైనరుచులు గలిగినట్టియు, నానాభక్ష్యైః=అనేకపిండివంటలచేతను, అతిరసభరైః=మిక్కిలిరసవంతములైనట్టియు, సాధుసంభుక్తశిష్టైః=బ్రాహ్మణభో

జనశేషములైనట్టియు అన్నైః=అన్నములచేతను, తాదృక్......కలనతః, తాదృక్=అట్టిపతివ్రతయగు, పత్న్యా=భార్యయొక్క, కరకలనతః=హస్తసంసర్గమువలన సంభృత=సంపాదింపబడిన, ఆస్వాదభారైః=రుచ్యతిశయములతో, భుక్త్వా=భుజించి, ప్రీతిం=సంతోషమును, సమగమత్=పొందెను.

తా—అనేకములైన షడ్రసములచె రుచ్యములై, క్రొత్తచవులనొప్పుచున్నట్టియు, నానాభక్ష్యములతో గూడినట్టియు, మిక్కిలి రసవంతములైన అన్నములను, బ్రాహ్మణ భోజనానంతరమున, భార్యతనకు స్వయముగా నొసంగుటంజేసి మిక్కిలి రుచులూరుచు భుజించి యాయజ్ఞుడు సంతోషమును జెందెను.

శ్లో॥ భర్త్రాస్త్రాసమభిమతమ్మా స్వాద్యత త్తత్పదార్థాన్
విశ్లేషే యే మనసి విహితాః ప్రక్రమాం భోగపాళేః
తాస్తానన్యానపి కుముదినీబంధుభానూంశ్చకోరీ
వాసంకోచం సమనుభవతిస్మాథ యక్షీ సతీడ్యా॥

మా॥ పతితోఁగూడి యభీష్టవస్తువులనాస్వాదించి సంతృప్తిగాఁ
బతివిశ్లేషమునన్మనోభవములై వర్ధిల్లువాంఛాళినా
సతియక్షేశ్వరినిర్విశంకముగనా, చంద్రాతపంబున్ జకో
రితమిఁ గోరినయట్లుగోరెనుమదిన్ రేకెత్తసంతోషమున్॥ ౭౨

అర్థము—అథ=అనంతరము, సతీడ్యా=పతివ్రతలచేస్తుతింపఁబడిన,యక్షీ=యక్షాంగన, భర్త్రాసత్రా=భర్తతోకూడా, సమభిమతం=ఇష్టమువచ్చినట్లు, తత్తత్పదార్థాన్=ఆయాపదార్థములను, ఆస్వాద్య=భుజించి, విశ్లేషే=వియోగకాలమందు, మనసి=మనస్సునందు, భోగపాళేః=అనుభవపరంపరలయొక్క, యే ప్రక్రమాః=విరీతులు, విహితాః=తలంపఁబడినవో, తాంస్తాన్=ఆయారీతులను, అన్యానపి=ఇంకనితరములనునూన్గా, కుముదినీబంధుభానూన్=చంద్రకిరణములను, చకోరీవ=చకోరాంగనవలె, అసంకోచం=నిశ్శంకముగ, సమనుభవతిస్మ=అనుభవించినదాయెను.

తా—తరువాత నాయక్షాంగన, తనభర్తతోఁగూడ నాయాపదార్థముల యథేచ్ఛగ భుజించి, విరహదశయందు వారన్యోన్యమూహించుకొనిన నాయాసంభోగ సమయ వ్యాపారములు, ఆలింగనాదులనుట, చకోరాంగన తనకు జీవనాధారంబగు చంద్రకిరణంబులవలె నసంకోచంబుగ నాప్యాయతతో ననుభవించె, చకోరపక్షులు వెన్నెలనుతిని బ్రతుకుగాంచునని ప్రసిద్ధి.

“ విశ్లేషే మనసివిహితాః ” అనునది కాళిదాసోత్తరమేఘంబున “ పశ్చాదావాం విరహగళితంతంతమాత్మాభిలాషం నిర్వేక్ష్యావః పరిణతశరచ్చంద్రికా సుక్షపాసు ” అనుయక్షవాక్యార్థసిద్ధి సమకూరినట్లు తెలియజేయుచున్నది.

శ్లో॥ పరశ్వస్స్వాంద్రష్టుంసముపగతమేతం స్వవిహితా
పదస్సమ్ముక్తంతంపరముదగధీశఃప్రణయతః
సమాలింగ్య ప్రేమ్ణామణిమహితపీఠేపరిజన
ప్రణీతేసంవేశ్య ప్రియవచనమూచేసఖిధియా॥

ఉ॥ మూఁడవనాఁడుయక్షుఁడు, ప్రభుండగుకిన్నరనాథుభక్తిచే
జూఁడఁగఁబోవయుక్షునివిశుద్ధమనస్కునిఁ, శాపముక్తునిన్
వేడుకఁ గౌగలించుకొనిపీఠమునిచ్చిప్రియోక్తులిమ్ముగా
నాడెను ప్రేమనూప్రణయాత్మతనాదరభావపద్ధతిన్॥ ౭౩

అర్థము—ఉదగధీశః=కుబేరుడు, పరశ్వః=మూడవనాడు, స్వం=తనను, అనగాకుబేరుని, ద్రష్టుం=చూచుటకు, సముపగతం=వచ్చినట్టియు, స్వవిహితాపదః=తానిచ్చిన శాపమునుండి, పరం=మిక్కిలి, సమ్ముక్తం=విడువబడినట్టియు, ఏతం=ఈయక్షుని, ప్రణయతః=స్నేహముతో సమాలింగ్య=కౌగలించుకొని, పరిజనప్రణీతే = భటులచేతేబడిన, మణిమహితపీఠే = రత్నపీఠమందు, ప్రేమ్ణా = ప్రేమతో, సంవేశ్య = కూర్చుండబెట్టి, సఖిధియా = సహచరబుద్ధితో, ప్రియవచనం = ప్రియమైనవాక్కును, ఊచే = పలికెను.

తా—యక్షుడు తానువచ్చిన మూడవనాడు కుబేరదర్శనార్థమై జనగా నాకుబేరుడు శాపమునుండి విడువబడినవానిని కౌగిలించుకొని రత్నపీఠమందు కూర్చుండ

బెట్టి తనకుపరిజనుండైననూ ప్రేమాతిశయంబున సఖునిగాభావించి గౌరవపూర్వకముగ ప్రసంగించెను. ఇందువలన ధర్మయుక్తులైన ప్రభువు లపరాధులయెడ కినుకవహించి శిక్షయొనర్చినను, దీర్ఘక్రోధులుగాక పశ్చాత్తప్తులయినయెడ, పరిజనులయందైన గౌరవభావముంచి సమయానుకూలముగ సన్మానించుచు వారియౌదార్యమున ప్రకటింతురనుట ప్రసిద్ధమగుచున్నది.

శ్లో॥ జిత్వాహృషీకనికరం నిశినీరజాత
సందోహమిందురివ కామవశాశయోఽపి
ధర్మేరతస్సమభవో భవభీత చిత్తో
జాయాపి తేపరశివ ప్రమదార్పితాత్మా॥

చ॥ రాతిరినీరజాతనికరంబులఁ జందురుఁడు వోలి నింద్రియ
వ్రాతమునోంచితీవు, మునుపంచశరార్దితమాననుండవై
భీతిజనింపఁబుట్టువన వేమతిధర్మమునందుఁ జిక్కగా
నీతరుణీలలామయును, నెమ్మదిశ్రీసతిసేవఁ జేసెడిన్॥ 24

అర్థము—ఇందుః = చంద్రుడు, నిశి = రాత్రియందు, నీరజాతసందోహమివ = పద్మసమూహమువలె, హృషీకనికరం = ఇంద్రియసమూహమును, కామవశాశయోపి = మన్మథాధీనుడవైనప్పటికి, జిత్వా = ఒయిచి, భవభీతచిత్తః, భవ = పునర్జన్మవలన, భీత = జడిసిన, చిత్తః మనస్సుకలవాడవై, ధర్మే = ధర్మమందు, రతః = ఆసక్తుడవు, సమభవః = అయితివి, తేజాయాపి = నీభార్యయున్నూ, పరశివప్రమదా=ఆపరదేవతయందు, అర్పిత=ఉంచబడిన, ఆత్మా=మనస్సుకలదై, ఆసీత్ =ఉండెను.

తా—మున్ను కామవశుడవై, నియతకార్యముల నెరవేర్పకుండుటచే, క్షీతుడవయ్యును, వియోగసమయంబున పాపభీతిచే ధర్మరతుండవై, పగలత్యంతవికాసము జెందియున్న పద్మములను రాత్రిచంద్రుడు ముకుళింపఁజేసినట్లు, ప్రకృతికిలోనై యథేచ్ఛగ కామానుషంగంబులగు నింద్రియములనిగ్రహించి కృతార్థుండవైతివి.

నీసతియు సతీధర్మావలంబ్యురాలై సకలదేవతాధ్యానామోద పరవశాత్మురాలై కాలం బుగడపి కీర్తినిగాంచె.

ఇట్లీతని ప్రసంగమువలన, మేఘసందేశమున ప్రథమశ్లోకమమున "కాంతావిరహగురుణా స్వాధికారాత్ప్రమత్తః" యని చెప్పుటవలన నీశాపమీయక్షుఁడు మోహవశుఁడై భార్యాసంగంబు విడువనొల్లకుంటచే గలిగెననుట స్పష్టీకృతంబగుచున్నది. కావుననియ్యది పద్మపురాణాంతర్గతమగు నొకకథను తలపించుచున్నది. పూర్వమొకప్పుడు ధననాథుఁడీశ్వరపూజాతత్పరుండై సేవకుఁడైననొక యక్షునిపుష్పంబులకైపనుప నాతండు కామావేశచిత్తుండగుట ప్రియాసంగమ వ్యాపారంబున మైమఱచి స్వామికార్యంబు తడవుసేసి, పూజాకాలమతిక్రమింప బుష్పంబులంగొని చన నాయక్షేశుఁడీతని వృత్తాంతమారసి, తనపూజాభంగంబు కావించుటకు కారణంబు వీనిమోహాతిశయంబుగాన, నదిశమింప నొకవత్సరంబుబట్టి మోహాస్పదంబగు భార్యనెడబాయు నటుల శాపంబొసంగెనని చెప్పఁబడియున్నది.

శ్లో॥ అన్యోన్యప్రణయభరేణచక్రవాక
ద్వంద్వస్యేవహియువయోస్సదాశయేన
సంహృష్టోభవమసికాంతనిత్యధర్మా
జానేహంతవకిమభీప్సితంవదాద్య॥

గీ॥ జక్కవలదోయివలెపరస్పరముమీరు
ప్రేమగలిగియువిరహంపువేళలందు
గడపినారలుసద్వృత్తిగానసంత
సించినాఁడనుమీకోర్కెఁ జెప్పుమిపుడు॥ ౭౫

అర్థము—అన్యోన్య=ఒండొరులయందలి, ప్రణయభరేణ=స్నేహాతిశయముచేత, చక్రవాకద్వంద్వస్యేవ=చక్రవాకమిథునమునకువలెనే, యువయోః=మీయొక్క, సదాశయేన=సదభిప్రాయముచేతనే, సంహృష్టః=సంతోషించినవాఁడను, అభవం=అయితిని, కాంత=యోగ్యమైన, నిత్యధర్మా=నిత్యమైనధర్మముకలవాఁడవు, అసి=అయితివి, ఇతి=ఈలాగునని, జానే=నేనెఱుంగుదును, తవఈప్సితం=నీకోరిక, కిం=ఏమి, అద్య=ఇప్పుడు, వద=చెప్పుమా.

తా—మోహాతిశయంబున వియోగమందును, పరాంగనా సంగబుద్ధియు, పరపురుషాభిలాషయు లేక, చక్రవాక మిథునమువలె నన్యోన్య ప్రేమగలిగి కష్టకాల మును గడపిన మీరిద్దఱి యోగ్యతను సంతసించితిని. కావున మీయభీప్సితము నెర వేర్చెద, నెద్దియో చెల్పుము.

శ్లో॥ ఉదితస్త్వితి తేనసప్రమోదావృతచిత్తఃపునరేవ మేనమూచే
అనుజీవినియంతృతా నృపాణా ముచితా దేవసహస్వ మేపరాధం॥

గీ॥ పలుకనిట్లుకుబేరుఁడు స్వాంతమందు
యక్షుఁడానందమునమున్గి యనియె మఱి
నృపులకనుజీవివర్గంబు నియతికగును
తప్పుక్షమియించుమో దేవ ధన్యచరిత॥ ౭౬

అర్థము—తేన=ఆకుబేరునిచే, ఇతి=ఈప్రకారము, ఉదితస్తు=చెప్పబడిన వాడగుచునే,సః=ఆయక్షుఁడు,ప్రమోదావృతచిత్తః=సంతసించినమనస్సుకలవాడై, ఏనం=ఈకుబేరునిగూర్చి, ఏవం=ఈప్రకారము, పునఃఊచే=జబాబుచెప్పెను. నృపాణాం=ప్రభువులకు, అనుజీవిని=భృత్యులయందు, నియంతృతా=అధికారము, ఉచితా=తగినది. దేవ=ఓప్రభువా, మే=నాయొక్క, అపరాధం=తప్పును, సహస్వ=క్షమింపుమా.

తా—కుబేరుడిట్లు చెప్పగా నాయక్షుడు సంతోషించినవాడై, ప్రభువులకు భృత్యులయందు సర్వాధికారముగలదు కావున నాతప్పుక్షమించుటయే నాకువరం బొసగుటయనిచెప్పె.

శ్లో॥ తవచరణాంబుజానుసరణంశరణంభవతాత్సదామమ
త్వయి సదయేసఃసు స్తమపిమేకరకేతనకల్పకంనకిం
ఇతివినయేనవక్తరిపరంద్విగుణీకృతకారుణీభర
స్తమిదమువాచవాచమధరీకృతసౌధయురీ[illegible]

తెలుగు విశ్వ విద్యాలయ

చ॥ తావకపాదసేవయె హితంబొనరించుత మాకు సర్వదా
దేవభవద్దయామహిమ, దీనునిహ స్తమె లోకపం క్తికిం
దావలమౌనుగాదె, యనఁ దద్దయుఁ బ్రేముడి యక్షుఁ జూచి సం
భావనఁ జేసి వాక్సుధల వారిగఁ బాఱఁగఁ జేసి వానిపై॥ ౨౨

అర్థము—తవ=నీయొక్క, చరణాంబుజానుసరణం=పాదపద్మసేవయే, శరణం=రక్షణము, మమ=నాకు, సదా=ఎల్లప్పుడు, భవతాత్=అగుగాక, త్వయి=నీవు, సదయే=దయగలవాడవగుచుండగా, సమస్తమపి=సర్వమును, మే=నాకు, కరకేతనకల్పకం=చేతియందలిధ్వజమువంటిది, నకిం=కాదా, ఇతి=ఈప్రకారము, వినయేన=వినయముచేత, వక్తరి = ఆయక్షుడు చెప్పిన వాడగుచుండగా, పరం=మిక్కిలి, ద్విగుణీకృతకారుణీభరః, ద్విగుణీకృత=రెట్టింపబడిన, కారుణీభరః=దయాతిశయముగలవాడై, ఇదం=ఈప్రకారముగా, అధరీ......ధురీం,. అధరీకృత=తిరస్కరింపబడిన, సౌధర్ఝరీ=అమృతప్రవాహముయొక్క, రమా=సంపత్తుయొక్క, ధురీం=భారముకలిగినట్టి, వాచం=వాక్కును, ఉవాచ=పలికెను.

తా—నీపాదపద్మములే నాకురక్షకమగుగాక, మీయనుగ్రహము కలదేని సర్వము నాకు హస్తగతమే కదాయని యిట్లు వినయ నమ్రుడగు నాయక్షునిజూచి, మిగులదయకలవాడై యమృతంపు సోనలనీసడించు మాటలచే నిట్లనియె.

శ్లో॥ మదుదంచితదుస్సహార్తిశిక్షా మనుమన్యాత్మని మామకీనసేవాం
ప్రతికామయసే తతో౽త్ర మా భూత్పరతంత్రత్వమితః ప్రభృత్య వన్యాం॥

గీ॥ నేనొనంగినదుస్సహా, మైనశిక్ష
ననుభవించియు మఱినా, యాజ్ఞనుండ
దలఁచినాఁడవు నీకిఁకఁ, గలుగకుండు
గాతఁ బరతంత్రత మీభువి, ఘనగుణాఢ్య॥ ౨౩

అర్థము— మదుదం......శిక్షాం, మత్=నాచేతను, ఉదంచిత=కల్పింపఁబడినట్టి, దుస్సహా=సహింపరాని; ఆర్తి=విరహబాధగల, శిక్షాం=శిక్షను, అనుమ

న్య=అంగీకరించి, ఆత్మని=మనస్సునందు, మామకీనసేవాం=నాసేవను, ప్రతి=పై పరీత్యముచే మరల కామయసే=కోరుచున్నావు, తతః=అందువలన, అత్రైవ న్యాం=లోకము ఇతఃప్రభృతి=ఇదిమొదలుకొని, పరతంత్రత్వం=భృత్యత్వము, మాభూత్=లేకపోగాక.

తా—నీకుబాధాకరమైనను నేవిధించిన శిక్షననుభవించియును తిరిగి నాసేవ నేగోరుచుండుట నీవినయసౌజన్యాదుల వెల్లడించుచున్నది. కావుననిది మొదలునీకు సేవావృత్తి మూలకమగు పరతంత్రము లేకుండునట్లు వరంబొసంగితి.

శ్లో॥ సఖ్యుర్భావేనైవమేవప్రహృష్టః
కోశాగారాన్మామకీనాద్ధనాని
గృహ్ణన్నిష్టాన్యేవభూయాంసినిత్యం
సాకంప్రేయస్యాత్రివర్గంస్వదస్వ

తే॥ ఇచ్చవచ్చినధనమును॥పుచ్చుకొనుము
నాధనాగారమునవనిదే॥నాకుహితుఁడఁ
వగుచుఁబ్రియురాలితోఁగూడి॥యనుభవింపుఁ
ధర్మకామార్థములనెల్లఁదనివిదీర॥ ౭౫

అర్థము—సఖ్యుర్భావేన=స్నేహితధర్మముచే, ఏవమేవ=ఈప్రకారముగానే, ప్రహృష్టః=సంతోషించినవాడవై, మామకీనాత్=నాదైనటువంటి, కోశాగారాత్=భాండాగారమునుండి, ఇష్టాన్యేవ=ఇష్టమువచ్చినట్టి, భూయాంసి=అనేకములైనట్టియు, ధనాని=ధనములను, గృహ్ణన్=తీసుకొనుచు, ప్రేయస్యాసాకం=భార్యతోకూడా, త్రివర్గం=ధర్మకామార్థములను, స్వదస్వ=పొందుమా.

తా—నాతోనిట్లు స్నేహభావము నేపూని 'సేవకావృత్తివిడిచి యనుట' నాధనాగారమునుండి నీకిచ్చవచ్చిన ధనముంకేకొని యథేచ్ఛగ యనుభవించుచూ నీభార్యతోఁగూడి సుఖములబడయుము.

శ్లో॥ యక్షనాథవచనంనిశమ్యతత్సంప్రహృష్టహృదయోవదత్సు
కోపబీజమివభాతితేదయావాక్యమాకలనతఃకరోమికిం॥

క॥ వినియక్షుండైలబిలుం
డనువాక్యముమోదమంది, యయ్యాదయని
ట్లనుటయుఁగినుకయొయనే
ననుకొనియొనచేమిసేయఁజాలకనియో! ౮౦

అర్థము—తత్=ఆ, యక్షనాథవచనం=కుబేరవాక్యమును, నిశమ్య=విని, సంప్రహృష్టహృదయః=సంతోషించినవాడై, పునరవదత్=తిరిగిపలికెను, ఆకలనతః=విచారింపగా, తే=నీయొక్క, దయావాక్యం=దయచెచెప్పుట, కోపబీజమివ=కోపమేకారణముగాగలదిగ, భాతి=కనుపడుచున్నది. కింకరోమి=ఏమిచేయుదును.

తా—యక్షుడా కుబేరుని వాక్యమువిని. యల్పుడనైన నాకిట్టిస్వాతంత్ర్యము కల్పించుట మొదలుగాగల వరంబులొసఁగుట నాగ్రహముచేతనేమోయని భయపడుచుంటి నేమిచేయగలనని వినయముతోపలికె.

శ్లో॥ ఇతివదత్యనుజీవినియక్షరాట్ప్రహసితాననఏవజగాదసః
నృపవచఃకరణంహ్యనుజీవినాంసుకృతవత్కురుమేవచనంసఖే॥

తరల॥ పలుకనిట్టులభృత్యుఁడానర, వాహనుండును. మోముననవ్వు
మొలకలెత్తఁగనవ్వియక్షుని. మోముగాంచివచించెభృ
త్యులకురాజనిదేశకృత్యమె, యొప్పుపుణ్యమొసంగనే
బలికినట్టులఁజేయుమిత్రమ, వాదమేలనుమానుమీ॥ ౮౧

అర్థము—ఇతి=ఈప్రకారము, అనుజీవిని=భృత్యుడు, వదతి=చెప్పినవాడగుచుండగ, సః=ఆ, యక్షరాట్=కుబేరుడు, ప్రహసితానన ఏవ నవ్వుమొగముకలవాడగుచునే, జగాద=పలికెను. అనుజీవినాం=భృత్యులకు, నృపవచఃకరణం=రాజు

జ్ఞచేయుట, సుకృతవత్=పుణ్యకర్మచేయుటవంటిది. గనుక సఖే=స్నేహితుడా, =నాయొక్క, వచః=వాక్కును, కురు=చేయుమా.

తా—ఆయక్షుని మాటలువిని నవ్వుచు, నాకుబేరుడు వానితో భృత్యులు ప్రభుల మాటవినుట యుక్తము. నేజెప్పినచొప్పు ప్రవర్తింపుమని పలికె.

ఇతినిగదితమాకర్ణ్యభర్తు
ర్నియమనముత్తమగాత్రతః ప్రగృహ్య
ప్రముదితహృదయః ప్రవిశ్య గేహం
సమవదదాత్మవధూం సమగ్రమేవ

ఇటులఁ జెప్పఁగ వినుచు యక్షేశునాజ్ఞ
మౌళిధరియించి మోదాబ్ధిమగ్నుఁడగుచు
వేగ నిలుసేరి ప్రియురాలు, వినఁగఁ గిన్న
రేశుపలుకులు, వినుపించె, నిమ్ముగా లుక ౮౨

అర్థము—ఇతి=ఈప్రకారము, భర్తుః=కుబేరునియొక్క, నిగదితం=మాటను, ఆకర్ణ్య=విని, నియమనం=ఆకుబేరాజ్ఞను, ఉత్తమగాత్రతః=శిరస్సునందు, ప్రగృహ్య=గ్రహించి, ప్రముదితహృదయః = సంతోషించిన మనస్సుకలవాడై, గేహం=గృహమును, ప్రవిశ్య=ప్రవేశించి, ఆత్మవధూం=తనభార్యనుగూర్చి సమగ్ర=సంపూర్ణముగ, ఈవృత్తాంతమును, సమవదత్=చెప్పెను.

తా—ఆకుబేరునిపలుకులువిని వానియాజ్ఞతలనిడుకొని, సంతోషముతో నింటికేగి తనభార్యకీ వృత్తాంతముం జెప్పెను.

తద్వాగాకలనాత్పరంముదితయాసఖ్యాసమంధర్మతః
ప్రాతస్స్నానవిధింవిధాయవిధివన్నిర్భ్యాతవాగ్దేవతః
త్రైవర్గేవిహితాదరస్సమరుచిస్స్వాత్మానుకూలక్రియా
సాహిత్యాంచితభాగ్యతావిలసితః కాలంనినాయాద్భుతం

శ్లో॥ యస్యానుకూలాలకించటముదాన్వితయైనపడంతిగూడిదవదక్ష
స్నానముఁ జేసినిత్యములు శాస్త్రవిధిగ నెరవేర్చి వాక్పతి
ధ్యానముఁ జేయుచుండి త్రిపురుషార్థసముంచిత కార్యసక్తుఁడై
నూనుగఁ గాలమున్గడిపె నార్యులు మోదముతోడ మెచ్చఁగన్

అర్థము — తద్వాగాకలనాత్ = ఆమాటవినుటవలన, పరం = మిక్కిలి ముదితయా = సంతోషించిన, సఖ్యాసమం = భార్యతోకూడా, ధర్మతః = విధివలన, ప్రాతః స్నానవిధిం = ప్రాతఃస్నానకృత్యములను, విధాయ = నిర్వర్తించి, విధివత్ = యథాశాస్త్రముగాని ధ్యాతా = ప్రార్థింపఁబడిన, వాగ్దేవతః = సరస్వతికలవాడై, త్రివర్గే = ధర్మార్థకామములయందు, విహితాదరః = మిక్కిలి ఆదరముకలవాడై, సమరుచిః = సమానమైనయాసక్తియుఁగలవాడై, స్వాత్మ ... విలసితః, స్వాత్మ = తనమనస్సునకు, అనుకూల = తగిన, క్రియా = కర్మలయొక్క, సాహిత్యా = కూడికచే, అంచిత = ఒప్పుచున్న, యోగ్యతా = మంచితనముచేత, విలసితః = ప్రకాశించుచున్నవాడై, అద్భుతః = ఆశ్చర్యమగునట్లుగా, కాలం = కాలమును, నినాయ = గడపెను.

తా — అథ ర్తచెప్పిన మాటలనువినిమిగుల సంతసించిన భార్యతోగూడయథాశాస్త్రముగ ప్రాతస్నానాదికృత్యముల దీర్చివాగ్దేవినుపాసించువాడై, ధర్మార్థకామములయందు సమానమగు ఆసక్తితో, తాఁ యనుష్ఠానంబుల కనుగుణ్యంబుగు ప్రవర్తనగలవాడై ఇతరులకాశ్చర్యకరమగు నట్లుకాలక్షేపముజేసెను.

ఇతి శ్రీకోరాడ రామచంద్ర కృత "ఘనవృత్త" నామ్ని మహాకావ్యే

ద్వితీయస్సర్గః

REFERENCE
NOT FOR ISSUE

ఇది శ్రీకోరాడ రామచంద్రకృతమగు "ఘనవృత్త"
మహాకావ్యంబు రెండవసర్గము.

తెలుగు విశ్వవిద్యాలయం